ప్రజలను ఆలోచింపజేసే సాధనాలు ప్రజాకళలు

- ప్రజానాట్యమండలి తెలంగాణ కార్యదర్శి దేవేంద్ర
- దోపిడీ, ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా

పోరాడాలి: సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్

అనంతపురం టౌన్, జనవరి 3: సమాజంలో ప్రజలను మంచి వైపు ఆలోచింపజేసే సాధనాలేవైనా ఉన్నాయంటే అవి ప్రజాకళలేనని ప్రజానాట్య మండలి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి దేవేంద్ర అన్నారు. స్థానిక లలితకళాపరిషత్‌లో నిర్వహిస్తున్న ప్రజానాట్య మండలి 9వ రాష్ట్ర మహాసభల్లో భాగంగా రెండోరోజు బుధవారం ఏర్పాటు చేసిన ప్రతినిధుల సభకు దేవేంద్రతోపాటు సీపీఎం రాయలసీమ అభివృద్ధి కమిటీ కన్వీనర్ ఓబులు, సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవేంద్ర మాట్లాడుతూ.. కళలంటే ప్రజలను రంజింపజేసేవి కావని, ప్రభువులను సంతోషపెట్టేవి ఏమాత్రం కావన్నారు. ప్రజలను ఆలోచింపజేసేవే ప్రజాకళలని, ప్రజానాట్యమండలి లక్ష్యం కూడా అదేనన్నారు. ప్రజలకు మరింతగా చేరువై.. తమ కళలద్వారా వారిలో చైతన్యం నింపాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా కళాకారులమని చెప్పుకునే కొంత మంది.. పాలకులు, పెట్టుబడిదారుల ప్రలోభాలకు లొంగిపోయి, వారికి అనుకూలంగా పనిచేసే పరిస్థితులున్నాయన్నారు. ఇలాంటివారిపట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని హితవు పలికారు. రాంభూపాల్ మాట్లాడుతూ.. ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతం చేయడంలో ప్రజాకళాకారుల పాత్ర కీలకమన్నారు. అందుకే కలం, గానం, గాత్రం అన్నింటినీ ఏకం చేసి ప్రజలను జాగృతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఓబులు మాట్లాడుతూ.. ప్రపంచీకరణ ప్రభావం ప్రజలపై తీవ్రంగా ఉందన్నారు. ప్రజలకు మరింతగా చేరువయ్యేందుకు ఈ మహాసభలు దోహదపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాషా, ప్రధాన కార్యదర్శి యాదగిరి, నాయకులు నాగరాజు, ఈశ్వరయ్య, సీపీఎం నగర కార్యదర్శి నాగేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రేపు టీటీడీసీలో జాబ్‌మేళా

అనంతపురం అర్బన్, జనవరి 3 : నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించడం కోసం డీఆర్‌డీఏ వెలుగు శాఖ ఆధ్వర్యంలో ఈనెల 5న ఉదయం 10 గంటలకు టీటీడీసీలో జాబ్‌మేళా ఏర్పాటు చేసినట్లు పీడీ కేవీఎస్ రామారావు, జేడీఎం సూర్యనారాయణ తెలిపారు. నవత ట్రాన్స్‌పోర్టులో ఆఫీసర్లు, సూపర్‌వైజర్లు, అసిస్టెంట్ మేనేజర్లు, క్లర్కులు, డ్రైవర్లు, క్లీనర్లుగా ఉద్యోగావకాశాలు కల్పించనున్నారన్నారు. పీజీ చదివి.. అనుభవం ఉన్న వారికి అసిస్టెంట్ మేనేజర్ పోస్టులకు ప్రాధాన్యం ఉంటుందన్నారు. మిగిలిన అన్ని పోస్టులకూ ఇంటర్, డిగ్రీ చదివిన వారికి అవకాశం కల్పించనున్నారన్నారు. అసిస్టెంట్ మేనేజర్లకు అనుభవం ఆధారంగా రూ. 35 వేల వేతనం ఉంటుందన్నారు. మిగిలిన పోస్టులకు కేడర్ వారీగా రూ. 8800ల నుంచి ఆపైన ఉంటుందన్నారు. ఎంపికైన అభ్యర్థులు బెంగళూరులో పనిచేయాల్సి ఉంటుందన్నారు.





మాట్లాడుతున్న జగ్గాల రవి

వైసీపీకి జగ్గాల గుడ్ బై

అనంతపురం అర్బన్, జనవరి3: వైసీపీకి కల్లూరు ఎంపీటీసీ జగ్గాల రవి గుడ్ బై చెప్పారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆయన తన రాజీనామా వివరాలను వెల్లడించారు. తాను ఇండిపెండెంట్‌గా ఎంపీటీసీగా నిలబడి గెలుపొందానన్నారు. తనను సస్పెండ్ చేసే అధికారం వైసీపీకి లేదన్నారు. ఆ పార్టీలో బడుగు, బలహీన వర్గాలకు స్థానం లేదన్నారు. బీసీలు ఒక్కొక్కరుగా పార్టీని వదులుతున్నారన్నారు. అయినా ఆ పార్టీలో మార్పు కనిపించలేదన్నారు. అందుకే తానూ ఆ పార్టీని వీడుతున్నా నన్నారు. ఇది తెలుసుకుని తనను సస్పెండ్ చేసినట్లు ప్రకటించటం సిగ్గుచేటన్నారు. గతంలో టీడీపీలో కీలకంగా పనిచేశాననీ, కొన్ని కారణాల వల్ల దూరం కావాల్సి వచ్చిందన్నారు. పరిస్థితులకు అనుగుణంగా భవిష్యత్తులో రాజకీయ నిర్ణయం తీసుకుంటానన్నారు.

పీఆర్‌టీయూ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈఓ, పీడీ

అనంతపురం అర్బన్, జనవరి 3: పీఆర్‌టీయూ నూతన విద్యాసంవత్సరపు డైరీ, క్యాలెండర్‌ను విడుదల చేశారు. స్థానిక జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో బుధవారం డీఈఓ జనార్దనాచార్యులు, ఎస్ఎస్ఏ పీడీ సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా వాటిని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. హక్కులతో పాటు విద్యారంగాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. పదవ తరగతి ఫలితాల్లో ప్రతి విద్యార్థీ పాసయ్యేలా సంఘాల నాయకులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షుడు బాబయ్య, నాయకులు కేవీఎస్ రెడ్డి, శ్రీరాములు, మధుసూదన్‌రావు, రంగారెడ్డి పాల్గొన్నారు.

పోస్టుల భర్తీకి పాలకమండలి గ్రీన్‌సిగ్నల్



మాట్లాడుతున్న వైస్‌చాన్సలర్ రాజగోపాల్

ఎస్కేయూ, జనవరి 3: వర్సిటీలో పోస్టుల భర్తీకి పాలకమండలి ఆమోదించింది. వర్సిటీ పాలకమండలి సమావేశం బుధవారం సాయంత్రం పరిపాలన భవనంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు. అజెండాలో ప్రధానంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ అంశంపై మాత్రమే చర్చించారు. పోస్టుల భర్తీ అంశాన్ని పాలకమండలి సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. దీంతో గురువారం నోటిఫికేషన్ జారీకి అవకాశం ఏర్పడింది. కార్యక్రమంలో వైస్ చాన్సలర్ రాజగోపాల్, రెక్టార్ లజపతిరాయ్, రిజిస్ట్రార్ సుధాకర్‌బాబు, సభ్యులు మాసినేని రామయ్య, ఎండ్లూరి ప్రభాకర్, మల్లికార్జునరెడ్డి, ఫణీశ్వరరాజు, ముచ్చుకోట బాబు, విజయారావు, నాగజ్యోతిర్మయి పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టుల దరఖాస్తుల స్వీకరణపై ప్రత్యేక దృష్టి

అనంతపురం కలెక్టరేట్, జనవరి 3: ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని డీఆర్‌ఓ రఘునాథ్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని మినీకాన్ఫరెన్స్ హాల్‌లో సంబంధిత అధికారులు, సిబ్బందితో బుధవారం ఆయన సమావేశమయ్యారు. 57 ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులకు జనవరి 1 నుంచి 12వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించామన్నారు. ఇప్పటివరకు 60కిపైగా దరఖాస్తులు అందాయన్నారు. ప్రతి దరఖాస్తును రిజిస్టరులో నమోదు చేసుకొని అభ్యర్థులకు రసీదులు ఇవ్వాలన్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కూరగాయలసాగుపై రేపు శిక్షణ

అనంతపురం కలెక్టరేట్, జనవరి 3: అనంతపురం ప్రాంతీయ ఉద్యాన శిక్షణ కేంద్రంలో ఈనెల 5న కూరగాయల సాగుపై శిక్షణ ఇస్తున్నట్లు శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. శాస్త్రవేత్తలు శ్రీనివాసులు, విజయశంకర్‌బాబు రైతులకు శిక్షణ ఇస్తారన్నారు. శిక్షణకు హాజరయ్యేరైతులకు ఉచిత భోజనంతోపాటు బస్సు చార్జీలు ఇస్తామన్నారు. ఈ అవకాశాన్ని ఔత్సాహిక రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కియలో ఫిబ్రవరి నుంచి

ఉద్యోగ నియామకాలు

- దళారులను నమ్మి మోసపోకండి
- పనులు వేగవంతం చేయండి
- కలెక్టర్ వీరపాండ్యన్

వివరాలు 12




కియ కార్ల పరిశ్రమ ప్రతినిధులతో చర్చిస్తున్న కలెక్టర్ వీరపాండ్యన్

పెనుకొండలో కొరియన్ రెస్టారెంట్లు 2

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



అనంతపురం

16


గురువారం 4 జనవరి 2018



అనంతపురంలోని ప్రభుత్వాస్పత్రిలో మందుల కోసం బారులు తీరిన రోగులు, బంధువులు

మందులేవీ?

- బయట కొనుక్కోండంటూ ఉచిత సలహా
- మందుల కొరతతో రోగుల అవస్థలు
- మెయిన్‌స్టోర్‌లో ఉన్నా.. పంపిణీ చేయని వైనం
- సిబ్బంది సమన్వయ లోపమే కారణం
- నాలుగు రోజులుగా ఇదే పరిస్థితి
- పట్టించుకోని ఆస్పత్రి అధికారులు
- నిర్లక్ష్య ధోరణి వీడితేనే పరిష్కారం



మెరుగైన వైద్యం కోసం జిల్లా నలుమూలల నుంచి జిల్లా కేంద్రానికి వస్తున్న రోగులను స్థానిక ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో మందుల కొరత ఆందోళనకు గురిచేస్తోంది. ఇక్కడ అన్ని రకాల మందులు లేవు.. బయట కొనుక్కోండి.. అని సిబ్బంది చెబుతున్నారు. దీంతో పేద రోగులు ఇబ్బంది పడుతున్నారు. నిజానికి ఆస్పత్రి మెయిన్ స్టోర్‌లో మందులున్నట్లు అధికారులు చెబుతున్నారు. అయితే డిస్పెన్సరీలో మాత్రం లేవని చెప్పి రోగులను వెనక్కి పంపిస్తున్నారు. నాలుగు రోజులుగా ఇదే పరిస్థితి నెలకొన్నా ఆస్పత్రి అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. అధికారులు, సిబ్బంది మధ్య సమన్వయం లేదని స్పష్టం అవుతోంది. వీరి నిర్లక్ష్య ధోరణి పేద రోగులకు ఆర్థిక భారంగా మారుతోంది. ఆస్పత్రిలో మందులు లేకపోతే బయటి నుంచి కొనుగోలు చేసి అయినా రోగులకు అందించాల్సి ఉంది.

6లో

మందులకు రూ.3500 ఖర్చు అయ్యింది...

మాది కళ్యాణదుర్గం మండలం బొమ్మగానిపటల్లి గ్రామం. నా భర్తకు కిడ్నీ జబ్బు ఉండటంతో వారం రోజుల కిందట ఆస్పత్రిలో చేర్చాం. వైద్యులు రాసిన మందులు ఇక్కడ దొరకడం లేదు. 8 రకాల మందుల్లో కేవలం మూడు రకాలు మాత్రమే ఇస్తున్నారు. దీంతో వారం రోజుల నుంచి మందుల కోసం రూ.3500 అయింది. మాది పేద కుటుంబం. మందులు బయట కొనుక్కోవాలంటే కష్టంగా ఉంది.



– రోగి భార్య లక్ష్మిదేవి

ఆగని నిరసనలు!

రెండో రోజు జన్మభూమిలోనూ అదే తీరు!



జన్మభూమి-మాఊరు గ్రామ సభల్లో ప్రజల నిరసనలు కొనసాగాయి. జిల్లావ్యాప్తంగా పలు ప్రాంతాల్లో రెండో రోజు బుధవారం ఐదో విడత జన్మభూమి కార్యక్రమం కొనసాగింది. పలుచోట్ల ప్రజలు సమస్యలపై నిరసన వ్యక్తం చేశారు. గాండ్లపెంట మండలం వేపరాల, నల్లచెరువు మండలం పి కొత్తపల్లిలో అర్హులకు ఇళ్లు ఇవ్వకుండా జన్మభూమి కమిటీ సభ్యులు అమ్ముకుంటున్నారని స్థానికులు ఆందోళన చేపట్టారు. ప్రభుత్వం నిరుపేదలకు పక్కా ఇళ్లు ఇవ్వమంటే హౌసింగ్ ఏఈ మాత్రం డబ్బులు ఇచ్చిన వారికి మాత్రమే మంజూరు చేస్తున్నారని వేపరాల ప్రజలు ఆరోపించారు.

6

ఎన్టీఆర్, చంద్రబాబు వల్లే తాగు, సాగునీటి ప్రాజెక్టులు

- మంత్రి దేవినేని ఉమా

ఎన్‌టీ రామారావు, చంద్రబాబు వల్లే రాష్ట్రంలో తాగు, సాగునీటి ప్రాజెక్టులు నిర్మించుకోగలిగామని జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. బత్తలపల్లి మండలం మాళ్యవంతం గ్రామంలో బుధవారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సీమకు హంద్రీనీవా గుండెకాయ లాంటిదన్నారు. కియ కార్ల పరిశ్రమతో ఉద్యోగావకాశాలు వస్తున్నాయన్నారు.



మంత్రి దేవినేని ఉమాకి గొర్రెపిల్లను బహూకరిస్తున్న దృశ్యం

12

బాలికపై అత్యాచారం..

నిందితుడికి జీవిత ఖైదు

వివరాలు 7లో



ప్రశ్నించే సంస్కృతితోనే

సమాజాభివృద్ధి

- ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి
- ఉర్రూతలూగించిన బళ్లారి రాఘవ సాంస్కృతికోత్సవాలు

14

కియా కబుర్లు

పెనుకొండలో కొరియన్ రెస్టారెంట్లు



వంట వండుతున్న కొరియన్లు

పెనుకొండ టౌన్, జనవరి 3: నిన్నమొన్నటి దాకా పెనుకొండలో భోజనం చేద్దామంటే మంచి హోటల్ కనిపించేది కాదు. ఇప్పుడు ఏకంగా విదేశీ రెస్టారెంట్లు వెలుస్తున్నాయి. ఒక ట్రెండు కాదు.. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. అంతా కియా.. మహిమ. దక్షిణ కొరియా కార్ల దిగ్గజం కియా తన ప్లాంట్‌ను పట్టణ సమీపంలో ఏర్పాటు చేస్తుండటంతో పెనుకొండ ముఖ చిత్రం మారిపోతోంది. దక్షిణ కొరియాకు చెందిన 150 మంది వివిధ పనులు చేపట్టేందుకు పెనుకొండ వచ్చారు. కియాకు అనుబంధంగా కొటాక్, హుందయ్ ప్లాంట్లు నిర్మిస్తున్నారు. వీరి కోసం పెనుకొండలో పలు కొరియన్ రెస్టారెంట్లు వెలుస్తున్నాయి. యాహూన్, కన్‌గమ్ ఇప్పటికే వండి వారుస్తున్నాయి. మరో నాలుగు రెస్టారెంట్లు నిర్మాణ దశలో ఉన్నాయి. బెంగుళూరులో ఉన్న కొరియన్ రెస్టారెంట్ల నిర్వాహకులు పెనుకొండలో బ్రాంచ్‌ల ఏర్పాటుకు ముందుకొస్తున్నారు. ఈ రెస్టారెంట్లలో వెజిటేరియన్, నాన్ వెజిటేరియన్ వంటకాలు అందుబాటులో ఉంచారు. కొరియన్ వంటకాలు రూ.350 ప్రారంభం నుంచి రూ.1550 దాకా ధరలు పెట్టారు. కొరియన్ రైస్ రూ.350, బీఫ్ రూ.600 నుంచి రూ.900 వరకు, సూప్, చికెన్, నూడుల్స్, కొరియన్ నూడుల్స్, వీటికి తోడు 9 రకాల చేపల వంటకాలు వండుతున్నారు. ఆహారానికి ఒక్కో కొరియన్ రోజుకు సగటున రూ.వెయ్యిపైనే ఖర్చు చేస్తున్నాడు. అనంతపురం, బెంగళూరు, పుట్టపర్తి ప్రాంతాల్లో ఉంటున్న కొంతమంది కొరియన్లకు రోజువారీగా వాహనాల్లో ఆహారాన్ని పార్శిల్ పంపుతున్నారు. మరి కొందరికి బెంగుళూరు నుంచి రోజూ ఆహారం సరఫరా అవుతోంది.

జన్మభూమి వివరాలు

రోజూ పంపాలి

నోడల్ అధికారులకు డీఈఓ ఆదేశాలు..

అనంతపురం అర్బన్, జనవరి 3: జన్మభూమి వివరాలను రోజువారీగా జిల్లా కార్యాలయానికి పంపాలని నోడల్ ఆఫీసర్లుగా ఉన్న ప్రధానోపాధ్యాయులను జిల్లా విద్యాధికారి (డీఈఓ) జనార్దనాచార్యులు ఆదేశించారు. ఆయా గ్రామాల్లో చేపట్టిన అంశాలను ఎంఈఓలకు పంపాలన్నారు. సాయంత్రానికి ఎంఈఓలు జిల్లా కార్యాలయానికి పంపాల్సి ఉంటుందన్నారు. ఈ విషయంలో ఎవ్వరూ అశ్రద్ధ వహించరాదన్నారు.

సావిత్రీబాయి పూలే అవార్డులు అందుకున్న మహిళా టీచర్లు















మంత్రి గంటా చేతుల మీదుగా సావిత్రీబాయిపూలే అవార్డులు అందుకుంటున్న మహిళా టీచర్లు విజయలక్ష్మి, శిరీష, అక్కమ్మ, ఝాన్సీ, శైలజ, జీవరత్న, విజయవాణి

▸▸ విశాఖలో మంత్రి గంటా చేతుల మీదుగా స్వీకరణ

అనంతపురం అర్బన్, జనవరి 3 : సావిత్రీబాయిపూలే ఉత్తమ మహిళా టీచర్ అవార్డులను జిల్లాకు చెందిన ఏడుగురు మహిళాటీచర్లు అందుకున్నారు. ఆమె జయంతిని పురస్కరించుకుని బుధవారం విశాఖలో ప్రభుత్వం ప్రత్యేక వేడుకలు నిర్వహించింది. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన ఏడుగురు టీచర్లకు విద్యాశాఖమంత్రి గంటా శ్రీనివాసరావు, ఎస్పీడీ, విద్యాశాఖ ఇన్‌చార్జి డైరెక్టర్ గుర్రం శ్రీనివాస్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డులు అందజేసి సత్కరించారు. ఇందులో పీ జీవరత్న (హెచ్‌ఎం, ఎంజీఎం మున్సిపల్ హైస్కూల్, హిందూపురం), విజయలక్ష్మి(ఫిజికల్ సైన్స్, వెంకటాపురం జడ్పీహెచ్‌ఎస్, బుక్కరాయసముద్రం మండలం), శైలజ(ఎస్‌జీటీ, ఎంపీయూపీఎస్, మిడుతూరు, పెద్దవడుగూరు మండలం), శిరీష(ఎస్‌ఓ, కేజీబీవీ, ఆమడగూరు), కేసీ ఝాన్సీ (తెలుగు సీఆర్టీ, కేజీబీవీ, కురుగంట), విజయవాణి(ఇంగ్లీష్ సీఆర్టీ, మైనార్టీ కేజీబీవీ, తాడిపత్రి), అక్కమ్మ(ఐఈఆర్టీ, శింగనమల)ఉత్తమ అవార్డులు అందుకున్నవారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన ఎస్‌ఎస్‌ఏ సెక్టోరల్స్ జయచంద్రనాయుడు, ఉషారాణి, కమలాక్షి, అమర్, అరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

మొరాయిస్తున్న సర్వర్



హిందూపురం టౌన్, జనవరి 3: సర్వర్ మొరాయిస్తూండడంతో పింఛన్‌దారులకు ఈనెల కూడా కష్టాలు తప్పడం లేదు. ఈనెల ఒకటో తేదీ నుంచి పింఛన్లు పంపిణీ చేస్తున్నారు. అయితే సర్వర్ సమస్య తీవ్రంగా ఉండడంతో సిబ్బంది కాలయాపన చేయాల్సి వస్తోంది. ఉదయం నుంచి 30 మందికి కూడా పింఛన్లు ఇవ్వలేని పరిస్థితి నెలకొందని సిబ్బంది పేర్కొంటున్నారు. ఈనెల 1, 2 తేదీల్లో సర్వర్ సమస్య తీవ్రంగా ఉండడంతో పింఛన్ల పంపిణీ అంతంత మాత్రంగానే కొనసాగిందని తెలిపారు. పట్టణంలో 38 వార్డులుండగా సుమారు 8 వేల మంది వరకు పింఛన్‌దారులున్నారు. ఒక్కో వార్డులో 200 మంది వరకు పింఛన్‌దారులుండగా రోజుకు 40మంది వరకు ప ంపిణీ చేస్తే ఈనెల 5లోపు పూర్తిచేయవచ్చు. 3 రోజులు గడిచినా కొన్ని వా ర్డుల్లో 60 మందికి పింఛన్లు ఇవ్వలేదని సిబ్బంది తెలిపారు.

జన్మభూమి- మా ఊరు కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు..



రొద్దం మండలం చిన్నమత్తూరులో ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే పార్థసారథి



మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి



గుంతకల్లు అంబేద్కర్ నగర్‌లో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే జితేంద్రగౌడ్



బ్రహ్మసముద్రంలో చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఉన్నం



శింగనమలలో రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే యామినీబాల



మడకశిరలో ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్ వీరపాండ్యన్, ఎమ్మెల్యే ఈరన్న



విద్యార్థులకు స్కాలర్‌షిప్ పత్రాలు అందజేస్తున్న చీఫ్‌విప్ పల్లె



విడపనకల్లు మండలం వేల్పుమడుగులో మాట్లాడుతున్న పయ్యావుల కేశవ్

కళ్యాణదుర్గం

విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 3: విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషిచేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఏడీఈ రాజశేఖర్‌కు ఆ సంఘం ఐక్యవేదిక నాయకులు వినతిపత్రం అందజేశారు. ఇందులో భాగంగా ఆ సంఘం నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకావడంతో పాటు నిరసన సమ్మెను కొనసాగించారు. దాదాపు ఎనిమిది డిమాండ్లను నెరవేర్చాల్సిన ఆవశ్యకత ప్రభుత్వంపై ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

జనంలేని పార్టీకి సారథి రఘువీరా

ఎమ్మెల్యే ఉన్నం ఎద్దేవా

కళ్యాణదుర్గం టౌన్,జనవరి 3: రఘువీరారెడ్డి జనం లేని పార్టీకి సారథిగా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే ఉన్నం హనుమంత రాయ చౌదరి ఎద్దేవా చేశారు. రాష్ట్ర విభజన చేయడంతో కాంగ్రెస్ పార్టీ, రాష్ట్రంలో జీవం లేకుండా పోయిందన్నారు. బుధవారం 8వ వార్డులోని జన్మభూమి అనంతరం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ బిక్కి రామలక్ష్మి, మాజీ మున్సిపల్ చైర్మన్ వైపీ రమేష్, నాయకులు బీకే గోవిందప్ప, డిష్ మురళి, కౌన్సిలర్ కొల్లాపురప్పలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జన్మభూమిలో అధికారులను నిలదీయాలని, కాంగ్రెస్ పార్టీ తరపున రఘువీరారెడ్డి పిలుపునివ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇందిరమ్మ కమిటీల పేరుతో సాగిన దోపిడీలో నేటికీ ఎంతోమంది



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉన్నం

పేదలు ఇళ్లను పొందలేకుండా పోయారని, వారికి సమాధానం చెప్పాలన్నారు. మీ ప్రభుత్వ హయాంలో మీ నాయకులు సాగించిన అవినీతి, అక్రమాలతో నష్టపోయిన వారిని రెచ్చగొట్టి ఉంటే నీవు నియోజకవర్గంలో తిరిగే వాడివి కాదని, అలాంటి సంస్కారం తమది కాదన్నారు. అర్హులందరికి పార్టీలకతీతంగా లబ్ధి కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. నేటికీ అర్హులు మిగిలి ఉన్నా, వారు మీ దృష్టికి తీసుకువచ్చినా వివరాలను పత్రికల ద్వారా ప్రకటించినా లబ్ధి కల్పించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాలపై ప్రజలకు అవగాహన

బ్రహ్మసముద్రం, జనవరి 3: మండలంలోని ఎర్రకొండాపురం గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణాలపై ఎంపీడీవో ఓబులపతి, కార్యదర్శి నందినిలు బుధవారం గ్రామస్థులకు అవగాహన కల్పించారు. మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికే ప్రభుత్వ పథకాలు అందజేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. గ్రామంలో మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి మాత్రమే పింఛన్‌ను పంపిణీ చేశారు. పూర్తి చేయని వారికి పింఛన్ సొమ్మును నిలిపివేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాలి బూడిదైన ఉలవపంట

కుందుర్పి, జనవరి 3: మండల కేంద్రానికి చెందిన దళిత రైతు కిష్టప్పకు చెందిన ఉలవ పంట కాలిబూడిదైందని బాధితులు తెలిపారు. తనకున్న మూడుఎకరాల వ్యవసాయ పొలంలో ఉలవ పంటను సాగుచేశాడు. అయితే తొలగించిన పంటను నూర్పిడి కోసం గ్రామానికి తీసుకువచ్చాడు. మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టడంతో సాగుచేసిన ఉలవ పంట మొత్తం కాలిబూడిదైందని ఆవేదన చెందారు. దీంతో సుమారు రూ.30వేల వరకు నష్టం వాటిల్లిందని రైతు వాపోయారు.

ఏపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ


కంబదూరు, జనవరి 3: ఏపీటీఎఫ్ 2018నూతన క్యాలెండర్‌ను ఆ సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు ఆవిష్కరించారు. బుధవారం మండల పరిధిలోని కర్తనపర్తిలో జడ్పీటీసీ సభ్యుడు కరణం రామమోహన్, టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి అమిలినేని లక్ష్మీనారాయణ, టీడీపీ జిల్లా కార్యదర్శి దండా వెంకటేశులు, వైస్ ఎంపీపీ తలారి ఎర్రిస్వామి, కంబదూరు సర్పంచ్ గాజుల శ్రీరాములు, మాజీ మండల కన్వనర్ జీకే నరసింహులు, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు ఆవులతిప్పేస్వామి, ఎంపీపీ దండా గోవిందచౌదరిలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ గురుమూర్తి, మండల అధ్యక్షులు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి, జిల్లా కౌన్సిల్ మెంబర్లు సుధాకర్, జయలక్ష్మి, భువనేంద్ర కుమార్, హరికృష్ణ, రాజశేఖర్, విశ్వనాథ్, నాగరాజు, తిరుపాల్, అరుణకుమారి, ఝాన్సీరాణి, నాగరత్న తదితరులు పాల్గొన్నారు.

సమాచారం

ఎమ్మెల్యే సమాచారం

కళ్యాణదుర్గం టౌన్: ఉన్నం హనుమంతరాయ చౌదరి గురువారం నియోజకవర్గంలోని చెర్లోపల్లి, కరిగానపల్లి, రాళ్ల అనంతపురం, దురదకుంట గ్రామాల్లో పర్యటిస్తారు.

సినిమా గైడ్



- **సౌభాగ్య:** హలో
- **వెంకటేశ్వర:** జై లవకుశ
- **నూర్ ముబారక్:** ఎంసీఏ

చికెన్ ధరలు

మటన్	340
చికెన్	160
నాటుకోడి	260
చేపలు	120
కోడిగుడ్లు (డజన్)	48

ఆలయ భూములు రిజిస్ట్రేషన్ చేసుకుంటే కఠిన చర్యలు

కంబదూరు, జనవరి 3: దేవాదాయ, ధర్మాదాయ శాఖకు సంబంధించిన భూములను ప్రైవేట్ వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తెలిస్తే అటువంటి వారిపై రిజిస్ట్రేషన్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎండోమెంట్ ఎగ్జిక్యూటివ్ అధికారి రామాంజినేయులు తెలిపారు. బుధవారం ఆలయ భూములకు సంబంధించిన వివరాలను ఆయా పంచాయతీల్లో నోటీసుబోర్డుల్లో అతికించారు. కంబదూరు, కుందుర్పి, శెట్టూరు మండలాల పరిధిలో 1235 ఎకరాలు దేవాదాయ భూములున్నాయన్నారు. వీటికి సంబంధించి పూర్తి వివరాలను ఆయా పంచాయతీల్లోని నోటీసు బోర్డుల్లో అతికించామన్నారు. కంబదూరు మండలంలో



నోటీస్ బోర్డులో వివరాలు అతికిస్తున్న ఈఓ

19 గ్రామాలకు గాను 26 దేవాలయాలకు సంబంధించి 700ఎకరాల భూమి కలిగిఉందన్నారు. అదేవిధంగా కుందుర్పి మండలంలో ఎనిమిది గ్రామాల్లో 20దేవాలయాలకు సంబంధించి 277ఎకరాలు, శెట్టూరు మండల పరిధిలోని 11 గ్రామాల్లో 15 దేవాలయాలకు సంబంధించి 254 ఎకరాల భూమి ఉందన్నారు. వీటికి సంబంధించి పంచాయతీ, రెవెన్యూ గ్రామ కార్యాలయాల వద్ద బహిర్గతంగా నోటీసు బోర్డుల్లో అతికించడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించిన సర్వేనెంబర్ల వారీగా ఏవైనా అభ్యంతరాలు ఉంటే వ్రాతపూర్వకంగా తగిన ఆధారాలతో ఈనెల 11 లోపు జిల్లా దేవాదాయ శాఖ అధికారులకు అందజేయాలన్నారు.

రేపు జాతీయ ప్రార్థనా దినోత్సవం

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 3: స్వచ్ఛభారత్ అభ్యున్నతి కోసం ఈనెల 5వ తేదీన సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే జాతీయ ప్రార్థనా దినోత్సవాన్ని జయప్రదం చేయాలని తాలూకా పాస్టర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు చల్లాకిషోర్ కోరారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా అమెరికాకు చెందిన అన్నేగ్రహం లాట్ హాజరవుతారని, ఈ కార్యక్రమాన్నిజయప్రదం చేయలన్నారు. ఇందుకుసంబంధించిన పోస్టర్లతో పాటు నూతన సంవత్సర క్యాలెండర్‌ను సీఎంఆండ్ఐజి చర్చిలో బుధవారం విడుదల చేశారు. కార్యక్రమంలో పాస్టర్లు ఛార్లెస్ నాయక్, ఐజయ్య, రోజీ రాజేష్, కిషోర్‌బాబు, డేవిడ్ భాస్కర్, సాల్మన్, దేవపుత్ర హాజరయ్యారు.

చెన్నంపల్లిలో జూదరుల అరెస్టు

కంబదూరు, జనవరి 3: మండల పరిధిలోని చెన్నంపల్లిలో పోలీసులు పేకాట స్థావరంపై దాడిచేసి పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. బుధవారం గ్రామ పరిసర ప్రాంతాల్లో పేకాట ఆడుతున్నట్లు ఎస్ఐ నరసింహుడుకు సమాచారం అందడంతో తమ సిబ్బందితో పేకాట స్థావరంపై దాడిచేసి 11 మంది పేకాట రాయుళ్లను అరెస్టుచేశారు. వీరి నుంచి రూ.59,850 నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. అరెస్టు చేసిన వారిని కోర్టులో హాజరుపరుస్తున్నట్లు తెలిపారు.

అంగన్‌వాడీల్లో నాణ్యమైన విద్యను బోధించాలి

కంబదూరు, జనవరి 3: అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన విద్యను పిల్లలకు అందించాల్సిన బాధ్యత అంగన్‌వాడీ కార్యకర్తలదేనని జడ్పీటీసీ సభ్యుడు కరణం రామమోహన్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని కర్తనపర్తి అంగన్‌వాడీ కేంద్రంలో జడ్పీటీసీతో పాటు టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి అమిలినేని లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి దండా వెంకటేశులు, ఎంపీపీ దండా గోవింద చౌదరి, సర్పంచ్ కె.శివన్న, ఎంపీటీసీ రామాంజినేయులు ఆధ్వర్యంలో ఏకరూప దుస్తులను అందజేశారు. అంగన్‌వాడీలకు ప్రతి విద్యార్థి యూనిఫాంలోనే రావాలన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ శాంతలక్ష్మి, తహసీల్దార్ రఫీక్ అహ్మద్, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.



దుస్తులు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

ప్రమాదాల నివారణపై అప్రమత్తత అవసరం

కళ్యాణదుర్గం రూరల్, జనవరి 3: జనరద్దీ ప్రాంతాల్లో అగ్నిప్రమాదాలు చోటుచేసుకున్నప్పుడు వాటి నివారణపై ప్రతిఒక్కరికి కనీస అవగాహన కల్పించడానికే అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఎస్ఎఫ్ఓ చిన్నప్పయ్య పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని పలు పెట్రోల్ బంకులు, జనరద్దీ ప్రాంతాల్లోను అగ్నిమాపక శాఖ అధికారులు పలు విన్యాసాలు చేపట్టి ప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని ఎలా నివారించాలి అనే దానిపై పెట్రోల్ బంకు సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఎస్ఎఫ్ఓ మాట్లాడుతూ ప్రధానంగా ఆసుపత్రిలో పెట్రోల్ బంకులు, సినిమా థియేటర్లు, బస్టాండుల వద్ద అగ్నిప్రమాదాలు చోటుచేసుకుంటే వాటిని నివారించేందుకు ప్రజలు కనీస అవగాహనతో పాటు అప్రమత్తత అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎఫ్ఓ రహమతుల్లా, రాధాస్వామి, విజయకృష్ణ, షరీఫ్, ప్రసాద్ పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

రాయదుర్గంరూరల్, జనవరి 3 : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, నాగభూషణం, కరెణ్ణ కోరారు. బుధవారం గ్రామదట్ల గ్రామంలో మంత్రి కాలవ శ్రీనివాసులుకు వినతిపత్రం అందించారు. సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగులు పదవీవిరమణ అనంతరం ఎటువంటి ఆర్థిక భద్రత ఉండటం లేదన్నారు.

డీఎస్సీలో అవకాశం కల్పించండి

కళ్యాణదుర్గం టౌన్, జనవరి3: ఉపాధ్యాయ పోస్టుల భర్తీలో భాగంగా విడుదల చేస్తున్న 2017 డీఎస్సీలో టీటీసీ విద్యార్థులకు అవకాశం కల్పించాలని ఏబీవీపీ నా యకులు ఆర్డీవో కార్యాలయ ఏఓ రవీంద్ర కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2015-17 సం వత్సరం టీటీసీ చదువుతున్న విద్యార్థులకు మొదటి సంవత్సరం నుంచి ద్వితీయ సంవత్సరానికి అడుగు పెట్టినా కనీసం పరీక్షలు కానీ నిర్వహించలేదన్నారు. దీంతో టీటీసీ విద్యార్థులకు టెట్‌లో అవకాశం కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు వినోద్‌కుమార్, బసవరాజు, మహేంద్ర, లేపాక్షి, మారుతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మార్పీఎస్

కళ్యాణదుర్గం రూరల్, జనవరి 3: ఆత్మగౌరవం, అధికారం విద్యతోనే సాధ్యమవుతుందని ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొన్నారు. అందుకే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ తాలూకా ఇన్‌చార్జ్ గూబనపల్లి నాగరాజు, జిల్లా అధికార ప్రతినిధి భట్టువానిపల్లి అంజిలు తెలిపారు. ఈ మేరకు బుధవారం స్థానిక ఆర్అండ్‌బీ అతిథిగృహం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకుల రాజకీయ శిక్షణ తరగతులకు సంబంధించిన పోస్టర్లను విడుదలచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం సామాజిక, రాజకీయ అవగాహన పెంపొందించేందుకు ఈనెల 6, 7 తేదీల్లో నాగార్జున సాగర్‌లో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారని, ప్రతిఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షుడు దొణస్వామి, న్యాయవాది అలెగ్జాండర్, ఎంఎస్ఎఫ్ రాజు, వన్నూరుస్వామి, గురుమూర్తి, దాసంపల్లి రవి, తిప్పేస్వామి, ఓబులేషు, చిత్రలింగ, దుర్గేష్, కుళ్లాయప్ప పాల్గొన్నారు.



పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు

విద్యార్థులు అన్ని రంగాల్లోను రాణించాలి

కుందుర్పి, జనవరి 3: విద్యార్థులు విద్యతోనే కాకుండా అన్ని రంగాల్లోను రాణించాలని ఆర్డీవో రామకృష్ణారెడ్డి, డీఎస్పీ వెంకటరమణలు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని తెనగల్లు గ్రామంలో ఏర్పాటు చేసిన జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. అదేవిధంగా యోగాను కూడా చేయించారు. విద్యార్థులు క్రీడల పట్ల మంచి ప్రతిభ కనబరచడంతో ఆర్డీవో రూ. 2,500లు, డీఎస్పీ రూ. 2,500లు విద్యార్థులకు అందజేశారు. జడ్పీటీసీ మల్లికార్జున, ఎంపీపీ దీనమ్మ, ఎంఈఓ చెంద్రాయుడు, సర్పంచ్ క్రిష్ణవేణి, టీడీపీ నాయకులు చెంద్రాయుడు, ధనుంజయ, తదితరులు పాల్గొన్నారు.



వ్యాపారులకు నిమ్మరసం ఇస్తున్న తహసీల్దార్

దీక్ష విరమించిన కూరగాయల వ్యాపారులు

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 3: వారం రోజులుగా రిలే దీక్షలు చేపట్టిన కూరగాయల మార్కెట్ వ్యాపారులు బుధవారం తహసీల్దార్ శ్రీనివాసులు హామీతో దీక్ష విరమించారు. కూరగాయల మార్కెట్ తరలింపు సందర్భంగా చోటుచేసుకున్న సంఘటనల నేపథ్యంలో వారం రోజులుగా కూరగాయల మార్కెట్ బంద్‌చేసి నిరసనలు చేపట్టిన వ్యాపారులతో తహసీల్దార్ చర్చలు జరిపి దీక్షలు విరమింపచేశారు. అభివృద్ధిలో భాగంగా కూరగాయల మార్కెట్ తరలించాల్సి ఉందని, అయితే చట్ట పరిధిలోనే వ్యవహరించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులతో చర్చించి వ్యాపారులకు న్యాయం చేస్తామని, ప్రజలకు ఇబ్బందులకు కలిగించకూడదని తెలియజేయడంతో వ్యాపారులు దీక్ష విరమించారు. దీంతో వారికి తహసీల్దార్ శ్రీనివాసులుతో పాటు రూరల్ ఎస్ఐ నబీరసూల్‌లు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపచేశారు. ఎట్టకేలకు బుధవారం సాయంత్రం కూరగాయల మార్కెట్ తెరుచుకోవడంతో పట్టణప్రజలకు కూరగాయల కోసం పడుతున్న ఇబ్బందులు తొలగిపోయాయి.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 3: భారతీయ సంఘసంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రిగా బడుగు వర్గాల అభున్నతి కోసం కృషిచేసిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బీసీ బాలికల సమీకృత వసతిగృహంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి జయంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఆసంఘం అధ్యక్షులు రమేష్‌గౌడ్, యువజన అధ్యక్షులు అనిల్ కుమార్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఆంజినేయులు, అజయ్, గంగులప్ప, చంద్ర, నాగభూషణ, గంగన్న, ప్రభు, రఘు, అరుణ్, సూరి, తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: మండలకేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో సావిత్రిబాయి పూలే 186 జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మొదటగా ఆమె చిత్రపటానికి పూజలు నిర్వహించారు. ప్రాథమికపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఋషీంద్రమణిని దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున, హరినారాయణ, రామమోహన్, రఘునాథ్, శ్రీవాణి, తులసి, గౌతమి, ఉపాధ్యాయులు రాజన్న, సురేష్ బాబు, సుధాభాయి, ముత్యాలప్ప, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కార వేదిక 'జన్మభూమి'

శెట్టూరు, జనవరి 3: గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని చేపట్టామని ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని చిన్నంపల్లి, బొచ్చుపల్లి గ్రామాల్లో సర్పంచ్‌లు గౌరమ్మ, మల్లేశప్పల ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఉన్నం పాల్గొన్నారు. బొచ్చుపల్లిలో 80మంది లబ్ధిదారులకు వ్యక్తిగత మరుగుదొడ్ల బిల్లులు, రైతులకు పంటనష్ట పరిహారం అందలేదని వైసీపీ నాయకులు అధికారులను ప్రశ్నించారు. అదేవిధంగా చిన్నంపల్లిలో కూడా అర్హులైన వారికి పింఛన్లు మంజూరుచేయలేదని అధికారులను నిలదీశారు. ఎమ్మెల్యే కలుగజేసుకుని అర్హులందరికి అందించేందుకు కృషిచేస్తామనడంతో సమస్య సద్దుమనిగింది. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీచేశారు. అదేవిధంగా మహిళలకు బాండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి తిరుపతయ్య, ఎంపీపీ తిమ్మక్క, జడ్పీటీసీ కవిత, సీనియర్ నాయకులు ఆర్జీ శివశంకర్, తహసీల్దార్ సుబ్రమణ్యం, ఎంపీడీఓ రామచంద్ర, హౌసింగ్ ఏఈ రామమోహన్, ఏఓ దిలీప్‌కుమార్, ఏపీఎం నీలారెడ్డి, పశువైద్యాధికారి ప్రసాద్, మండల కన్వీనర్ తిప్పారెడ్డి, మాజీ మండల కన్వీనర్ రామరాజు, కోఆప్షన్ సభ్యుడు రషీద్ ఖాన్, ఎంపీటీసీలు సరోజమ్మ, రామప్ప, నాయకులు చిత్తప్ప, వెంకటేశులు, మాజీ ఎంపీటీసీ ప్రభాకర్‌రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కంబదూరు: పార్టీలకు సంబంధం లేకుండా పారదర్శకంగా అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించడమే టీడీపీ ధ్యేయమని జడ్పీటీసీ సభ్యుడు కరణం రామమోహన్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని కర్తనపర్తిలో సర్పంచ్ కె. శివన్న అధ్యక్షతన జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధింగా అనంతపురం జిల్లాకు ఇన్‌పుట్ సబ్సీడీ, వాతావరణ భీమా అందించిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. ఇలాంటి తరుణంలో కాస్తో కూస్తో మందికి ప్రభుత్వ పరిహారం అందకపోవడం నిజమేకానీ, దానికి పెద్దగా ప్రతిపక్షాలు విమర్శలు చేయడం శోచనీయమన్నారు. ప్రజల వద్దకే ప్రజాప్రతినిధులు, అధికారులు వచ్చినప్పుడు నేరుగా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషిచేయాలే తప్పా వాదోపవాదాలకు దిగడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పేద ప్రజల అభివృద్ధే టీడీపీ ప్రధాన అజెండాగా పెట్టుకుని ప్రజల్లోకి వెళుతున్నామన్నారు. ప్రతిపక్షాలు ఆరోపణలు చేసే ముందు ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని జడ్పీటీసీ సభ్యుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి అమిలినేని లక్ష్మినారాయణ, టీడీపీ జిల్లా కార్యదర్శి దండా వెంకటేశులు, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు ఆవుల తిప్పేస్వామి, ఎంపీపీ దండా గోవిందచౌదరి, కంబదూరు సర్పంచ్ గాజుల శ్రీరాములు, వైస్ ఎంపీపీ తలారి ఎర్రిస్వామి, మాజీ మండల కన్వీనర్ జీ.కే నరసింహులు, ఎంపీడీఓ శివారెడ్డి, తహసీల్దార్ రఫీక్ అహమ్మద్, సీడీపీఓ శాంతలక్ష్మి, ఉద్యానశాఖ అధికారిణి ఉమాదేవి, ఏఓ విజయ్‌కుమార్, ఏపీఓ హనుమంతరాయుడు, ఎంపీటీసీ రామాంజినేయులు, టీడీపీ నాయకులు రాళ్లపల్లి రామకృష్ణ, ముత్యాలప్ప, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: మండలంలోని బొమ్మగానిపల్లి, కన్నేపల్లి గ్రామాల్లో బుధవారం జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటశేషు, జడ్పీటీసీ గంగమ్మ, సర్పంచ్ తిమ్మప్ప చౌదరి, బీఈ ప్రాజెక్టు వైస్ ప్రెసిడెంట్ సుభాన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కుందుర్పి: మండల పరిధిలోని తెనగల్లు, తూమకుంట గ్రామాలలో రసాభాసగా జన్మభూమి - మాఊరు గ్రామసభలు జరిగాయి. సర్పంచ్‌లు కృష్ణవేణి, చంద్రప్రభల అధ్యక్షతన బుధవారం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఉన్నం పాల్గొన్నారు. మొదటగా అధికారులు సమస్యలను అడిగి తెలుసుకుంటుండగా వైసీపీ, సీపీఐ నాయకులు గ్రామసభలు జరగకుండా నిలిపివేశారు. కొంతసేపు టీడీపీ, వైసీపీ నాయకుల మధ్య వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. ఆర్డీవో రామకృష్ణారెడ్డి కలుగజేసుకుని వైసీపీ నాయకులకు నచ్చచెప్పి మీ సమస్యలు ఏవైనా ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. తూమకుంట గ్రామంలో కూడా తహసీల్దార్, ఆర్‌డబ్ల్యుఎస్ డీఈలతో గ్రామస్తులు వాదోపవాదాలకు దిగారు. గ్రామానికి పంచాయతీ కార్యదర్శి ఉన్నారా లేదా అని ప్రశ్నించారు. విధులు నిర్వర్తించని అధికారులకు ఎందుకు జీతాలు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో తహసీల్దార్ రమేషన్ మాట్లాడుతూ గ్రామాకార్యదర్శితో మాట్లాడి ప్రతిరోజు విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. బెస్తరపల్లి నుంచి కుందుర్పి వరకు ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతిన్నా అధికారులు పట్టించుకోవడంలో నిర్లక్ష్యంగా ఉన్నారని సీపీఐ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మల్లికార్జున, ఎంపీపీ దీనమ్మ, మండల కన్వీనర్ ధనుంజయ, డీఓఎస్పీ వెంకటరమణ, ఎంపీడీఓ ఆరాధ్య, ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీరు నవీన్, ఈఓ విజయకుమారి, ఎంపీహెచ్‌ఈవో తిరుపతయ్య, హౌసింగ్ ఏఈ వినోద్, ఐకేపీ, ఆర్‌డబ్ల్యుఎస్, ఐసీడీఎస్ అధికారులు పాల్గొన్నారు.



శెట్టూరు మండలంలో సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉన్నం

ఎంపీటీసీ గౌసిద్దప్ప, ఎంఈఓ చెంద్రాయుడు, ఏఈ జయకృష్ణ, వెలుగు ఏపీఎం గుణస్వామి, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: ప్రజా సమస్యలు తెలుసుకోడానికి, వాటి పరిష్కారానికి జన్మభూమి - మాఊరు కార్యక్రమం నిర్వహిసున్నట్లు మార్కెట్‌యార్డు చైర్మన్ రామాంజినేయులు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని బోరంపల్లి, మానిరేవు పంచాయతీల్లో ఆయా గ్రామ సర్పంచ్‌ల అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. మార్కెట్‌యార్డు చైర్మన్‌తో పాటు ప్రత్యేక అధికారి నసింహారెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ షాహీనాషా, జడ్పీటీసీ కొల్లాపురప్ప, ఎంపీపీ మంజులా, మాజీ ఎంపీపీ చౌళం మల్లికార్జునలు హాజరయ్యారు. మానిరేవు పంచాయతీలోని ఓబుళాపురం, నుసికొట్టాల, నుసికొట్టాల తాండాలలో సుమారు 450మందికి ఇన్‌పుట్ సబ్సీడీ అందలేదని రైతులు అధికారుల వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. బోరంపల్లిలో గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు. ఈ జన్మభూమి కార్యక్రమాల్లో వైద్యాధికారి రంగనాథ్, ఎంఈఓ విజయకుమారి, ఎంపీహెచ్‌ఈవో తిరుపతయ్య, హౌసింగ్ ఏఈ వినోద్, ఐకేపీ, ఆర్‌డబ్ల్యుఎస్, ఐసీడీఎస్ అధికారులు పాల్గొన్నారు.



కంబదూరు మండలం కర్తనపర్తిలో మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యుడు

కళ్యాణదుర్గం టౌన్: ప్రజారోగ్యాన్ని పరిరక్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, అందులో భాగంగా ఆరోగ్యం - ఆనందమే తమ ముందున్న కర్తవ్యమని ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి పేర్కొన్నారు. పట్టణంలోని 7, 8 వార్డుల్లో కౌన్సిలర్లు సువర్ణమ్మ, వైపీ రమేష్‌ల ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బిక్కి రామలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుతో కలిసి జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్నారులు, కిషోర బాలికలు, గర్భిణీలు, బాలింతల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, నాయకులు బీకే గోవిందప్ప, డిష్ మురళి, దొడగట్ట నారాయణ, డీటీ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.







కుందుర్పిలో సంక్రాంతి కానుకల పంపిణీ - బోరంపల్లిలో మాట్లాడుతున్న మార్కెట్‌యార్డు చైర్మన్ - మానిరేవులో రైతుల వినతి

మందులేవీ..?

అనంతపురం వైద్యం, జనవరి 3: మందుల కొరతతో స్థానిక ప్రభుత్వ సర్వజనాస్పత్రి కునారిల్లుతోంది. బయట కొనుక్కోండి.. అంటూ ఆస్పత్రి వైద్యులు చీటీలు రాయించి.. ఉచిత సలహా ఇస్తున్నారు. దీంతో రోగులు నానా అవస్థలూ పడుతున్నారు. నిజానికి ఆస్పత్రి మెయిన్ స్టోర్‌లో మందులున్నట్లు అధికారులు చెబుతున్నారు. అయితే డిస్పెన్సరీలో మాత్రం లేవని చెప్పి రోగులను వెనక్కి పంపిస్తున్నారు. నాలుగు రోజులుగా ఇదే పరిస్థితి నెలకొంది. అయినా ఆస్పత్రి అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. జిల్లా కేంద్రంలోని సర్వజనాస్పత్రిలోనే పరిస్థితి ఇలా ఉంటే.. ఇక పీహెచ్‌సీల గురించి చెప్పేదేముంటుంది? ప్రతిరోజూ ఆస్పత్రికి వేలాది రోగులు వస్తుంటారు. వారికి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత ఇక్కడి వైద్యాధికారులపై ఉంది. కానీ వారు ఆ విషయం ఏమాత్రం పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. సిబ్బంది మధ్య సమన్వయలోపం, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమే ఇందుకు ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు. నాలుగు రోజులుగా ఈ సమస్యను ఉన్నతాధికారులు పరిష్కరించకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. డాక్టర్లు రాసిన మందులు అందుబాటులో లేకపోవడంతో బయటి నుంచి తెచ్చుకుని కొన్నివార్డుల్లోని రోగులకు వారి సహాయకులు వైద్యచికిత్స చేయించుకుంటున్నారు. అత్యవసర పరిస్థితుల్లో బయట కొనుగోలు చేసి.. రోగికి ఉచితంగా మందులందించాల్సి ఉన్నా ఆ దిశగా వైద్యులు ఆలోచించడం లేదు. కనీసం మందులు లేవనే విషయం కూడా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం లేదు. కొందరు తీసుకెళ్లినా వారు కూడా ఏమాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. ఆస్పత్రికి వచ్చే రోగులకు వైద్యులు మందులు రాయిస్తున్నా.. మందుల కౌంటర్ వద్ద మాత్రం ఒకటిరెండు రకాల మందులిచ్చి.. మిగతావి బయట తెచ్చుకోండని సలహా ఇస్తున్నారు. ప్రసూతి విభాగంలోనూ అదే పరిస్థితి నెలకొంది. గర్భిణీలు తప్పకుండా తీసుకోవాల్సిన ఐరన్, పోలిక్ యాసిడ్ మాత్రలు కూడా అందుబాటులో లేవు.ఈ విషయమై కొందరు వైద్యులు, ఫార్మాసిస్టుల వివరణ కోరగా.. విభాగాల వారీగా కావాల్సిన మందులకు సంబంధించి ఇండెంట్ పెట్టామని, అయినా ఇంకా వాటిని తమకు అందజేయలేదని చెబుతున్నారు. సాధారణ మందులతోపాటు అత్యవసర చికిత్సలకు కావాల్సిన మందులు కూడా ఆస్పత్రిలో లేకపోవడం రోగులను కలవరపెడుతోంది. డబ్బులు చెల్లించి వైద్యం పొందలేని నిరుపేద రోగులు ఇక్కడికి వస్తుంటే.. రూ. వందలు, వేలు వెచ్చించి ప్రైవేట్ దుకాణాల్లో మందులు కొనుగోలు చేయాల్సిన దయనీయ పరిస్థితి నెలకొంది. ఓపీ చీటీలు, వైద్యం, మందుల కోసం.. గంటల తరబడి క్యూలో నిరీక్షించాల్సి రావడం రోగులను మరింత కుంగదీస్తోంది. అలా నిరీక్షించి.. చివరికి కౌంటర్ వద్దకు చేరుకుంటే...కొన్ని మందుల్లేవని వెనక్కి పంపిస్తుండడం వారిని నిరాశకు గురి చేస్తోంది. వెరసి సర్వజనాస్పత్రిలో వైద్యం పొందాలంటే నరక ప్రాయంగా మారుతోంది. ఆస్పత్రిలో వైద్యసేవలు మెరుగుపరచాలని జిల్లా ప్రజాప్రతినిధులు ఎన్నిసార్లు హెచ్చరించినా పరిస్థితిలో ఏమాత్రం మార్పు కనిపించకపోవం విశేషం.

ముందస్తు జాగ్రత్తలు ఏవీ?

ఆస్పత్రికి వచ్చే రోగులను అంచనా వేసి.. ముందస్తుగా ఇండెంట్ పెట్టుకుని మందులు ఆందుబాటులోకి తెచ్చుకుంటే సమస్య ఉండదు. కానీ ఆ దిశగా అధికారులు, వైద్యసిబ్బంది పని చేయడం లేదు. విభాగాల వారీగా స్టాఫ్‌నర్సులు, వైద్యులు తమకు కావాల్సిన మందులను ఎప్పటికప్పుడు నివేదిక రూపంలో ఆస్పత్రి ఉన్నతాధికారికి అందజేస్తే.. ఆ ప్రకారం ఆయన వెంటనే ఆస్పత్రి మెయిన్‌స్టోర్ నుంచి వాటిని తీసుకురావాల్సి ఉంది. అందుకనుగుణంగా ఫార్మాసిస్టులు కూడా తగిన ఇండెంట్ ఇవ్వాలి. మెయిన్ స్టోర్ మందులు ఆందుబాటులో లేకపోతే.. వెంటనే ఏపీ ఎంఎస్ఐడీఎస్ ద్వారా పొందాల్సి ఉంటుంది. అయితే ఆ అధికారులు మాత్రం కోటా అయిపోయిందని చెబుతున్నట్లు సమాచారం. ఇలాంటప్పుడు డీఎంఈతో చర్చించి మందులు సమకూర్చుకుంటే సరిపోతుంది. అయితే వారు ఆ పని చేయలేకపోతున్నారనే విమర్శలున్నాయి. ప్రభుత్వం ప్రతి మూడు నెలలకూ ఒకసారి నిర్ణీత మందులు కేటాయిస్తుంది. ఎన్ని మందులు అవసరమైనా గడువులోగా ఏపీ ఎంఎస్ఐడీఎస్ ఉన్నతాధికారులు అందించాలి. కానీ కోటా పూర్తయిందని చెప్పి చేతులు దులుపుకుంటున్నారు. సరైన సమయంలో ఆస్పత్రి అధికారులు ఇండెంట్ పెట్టకపోవడంతో తరచూ మందుల కొరత ఏర్పడుతోందని తెలుస్తోంది. వారి మధ్య సమన్వయ లోపం కూడా ఇందుకు కారణంగా చెప్పవచ్చు. కాగా.. డిస్పెన్సరీలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. 8మంది ఉండాల్సిన చోట ఆరుగురు మాత్రమే ఉన్నారు. అందులోనూ కొందరు సెలవులో వెళ్లడంతో ఒక కౌంటర్‌ను బంద్ చేశారు. ముందుగానే సిబ్బంది కొరతతో ఇబ్బందులు పడుతోంటే.. ఆస్పత్రి అధికారులు ఒకరిని ఆస్పత్రి మెయిన్ డ్రగ్ సెంటర్‌కు డెప్యుటేషన్‌పై పంపించారని ఫార్మాసిస్టులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.



సిబ్బంది కొరతతో ఒక కౌంటర్‌ను మూసివేసిన దృశ్యం

రెండు రకాల మందులు లేవన్నారు : సూర్యనారాయణ

నాకు తీవ్ర ఆయాసం, దగ్గు ఉండటంతో ఆస్పత్రికి వచ్చాను. ఇక్కడి వైద్యులు పరిశీలించి 5 రకాల మందులు రాశారు. మం దుల కోసం కౌంటర్ వద్దకు వెళ్తే కేవలం మూడు రకాల మందులు మాత్రమే ఇచ్చారు. మిగిలిన రెండు రకాల మందుల్లేవు.. రాలేదు.. బయట కోనుక్కోండి అని చెప్పారు.

మందులు లేవంటా... : మంజుల

మాది ఆత్మకూరు మండలం, బాలవెంకటాపురం గ్రామం. నా 4 నెలల కుమారుడికి చర్మవ్యాధి రావడంతో ఆస్పత్రికి వచ్చాను. డాక్టర్లు రెండు రకాల మందులను రాసివ్వగా లేవని వెనక్కి పంపారు. రూ.100 చార్జీ పెట్టుకుని ఇక్కడి వస్తే బయట మందులను కొనుక్కోవాలని చెప్తున్నారు. బయట కొనుక్కోనే పరిస్థితి ఉంటే ఇక్కడికి ఎందుకు వస్తాం.

ఒక రకం ఇచ్చారు... : ఓబిలేసు

మాది కనగానిపల్లి మండలం దాదలూరు గ్రామం.. కాలిలో దెబ్బతగిలి వాపు రావడంతో వచ్చాను. డాక్టర్లు మూడు రకాల మందులను రాస్తే ఒక రకం మాత్రమే ఇచ్చారు.

మందుల్లేవంటా..: వెంకటమ్మ

నాకు కడుపులో మంట, దగ్గు, జ్వరం ఉండటంతో ఆస్పత్రికి వచ్చాను. వైద్యులు నాలుగు రకాల మందులను రాశారు. ఇక్కడ రెండు రకాలు మాత్రమే ఇస్తున్నారు. మిగిలిన మందులు రాలేదు..బయట తీసుకోండి అని చెబుతున్నారు.

మందుల కొరతపై ఇండెంట్ పెట్టాం : ఫార్మాసిస్ట్ రామక్రిష్ణ, ఓపీ డిస్పెన్సరీ

మందుల కొరతపై ఇండెంట్ పెట్టాం. ఇంకా రాలేదు. సకాలంలో మందులు ఇస్తే సమస్య ఉండదు. రోగులకు మందుల్లేవని చెప్పాలంటే భయంగా ఉంది.

కొన్ని మందులు మాత్రమే లేవు... సూపరింటెండెంట్ జగన్నాథ్, సర్వజనాస్పత్రి

ఆస్పత్రిలో కొన్ని రకాల మందులు మాత్రమే లేవు.. బీ కాంప్లెక్స్ మందులు ఆస్పత్రిలోని మెయిన్ స్టోర్‌లో ఉన్నాయి.. అయితే డిస్పెన్సరీ సిబ్బంది తెచ్చుకోకుండా మందుల్లేవని చెప్తున్నారు. ఇక్కడ లేని మందులను ఎవరూ బయట కొనాల్సిన అవసరం లేదు. నా దృష్టికి తెస్తే బయటి నుంచి కొని ఇస్తాం. ఏపీ ఎంఎస్ఐడీఎస్ అధికారులు కోటా అయిపోయిందని చెబుతున్నారు. నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇస్తే ఆస్పత్రి ఫండ్స్ నుంచి అవసరమైన మందులను కొనుగోలు చేస్తాం. దీనిపై డీఎంఈకీ కూడా తెలియజేశాం.


హాస్పటల్‌లో మందుల కౌంటర్‌లో ఖాళీగా ఉన్న మందుల బాక్సులు

ఆగని నిరసనలు!

అనంతపురం కలెక్టరేట్, జనవరి 3: జన్మభూమి-మాఊరు సభల్లో ప్రజల నిరసనలు ఆగట్లేదు. జిల్లావ్యాప్తంగా పలు ప్రాంతాల్లో రెండోరోజు బుధవారం ఐదో విడత జన్మభూమి కార్యక్రమం కొనసాగింది. పలుచోట్ల ప్రజలు సమస్యలపై నిరసన వ్యక్తం చేశారు. గాండ్లపెంట మండలం వేపరాళ్ల, నల్లచెరువు మండలం పి కొత్తపల్లిలో అర్హులకు ఇళ్లు ఇవ్వకుండా జన్మభూమి కమిటీ సభ్యులు అమ్ముకుంటున్నారని స్థానికులు ఆందోళన చేపట్టారు. రొద్దం మండలం చెరుకూరులో తాగునీటి కోసం ప్రజలు జన్మభూమి సభ వద్ద రోడ్డుపై బైఠాయించారు. అమరాపురం మండలం అల్దాపల్లిలో సంక్షేమ ఫలాలు అర్హులకు అందజేయాలని వైసీపీ నాయకులు నిరసన చేపట్టారు. మడకశిర మండలం అమిదాలగొందిలో టీడీపీ, కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం తలెత్తింది. సోమందేపల్లి మండలం తొంగోడులో తాము సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలివ్వాలని పలువురు రైతులు నిరసన వ్యక్తం చేశారు. గోరంట్ల మండలం కమ్మవారిపల్లిలో స్థానిక సర్పంచ్, మండల కన్వీనర్లు జన్మభూమి సభలోనే వాగ్వాదానికి దిగారు. దీంతో కొద్దిసేపు గందరగోళ వాతావరణం నెలకొంది. బొమ్మనహాల్ మండలం కురవల్లిలో రైతు ఖాతాలకు మూడో విడత రుణ మాఫీ సొమ్ము జమ చేయలని సంబంధిత అధికారులను ఎంపీటీసీ జయరామిరెడ్డి నిలదీశారు. కణేకల్లు మండలం సొల్లాపురంలో తాగునీటి సమస్యపై అధికారులను నిలదీశారు. గుత్తి మున్సిపాలిటీలో సంబంధిత అధికారులు షెడ్యూల్ ప్రకటనలో వింత వైఖరి ప్రదర్శించారు. 10 రోజుల్లో వార్డులన్నీ పూర్తయ్యేలా షెడ్యూల్ ఖరారు చేసుకుని, ఆ మేరకు సభలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత అధికారులు రోజూ మూడు వార్డుల్లో సభలు నిర్వహిస్తూనే.. మిగతా వార్డుల్లోనూ షామియానాలు, కుర్చీలు వేసి ఒకరిద్దరు అధికారులను కూర్చోబెడుతున్నారు. తద్వారా అసలైన షెడ్యూల్ మేరకు ఎక్కడ జరిగే జన్మభూమికి వెళ్లాలో తెలియక స్థానికులు అయోమయ పడుతున్నారు. మరోవైపు ఆయా వార్డుల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు అధికారులు ఖాళీగా కూర్చోవాల్సి వస్తోంది. బుధవారం 2, 12, 22 వార్డుల్లో సభలు నిర్వహించడంతోపాటు మిగతా వార్డుల్లోనూ ఒక్కో అధికారిని ఉంచడం గమనార్హం.

మంత్రులు, ఎమ్మెల్యేల హాజరు..

జిల్లా ఇన్‌చార్జి మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు.. ధర్మవరం ఎమ్మెల్యే గొనుగుంట్ల సూర్యనారాయణతో కలిసి బత్తలపల్లి మండలం మాళ్యవంతంలో ఏర్పాటు చేసిన జన్మభూమిలో పాల్గొన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత కనగానపల్లి మండలం మామిళ్లపల్లిలో, రాష్ట్ర సమాచార, గ్రామీణ గృహ నిర్మాణ శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు డి హిరేహాళ్ మండలం మురడి, రాయదుర్గం మండలం గ్రామదట్లలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. ప్రభుత్వ చీఫ్ విప్ పల్లె రఘునాథ్‌రెడ్డి పుట్టపర్తిలో, శాసన మండలి చీఫ్ విప్ పయ్యావుల కేశవ్ వజ్రకరూరు మండలం చాబాల, విడపనకల్లు మండలం వేల్పుమడుగు, జనార్దనపల్లిలో పాల్గొన్నారు. విప్ యామినీబాల యల్లనూరులో, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి, మేయర్ స్వరూప అనంత నగరంలో, పెనుకొండ ఎమ్మెల్యే పార్థసారథి రొద్దం మండలం చెరుకూరు, చిన్నవంతూరు, కదిరి ఎమ్మెల్యే చాంద్‌బాషా నల్లచెరువు మండలం ఎం అగ్రహారం, తలుపుల మండలం ఓజులపల్లి, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి బ్రహ్మసముద్రం మండలం కన్నేపల్లి, బొమ్మగానిపల్లి, గుంతకల్లు ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ గుంతకల్ టౌన్, తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి తాడిపత్రిలో, మడకశిర ఎమ్మెల్యే ఈరన్న అమరాపురంతోపాటు మడకశిర పట్టణం మూడో వార్డులో కలెక్టర్ వీరపాండ్యన్‌తో కలిసి హాజరయ్యారు. ఆయా జన్మభూమి కార్యక్రమాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఇప్పటి వరకు కల్పించిన లబ్ధిపై ప్రజాప్రతినిధులు ప్రజలకు వివరించారు. పలు సమస్యలపై స్థానికుల నుంచి అర్జీలు స్వీకరించారు. రెండో రోజు కూడా జన్మభూమి వివరాల కోసం జిల్లా యంత్రాంగం నిరీక్షించాల్సి వచ్చింది. నిబంధనల మేరకు సాయంత్రం 6 గంటల్లోపు వివరాలన్నీ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉండగా... రాత్రి వరకు పూర్తి సమాచారం అందకపోవటం గమనార్హం.


జన్మభూమిలో నిరసన తెలుపుతున్న రాప్తాడు మండలం కొత్తపల్లి సర్పంచ్ మోహన్‌రెడ్డి


కంబదూరు మండలం కర్తనపర్తిలో వాగ్వాదానికి దిగిన కాంగ్రెస్, వైసీపీ వర్గీయులు

ట్రాక్టర్.. టెర్రర్!





మృతిచెందిన ఈశ్వరప్ప, ఆదెప్ప (ఫైల్ ఫొటో)

జిల్లాలో వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరి మృతి..

రెండింటికీ కారణం ట్రాక్టరే..

కర్ణాటకలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంకాల్‌రెడ్డికి తీవ్ర గాయాలు..

హిందూపురం టౌన్/తాడిమర్రి/ నార్పల, జనవరి 3: ట్రాక్టర్.. మృత్యు శకటంగా మారింది. జిల్లాలో రెండు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మరణించారు. రెండు ప్రమాదాలకూ కారణం ట్రాక్టరే కావటం శోచనీయం. కర్ణాటకలో దేవనహళ్ళి వద్ద బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంకాల్‌రెడ్డి కారును వెనుక నుంచి టిప్పర్ ఢీకొన్న ప్రమాదంలో ఆయన తీవ్రంగా గాయపడ్డారు.

హిందూపురం పట్టణంలోని పెనుకొండ రోడ్డులో గల కట్టకాలువ సమీపాన బుధవారం సాయంత్రం ద్విచక్రవాహనాన్ని వెనుకవైపు నుంచి నీళ్ల ట్యాంకర్ ఢీకొనటంతో ఒకరు మృతిచెందగా.. మరొకరు గాయపడ్డారు. పరిగి మండలం ఊటకూరుకు చెందిన ఈశ్వరప్ప(55) చౌడేశ్వరీ కాలనీలో కూరగాయల వ్యాపారం చేస్తుండేవాడు. బుధవారం సాయంత్రం చౌడేశ్వరీ కాలనీకి చెందిన యువకుడు శ్రీనివాసులు ద్విచక్రవాహనంలో పట్టణంలోకి వస్తుండగా.. వెనుకవైపు నుంచి నీళ్ల ట్యాంకర్ వేగంగా వచ్చి, ఢీకొంది. దీంతో వెనుక కూర్చున్న ఈశ్వరప్ప కిందపడటంతో అతడిపై ట్రాక్టర్ దూసుకెళ్లింది. అతడిని వెంటనే ప్రభుత్వాస్పత్రికి తీసుకొచ్చి, చికిత్సలు చేస్తుండగా మృతిచెందాడు. శ్రీనివాసులుకు స్వల్ప గాయాలయ్యాయి. నీళ్ల ట్యాంకర్ డ్రైవర్ షేక్ అబ్రహం మద్యం మత్తులో వేగంగా వచ్చి ద్విచక్రవాహనాన్ని ఢీకొన్నట్లు వన్‌టౌన్ సీఐ చిన్నగోవిందు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈశ్వరప్పకు భార్య నాగమ్మ, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

ట్రాక్టర్ బోల్తా పడి ఒకరు..

నార్పల మండలం గంగనపల్లి క్రాస్‌లో ట్రాక్టర్ బోల్తా పడి ఒకరు మరణించగా.. డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. తాడిమర్రి మండలం కునుకుంట్ల బీసీ కాలనీకి చెందిన ఆదెప్ప (34) తనకు మంజూరైన ఎన్టీఆర్ గృహ నిర్మాణానికి సంబంధించిన సామగ్రి కొనుగోలుకు తాడిపత్రి వెళ్లాడు. కడ్డీలు ఇతర సామగ్రి తీసుకుని, మంగళవారం సాయంత్రం ట్రాక్టర్‌లో బయల్దేరాడు. గంగనపల్లి క్రాస్ సమీపాన ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడటంతో ఆదెప్ప తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని అనంతపురం సర్వజనాస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం నిమిత్తం బుధవారం ఉదయం బెంగుళూరు తీసుకెళ్తుండగా.. మార్గమధ్యలో మృతి చెందాడు. ఇతడికి భార్య లక్ష్మీదేవి, ఆరేళ్ల కూతురు హర్షిత, నాలుగేళ్ల కుమారుడు హరి ఉన్నారు. ట్రాక్టర్ డ్రైవర్ రామయ్య కూడా తీవ్రంగా గాయపడి, బెంగుళూరులో చికిత్స పొందుతున్నాడు. ఆదెప్ప భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు నార్పల ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడికి తీవ్ర గాయాలు



చికిత్స పొందుతున్న అంకాల్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, జనవరి 3: బీజేపీ జిల్లా అధ్యక్షుడు జంగంరెడ్డి అంకాల్‌రెడ్డి బుధవారం కర్ణాటకలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. అంకాల్‌రెడ్డి సఫారీ వాహనంలో బెంగుళూరు నుంచి తాడిపత్రికి వస్తుండగా.. కర్ణాటకలోని దేవనహళ్ళి వద్ద వెనుక నుంచి టిప్పర్ ఢీకొంది. దీంతో కారు బోల్తాపడి, అంకాల్‌రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. ఆయనతోపాటు కారులో ప్రయాణిస్తున్న మడకశిరకు చెందిన బీజేపీ నాయకులు ధనరాజ్, మరోవ్యక్తి గాయపడ్డారు. అంకాల్ రెడ్డి బెంగళూరులో చికిత్స పొందుతున్నారు.

గంగమ్మ ఆలయంలో హుండీ చోరీ

పెద్దవడుగూరు, జనవరి 3: మండలంలోని జీ కొత్తపల్లిలో ఉన్న గంగమ్మ దేవాలయంలో మంగళవారం రాత్రి దొంగలు పడి, హుండీని అపహరించుకెళ్లారు. ఆలయం గేట్లు పగులకొట్టి లోపలికి చొరబడ్డారు. బీరువాను ధ్వంసం చేశారు. అమ్మవారికి అలంకరించిన గిల్టు నగలను అపహరించుకుపోయారు. బుధవారం ఉదయం గ్రామస్థులు ఆలయానికి వెళ్లి చూడగా.. తలుపులు ధ్వంసమై ఉన్నాయి. లోపల బీరువా తెరిచి ఉండటాన్ని బట్టి చోరీ అయినట్టు గ్రహించారు. గ్రామ పరిసర ప్రాంతాల్లో హుండీ కోసం గాలించారు. చోరీపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంవత్సర కాలంగా హుండీని తెరవలేదనీ, దాదాపు రూ.10వేల నగదు ఉంటుందని గ్రామస్థులు తెలిపారు.

వేర్వేరు చోట్ల ఇద్దరి ఆత్మహత్య

ధర్మవరంఅర్బన్/గుమ్మఘట్ట, జనవరి3: జిల్లాలో వేర్వేరుచోట్ల బుధవారం ఇద్దరు ఆత్మహత్య చేసుకున్నారు. ధర్మవరం పట్టణంలోని శారదానగర్‌కు చెందిన పరమేశ్, కోమల దంపతుల కుమారుడు, చేనేత కార్మికుడు బాలసుబ్రహ్మణ్యం (23) బయట వేరే పని చేస్తూ.. ఇంట్లో మగ్గం కూడా నేసేవాడు. చీరలకు గిట్టుబాటు ధర లభించక అప్పులపాలయ్యాడు. వాటిని తీర్చే మార్గం కనిపించలేదు. ఇదే విషయమై.. తరచూ కుటుంబ సభ్యులతో ఆవేదన చెందేవాడు. ఈ నేపథ్యంలో తీవ్ర మనస్తాపం చెంది, బుధవారం ఉదయం ఇంట్లో ఎవరూలేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకుని, మరణించాడు. జమేదార్ నూర్‌మహ్మద్ ఘటనాస్థలాన్ని పరిశీలించి, శవాన్ని పోస్టుమార్టంకి తరలించారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేపట్టారు.



మరణించిన బాలసుబ్రహ్మణ్యం (ఫైల్)

ఇంటర్ విద్యార్థిని..

తల్లిదండ్రులు మందలించారని గుమ్మఘట్ట మండలం చెరువుదొడ్డి గ్రామంలో బుధవారం ఇంటర్ విద్యార్థిని శ్రావణి (17) ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని, మరణించింది. నాయకుల లింగమ్మ, గోవిందప్ప దంపతుల కుమార్తె శ్రావణి రాయదుర్గం బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుండేది. కళాశాల నుంచి రాగానే.. ఇంట్లో పనిచేయటం లేదంటూ తల్లిదండ్రులు మందలించడంతో మనస్థాపం చెందిన శ్రావణి చీరతో ఫ్యాన్‌కు ఉరేసుకుని, మరణించింది. ఆత్మహత్యపై ఎస్ఐ రాఘవేంద్ర కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని రాయదుర్గం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

పురంలో మట్కా డాన్ అరెస్టు



మట్కా డాన్ ఖాదర్‌బాషా, బీటర్ల అరెస్టు వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

హిందూపురం టౌన్/కదిరి, జనవరి 3: జిల్లాలో మట్కా డాన్‌గా పేరొంది హిందూపురంలో కార్యకలాపాలు సాగిస్తున్న బాబాజాన్ అలియాస్ చికెన్‌బాబాను పోలీసులు అరెస్టు చేశారు. ఆ వివరాలను రూరల్ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వెల్లడించారు. పట్టణంలోని మేళాపురానికి చెందిన చికెన్‌బాబాతోపాటు ఇస్మాయిల్, ప్రసన్న బుధవారం మణేసముద్రం వద్ద మట్కా నిర్వహిస్తుండగా.. రూరల్, టూటౌన్ ఎస్ఐలు శేఖర్, మహానంది... సిబ్బందితో కలిసి దాడి చేసి, వారిని పట్టుకున్నారు. రూ.83 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఇదివరకు కూడా చికెన్‌బాబా పోలీసులకు పలుసార్లు పట్టుబడ్డాడు. కొంతకాలంగా పట్టణానికి దూరంగా ఉన్న ఇతడు మరోసారి హిందూపురంలో మట్కా రాస్తూ పట్టుబడటం గమనార్హం.

కదిరిలో..

పట్టణంలో మట్కా నిర్వహిస్తున్న ఖాదర్ బాషాతోపాటు ఇద్దరు బీటర్లను అరెస్టు చేసి, వారి నుంచి రూ.50 వేల నగదు, మట్కా చీటీలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అర్బన్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో అరెస్టు వివరాలను సీఐ గోరంట్ల మాధవ్ వెల్లడించారు. ఖాదర్ బాషా గతంలో కూడా మట్కా నిర్వహిస్తుండటంతో మూడు నెలల క్రితం జిల్లా కలెక్టర్, ఎస్పీలు అతడిపై ఆరునెలల జిల్లా బహిష్కరణ విధించారు. వాటిని బేఖాతరు చేస్తూ.. ఖాదర్‌బాషా పట్టణంలోకి ప్రవేశించి, తిరిగి మట్కా నిర్వహిస్తున్నట్లు డీఎస్పీ శ్రీలక్ష్మికి సమాచారం అందింది. ఆమె ఆదేశాల మేరకు బుధవారం నానా దర్గా వద్ద ఉన్న ఖాదర్‌బాషాతోపాటు బీటర్లు ఖలీల్, బావన్‌ను అరెస్టు చేశారు. వారిని కోర్టులో హాజరు పరచగా.. జిల్లా బహిష్కరణ ఉత్తర్వులను బేఖాతరు చేయటంతోపాటు మట్కా నిర్వహిస్తున్న ఖాదర్ బాషాకు మూడు నెలల జైలు శిక్ష, రూ.వెయ్యి జరిమానా, చెల్లించని పక్షంలో మరో నెల రోజులు జైలు శిక్ష అనుభవించేలా మేజిస్ట్రేట్ వాణి తీర్పు చెప్పారని సీఐ వివరించారు. సమావేశంలో ఎస్ఐలు హేమంత్‌కుమార్, గోపాలుడు, కానిస్టేబుళ్లు, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్తం

బాలికపై అత్యాచారం కేసులో యావజ్జీవం

అనంతపురం లీగల్, జనవరి3: బాలికపై అత్యాచారం కేసు నిందితుడు సాకే శ్రీరాములుకు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ స్థానిక అదనపు జిల్లా సెషన్స్ కోర్టు తీర్పు చెప్పింది. గార్లదిన్నె మండలం కల్లూరుకు చెందిన అనాథ బాలిక పెదనాన్న సంరక్షణలో ఉండేది. బత్తలపల్లి ఆర్డీటీ హైస్కూల్‌లో చదువుతూ.. అక్కడే పిల్లల గృహంలో ఉండేది. ఆర్డీటీ వాహనంలో రోజూ బడికి వెళ్లేది. 2017లో పదో తరగతి పరీక్షల కారణంగా పాఠశాల సమయంలో మార్పు రావటంతో విడిచి వెళ్లేది. 2017 మార్చి 17న విద్యార్థిని పాఠశాలకు వెళ్తుండగా.. శ్రీరాములు బలవంతంగా లాక్కెళ్లి అత్యాచారం చేశాడు. అనంతరం ఆర్డీటీ ఆస్పత్రి వద్ద వదిలెళ్లాడు. విద్యార్థిని విషయం హాస్టల్ వార్డెన్‌కు తెలిపింది. ఆమె పెదనాన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, నిందితుడిని అరెస్టు చేశారు. 20 మంది సాక్షులను విచారించగా.. నిందితుడిపై నేరం రుజువు కావటంతో యావజ్జీవ కారాగార శిక్ష, రూ.50 వేల జరిమానా విధిస్తూ జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి శశిధర్‌రెడ్డి తీర్పు వెలువరించారు.

యువకుడి దారుణ హత్య



మృతిచెందిన పందుల రాజు

తాడిపత్రిరూరల్, జనవరి 3: పట్టణ సమీపంలోని పాత పెన్నా బ్రిడ్జి వద్ద బుధవారం తెల్లవారుజామున పందుల రాజు (25)ను దారుణంగా హత్య చేశారు. చింతాకు హుసేన్‌తో పాటు స్నేహితులు కలిసి బండరాళ్లతో కొట్టి హత్య చేశారని రూరల్ సీఐ సురేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని పోరాట కాలనీకి చెందిన పందుల రాజు, శివ, హుసేన్ స్నేహితులు. వీరు గతంలో చిన్నాచితకా చోరీల్లో భాగస్వాములు. ఓ మహిళ వివాహేతర సంబంధం వీరి మధ్య చిచ్చు రేపింది. ఈ నేపథ్యంలోనే హత్య చేసి ఉంటారన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పందుల రాజు స్నేహితుల కోసం గాలిస్తున్నట్లు సీఐ తెలిపారు.

పిచ్చి కుక్క స్వైర విహారం

యాడికి, జనవరి 3: మండల కేంద్రంలో బుధవారం పిచ్చికుక్క స్వైర విహారం చేసింది. 19 మందిని గాయపరచింది. వీరిలో 12 మంది పురుషులు, 6 మంది మహిళలు, ఒక బాలిక ఉన్నారు. స్థానిక పాత పోలీస్‌స్టేషన్ వీధి, ఆస్పత్రి కాలనీ, రాఘవేంద్ర కాలనీ, కొండకింద వీధి తదితర ప్రాంతాల్లో పిచ్చికుక్క కనపడిన వారినల్లా కరచింది. పాత పోలీసు స్టేషన్ వద్ద స్థానికులు గుంపులుగా చేరి పిచ్చికుక్కను రాళ్లతో కొట్టి, చంపారు. ఒకేరోజు 19 మందిని కుక్క కరవటంతో చికిత్స పొందడానికి వచ్చిన వారితో ప్రభుత్వాస్పత్రి కిక్కిరిసిపోయింది.



ఆర్ట్ మాస్టర్ చింతా



బొమ్మల బ్రహ్మ...!

మదిలోని భావాలకు రూపమిస్తే ఆయన బొమ్మవుతుంది. ఆధ్యాత్మికతకు రూపం ఇలాగే నంటూ ఆయన కుంచె చెబుతుంది. ధ్యాన రూపం ఇలాగే ఉంటుందంటూ ఆ చిత్తరువు రుజువు చూపుతుంది. ఆయనే చింతా వెంకటేశ్వర్లు. చిన్నప్పుడు ఆటలా నేర్చుకున్న కళతో అత్యున్నత శిఖరాలను అధిరోహించిన గురువు ఆయన. ఒక్కో చిత్రాన్ని ఒక్కో కావ్యం లా మలచి తనలోని కళాతృష్ణను చల్లార్చుకున్నాడు. ప్రశంస లను అనుక్షణం ఇంధనంగా మలుచుకుని ఎన్నో అవార్డులను అందుకున్నాడు. చిత్రకళతో ఉపాధ్యాయుడిగా భుక్తి పొంది భక్తిగా ఎందరో శిష్యులకు ఆ కళను బోధించారు.

- **ఊహలకు ప్రాణం**
- **చిత్రాలతో పలు పుస్తకాలకు రూపం**
- **కుంచె నుంచి జాలువారిన అద్భుత చిత్రాలు**
- **ఎందరినో చిత్రకారులుగా మార్చిన గురువు**
- **మాజీ రాష్ట్రపతి కలాం, సీఎం చంద్రబాబుతో అవార్డుల స్వీకరణ**
- **కళా తపస్వి విశ్వనాథ్, 'చాగంటి' ప్రశంసలు పొందిన రిటైర్డ్ ఆర్ట్ మాస్టర్ చింతా వెంకటేశ్వర్లు**

అనంతపురం కార్పొరేషన్, జనవరి 3 : కవి కాంచని చోట రవికాంచును.. అన్నారు పెద్దలు. అలాంటి కవి ఊహలు, మాటలకందని అద్భుత భావాలకు తన కుంచెతో ప్రాణ ప్ర తిష్ట చేశాడు ఓ చిత్రకారుడు. ఆయనే అనంతపురం నగరానికి చెందిన ఆర్ట్ మాస్టర్ చింతా వెంకటేశ్వర్లు. 8 ఏళ్ల ప్రాయంలో తన మదిలో బీజం వేసుకున్న చిత్ర కళ చిన్న మొక్కలా మొదలై మహా వట వృక్షంగా ఎదిగింది. జిల్లా నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయి ఉత్తమ అవార్డులు అందుకునే స్థాయికి ఆ యనను తీసుకెళ్లింది. తన అద్భుత ప్రతిభతో సీఎం, రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. చిత్రాలకు, బొ మ్మలకు తన కుంచెతో రంగులు అద్దుతూ బొమ్మల బ్రహ్మగా పేరుగడించారు. చింతా వెంకటేశ్వర్లు.



చిన్నప్పటి నుంచి చిత్రలేఖనం వైపు....

చింతా వెంకటేశ్వర్లు. రిటైర్డ్ ఆర్ట్ మాస్టర్. గుంతకల్లులో నిరుపేద కుటుంబంలో చింతా లక్ష్మమ్మ, చింతా ఆదినారా యణ దంపతులకు 1957లో జన్మించారు. అయితే చిన్నప్పటి నుంచి కూడా వైవిధ్యమైన చిత్రాలు, బొమ్మలను చూస్తే వాటిపట్ల అమితంగా ఆకర్షితుడయ్యేవాడు. తన చిన్నాన్న ఫైన్ఆర్ట్స్ గీస్తుండటంతో వాటిని తదేకంగా గమనించేవాడు. ఈక్రమంలో 8 ఏళ్ల వయస్సులో మూడవ తరగతి చదువుతున్నప్పటి నుంచే తనూ బొమ్మలు గీయడం ప్రారంభించారు. అ యితే చిన్న అలవాటుగా మొదలైన ఆయన ఆలోచన...అద్భుత చిత్రాలకు పురుడు పోస్తుందనుకోలేదు. అదే తన వృత్తి, ప్రవృత్తి అవుతుందని ఆయన ఊహించలేకపోయారు. బీఏ, బీఈడీ వరకూ చదివారు. ఈ క్రమంలో ఆర్ట్స్ మాస్టర్గా ఆయ నకు ఉద్యోగం వచ్చింది. జిల్లాలోని కనగానపల్లి, కేశాపురం, ఆత్మకూరు, అనంతపురం నగరంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్ట్స్ మాస్టర్గా పనిచేశారు. తనలోని కళతో వందలాది చిత్రాలను ఆవిష్కరించారు.



చింతా వెంకటేశ్వర్లు వేసిన పెయింటింగ్

ఒక్కో చిత్రం...ఒక్కో దృశ్యకావ్యం...

చింతా వెంకటేశ్వర్లు గీసిన ఒక్కో చిత్రం ఒక్కో దృశ్యకా వ్యంగా నిలిచింది. ధ్యానయోగం పేరుతో ఆధ్మాత్మిక, ధ్యాన, యోగ సమయాల్లో జీవుడి పరిస్థితిని అద్దం పట్టేలా చిత్ర రూపం ఇచ్చారు. అలాంటి చిత్రాలతో పుస్తకాన్ని రూపొందించి గత ఏడాది జూన్లో ఆవిష్కరించారు. ఆయన గీసిన ధ్యానయోగం పుస్తకంలోని సూర్య నమస్కారాలు, దేశంలోని ప్రాణశక్తి కేంద్రాలు, జీవ బ్రహ్మైక్య రాజయోగం, నిమీల నేత్ర ధ్యాన స్థితులు, జీవ షట్చక్ర దర్శనం వివరిస్తూ ఆయన గీసిన చిత్రాలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. అదేవిధంగా సద్గురు సాయి బాబా చిత్రమాలిక పలువురు ప్రముఖల చేత విశేషంగా ప్రశంసలు పొందింది. ఆయన తన చిత్రలేఖన సేవను పలు ప్రభుత్వ కార్యక్రమాలకు కూడా వినియోగించా రు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో బాలసాహిత్యం అనే పుస్తకానికి చిత్రాలు గీయించి, అందించారు. అదేవిధంగా సాక్షరతా భారత్, బంగారు బాట, డీపెప్ పథకానికి సంబంధించిన చదువు పుస్తకానికి తన వంతుగా బొమ్మలు గీయించి అందించారు.





హైదరాబాదులో ఆర్ట్గ్యాలరీని పరిశీలిస్తున్న అప్పటి మంత్రి గీతారెడ్డి, పక్కన వెంకటేశ్వర్లు.. అప్పటి సీఎం చంద్రబాబు చేతుల మీదుగా రాష్ట్ర అవార్డు అందుకుంటూ...

పలు ప్రదర్శనలు...

తాను గీసిన చిత్రాలను, చిత్ర మాలిక పుస్తకాలను ఆయన పలు ప్రాంతాల్లో ప్రదర్శించారు. 1994లో గాంధీ జయంతిని పురస్కరించుకుని అనంతపురంలోని లలిత కళా పరిషత్లో, 2004లో హైదరాబాద్లోని రవీంద్రభారతిలో ప్రదర్శనలు ఇచ్చారు. వీటిని వీక్షించిన పలువురు రాజకీయల ప్రముఖులు, చిత్రలేఖన రంగంలోని ఉద్దండులు కూడా ఆయనలోని చిత్రలేఖన నైపుణ్యానికి ప్రశంసల వర్షం కురిపించారు. ఆర్ట్ మాస్టర్గా పదవీ విరమణ పొందినా...తనలోని కళ సజీ వంగా ఉండాలంటూ మరో 20 మంది విద్యార్థులకు ధారపోసి, ఆర్ట్స్ మాస్టర్లుగా తయారు చేశారు.




అప్పటి ప్రధాని వద్ద గ్రూప్ఫొటో



అప్పటి రాష్ట్రపతి అబ్దుల్కలాం చేతుల మీదుగా జాతీయ అవార్డు అందుకుంటూ....

రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవార్డులు...

చిత్రలేఖనంలో విశేషమైన ప్రతిభ చూసిన చింతా వెంకటే శ్వర్లును జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డులు వరించాయి. 1995లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ(ఆర్ట్ మాస్టర్) అవార్డు, 1997లో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ(ఆర్ట్ మాస్టర్) అవార్డు, 2006లో ఉత్తమ ఉపాధ్యాయ(ఆర్ట్ మాస్టర్) అవార్డు అందుకున్నారు. 1997లో అప్పటి ముఖ్యమంతి చంద్రబాబునాయుడు, 2006లో అప్పటి రాష్ట్రపతి అబ్దుల్ కలాం చేతుల మీదుగా రాష్ట్ర జాతీయ స్థాయి అవార్డులు, ప్రశంసా పత్రాలు స్వీకరించారు. వీటితో పాటు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో సైన్స్ ఫెయిర్స్లో పాల్గొని ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థాయి బహుమతులు పొందారు.



ఆ ముగ్గురి ప్రశంసలు మరువలేనివి

నా చిన్నతనంలోనే చిత్రలేఖనంపై ఆసక్తి ఏర్పడింది. ఇప్పటి వరకూ వందలాది చిత్రాలు గీశా. పలు చిత్రమాలికలు రూ పొందించా. అయితే అభిలాషతో ఈ రంగంలో అడుగిడటంతో ఏనాడూ నిరాసక్తి కలగలేదు. నాలోని కళను గుర్తించి అరుంధతి అనే సీనియర్ హెడ్ మాస్టర్ ప్రోత్సహించింది. తాను చిత్రమాలిక పుస్తకం రూపొందించడానికి ప్రముఖ ఆర్ట్ మాస్టర్ సాయి కృష్ణ స్ఫూర్తిగా నిలిచారు. అయితే జాతీయ స్థాయి అవార్డు అందుకుంటున్న సమయంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం అప్యాయంగా మాట్లాడించిన తీరు, విశ్వనాథ్ గారి ప్రశంస, ప్రముఖ ఆర్ట్ మాస్టర్ సాయి కృష్ణ అభినందనలు నా జీవితంలో మరువలేను.

- చింతా వెంకటేశ్వర్లు,
రిటైర్డ్ ఆర్ట్ మాస్టర్



"చింతా " చిత్రకళపై ప్రముఖుల వ్యాఖ్యలు...

'అపారమైన తన భక్తి ప్రపత్తులను ఇలా సచిత్రార్పణంగా మలుచుకున్న చిరంజీవి వెంకటేశ్వర్లు ధన్యజీవి. తను మనస్సులో దర్శించుకున్న స్వామిని సజీవంగా మన ముందు ఇలా నిలిపిన ఆయన ఒక వేద శిల్పి, అపరబ్రహ్మ'

-విశ్వనాథ్, కళా తపస్వి

'కొందరు సంగీత సాధనలో, మరికొందరు కవిత్వంలో, ఇంకొందరు చిత్రలేఖనంలో ఇలా సరస్వతీ కటాక్షాన్ని అంది పుచ్చుకునేందుకు అర్హతను సాధిస్తారు. ఎందరో మహాను భావుల సూక్తులను క్రోడీకరించి, ఆయా అక్షరాలకు రేఖా రూపం ఇవ్వడమనేది అంత తేలికైన విషయం కాదు. తనలో ప్రచోదకమైన ఆలోచనలకు అనుగుణంగా, బొమ్మలు గీయడంలో చింతా వెంకటేశ్వర్లు చూపిన ప్రతిభ ప్రతి పుటలోనూ, చాలా విస్పష్టంగా గోచరిస్తోంది. ఆయనలో ఈ ఈశ్వర ప్రసాదిత విద్వత్తు కలకాలం నిలిచి ఉండాలని మనసారా ఆకాంక్షిస్తున్నా'

- చాగంటి కోటేశ్వరరావు, ప్రవచన బ్రహ్మ





కానరాని తోలుబొమ్మ

ఆటకు తెర!



తెరపై తోలుబొమ్మలను ఆడిస్తున్న దృశ్యం

తోలుబొమ్మల ఆటంటే 90 ఆమడలు వెళ్లయినా చూడాలనేవారు పెద్దలు. ప్రస్తుతం ఆమడ కూడా వెళ్లే పరిస్థితిలో జనం లేరు. ఆ ఆటంటే అంతే వేగంతో వెనక్కి వచ్చేస్తారు కూడా. ఇందుకు కారణం పాశ్చాత్య పోకడలే. ఆ కళ ఆదరణ కోల్పోయింది. ధర్మవరం మండలంలోని నిమ్మలకుంట గ్రామం తోలుబొమ్మలకు పుట్టిల్లు. ఒకప్పుడు సంక్రాంతి వచ్చిందంటే గ్రామాల్లో తోలుబొమ్మలాట ఆడించేందుకు ఆయా ఊళ్లవారు పోటీపడేవారని గ్రామానికి చెందిన కళాకారులు చెబుతున్నారు. తెల్లవార్లూ తోలుబొమ్మలాటను ఆనందంగా తిలకించేవారట. తెల్లవారగానే మహిళలే స్వచ్ఛందంగా డబ్బు, ధాన్యం తీసుకొచ్చి, సమర్పించేవారు. ప్రస్తుతం సంక్రాంతి దగ్గర పడుతున్నా.. తోలు బొమ్మలాట ఆడించే వారే కరువయ్యారని కళాకారులు వాపోతున్నారు. అక్కడక్కడా ఉనికి చాటుకోవడానికి కొందరు గ్రామస్థులు సంక్రాంతికి తోలుబొమ్మలు ఆడిస్తుంటారట. విచిత్రమేమిటంటే.. పాశ్చాత్య మోజులు పడి, ఇక్కడి వారు తోలుబొమ్మలాటను నిరాదరిస్తుంటే.. పాశ్చాత్య దేశాల వారు మాత్రం విపరీతంగా ఆదరిస్తున్నారు. ఇక్కడి కళాకారులు విదేశాలకెళ్లి, ప్రదర్శనలిస్తుండటం గమనార్హం.

(ధర్మవరం, జనవరి 3)

పల్లవించే.. పాల పొంగులు..

నాటి సంపదేదీ?



కొత్త కుండలో పాలపొంగు

సంక్రాంతి పండుగలో పాలపొంగుల సంబరాన్ని రైతులు ఆనందోత్సాహాల నడుమ చేసుకుంటారు. గతంలో ప్రతి ఇంటి వద్ద 20, 30 ఆవులు, గేదెలుండేవి. వాటి పాలను పితికి, ఆహార అవసరాలకు ఉపయోగించుకునేవారు. అందుకు గౌరవ సూచకంగా సంక్రాంతి పర్వదినాన పాలపొంగుల పేరుతో ఉత్సవం చేసుకునేవారు. తెల్లవారుజామునే నిద్రలేచి స్నానాదాలు గావించి, ఉపవాస దీక్షతో పాలను పితికేవారు. ఆ తరువాత ప్రత్యేకంగా ఇంటిముందు పొయ్యి ఏర్పాటు చేసి, చుక్క నీరు కూడా కలవని పాలను కొత్త కుండలో వేసి, మరగ బెట్టేవారు. పాలు కాగిన తరువాత ఏవైపు పొంగితే వారు నిర్ణయించుకున్న మేరకు రాబోయే రోజులు మంచివి, చెడ్డవిగా విశ్వసించేవారు. ఆ పాలను అందరికీ ప్రసాదంగా పంచేవారు. కొందరు వాటిని తీసుకెళ్లి, పుట్టలో పోస్తే నాగదేవతలు సేవిస్తాయని నమ్మేవారు. కదిరి లక్ష్మీనరసింహస్వామికి సంక్రాంతి పర్వదినాన మాత్రమే పాల పొంగుల ఉత్సవం నిర్వహిస్తారు. కదిరి కొండ (స్తోత్రాద్రి) వద్దకు శ్రీవారిని ఊరేగింపుగా తీసుకెళ్లి, పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తారు. తరువాత సమీపంలోనే ఉన్న పాలపొంగుల ఉట్టివద్దకు స్వామిని తీసుకొస్తారు. అప్పటికే పాలపొంగులు నిర్వహించే స్వామివారి కాపులు కొత్తకుండలు, శుద్ధమైన పాలను సిద్ధం చేసుకుంటారు. మండపంపైన శ్రీవారు ఆశీనులు కాగానే.. పొయ్యిలను వెలిగిస్తారు. పొంగుతున్న పాలను చూసి, ప్రజలు సంబరపడిపోతారు. పాలపొంగులు అనేది జిల్లాలో సంక్రాంతి పర్వదినాన ప్రతి పల్లెలోనూ చేసుకునే సంప్రదాయమేకాక పాడిపరిశ్రమ అధిక సంఖ్యలో ఉండేదననడానికి నిదర్శనం. నేడు పాలపొంగులు చేయటానికి పాడి ఆవులు, గేదెలు గ్రామాల్లో కరువయ్యాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

(కదిరి ఫీచర్స్, జనవరి 3)



అన్నదాత ఆశల పంట బొప్పాయిని వైరస్ ఆవరించింది. చెట్టుచెట్టునూ చుట్టుముట్టింది. కాండం, కాయలు, ఆకులు అన్నింటినీ నమిలేస్తోంది. మొత్తంగా పీల్చి పిప్పి చేస్తోంది. చేతికొచ్చిన పంట కళ్లముందే వాడిపోతుంటే.. అన్నదాత దిక్కులు చూస్తున్నాడు. అన్ని ప్రయత్నాలూ చేసి, అన్ని విధాలుగా నష్టపోయి, ఆఖరుకు ఓడిపోతున్నాడు. బిడ్డలా పెంచుకున్న పంటను అడ్డంగా నరికేస్తూ.. నిలువునా నష్టపోతున్నాడు.

పీల్చి.. పిప్పి చేస్తోంది!



- బొప్పాయిని నమిలేస్తున్న వైరస్..
- పిందె దశలోనే కుళ్లుతున్న పంట..
- తొలగిస్తున్న అన్నదాతలు..
- లక్షల్లో నష్టపోతున్న వైనం..

విబూదిపల్లి వద్ద వైరస్ సోకిన పంట.. ఆర్ కొట్టాల వద్ద వైరస్ తెగులు సోకిన బొప్పాయిని చూపుతున్న రైతులు



వైరస్ సోకిన పంట

హిందూపురం, జనవరి 3: ఉద్యానవన పంటలు సాగు చేసి ఊరట పొందుదామన్న రైతన్నలపై తెగుళ్లు దాడి చేస్తున్నాయి. చేతికి వచ్చిన పంటను తొలగించాల్సి వస్తోంది. జిల్లాలో బొప్పాయి పంటను వైరస్ తెగుళ్లు పీల్చి, పిప్పి చేస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది 3200 హెక్టార్లలో వివిధ దశల్లో పంట సాగులో ఉంది. హిందూపురం, మడకశిర, కళ్యాణదుర్గం, పెనుకొండ, పుట్టపర్తి, ధర్మవరం, కదిరి, అనంతపురం, తాడిపత్రి ప్రాంతాల్లో రైతులు ఎక్కువగా బొప్పాయి సాగు చేశారు. గతేడాది రబీతోపాటు జనవరి, ఫిబ్రవరి నెలల్లో సాగు చేసిన పంట కోత దశలో ఉంది. ఈ మొక్కల ఆకులు ముద్దలా మారి, సుడి వాడిపోయి, బొప్పాయి పిందె దశలోనే పిప్పిలా మారిపోతోంది. తెగుళ్లను నివారించడానికి ఎన్ని మందులు వాడినా... ప్రయోజనం దక్కట్లేదు. దీంతో రైతులు చేసేదిలేక పంటను తొలగించాల్సి వస్తోంది. రొద్దం మండలం ఆర్ కొట్టాలకు చెందిన శ్రీనాథ్ నాలుగెకరాల్లో సాగు చేసిన పంటకు తెగుళ్లు సోకటంతో తొలగిస్తున్నాడు. తెగుళ్లతో పాటు బొప్పాయి ధరలు నేలచూపులు చూస్తున్నాయి. ఓ వైపు వైరస్ తెగుళ్లు, మరో వైపు ధరల పతనం బొప్పాయి రైతులను కుంగదీస్తున్నాయి. తెగుళ్లపై ఉద్యానవన అధికారులకు సమాచారమిస్తున్నా.. ఆ మందు కొట్టు.. ఈ మందు కొట్టు అంటున్నారే తప్పా.. పరిష్కార మార్గం చూపలేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. బొప్పాయి పంటకు సోకిన వైరస్ మొజాయిక్ అనీ, ఇది వాతావరణ మార్పులతో గాలిలో వ్యాపిస్తుందని అధికారులు పేర్కొంటున్నారు. ఈ వైరస్ పంటకు సోకితే తొలగించి, పూడ్చేయటమో, కాల్చేయటమో చేయాలని అధికారులు సూచిస్తున్నారు. ఖరీఫ్‌లో ఆలస్యంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవటంతో చాలాచోట్ల పంట కిందకు వాలిపోవటంతోపాటు తెగుళ్లు వ్యాపించాయంటున్నారు. వాతావరణంలో ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు తగ్గిపోవటంతో వైరస్ వ్యాపించే అవకాశం ఉందనీ, రైతులు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని ఉద్యాన శాఖాధికారులు సూచిస్తున్నారు. పంట సాగు సమయంలో ఎంపిక చేసిన నర్సరీల్లో విత్తన బొప్పాయి మొక్కలు తీసుకుని, సస్యరక్షణ చర్యలు పాటించటం ద్వారా తెగుళ్లను నివారించవచ్చునని చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించకపోగా.. రైతులకు సలహాలివ్వటంలో తీవ్రంగా విఫలమయ్యారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం కాపుకొస్తున్న పంటకు వైరస్ ఎక్కడ సోకుతుందోనన్న ఆందోళన రైతన్నల్లో ఉంది.

వాతావరణ మార్పులతోనే...

వాతావరణంలో ఉష్ణోగ్రతల మార్పు వల్ల వైరస్ సోకే ప్రమాదం ఉంది. కొన్నిచోట్ల బొప్పాయికి మొజాయిక్ వైరస్ సోకింది. సస్యరక్షణ మెలకువలు పాటించి, అవసరమైన మందులు వాడితే నివారించొచ్చు. ఎంపిక చేసిన నర్సరీల్లో మొక్కలను తీసుకుని, ఉద్యానవన అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదించాలి. అధికారుల సలహాలను పాటించటం ద్వారా తెగుళ్లను నివారించొచ్చు.

- సుబ్బరాయుడు, ఉద్యానవన డీడీ, అనంతపురం



నాలుగెకరాల్లో పంట తొలగించా

తైవాన్ రకం బొప్పాయిని నాలుగెకరాల్లో డిసెంబర్‌లో సాగు చేశా. రూ.3లక్షల వరకు పెట్టుబడి పెట్టా. పంటకు వైరస్ సోకిందని ఉద్యానవన అధికారులు చెప్పటంతో హైదరాబాద్ నుంచి మందులు తెప్పించి, పిచికారీ చేశా. అయినా తెగుళ్లు తగ్గకపోవటంతో పంటను తొలగించా.

- శ్రీనాథ్, బొప్పాయి రైతు, ఆర్ కొట్టాల



వైరస్ తెగులు వచ్చిందంటున్నారు..

జనవరిలో ఎనిమిది ఎకారాల్లో తైవాన్ 786 రైడ్ లీడ్ రకం బొప్పాయి సాగు చేశా. ప్రస్తుతం పంట కోత దశలో ఉంది. తొలి కాపులో రూ.లక్షన్నర వచ్చింది. కేజీ రూ.7తో విక్రయించా. రెండో పంట చేతికొచ్చిన సమయంలో వైరస్ సోకినట్లు ఉద్యానవన అధికారులు చెప్పారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా.. ఫలితమివ్వలేదు. చేసేదిలేక, పంటను తొలగింసున్నా. దీంతో రూ.10 లక్షల పెట్టుబడి నష్టపోయా.

- వెంకటరమణప్ప, విబూదిపల్లి, బొప్పాయి రైతు లేపాక్షి మండలం

ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్ నూతన అధ్యక్షుడు?

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

1. 2017కి గాను పురుషుల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?
ఎ) మాగ్నస్ కార్ల్‌సన్(నార్వే)
బి) వ్లాదిమర్ ఫెడోసివ్(రష్యా)
సి) విశ్వనాథన్ ఆనంద్(ఇండియా)
డి) అలెగ్జాండర్ గ్రిషుక్(రష్యా)

2. 2017కి గాను మహిళల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?
ఎ) జువెన్‌జున్(చైనా)
బి) జుడిత్ పోల్గర్(హంగేరి)
సి) సోఫియా పోల్గర్(హంగేరి)
డి) అనా ఉషెనినా(ఉక్రెయిన్)

3. 2017కి గాను 'రాయల్‌కప్' ఏషియన్ టూర్ టైటిల్ విజేత శివకపూర్. అతడు ఏ క్రీడకు సంబంధించిన వ్యక్తి?
ఎ) షూటింగ్ బి) బిలియర్డ్స్
సి) గోల్ఫ్ డి) జిమ్నాస్టిక్స్

4. గ్లోబ్ సాకర్ అవార్డ్స్-2017 ఉత్తమ సాకర్ ఆటగాడిగా ఎవరు ఎంపికయ్యారు?
ఎ) లియోనల్ మెస్సీ బి) క్రిస్టియనా రొనాల్డో
సి) నెయ్‌మార్(బ్రెజిల్) డి) ముల్లర్(జర్మనీ)

5. ఢిల్లీపై గెలుపొంది 2017-18 రంజీ ట్రోఫీ చాంపియన్‌గా నిలిచిన జట్టు?
ఎ) ముంబై బి) గుజరాత్
సి) తమిళనాడు డి) విదర్భ



6. 61వ జాతీయ షూటింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు ఆతిథ్యమిస్తున్న వేదిక?
ఎ) లుధియానా(పంజాబ్)
బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) బెంగళూరు(కర్ణాటక)
డి) తిరువనంతపురం(కేరళ)

7. రంజీ ట్రోఫీ ఫైనల్‌లో హ్యాట్రిక్ సాధించిన రెండో బౌలర్ రజనీస్ గుర్బాని(విదర్భ). అయితే 1972-73లో ఈ ఘనత సాధించిన తొలి బౌలర్?
ఎ) కళ్యాణ సుందరం(తమిళనాడు)
బి) ఆర్.పి.సింగ్(ఉత్తరప్రదేశ్)
సి) అర్షద్ అయూబ్(హైదరాబాద్)
డి) జవగళ్ శ్రీనాథ్(కర్ణాటక)

8. క్రికెట్ చరిత్రలో తొలిసారిగా నాలుగు రోజుల టెస్ట్ మ్యాచ్‌ను ఏ రెండు దేశాల మధ్య నిర్వహించారు?
ఎ) ఆస్ట్రేలియా - న్యూజిలాండ్
బి) దక్షిణాఫ్రికా-జింబాబ్వే
సి) దక్షిణాఫ్రికా - న్యూజిలాండ్
డి) వెస్టిండీస్ - జింబాబ్వే

9. 2018 జనవరి 12-16 వరకు 22వ జాతీయ యువజన ఉత్సవాలు ఏ నగరం వేదికగా నిర్వహించనున్నారు?
ఎ) జైపూర్(రాజస్థాన్)
బి) రాయ్‌పూర్(ఛత్తీస్‌గఢ్)
సి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
డి) మధురై(తమిళనాడు)

10. 2017 డిసెంబర్ 27-31 వరకు జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌కు ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) హైదరాబాద్(తెలంగాణ)
బి) గాంధీనగర్(గుజరాత్)
సి) కొచ్చి(కేరళ) డి) భువనేశ్వర్(ఒడిశా)

11. 2018 జనవరి 13-15 వరకు అంతర్జాతీయ తీపి పదార్థాల ఉత్సవాలకు ఆతిథ్యం ఇవ్వనున్న నగరం?
ఎ) కాకినాడ(ఆంధ్రప్రదేశ్)
బి) నాగ్‌పూర్(మహారాష్ట్ర)
సి) అమరావతి(ఆంధ్రప్రదేశ్)
డి) హైదరాబాద్(తెలంగాణ)

12. 78వ 'ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్-2017' సదస్సును ఎక్కడ నిర్వహించారు?
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) జాదవ్‌పూర్ యూనివర్సిటీ(కోల్‌కతా)
సి) షేర్-ఎ-కశ్మీర్ యూనివర్సిటీ(శ్రీనగర్)
డి) బర్కతుల్లా యూనివర్సిటీ(భోపాల్)

13. 2017 డిసెంబర్ 31న బహిరంగ మలవిసర్జన రహిత రాష్ట్రంగా దేన్ని ప్రకటించారు?
ఎ) మిజోరాం బి) ఒడిశా
సి) అరుణాచల్‌ప్రదేశ్ డి) బీహార్

14. కూరగాయలకు కనీస మద్దతు ధర ప్రకటించడం ద్వారా ఆ ప్రత్యేకత పొందిన తొలిరాష్ట్రంగా నిలిచింది?
ఎ) పంజాబ్ బి) హర్యాన
సి) నాగాలాండ్ డి) బీహార్

15. ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్‌కు నూతన అధ్యక్షుడు?
ఎ) వినయ్ సహస్రబుద్దే బి) లోకేశ్ చంద్ర
సి) ప్రతిష్టశర్మ డి) నజ్మాహెప్తుల్లా

16. కేంద్ర పునర్వినియోగ ఇంధన వనరుల శాఖ వివరాల ప్రకారం మునిసిపల్ వ్యర్థాల నుంచి తయారవుతున్న విద్యుత్ 65.75 మెగా వాట్స్. మొత్తం విద్యుత్‌లో ఎంత శాతం?
ఎ) 1.6% బి) 0.02% సి) 0.8% డి) 0.6%

17. 2018 మార్చిలో 105వ సైన్స్ కాంగ్రెస్ సమావేశానికి ఆతిథ్యమిస్తున్నది?
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) మణిపూర్ యూనివర్సిటీ(ఇంఫాల్)
సి) శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ(తిరుపతి)
డి) ఫిజికల్ రీసెర్చ్ లేబరేటరీ(అహ్మదాబాద్)

18. పాసింజర్ రైళ్లకు ఎప్పటిలోగా బయోటాయ్‌లెట్లను 100% అమర్చాలని కేంద్రం నిర్ణయించింది?
ఎ) 2018 డిసెంబర్ బి) 2019 మార్చి
సి) 2018 జూలై డి) 2022 మార్చి

19. 2017కి గాను PETA పర్సన్ ఆఫ్ ద ఇయర్'గా ఎంపికైన బాలీవుడ్ నటి అనుష్కశర్మ. PETA ను విస్తరించండి.
ఎ) పీపుల్ ఫర్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
బి) ప్రొటెక్షన్ ఎంటాంజిబుల్ యానిమల్స్
సి) ప్రిజర్వేషన్ అండ్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
డి) పీపుల్ ఫర్ ఎమోషనల్ ట్రాకింగ్ ఆఫ్ యానిమల్స్

20. 2018 జనవరి 12న కార్టోశాట్-2 సహా 31 ఉపగ్రహ ప్రయోగాలకు ఇస్రో ఉపయోగిస్తున్న వాహక నౌక?
ఎ) PSLV-C36 బి) PSLV-C40
సి) PSLV-C342 డి) PSLV-C39

21. 2017 డిసెంబర్ 29న నిర్మలా సీతారామన్ 'సెంటర్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఆపర్చునిటీస్ అండ్ లెర్నింగ్' కేంద్రాన్ని ఎక్కడ ప్రారంభించారు?
ఎ) మంగళూరు(కర్ణాటక)
బి) విశాఖపట్నం(ఆంధ్రప్రదేశ్)
సి) ట్యుటికొరిన్(తమిళనాడు)
డి) పనాజి(గోవా)

22. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2018 సంవత్సరాన్ని ఏ విధంగా ప్రకటించింది?
ఎ) నవతేజ శిశు వికాస సంవత్సరం
బి) విద్యుదీకరణ సంవత్సరం
సి) రైతు సౌభాగ్య సంవత్సరం
డి) తెలుగు అభివృద్ధి సంవత్సరం

23. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కు గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో తొలి మూడు స్థానాలు పొందిన దేశాలు వరుసగా ...
ఎ) స్వీడన్, స్విట్జర్లాండ్, డెన్మార్క్
బి) ఐస్‌లాండ్, నార్వే, ఫిన్లాండ్
సి) స్వీడన్, స్విట్జర్లాండ్, ఫిన్లాండ్
డి) ఫిన్లాండ్, స్వీడన్, నార్వే

24. హిమాచల్‌ప్రదేశ్ నూతన ముఖ్యమంత్రి?
ఎ) జయప్రకాశ్ నడ్డా బి) ప్రేమ్‌కుమార్ దుమాల్
సి) జైరామ్ ఠాకూర్ డి) సత్పాల్‌సింగ్ సాధి

25. జాతీయ ఇ-గవర్నెర్స్‌లో భాగాంగా చేపట్టిన క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్‌వర్క్ సిస్టం ఆధారంగా 2018 జనవరి 1 నుంచి అన్ని పోలీస్ కార్యకలాపాలను డిజిటలైజ్ చేసిన రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) గోవా సి) గుజరాత్ డి) ఒడిశా

26. 2017 డిసెంబర్ 27న రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన ఫైబర్ నెట్ ప్రాజెక్టును ప్రారంభించారు?
ఎ) మధ్యప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) బీహార్ డి) తెలంగాణ

27. 2018 జనవరి 1న తెలంగాణ పోలీస్‌శాఖ ప్రవేశపెట్టిన 'TSCOP' యాప్ ద్వారా ఎన్ని రకాల సేవలు అందుబాటులోకి రానున్నాయి?
ఎ) 100 బి) 63 సి) 44 డి) 54

28. సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని ఇటీవల ఏ రాష్ట్రంలో ఆరు నెలల పాటు పొడిగించారు?
ఎ) త్రిపుర బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) మేఘాలయ

29. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 700 మెగావాట్ల లక్ష్యంతో పాకిస్థాన్ ప్రభుత్వం 'ఆజాద్ పట్టాన్ జల విద్యుత్ కేంద్రం'ను ఏ నదిపై నిర్మిస్తోంది?
ఎ) సింధు నది బి) జీలం నది
సి) స్వాత్ నది డి) కుర్రం నది

30. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కి గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో భారత ర్యాంక్?
ఎ) 90 బి) 163
సి) 106 డి) 123



31. ఆంధ్రప్రదేశ్ నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డిజిపి)?
ఎ) నండూరి సాంబశివరావు
బి) గౌతం సవాంగ్
సి) మాల కొండయ్య
డి) అరవిందరావు



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

32. లైబిరియా నూతన అధ్యక్షుడు?
ఎ) జార్జి వా
బి) చార్లెస్ టేలర్
సి) ఎలెన్ జాన్సన్ సర్లీఫ్
డి) విలియం ట్యుబ్‌మన్

33. కేర్‌రేటింగ్స్(క్రెడిట్ రేటింగ్స్ అండ్ రీసెర్చ్)-2017 నివేదిక ప్రకారం ప్రపంచంలో అత్యధిక నిరర్థక ఆస్తులు కలిగిన దేశం గ్రీసు, కాగా భారత్ ర్యాంక్?
ఎ) 18 బి) 35
సి) 14 డి) 5

34. దేశ చరిత్రలో తొలిసారి ప్రపంచ చెస్ టోర్నీకి ఆతిథ్యం ఇవ్వడం ద్వారా ప్రాచుర్యం పొందిన దేశం?
ఎ) లిబియ బి) ఖతార్
సి) సౌదీ అరేబియా డి) ఘనా

35. 2018 జనవరి 1 నుంచి VAT(వాల్యూ ఆడెడ్ ట్యాక్స్)ను ప్రవేశపెట్టిన దేశాలు?
ఎ) సౌదీ అరేబియా, యుఎఇ బి) కెన్యా, దక్షిణాఫ్రికా
సి) గ్రీసు, వెనిజులా డి) ఇథియోపియా, గ్రీసు

36. 2017 డిసెంబర్ 26న భారత్ ఏ దేశానికి 1 మిలియన్ డాలర్ల మానవతాపరమైన వైద్య సహాయం అందించాలని నిర్ణయించింది?
ఎ) గ్రీసు బి) యెమన్
సి) మయన్మార్ డి) శ్రీలంక

37. జింబాబ్వే నూతన ఉపాధ్యక్షుడు?
ఎ) అబ్దుల్లాహి ఫర్మాజో బి) ఒమర్-అల్-బషీర్
సి) సెబాస్టియన్ పినెరా డి) కాన్‌స్టాంటిన్ చివేగా

38. మాలి నూతన ప్రధాని?
ఎ) ఇబ్రహిం కేయిత బి) బొబయ్ మైగా
సి) మిచెల్లి బాబ్‌లెట్ డి) సెబాస్టియన్ పినెరా

సమాధానాలు

1) సి	9) ఎ	17) బి	25) డి	33) డి
2) ఎ	10) బి	18) బి	26) బి	34) సి
3) సి	11) డి	19) ఎ	27) డి	35) ఎ
4) బి	12) బి	20) బి	28) బి	36) బి
5) డి	13) సి	21) ఎ	29) బి	37) డి
6) డి	14) బి	22) డి	30) ఎ	38) బి
7) ఎ	15) ఎ	23) సి	31) సి	
8) బి	16) బి	24) సి	32) ఎ	

సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్

బెంగళూరులోని డిఆర్‌డిఓ-సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్ జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జూనియర్ రీసెర్చ్ ఫెలో: 15
విభాగాలు:ఏరోడైనమిక్స్, స్ట్రక్చరల్ డిజైన్ అనాలసిస్, రాడార్ ఇంజనీరింగ్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, నెట్‌వర్కింగ్ & డిస్‌ప్లే సిస్టమ్స్, మిషన్ కంప్యూటర్, థర్మల్ మేనేజ్‌మెంట్.
అర్హత:బిఇ/బిటెక్/ఎంఇ/ఎంటెక్(ఎలక్ట్రానిక్స్/ఇసిఇ/ఎలక్ట్రికల్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఇఇఇ/సిఎస్ఇ/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ఏరోనాటిక్స్/మెకానికల్ ఇంజనీరింగ్). నెట్/గేట్ అర్హత ఉండాలి.
వయోపరిమితి: 28 సంవత్సరాలు మించకూడదు
ఫెలోషిప్: రూ.25,000 **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **చివరి తేదీ:** 2018 జనవరి 19
చిరునామా: The Director, Centre for Airborne Systems (CABS), DRDO, Ministry of Defence, Belur, Yemlur PO., Bengaluru - 560 037.
వెబ్‌సైట్: https://www.drdo.gov.in

టిఫర్ విఎస్ఆర్‌పి-2018

ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్(టిఫర్) సమ్మర్ ప్రోగాంలో రీసెర్చ్ కోసం దరఖాస్తులు కోరుతోంది.
ప్రోగ్రాం: విజిటింగ్ స్టూడెంట్స్ రీసెర్చ్ ప్రొగ్రాం
కాల వ్యవధి: 2018 మే 7 నుంచి జూలై 4 వరకు
స్టయిపెండ్: నెలకు రూ.7000
అర్హత: ఆయా కోర్సుల్లో ప్రస్తుతం చదువుతున్న డిగ్రీ లేదా పీజీ విద్యార్థులు
ఎంపిఎ: అకడమిక్ మెరిట్, రైటప్, రిఫరీ నివేదికల ఆధారంగా **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 28
వెబ్‌సైట్: http://www.tifr.res.in

ఎన్ఐపిజిఆర్

న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ జినోమ్ రీసెర్చ్ సీనియర్ రీసెర్చ్ ఫెలో భర్తీకి దరఖాస్తు కోరుతోంది.
సీనియర్ రీసెర్చ్ ఫెలో:01
అర్హత: ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్/బయో టెక్నాలజీ/ బయో ఇన్‌ఫర్మాటిక్స్/మాలిక్యూలర్ బయాలజీ)
అనుభవం:సంబంధిత విభాగంలో రెండేళ్ల అనుభవం ఉండాలి. **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 12
చిరునామా: Dr. Swarup Kumar Parida, Scientist, NIPGR. Aruna Asraf Ali Mrag, P.O. Box No. 10531, New Delhi - 110067.
వెబ్‌సైట్: http://www.nipgr.res.in/careers

భారతదేశంలో జనగణనను ఎవరు నిర్వహిస్తారు?

పాఠం-5
భారతదేశ నదులు, నీటి వనరులు

ఒక మార్కు ప్రశ్నలు

1. భారద నదీ వ్యవస్థ ఏ అంశాలకు అనుగుణంగా రూపొందింది?

జ: భారతదేశ నదీ వ్యవస్థ భౌతిక అంశాలకు అనుగుణంగా రూపొందింది. అవి 1)హిమాలయాలు, 2)ద్వీపకల్ప పీఠభూమి, 3)గంగా - సింధూ మైదానం.

2. హిమాలయ నదులను జీవనదులని ఎందుకు పిలుస్తున్నారు?

జ: హిమాలయ నదులు జీవనదులు, సంవత్సరమంతా వీటిలో నీరు ఉంటుంది. వర్షపాతం, కరుగుతున్న మంచుతో నీరు అందడం వల్ల వీటిని జీవనదులుగా పిలుస్తున్నారు.

3. తుంగ భద్రానది పరివాహక ప్రాంతాన్ని ఎలా విభజిస్తారు?

జ: తుంగభద్రానది పరీవాహక ప్రాంతాన్ని మూడుగా విభజిస్తారు. 1)కర్ణాటకలోని ఎగువ, మధ్య పరీవాహక ప్రాంతాలు, 2)ఆంధ్రప్రదేశ్‌లోని దిగువ పరీవాహక ప్రాంతం.

4. భూగర్భ జలాలకు సంబంధించిన చట్టాలు ఎందుకు ప్రస్తుత పరిస్థితులకు అనుకూలమైనవి కావు?

జ: భూగర్భ జలాల వినియోగం నామమాత్రంగా ఉన్న రోజుల్లో సంబంధిత చట్టాలను రూపొందించారు. దాంతో అవి నేటి కాలానికి అనువుగా లేవు.

5. ‘వాటర్ షెడ్’ పదాన్ని చర్చించండి.

జ: ఒక ఎత్తయిన ప్రాంతంలో ఒక వైపు నీటి ప్రవాహాలు ఒక నదిలోనూ, మరో వైపు నీటి ప్రవాహాలు మరో నదిలోనూ కలిస్తే దానిని ‘వాటర్ షెడ్’ అని అంటారు. ఈ నీటిని భూమిలోనికి ఇంకేలా చేయడానికి చెట్లు నాటవచ్చు. లేదా చెరువులు లాంటివి తవ్వించవచ్చు. అలా చేయడాన్ని ‘వాటర్ షెడ్ అభివృద్ధి పథకం’ అని అంటారు.

2 మార్కుల ప్రశ్నలు

1. హిమాలయ నదుల గూర్చి తెలపండి?

జ: హిమాలయ నదులు మూడు ముఖ్యమైన వ్యవస్థల కిందకు వస్తాయి. అవి గంగ, సింధూ, బ్రహ్మపుత్ర నదులు. ఈ నదులు దాదాపు ఒకే ప్రాంతంలో కొన్ని కిలోమీటర్ల వ్యత్యాసంతో పుట్టి పర్వత శ్రేణుల వల్ల వేరు అయ్యాయి. అవి మొదట పర్వతాల ప్రధాన అక్షానికి సమాంతరంగా ప్రవహిస్తాయి. తరవాత ఒక్కసారిగా అవి దక్షిణానికి మలుపు తిరిగి ఎత్తయిన పర్వత శృంఖలాలను కోసుకుంటూ ఉత్తర భారత మైదానాలను చేరుకుంటాయి. ఈ క్రమంలో ఇవి లోతైన v ఆకారపు లోయలను ఏర్పరిచాయి. ఇది సింధు, బ్రహ్మపుత్ర నదుల్లో బాగా కనిపిస్తుంది.

2. అవపాతం అంటే ఏమిటి?

జ: అవపాతం అంటే వర్షం ఒక్కటే కాకుండా వడగళ్లు, హిమం, పొగమంచు కూడా ఉంటాయి. అవపాతం అన్ని సంవత్సరాలు ఒకేలా కాకుండా ఏటా మారుతూ ఉంటుంది. అవపాతం సగటును పరిగణనలోకి తీసుకుంటారు.

3. హివారే బజారులో నాలుగు ముఖ్యమైన నిషేధాలు ఏవి?

జ: మహారాష్ట్రలో ఆదర్శ గ్రామ పథకాన్ని మొదలు పెట్టినప్పుడు గ్రామాల ఎంపికకు కొన్ని షరతులు పెట్టారు. దీంట్లో ముఖ్యమైన నాలుగు నిషేధాలు ఉన్నాయి. ‘రాలేగావ్ సిద్ధి’ సాధించిన విజయంతో అవి ప్రఖ్యాతిగాంచాయి. అవి..చెట్లను నరకడం నిషేధం, పశువులను స్వేచ్ఛగా మేయడానికి వదలడం నిషేధం, మత్తు పానీయాల నిషేధం, అధిక సంతానం నిషేధం. అంతే కాకుండా ప్రజలు కొంత శ్రమదానం కూడా చెయ్యాలి. భూమిలేని పేదలకు దీని నుంచి మినహాయింపు ఉంది.


4. పుట్టుక ఆధారంగా మనదేశ నదీ జలవ్యవస్థను వర్గీకరించండి.

జ: పుట్టుక ఆధారంగా మనదేశ నదీ జల వ్యవస్థను రెండుగా విభజించవచ్చు. అవి:1)హిమాలయ నదులు, 2)ద్వీపకల్ప నదులు. **హిమాలయ నదులు:** వీటిలో నీళ్లు ఉంటాయి. వర్షపాతం, కరుగుతున్న మంచుతో నీళ్లు అందడం వల్ల జీవనదులుగా పిలుస్తున్నారు. ఉదా: గంగా, సింధు, బ్రహ్మపుత్ర మొదలైనవి.

ద్వీపకల్ప నదులు: ద్వీకల్ప నదుల్లో సంవత్సరమంతా నీరు ఉండదు. ఇవి వర్షం మీద ఆధారపడి ఉంటాయి.

ఉదా: గోదావరి, కృష్ణా, కావేరి, మహానది మొదలైనవి

5. పటాన్ని పరిశీలించి కింది ప్రశ్నలకు జవాబులు రాయండి?



పటం : గంగా, బ్రహ్మపుత్రల సంగమం

1. హిమాలయాల్లో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులేవి?
2. బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో ఏ పేరుతో పిలుస్తారు?
3. ద్వీకల్ప పీఠభూమిలో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులు ఏవి?
4. గంగానది ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది?

సమాధానాలు:

1) గోమతి, గండక్, కోసి, ఘగ్గర్ మొదలైన ఉపనదులు
2) బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో సాంగ్‌పో నది అని పిలుస్తారు
3) చంబల్, బేత్వా, ధమ్సా, సోన్ మొదలైనవి ద్వీపకల్ప పీఠభూమిలో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులు
4) గంగానది ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది

4 మార్కుల ప్రశ్నలు

1. మీ ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. ఏయే కారణాల వల్ల ఇలా జరిగిందని నీవు భావిస్తున్నావు?

జ: 1) భూగర్భ జలం ప్రధాన జలవనరుగా ఉన్నది
2) భూగర్భ జలాలు అక్కడికి చేరుకునే వాటి కంటే ఎక్కువ మొత్తంలో వాటిని తోడి వేస్తున్నారు.
3) పర్యవసానంగా ఎక్కువ లోతుకు బోరుబావులను తవ్వుతున్నారు
4) భూగర్భ జలాలను వ్యవసాయానికి ఎక్కువగా ఉపయోగిస్తున్నారు.
5) పారిశ్రామిక, గృహ అవసరాలకు కూడా భూగర్భ జలాలను ఎక్కువగా వినియోగిస్తున్నారు.
6) అడవుల నరికివేత వల్ల కూడా భూమిలోకి ఇంకే నీటి పరిమాణం తగ్గుతుంది.
7) ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కువగా భూమి మీద వదలడం వల్ల భూమిలోకి నీరు ఇంకే స్థాయి తగ్గి, భూగర్భ జల మట్టాలు తగ్గిపోతున్నాయి.
8) ఇంకుడు గుంతలను సరిగా వినియోగించకపోవడం మొదలైన కారణాల వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి.

పాఠం-6 ప్రజలు

ఒక మార్కు ప్రశ్నలు

1. భారతదేశంలో జనగణనను ఎవరు నిర్వహిస్తారు?

జ: సెన్సస్ ఆఫ్ ఇండియా అనే కేంద్ర ప్రభుత్వ సంస్థ జనగణన, సేకరణ, నమోదు, విశ్లేషణ మొదలైన కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

2. భారతదేశ అక్షరాస్యత ఎంత?

జ: భారతదేశ అక్షరాస్యత: 74.04%, పురుషుల అక్షరాస్యత:82.14%, స్త్రీల అక్షరాస్యత: 65.46%

3. జనాభా మార్పును ప్రభావితం చేసే అంశాలు ఏవి?

జ: 1)జననాలు 2)మరణాలు 3)వలసలు

4. 2011లో భారతదేశ జనాభా వృద్ధి శాతం ఎంత?

జ: 2011లో భారతదేశ జనాభా వృద్ధిశాతం : 17.58%

5. భారతదేశంలో అత్యధిక జన సాంద్రత గల రాష్ట్రం ఏది?

జ: అత్యధిక జన సాంద్రత గల రాష్ట్రం - పశ్చిమ బెంగాల్(904)

6. భారతదేశంలో అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం ఏది?

జ: అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం - అరుణాచల్ ప్రదేశ్(13)

7. ఆంధ్ర ప్రదేశ్‌లో అత్యధిక జన సాంద్రత గల జిల్లా ఏది?

జ: ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక జనసాంద్రత గల జిల్లా - కృష్ణా(519)

8. ఆంధ్రప్రదేశ్‌లో అత్యల్ప జన సాంద్రతగల జిల్లా ఏది?

జ: ఆంధ్రప్రదేశ్‌లో అత్యల్ప జన సాంద్రతగల జిల్లా - వైఎస్ఆర్ కడప జిల్లా(188)

9. జనాభా వృద్ధి శాతం అంటే ఏమిటి?

జ: జనాభా వృద్ధి శాతం చాలా ముఖ్యమైన అంశం. దీనిని సంవత్సరానికి శాతంలో లెక్కగడతారు. ఉదాహరణకు సంవత్సరానికి 2% వృద్ధి అంటే అంతకు ముందు సంవత్సరంలో ఉన్న ప్రతి వంద మందికి ఇద్దరు చొప్పున జనాభా పెరిగిందన్నమాట. ఇది చక్రవడ్డీలాగా ఉంటుంది. దీనిని వార్షిక వృద్ధి శాతం అంటారు.

10. లింగ నిష్పత్తిని ఎలా లెక్కిస్తారు?

జ: ప్రతి 1000 మంది పురుష జనాభాకు ఉండే స్త్రీల జనాభా ఆధారంగా లింగ నిష్పత్తిని లెక్కిస్తారు.

11. మనదేశంలో గత దశాబ్దకాలంలో మరణాల శాతం తగ్గడానికి గల ప్రధాన కారణమేమిటి?

జ: 1.మెరుగైన వైద్య సేవలను ప్రజలకు అందించడం వల్ల
2.వైద్య విధానంలో ఆధునిక సౌకర్యాల వినియోగం వల్ల
3.విద్య, సైన్స్, సాంకేతిక పరిజ్ఞానం పెరిగి, ప్రజల జీవన ప్రమాణం మెరుగవడం వల్ల

2 మార్కుల ప్రశ్నలు

1. దేశ జనాభాను వయసుల వారీగా వర్గీకరించి వివరించండి.

జ: భారతదేశ జనాభాను ప్రధానంగా మూడు వయసుల వర్గాలుగా విభజించారు. అవి...
1) పిల్లలు(సాధారణంగా 15 సంవత్సరాల లోపువారు) సంరక్షణను కుటుంబం చూసుకుంటుంది.
2) పనిచేసే వయసు(15-59 సంవత్సరాలు) సాధారణంగా సమాజంలో పనిచేసే జనాభా ఇది. వీరు పునరుత్పత్తి వయసులో కూడా ఉంటారు.
3) వృద్ధులు(59 సంవత్సరాలు పైబడిన వారు) వృద్ధాప్యంలో మద్దతు కోసం ఈ వయసు తమ కుటుంబాలపై ఆధారపడి ఉంటారు.

2. భారతదేశ జనసాంద్రత హెచ్చు తగ్గులకు కారణమేమిటి?

జ: 2011లో భారతదేశ జన సాంద్రత చదరపు కిలోమీటరుకి 382 వ్యక్తులు. ఈ సాంద్రతలో తేడాలు పశ్చిమబెంగాల్‌లో 904 నుంచి అరుణాచల్ ప్రదేశ్‌లో 13 వరకు ఉన్నాయి. అసోం, ద్వీపకల్ప ప్రాంత అనేక రాష్ట్రాల్లో జనసాంద్రత ఒక మాదిరిగా ఉంది. భూభాగం కొండలు, రాళ్లతో ఉండటం, ఒక మోస్తరు కాని నేలలు ఈ ప్రాంతంలోని జనసాంద్రతను ప్రభావితం చేశాయి. ఉత్తర మైదానాలు, కేరళలో చదునైన మైదానాలు, సారవంతమైన నేలలు, అధిక వర్షపాతం ఫలితంగా అధిక నుంచి చాలా అధిక జనసాంద్రత ఉంది.

3. కింది పేరాగ్రాఫ్‌ను చదివి ప్రశ్నకు సమాధానం ఇవ్వండి.

జ: ‘ఆడపిల్ల కంటే మగపిల్లవాడు పుట్టాలని కోరుకునే వారు ఎక్కువ అవుతున్నారు. ఫలితంగా ‘లింగ వివక్ష’ భారతదేశంలో ఇప్పట్లో పోయే సూచనలు కనిపించడం లేదు. మగపిల్లలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు దాంతో మగపిల్లల్లో కంటే ఆడపిల్లల్లో మరణాల శాతం ఎక్కువగా ఉంది. అనేక కుటుంబాలు ఆడపిల్లలను భారంగా భావిస్తాయి. మహిళల పట్ల ఈ వివక్షను తగ్గించడానికి బలమైన శక్తిగా మహిళల చదువు ఉపయోగపడుతుంది”.



కె.తులసిలక్ష్మి
సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు

ప్రశ్న: లింగ నిష్పత్తిలోని తేడాల కారణంగా సమాజంపై పడే ప్రభావాలను పేర్కొనండి?

జ: 1) ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతుంది
2) మగ పిల్లలందరికీ వివాహాలు జరిగే అవకాశాలు భవిష్యత్తులో తగ్గుతాయి.
3) కుటుంబ వ్యవస్థ దెబ్బతింటుంది
4) లింగ వివక్ష సమాజంలో పెరుగుతోంది
5) సమాజంలో నేర స్వభా వం పెరిగిపోతుంది.


4 మార్కుల ప్రశ్నలు

1. భారతదేశ జనగణన గూర్చి వివరింపుము?

జ: భారత దేశంలోని జనాభాకి సంబంధించిన సమాచారాన్ని ‘సెన్సస్ ఆఫ్ ఇండియా అందిస్తుంది. జనాభా అంతటికి సంబంధించిన సమాచారాన్ని పద్ధతి ప్రకారం సేకరించి, నమోదు చేయడాన్నే జనగణన అంటారు. పదేళ్లకు ఒకసారి భారతదేశంలోని ప్రజల సమాచారాన్ని సేకరిస్తారు. ఈ పని చేసే వాళ్లు ప్రతి ఊరు, పట్టణం, నగరంలోని ప్రతి ఇంటికి వెళ్లి అందులో ఉంటున్న వాళ్ల వివరాలు సేకరిస్తారు. ప్రజల వయసు, వృత్తి, ఇంటిరకం, చదువు, మతం వంటి అనేక వివరాలను జనగణన అందిస్తుంది. ‘సెన్సస్ ఆఫ్ ఇండియా’ అనే కేంద్ర ప్రభుత్వం సంస్థ ఈ సమాచార సేకరణ, నమోదులను నిర్వహిస్తుంది.

భారతదేశంలో జనగణన: భారతదేశంలో మొదటి జనగణన 1872లో జరిగింది. అయితే మొదటి సంపూర్ణ జనగణన 1881లో జరిగింది. అప్పటి నుంచి ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి క్రమం తప్పకుండా జనగణనను చేపడుతున్నారు. 2011లో భారతదేశ జనాభా 1, 21, 01,93,422. ఈ 121 కోట్ల జనాభాలో 62,37,24,248 మంది పురుషులు, 58,64,69,174 మంది స్త్రీలు ఉన్నారు.

2. కింది గ్రాఫ్ ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయండి.



ప్రశ్నలు

1) లింగ నిష్పత్తిలో 1951 నుంచి నీవు ఎలాంటి మార్పులు గమనించావు?
2) ఏ సంవత్సరంలో స్త్రీల సంఖ్య తక్కువగా ఉంది?
3) స్త్రీల సంఖ్య తగ్గడాన్ని నివారించడానికి ఏమి చేయాలి?
4) స్త్రీ, పురుష నిష్పత్తి అంటే ఏమిటి?

జవాబులు:

1) 1951 నుంచి 1971 వరకు స్త్రీ, పురుష నిష్పత్తి తగ్గుతూ వచ్చి, 1991 నుంచి క్రమేపీ పెరుగుతూ వచ్చింది.
2) 1991 సంవత్సరంలో స్త్రీల సంఖ్య తక్కువగా ఉంది.
3) ప్రకృతిలో స్త్రీ, పురుషులు సమానమే అనే భావనను ప్రచారం చేయాలి
4) జనాభాలో ప్రతి 1000 మంది పురుషులకు ఎంతమంది స్త్రీలు ఉన్నారో తెలియజేసే నిష్పత్తి స్త్రీ పురుష నిష్పత్తి.

ఎన్టీఆర్, చంద్రబాబుతోనే..

రాష్ట్రానికి తాగు, సాగునీటి ప్రాజెక్టులు

- సీమకు హంద్రీనీవా గుండెకాయలాంటిది..
- కియ పరిశ్రమతో ఎందరికో ఉద్యోగావకాశాలు
- పట్టిసీమ నిర్మాణంతో జిల్లాకు 100 టీఎంసీలు తెగలిగాం
- మరిన్ని పెద్దప్రాజెక్టులు చేపడుతున్నాం: మంత్రి దేవినేని
- ఏడాదిలో పట్టిసీమ పూర్తి చేసిన ఘనత సీఎందే: ఎమ్మెల్యే గోనుగుంట్ల



మాట్లాడుతున్న మంత్రి దేవినేని

ధర్మవరం/ముదిగుబ్బ, జనవరి 3 : తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రానికి తాగు, సాగునీటి ప్రాజెక్టులు నిర్మించుకోగలిగామని భారీ నీటిపారుదలశాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. బత్తలపల్లి మండలం మాళ్వవంతం గ్రామంలో బుధవారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి దేవినేని ఉమా, స్థానిక ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..హంద్రీనీవా, గాలేరు-నగరి, తెలుగుగంగ ప్రాజెక్టులను నాటి సీఎం ఎన్టీఆర్ ప్రారంభిస్తే, ప్రస్తుత సీఎం చంద్రబాబు పూర్తి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో పెద్దఎత్తున ప్రాజెక్టులు నిర్మించి బీడుభూములన్నింటినీ వ్యవసాయభూములుగా మార్చి సస్యశ్యామలం చేయాలనేదే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు. రాయలసీమకు హంద్రీనీవా గుండెకాయలాంటిదని, దానిద్వారా జిల్లాకు 100 టీఎంసీల జలాలు తీసుకొస్తున్నామన్నారు. కడపజిల్లాలో కూడా భారీ ఎత్తున ప్రాజెక్టులు నిర్మించి సాగు, తాగునీరందిస్తున్నామన్నారు. సీఎంపైన, ప్రభుత్వంపైన నిత్యం ఒత్తిడి తీసుకొచ్చి ధర్మవరం నియోజకవర్గానికి ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ భారీఎత్తున నిధులు తీసుకొస్తున్నారన్నారు. చరిత్రలోనే మొదటిసారిగా ధర్మవరం చెరువును నీటితో నిపండం వెనుక ఆయన కృషి మరవలేనిదన్నారు. పట్టుబట్టి పీఏబీఆర్ కుడికాలువ ద్వారా నీటిని విడుదల చేయించారన్నారు. కాలువ కింద చెరువులను 50 శాతం నీటితో నింపుతామన్నారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (సీబీఆర్)ను నాలుగున్నర టీఎంసీల నీటితో నింపామన్నారు. కలెక్టర్ నివేదిక ఆధారంగా పరిహారం ఇచ్చాకే ముంపు బాధితులను ఖాళీ చేయించామన్నారు. ధర్మవరం, బుక్కపట్నం చెరువుల్లో ఈ నెల 11న సీఎం జలహారతి నిర్వహించనున్నారన్నారు. జిల్లా ప్రజలకు కియ ఫ్యాక్టరీ ఒక వరంలాంటిదన్నారు. ఈ ఫ్యాక్టరీ వల్ల వేలాదిని రుద్యోగులకు ఉద్యోగావకాశాలు లభించనున్నాయన్నారు. ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ మాట్లాడుతూ..కాంగ్రెస్ పదేళ్ల పాలనలో జిల్లాకు ఏనాడూ చుక్కనీరు రాలేదన్నారు. ఈ ఏడాది కూడా జిల్లాలోని అన్ని చెరువులకూ నీరు నింపడానికి సీఎం కృషి చేస్తున్నారన్నారు. తాడిమర్రి తాగునీటి ప్రాజెక్టు కోసం రూ.13 కోట్లు విడుదల చేస్తామని ఇచ్చిన హామీని మంత్రి వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ హేమలత, మార్కెట్‌యార్డ్ చైర్మన్ కమతం కాటమయ్య, ధర్మవరం జడ్పీటీసీ మేకల రామాంజినేయులు, మండల కన్వీనర్ వీరనారప్ప, ప్రధానకార్యదర్శి సుబ్బరాయుడు, ఎంపీటీసీ సాయిలీల, బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్యామరావు, పట్టణాధ్యక్షుడు చిప్పల మల్లికార్జున, జక్కంపూడి వెంకటేశ్వరచౌదరి, చల్లా బొజ్జి, గోనుగుంట్ల శ్రీరాములు, సూర్యశేఖర్‌రెడ్డి, ముల్లగూరి చంద్ర, మంజునాథ, ఎంవీ.చౌదరి, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమితో

సమస్యలన్నీ పరిష్కారం

- ప్రజల ముంగిటకే పరిపాలన
- మంత్రి పరిటాల సునీత

కనగానపల్లి, జనవరి 3: జన్మభూమి-మాఊరు కార్యక్రమంతో ప్రజాసమస్యలన్నీ పరిష్కారమవుతున్నాయని స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీత పేర్కొన్నారు. మండలంలోని మామిళ్లపల్లిలో బుధవారం జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల ముంగిటకే పరిపాలన తీసుకువచ్చిన ఘనత టీడీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూరుతోందన్నారు. అన్ని వర్గాలకూ కార్పొరేషన్ల ద్వారా రుణాలిప్పిస్తున్నామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై లబ్ధిదారులతో ముఖాముఖిగా మాట్లాడారు. ఈ సందర్భంగా వారు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్, ఎన్టీఆర్ వైద్యసేవ, బేబీకిట్, ఉచిత డయాలసిస్, చంద్రన్న సంచార చికిత్స వంటి పథకాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. అలాగే రైతు రుణమాఫీ, ఇన్‌పుట్ సబ్సిడీ, హంద్రీనీవా ద్వారా చెరువులు నింపడం ద్వారా ప్రతి కుటుంబానికీ లబ్ధి కలిగిందన్నారు. ఈ మూడేళ్లలో మామిళ్లపల్లి పంచాయతీలోనే రూ.20 కోట్లతో పనులు జరిగాయన్నారు. డ్వాక్రా మహిళలకు రూ.2.80 కోట్ల రుణమాఫీ, రూ.1.72 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ అందించామన్నారు. అలాగే గ్రామంలో సీసీ.రోడ్లు, తాగునీరు, మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టామన్నారు. అనంతరం రైతురథం పథకం కింద ట్రాక్టర్లను ఆమె ప్రారంభించారు. డ్వాక్రా మహిళలకు రుణమాఫీ బాండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కుళ్లాయిస్వామి, తహసీల్దార్ కుమారస్వామి, పీడీలు వెంకటేశ్వర్లు, వెంకటేశు, వైద్యశాఖాధికారి గంగాధర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ హరేరాం నాయక్, హౌసింగ్ డీఈ మహబూబ్‌బాషా, ఎంపీపీ పద్మగీత, సర్పంచ్ చంద్రకళ, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నెట్టెం వెంకటేశు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి పరిటాల సునీత

కియలో ఫిబ్రవరి నుంచి ఉద్యోగ నియామకాలు

పెనుకొండ, జనవరి 3: కియ కార్లపరిశ్రమకు సంబంధించి ఇంటర్నల్ రోడ్లు, సర్వీస్ రోడ్డు, కెనాల్ తదితర పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ వీరపాండ్యన్, కియ కార్లపరిశ్రమ ఎండీ షిమ్ పేర్కొన్నారు. మండలంలోని అమ్మవారిపల్లివద్ద కియ కార్లపరిశ్రమ నిర్మాణ పనుల పురోగతిపై బుధవారం వారు వివిధశాఖల అధికారులు, కియ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఇందులో పరిశ్రమ పనుల పురోగతిని పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పరిశీలించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ కియ పరిశ్రమ పనులు, ఉద్యోగ నియామకాలపై వివరించారు. ఉద్యోగ నియామకాల ప్రక్రియ త్వరలో చేపతామన్నారు. జిల్లా వాసులకే ఉద్యోగాలు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఉద్యోగ నియామకాలకు సంబంధించిన శిక్షణ గురించి కొరియన్ వెబ్‌సైట్, ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ఉంచామన్నారు. ఫిబ్రవరి నుంచి జూన్‌వరకు అనుభవం ఉన్నవారిని, జూలై నుంచి వచ్చే ఏడాది వరకు సెమీస్కిల్, అన్‌స్కిల్ యువతకు ఉద్యోగాల్లోకి తీసుకోనున్నామన్నారు. జనవరి 29నుంచి ఫిబ్రవరి 6వరకు 80మంది కొరియన్ విద్యార్థులు హ్యాపీమూన్ పేరుతో పెనుకొండ, చుట్టుపక్కల గ్రామాల్లో కొన్ని సేవా కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. పరిశ్రమలో ఆర్‌ఓబీ, కెనాల్, ఇంటర్నల్ రోడ్లు, తదితర పనులను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించామన్నారు. కొత్తగా 18అనుబంధ సంస్థలు రాబోతున్నాయని, త్వరలో నాలుగు సంస్థలు వస్తాయన్నారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ వెంకటేష్, కంపెనీ వైస్ ప్రెసిడెంట్ జిమ్, ఇంజనీరింగ్ హెడ్ చిన్, లీ, పరిశ్రమలశాఖ జీఎం సుదర్శన్‌బాబు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ నాగేశ్వర్‌రావు, మెయింటెనింగ్ అధికారి రంజిత్, ఆర్డీఓ రామ్మూర్తి, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

తల్లి గర్భం నుంచే..

ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

- మంత్రి కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం రూరల్, జనవరి 3 : తల్లి గర్భంలోని శిశువు మొదలు.. మనిషి చనిపోయేవరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు కొనసాగుతున్నాయని సమాచార పౌరసంబంధాలు, గ్రామీణగృహ నిర్మాణశాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. మండలంలోని గ్రామదట్ల, 74 ఉడేగోళం గ్రామాల్లో బుధవారం జన్మభూమి-మాఊరు గ్రామసభలు జరిగాయి. గ్రామదట్ల సభలో ఆయన మాట్లాడుతూ.. మనిషి జీవితంలో అడుగడుగునా సంక్షేమ పథకాలతో ప్రభుత్వం ఆదుకుంటోందన్నారు. వైద్యచికిత్సలు మొదలు పౌష్టికాహారం, వృద్ధాప్య పింఛన్ వంటివన్నీ ప్రభుత్వం అందిస్తోందన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. గ్రామంలో రెండు నూతన రహదారుల నిర్మాణానికి రూ. 3 కోట్లతో ప్రతిపాదనలు పంపినట్టు తెలిపారు. ప్రతి కుటుంబానికీ రూ. పది వేల ఆదాయం సమకూర్చేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. గ్రామంలో 417మంది రైతులకు రూ. మూడు కోట్ల రైతు రుణమాఫీ వర్తించినట్లు తెలిపారు. గ్రామానికి పది కొత్త రేషన్ కార్డులు, ఐదు పింఛన్లు మంజూరు చేశామన్నారు. గ్రామంలో పింఛన్ల రూపంలో రూ. 19 లక్షలు ప్రతి ఏటా అందిస్తున్నామన్నారు. క్రిస్మస్, సంక్రాంతి కానుకలందిస్తున్నట్లు తెలిపారు. నిరుపేదలకు ఇళ్ల నిర్మాణం కోసం రైతుల వద్ద నుంచి ప్రభుత్వం భూములు కొనుగోలు చేసి రూ. 1.50 లక్షలు చొప్పున నిధులతో నూతన గృహాలు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. అనంతరం మంత్రి చేతుల మీదుగా పొరంపోండు ప్రారంభించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార ప్రదర్శన, సామూహిక సీమంతాల కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ భారతి, సర్పంచ్‌లు తిమ్మక్క, గురుసిద్ధప్ప, ఏడీఏ మద్దిలేటి, ట్రాన్స్‌కో డీఈ బలసింహారావు, తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో శ్రీనివాసులు, పీఆర్ డీఈ రాజన్న, హౌసింగ్ పీడీ సెల్వరాజ్, నాయకులు భీమసేనరావు, నాగరాజు, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి కాలవ శ్రీనివాసులు

ఆంధ్రజ్యోతి 13
రాయదుర్గం
రాయదుర్గం - కణేకల్లు - బొమ్మనహాళ్ - గుమ్మఘట్ట - డీ హీరేహాళ్
అనంతపురం • గురువారం
04 జనవరి 2018
www.andhrajyothy.com

అంటువ్యాధులపై అప్రమత్తంగా ఉండండి



రాయదుర్గంరూరల్, జనవరి 3 : వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించి అంటు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రామలింగప్ప, లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. బుధవారం డిగ్రీ కళాశాల నుంచి ఉడేగోళం గ్రామ పురవీధుల్లో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ర్యాలీ చేపట్టారు.

ఎమ్మెల్యే సమాచారం

రాయదుర్గం : శాసనసభ్యులు, గ్రామీణ గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు నియోజకవర్గంలో ఉంటారు. ఉదయం గుమ్మఘట్ట మండలం గొల్లపల్లిలో మధ్యాహ్నం రాయదుర్గం పట్టణంలోని 7వ వార్డులో జరుగు జన్మభూమి మాఊరు కార్యక్రమాల్లో పాల్గొంటారు.

సినిమా గైడ్

రాయదుర్గం

మధు : ఎంసీఏ
కేవీ ప్యాలెస్ : హలో
ఎస్వీ సినిమాక్స్ : టూ కంట్రీస్

కణేకల్లు

శ్రీ చిక్కణ్ణేశ్వర : ఎంసీఏ
ఉద్దేహాళ్ : తాజ్ : ఎంసీఏ

నేటి జన్మభూమి-మాఊరు

రాయదుర్గం పట్టణం : 7, 8, 10, 24 వార్డులు
రాయదుర్గం మండలం : బీఎన్ హళ్లి, టీ వీరాపురం
గుమ్మఘట్ట : శిరిగేదొడ్డి, గొల్లపల్లి
బొమ్మనహాళ్ : బండూరు, హరేసముద్రం
కణేకల్లు : పూలచెర్ల, గోపులాపురం
డీ హీరేహాళ్ : హుళికల్లు, మల్లికేతి

వైసీపీ అధికారంలోకి వస్తే 'నవరత్నాలు' నెరవేరుస్తాం


పూజల్లో పాల్గొన్న కాపు రామచంద్రారెడ్డి

డీ హీరేహాళ్, జనవరి 3 : వైసీపీ అధికారంలోకి వచ్చి జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితే నవరత్నాలలోని ప్రతి అంశాన్ని ప్రజలకు అందిస్తామని మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. నాగలాపురం గ్రామంలో బుధవారం రాత్రి ఆయన పల్లె నిద్ర చేశారు. అంతకుముందు గ్రామంలో రాత్రి 8 గంటలకు రచ్చబండ నిర్వహించారు. కార్యక్రమంలో వన్నూరుస్వామి, భోజరాజునాయక్, నాయకులు సందీప్, సర్పంచ్‌లు శ్రీనివాసరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, జగదీష్, శివ, గుండా, మంజునాథ, నాగలాపురం అంజి, దాదాపీర, రవి, రవీంద్ర, బసవరాజు, విజయ్‌కుమార్, అప్పన్నగౌడ, సింగల్ విండో అధ్యక్షులు మేఘనాథరెడ్డి పాల్గొన్నారు.

పాఠశాలల్లో మౌలిక వసతులకు ప్రతిపాదనలు పంపండి

బొమ్మనహాళ్, జనవరి 3 : ప్రస్తుతం పాఠశాలల్లో అదనపు గదులు, మౌలిక సదుపాయాలు, ప్రహరీల కోసం ప్రధానోపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు ప్రతిపాదనలు చేయాలని ఎస్ఎస్ఏ సెక్టోరల్ అధికారి బాలమురళీకృష్ణ అన్నారు. జన్మభూమికి విచ్చేసిన బాలమురళీకృష్ణమూర్తి మాట్లాడారు. కస్తూర్బా గురుకుల విద్యాలయంలోని విద్యార్థులకు ఆహార సమస్య లేకుండా నేరుగా ఎస్‌వోల ద్వారానే ఆహారం అందించేందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.


గ్రామదట్లలో పోరంపాండ్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న మంత్రి కాలవ


భూపసముద్రంలో చెక్కభజన చేస్తున్న కళాబృందాలు


సొల్లాపురంలో అధికారులను ప్రశ్నిస్తున్న ప్రజలు


కురువళ్లిలో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న నోడల్ అధికారి

గ్రామాభివృద్ధికి ఐక్యంగా పోరాడాలి : మంత్రి కాలవ

డీ హీరేహాళ్ జనవరి 3 : గ్రామాలు అభివృద్ధి బాట పట్టాలంటే ప్రతి ఒక్కరూ ఐకమత్యంగా పోరాడాలని సమాచార పౌర సంబంధాలు, గ్రామీణ గృహ నిర్మాణ శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు అన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమం మురడీ గ్రా మంలో బుధవారం నిర్వహించారు. మంత్రి మా ట్లాడుతూ జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ప్రతి సమస్యను పరిష్కరించి అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. తల్లిదండ్రులు పిల్లలను చదివించుకోవాలని, లేనిపక్షంలో వారికి ప్రభుత్వ పథకాలు కూడా అందే అవకాశం ఉండదన్నారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం, రైతుల రుణమాఫీ, నీరు-చెట్టు, వృద్ధాప్య పింఛన్, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, చంద్రన్న బాట ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రజలు కష్టాల్లో ఉన్నారని చంద్రబాబు నాయుడు అనేక రకాలుగా అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు. ఎవరైనా కుటుంబంలో అనారోగ్యం చెంది ఉంటే వారికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. వైద్యం పొందుతూ మరణించిన వారికి కూడా సీయం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం మంజూరయ్యేలా చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ కన్వీనర్ హనుమంతరెడ్డి, నాయకులు ఆనందరెడ్డి, ఉపాధ్యక్షులు గంగాధర, ఎంపీపీ పాల్తూరి పుష్పావతి, నాగళ్లి రాజు, శ్రీరాములు, రాళ్ల తిమ్మారెడ్డి, కల్యం తిప్పేస్వామి, కాదలూరు మోహన్‌రెడ్డి, మొండి మల్లికార్జున, అంగడి రాజశేఖర్, ఎంపీడీవో శివయ్య, తహసీల్దార్ కుప్రా, ఏపీవో జయప్రకాష్, ప్రత్యేకాధికారి పరంధామయ్య, హౌసింగ్ పీడీ సెల్వరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ హరికృష్ణా నాయక్, పీఆర్‌జేఈ ఫజులుల్లా, ఆర్‌అండ్‌బీ జేఈ, పశువైద్యాధికారి రమేష్, వెలుగు ఏపీఎం జయచంద్రారెడ్డి, సీఐ చలపతిరావు, ఏవో నిర్మల్ కుమార్, వైద్యాధికారులు రామాంజినేయులు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

అమ్మవారి ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు : తమ్మేపల్లి గ్రామం వద్ద నూతనంగా ప్రతిష్ఠించిన దేవమ్మ అమ్మవారిని మంత్రి కాలవ శ్రీనివాసులు దర్శించుకున్నారు. అమ్మవారికి ఉదయం నుంచి ప్రతిష్ఠ పూజలు నిర్వహించారు.

రాయదుర్గంటౌన్‌లో : సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ ముదిగల్లు జ్యోతి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని 3, 4 5, 6 వార్డుల్లో నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి చైర్‌పర్సన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ వీఎం రాజశేఖర్, వైస్ చైర్మన్ నల్లపూల వెంకటేశులు, కౌన్సిలర్లు క్రిష్ణవేణి, ప్రశాంతి, సంపత్‌కుమారి, కేడిమి సుమలత, టీడీపీ పట్టణ అధ్యక్షులు పసుపులేటి రాజు, మాజీ వైస్ చైర్మన్ కడ్డిపూడి మహబూబ్ బాషా, కౌన్సిలర్ టంకశాల హనుమంతు, వై వెంకటేశులు, పొరాళ్ల పురుషోత్తం, టీడీపీ నాయకులు చిదానంద, చక్కారి జక్కాణప్ప, ఆనంద్, మున్సిపల్ కమిషనర్ కృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

గుమ్మఘట్టలో : భూపసముద్రం, బేలోడు గ్రామాల్లో బుధవారం జరిగిన జన్మభూమి కార్యక్రమానికి ప్రజల నుంచి స్పందన లభించింది. ఆయా గ్రామాల్లో జరిగిన సభల్లో అధికారులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అభివృద్ధిపై శాఖల వారిగా వివరించారు. సర్పంచ్‌లు హనుమంతప్ప, వినోదమ్మ ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించగా ఎంపీపీ పాలయ్య, మండల కన్వీనర్ గిరిమల్లప్ప, టీడీపీ నాయకులు హుస్సేన్, వన్నూరుస్వామి, ఎంపీటీసీ యర్రిస్వామి, లోకేష్, రమేష్ పాల్గొన్నారు.

కణేకల్లులో : జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం సొల్లాపురంలో జరిగిన గ్రామసభలో ప్రజలు, రైతులు పలు సమస్యలపై అధికారులను నిలదీశారు. ఎంపీడీవో రెహానాబేగమ్ ఆధ్వర్యంలో పలువురు అధికారులు గ్రామానికి చేరుకుని స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద సమావేశాన్ని ప్రారంభించగానే రైతు సంఘం అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, రవీంద్ర రెడ్డి, నాగిరెడ్డితో పాటు పలువురు రైతులు రుణమాఫీపై తీవ్ర స్థాయిలో అధికారులను ప్రశ్నించారు. సొల్లాపురం, హనుమాపురం గ్రామాల పరిధిలో దాదాపు రెండు వేల మందికి మూడవ విడత రుణమాఫీ అందలేదని, నింబగల్లు సిండికేట్ బ్యాంకు పరిధిలో ఉన్న రైతులకు రుణమాఫీ రాకపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారని వారు మండిపడ్డారు. హంద్రీనీవా పథకంలో 36వ బ్రాంచ్ కాలువ కింద వేసవికాలంలోపు సాగునీటిని అందించాలని అధికారులను డిమాండ్ చేశారు. అనంతరం అధికారులు ఒకొక్క సమస్యపై సమాధానం ఇవ్వడంతో ప్రజలు శాంతించారు. కార్యక్రమంలో ఎంపీపీ షేక్ ఫాతిమాబీ, విద్యుత్ ఏఈ భీమలింగ, హౌసింగ్ ఏఈ వాసంతి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శివకృష్ణారెడ్డి, ఎంఈవో బసవరాజుగౌడ్, ఎస్ఐ రామారావు, ఏవో వినోద్ కుమార్, సొల్లాపురం సర్పంచ్ కిష్టమ్మ, వైస్‌ఎంపీపీ సుజాత, సర్పంచ్ భవాని, టీడీపీ నాయకులు నాగార్జున, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

బొమ్మనహాళ్‌లో : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక చేపట్టిన జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, గ్రామసభ నిర్వహించేందుకు సరియైన ఏర్పాట్లు చేయలేదని నోడల్ అధికారి సనావుల్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం కురువళ్లి, సిద్ధరాంపురం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ప్రధానంగా ప్రభుత్వ పథకాలను వివరిస్తూ నిర్దేశించిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేయలేదని, షామియానాలు, ప్రజలకు కుర్చీలు ఏర్పాటు చేయలేదన్నారు. గ్రామాలలో మంజూరైన రేషన్‌కార్డులు, సంక్రాంతి కానుకలు, స్కాలర్‌షిప్‌లను ఎంపీడీవో గంగన్న, ఏపీఎం రియాజ్‌బేగ్, తహసీల్దార్ శివయ్య, ఈవోఆర్డీ కొండయ్య పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఏ సెక్టోరల్ ఆఫీసర్ బాలమురళీకృష్ణమూర్తి, ఎంఈవో భీమప్ప, ఏఈలు సుధాకర్, లక్ష్మీనారాయణ, హమీదుల్లాబేగ్, పశువైద్యాధికారి సుమన్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం సూత్రాన్ని అలవరుచుకోవాలి

బొమ్మనహాళ్, జనవరి 3 : ఆరోగ్యమే మహాభాగ్యమన్న సూత్రాన్ని ప్రతి ఒక్కరూ అలవరుచుకోవాలని హెచ్ఎం ఈశ్వరగౌడ్, హెల్త్ అసిస్టెంట్ శశికళాదేవి అన్నారు. బుధవారం ఉద్దేహాళ్ జిల్లా పరిషత్ హైస్కూలులో ఆరోగ్యమే మహాభాగ్యం కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు వివిధ పోస్టర్లు, ఇతర అంశాల ద్వారా ఆరోగ్య రక్షణ కార్యక్రమాలను వివరించారు. విద్యార్థి దశ నుంచే ఆరోగ్యం, పరిశుభ్రత పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి గ్రామోత్సవం


రథంలో ఊరేగుతున్న స్వామివారు

కణేకల్లు, జనవరి 3 : అయ్యప్పస్వామి గ్రామోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. చెరువు కట్ట వద్ద ఉన్న అయ్యప్పస్వామి దేవాలయం నుంచి స్వామివారి మూలవిరాట్‌ను ట్రాక్టర్‌లో అలంకరించి గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. పలువురు అయ్యప్ప మాలధారులు ఊరేగింపు ముందు స్వామివారి నామస్మరణలతో బయలుదేరగా కన్యామణులు జ్యోతులు పట్టుకుని కదిలారు. అంతకుముందు ఆలయంలో గణపతి, సుబ్రహ్మణ్య, నవగ్రహ పూజలు, శివలింగాలకు పాలాభిషేకం, పుష్పాభిషేకంతో పాటు పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 28వ గ్రామోత్సవంలో ఆలయ ధర్మకర్త విక్రమ్‌సింహారెడ్డి, అన్నదాన కమిటీ అధ్యక్షుడు సుబ్రమణ్యం, గురుస్వాములు చిక్కణ్ణ, నాగప్ప, ప్రకాష్, నరసింహులు, పలువురు భక్తాదులు పాల్గొన్నారు.

బాలికా విద్యకు జీవం పోసిన సావిత్రిబాయి పూలే

రాయదుర్గం, జనవరి 3 : దేశంలో సంఘ సంస్కర్తల్లో ఒకరైన సావిత్రి బాయి పూలే బాలికా విద్యకు జీవం పోశారని సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నా రు. బుధవారం సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి మంత్రి నివాళులర్పించారు. గ్రామదట్ల గ్రామంలో నిర్వహించే సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ పాలన నాటి ప్రజల స్థితిగతులు, సాంఘిక దురాచారాలు, సతీసహగమనం, బాల్య వివాహాలు సావిత్రిబాయిని కదిలించాయన్నారు. సంఘ సం స్కర్త జ్యోతిరావుపూలేతో ఆమె వివాహం చేసుకున్నాక ఉపాధ్యాయ శిక్షణకోసం విద్యాభ్యాసం చేసిందన్నారు. కుల వ్యవస్థ నిర్మూలనకు, పీడిత ప్రజానీకం పాటుపడ్డారన్నారు.


సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న మంత్రి కాలవ

ఎస్కేయూకు

నిధుల వరద

విభాగాల అభివృద్ధికి డీఎస్‌టీ నిధులు

మరింత అభివృద్ధికి ప్రోత్సాహం

ఎస్కేయూ, జనవరి 3: శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీకి నిధుల వరద పారుతోంది. వివిధ ఫండింగ్ ఏజెన్సీలైన యూజీసీ, ఎస్‌ఏపీ, డీఎస్‌టీల నుంచి రూ. 5 కోట్లు విడుదలయ్యాయి. ఈ నిధులు రసాయన శాస్త్రం, ఫిజిక్స్, పాలిమర్ సైన్స్ విభాగాలకు వినియోగించనున్నారు. ఆయా విభాగాల ల్యాబ్‌ల అభివృద్ధికి, మెరుగైన సౌకర్యాల కల్పనకు వాటిని వినియోగించనున్నారు. ఆయా విభాగాల విద్యార్థుల పరిశోధనలకు ఇవి తోడ్పడనున్నాయి. ఈ నిధులతో వర్సిటీలోని విద్యార్థుల పరిశోధనల్లో మరింత నాణ్యత పెరగనుంది.

వర్సిటీలో 30 విభాగాలు..

ఎస్కేయూలోని 30 విభాగాల్లో సైన్స్ విభాగాలు అభివృద్ధిలో ముందంజలో ఉన్నాయి. ప్రతి సంవత్సరం కోట్ల రూపాయల ప్రాజెక్టులు వస్తున్నాయి. దీంతో సైన్స్ విభాగాల రూపురేఖలు మారిపోతున్నాయి. వర్సిటీలో అత్యాధునిక ల్యాబ్‌లు ఉన్నాయి. ఇక సైన్స్ విభాగాల్లో రెగ్యులర్‌గా తరగతుల నిర్వహణ, ప్రాక్టికల్స్ నిర్వహణకు తోడు పీజీ రెండవ సంవత్సరంలోనే ప్రాజెక్టులు కల్పించడంతో ఆ కోర్సు పూర్తి కాగానే ఉపాధి లభిస్తుంది. మరికొంత మంది విద్యార్థులు నెట్, స్లెట్ పూర్తి చేసి నెలకు రూ. 30 స్టయిపండ్ పొందుతూ పరిశోధనలు చేస్తున్నారు. వర్సిటీ ర్యాంకింగ్, నాక్ ర్యాంకింగ్‌లోనూ ఈ అంశాలన్నీ కలిసి రానున్నాయి.

కోర్సు పూర్తికాగానే ఉపాధి: ఆచార్య లక్ష్మయ్య, ఫిజిక్స్ విభాగాధిపతి



కోర్సు పూర్తి కాగానే విద్యార్థులకు ఉపాధి లభిస్తోంది. క్రమం తప్పని క్లాసుల నిర్వహణ వారికి ఉపయోగపడుతుంది. రాష్ట్రస్థాయి అర్హత పరీక్ష(స్లెట్)లో ఫిజిక్స్ విద్యార్థులు 12 మంది అర్హత సాధించారు. రెగ్యులర్‌గా తరగతులకు హాజరుకావడం ద్వారా సులభంగా లక్ష్యాలు సాధిస్తూ ఫిజిక్స్ విభాగానికి డీఎస్‌టీ ద్వారా రూ. కోటి నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో స్పట్టరింగ్ మిషన్, ఎంబెడెడ్ ల్యాబ్, బయోఫిజిక్స్ ల్యాబ్ అభివృద్ధి చేస్తాం. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం.

సినిమా గైడ్

అనంతపురం

గంగ:	ఒక్క క్షణం
గౌరి:	జుమాంజీ
గాయత్రి:	2కంట్రీస్
గౌతమి:	ప్రాజెక్ట్ జెడ్
త్రివేణి:	టైగర్ జిందాహై
తరంగిణి:	ఒక్క క్షణం
తేజస్విని:	జవాన్
శాంతి:	హలో
సుధ:	2కంట్రీస్
స్వప్న:	సర్వానిక్ రాయ్
ఎస్వీ సినిమ్యాక్స్:	ఎంసీఏ
నీలిమా:	రాజా ది గ్రేట్




సాంస్కృతిక కార్యక్రమాల్లోని దృశ్యాలు

ప్రశ్నించే సంస్కృతితోనే సమాజాభివృద్ధి

ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి

ఉర్రూతలూగించిన బళ్లారి రాఘవ

సాంస్కృతికోత్సవాలు

అనంతపురం టౌన్, జనవరి 3 : సమస్యలపై ప్రశ్నించే సంస్కృతి మనలో అలవడినప్పుడే సమాజాభివృద్ధి సాధ్యమని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో స్థానిక ఆర్ట్స్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న బళ్లారి రాఘవ స్మారక రాష్ట్రస్థాయి సాంస్కృతిక మహోత్సవాల్లో భాగంగా రెండోరోజు బుధవారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కళారూపకాలు వీక్షకులను ఉర్రూతలూగించాయి. అంతకుముందు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామగ్రామానా కళాప్రదర్శనలు విస్తరించాలన్నారు. ప్రస్తుతం సమాజాన్ని టెలివిజన్ ఏలుతోందన్నారు. గతంలో గొడవలతో భార్యాభర్తలు విడాకులు పొందితే... ప్రస్తుతకాలంలో టీవీల్లో వచ్చే సీరియళ్ల మూలంగా విడాకులు పొందే దౌర్భాగ్యం దాపురించిందన్నారు. అయితే ప్రజాసంస్కృతిలో భాగమైన నాటకాలకు ఆ పరిస్థితి లేదన్నారు. నాటకాలను చూస్తే నేటి సినిమా సిగ్గుతో తలదించుకుంటుందన్నారు. ప్రజాసంస్కృతి మనల్ని గౌరవించి, ఉత్తమ జీవితాన్ని ప్రసాదిస్తుందన్నారు. కళలమధ్య వర్గభేదాలు తయారవుతున్న కాలంలో ప్రభు సంస్కృతికి తన నాటకాలతో బుద్ధి చెప్పిన మహోన్నతుడు బళ్లారి రాఘవ అన్నారు. కాగా, దేశంలో శ్రమ, కాలం వృథా చేయడం ఎక్కువైపోయిందన్నారు. వీకెండ్స్ పేరుతో యువత డబ్బు, శ్రమ రెండింటినీ వృథా చేస్తోందన్నారు. సమాజంలో ప్రశ్నించే సంస్కృతి రావాలని, అప్పుడే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అంతేకాక చెవులు, కళ్లు మూసుకుపోయిన నేటి సినిమాలకు ప్రజాకళారూపకాలు కళ్లు తెరిపిస్తాయన్నారు. అనంతరం ప్రజానాట్యమండలి కళాకారులు ప్రదర్శించిన కళారూపకాలు వీక్షకులను ఎంతగానో అలరించాయి. విశాఖ రూరల్‌కు చెందిన కళాకారులు థింసా నృత్యం ప్రదర్శించారు. తూర్పుగోదావరి - యూత్ డ్యాన్స్, యముడికి పోయింది, పశ్చిమగోదావరి - గురజాడ నృత్యం, మన్యం విప్లవం, శ్రీకాకుళం - జముకుల కథ, విశాఖ - గారడీ, చిత్తూరు జిల్లా కళాకారులు రాజువెడలె కళారూపకాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సూర్యచంద్ర యాదవ్, మానవత రక్తదాతల బృందం కన్వీనర్ తరిమెల అమరనాథరెడ్డి, జిరసం జిల్లా కార్యదర్శి గుత్తా హరి, ఎన్జీఓ మాజీ నాయకుడు ఓబయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్, ఐద్వా జిల్లా కార్యదర్శి సావిత్రమ్మ, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి నల్లప్ప, రచయిత్రి యమున, రైతుసంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, జానపద వృత్తికళాకారుల సంఘానికి చెందిన నారాయణ, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి

అండర్ -14 ఆంధ్రా జట్టుకు జిల్లా క్రీడాకారుల ఎంపిక




అర్జున్ టెండూల్కర్, మల్లికార్జున

అనంతపురం సప్తగిరిసర్కిల్, జనవరి 3: కేరళలో జరిగే బీసీసీఐ దక్షిణభారత అండర్-14 అంతర్రాష్ట్ర క్రికెట్ పోటీల్లో పాల్గొనే ఆంధ్రా అండర్-14 జట్టుకు జిల్లాకు చెందిన అర్జున్ టెండూల్కర్, మల్లికార్జున ఎంపికయ్యారని జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి షాహబుద్దీన్ తెలిపారు. జట్టులో ఓపెనింగ్ బ్యాట్స్‌మన్‌గా అంతర్ జిల్లా పోటీల్లోనూ, రాష్ట్ర ప్రాబబుల్స్‌లోనూ రాణించిన నేపథ్యంలో అర్జున్ టెండూల్కర్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేశారు. గత ఏడాది కూడా ఆంధ్రాజట్టులో అర్జున్ ఒకరు. అంతర్ జిల్లాల పోటీల్లో రాణించి 28 వికెట్లు తీసిన మల్లికార్జునకు కూడా జట్టులో స్థానం కల్పించారు. రాప్తాడుకు చెందిన మల్లికార్జున తొలిసారి ఆంధ్రాజట్టులో స్థానం సంపాదించాడు. అంతర్రాష్ట్ర క్రికెట్ పోటీల్లో రాణించాలని జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్షుడు మాంచో ఫెర్రర్, కార్యదర్శి షాబుద్దీన్, ఇతర సభ్యులు అభినందించారు.

తక్కువ వడ్డీకి గృహరుణాలు

ఏపీజీబీ ఆర్ఎం జయసింహారెడ్డి

అనంతపురం సప్తగిరిసర్కిల్, జనవరి 3: ప్రతిఒక్కరి సొంతింటి కలనూ నిజం చేయాలనే ఉద్దేశంతో తక్కువ వడ్డీతో గృహరుణాలు అందిస్తున్నట్లు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు(ఏపీజీబీ) రీజనల్ మేనేజర్(ఆర్ఎం) జయసింహారెడ్డి తెలిపారు. స్థానిక అంబేద్కర్‌రోడ్డులోని ఏపీజీబీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన రుణమేళా శిబిరంలో ఐదుగురు ఖాతాదారులకు ఆయన గృహరుణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 1నుంచి 28వ తేదీ వరకు గృహరుణమేళా అందుబాటులో ఉంటుందన్నారు. జిల్లావ్యాప్తంగా సుమారు 115 శాఖల్లో రుణాలు పొందవచ్చునన్నారు. నూతనగృహ నిర్మాణాలు, మరమ్మతులకు అన్ని చార్జీల మినహాయింపుతో రుణాలు ఇస్తామన్నారు. రూ.50లక్షలు ఆ పైన గృహరుణాలపై 8.45శాతం వడ్డీ వసూలు చేస్తామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఆవాస్‌యోజనా పథకం కింద రూ.2.67లక్షల వడ్డీ రాయితీ ఇస్తామన్నారు. రూ.7.5లక్షలవరకు ఎలాంటి ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్ లేకుండా రుణాలు అందజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్కరూ సొంతింటి కలను సాకారం చేసుకోవాలని కోరారు. రుణాలు, ఇతర వివరాలకు 9490158015, 9491058839సెల్‌నంబర్లలో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీజీబీ చీఫ్‌మేనేజర్లు మస్తాన్‌వలీ, కామేశ్వరరావు, శంకర్‌నారాయణ, వెంకటేశ్వర్లు, వివిధ శాఖల మేనేజర్లు, సిబ్బంది, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 7, 4

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిట్‌ఫండ్లు, డిపాజిట్లపై ప్రతిఫలం అందుకుంటారు. ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం.

మిథునరాశి: (మే21-జూన్21): చెక్కులు, విలువైన డాక్యుమెంట్లు అందుకుంటారు. స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థిక పరమైన లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి అనుకూల సమయం. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరతారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సినీ, రాజకీయ, న్యాయ రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉద్యోగ, వ్యాపారాలకు సంబంధించిన శుభవార్త అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం లభిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రయాణాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. సంకల్పం ఫలిస్తుంది. వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బీమా వ్యవహారాలకు అనుకూలం. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావలోకనం చేసుకునేందుకు తగిన సమయం. పూర్వమిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సినీ, రాజకీయ రంగాల వారికి కొత్త పరిచయాలు లాభిస్తాయి. భాగస్వామి గురించి ఆలోచిస్తారు. లక్ష్య సాధనకు పరిచయాలు తోడ్పడతాయి. సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు. బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

నోరు తిరుగుతోందా?

How can a
clam cram
in a clean
cream can?



సామెత

శతకోటి దరిద్రాలకు
అనంతకోటి ఉపాయాలు


ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న దాన్ని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.కొంగ
2.CRANE
3 बगुला




రంగులు వేయండి



పండగ సమయాల్లో వీధులు, పార్కులను కళ్లు మిరుమిట్లుగొలిపే లైట్లతో అలంకరించుకోవడం మనకు తెలుసు. కానీ ఫ్రెంచ్ రివెరాలో మాత్రం నిమ్మకాయలతో, నారింజ పండ్లతో పార్కులన్నీ అలంకరించి పండుగ చేసుకుంటారు. ఏటా అక్కడ జరిగే లెమన్ ఫెస్టివల్ కోసం ఇలా చేస్తుంటారు. ఈ ఫెస్టివల్‌ను చూడటానికి కొన్ని లక్షల మంది పర్యాటకులు అక్కడికి వెళ్తుంటారు.

కనువిందు చేసే లెమన్ ఫెస్టివల్





ఫ్రాన్స్‌లో జరిగే ముఖ్యమైన పండుగల్లో ఈ లెమన్ ఫెస్టివల్ ఒకటి. ఫార్ములా గ్రాండ్ 1 తరువాత ఫ్రెంచ్ రివెరాలో జరిగే రెండో అతి పెద్ద ఈవెంట్ ఈ లెమన్ ఫెస్టివల్. ప్రతి ఏటా ఫిబ్రవరిలో జరిగే ఈ వేడుకకు సుమారు 2 లక్షల 50 వేల మంది సందర్శకులు హాజరవుతారు. ఈ పండుగ ఈ మధ్య పుట్టిందేమీ కాదు. 1928 నుంచి ఈ ఫెస్టివల్‌ను జరుపుకుంటున్నారు. ఫిబ్రవరి 11 నుంచి మార్చి 1 వరకు జరిగే ఈ వేడుక కోసం కొన్ని వేల మంది కార్మికులు శ్రమించి పార్కులు, ఇతర ముఖ్యమైన స్థలాలన్నింటినీ అందంగా తీర్చిదిద్దుతారు. ఇందుకోసం 120 టన్నుల నిమ్మపండ్లను ఉపయోగిస్తారట. నిమ్మపండ్లు మాత్రమే కాకుండా ఆరెంజ్, గ్రేప్‌ఫ్రూట్ వంటి సిట్రస్ జాతికి చెందిన పండ్లను కూడా వాడతారు. అయితే ఎక్కువగా నిమ్మపండ్లే కనిపిస్తాయి. ఇలా అలంకరించిన పార్కులను చూడటానికి సందర్శకులను అనుమతిస్తారు. అత్యంత సుందరమైన తీరప్రాంతం కలిగిన ఈ పట్టణాన్ని లెమన్ ఫెస్టివల్ జరిగే సమయంలో సందర్శించడానికి పర్యాటకులు ఆసక్తి చూపుతారు.

గోల్డెన్ ఫ్రూట్ పరేడ్

నారింజపండ్లు, నిమ్మపండ్లు రోడ్డుపై నీటివరదలా జారుకుంటూ వస్తే ఎలా ఉంటుంది? ఈ దృశ్యం చూడాలంటే గోల్డెన్ ఫ్రూట్ పరేడ్ చూడాల్సిందే. లెమన్ ఫెస్టివల్ జరిగే రోజుల్లో ప్రతి ఆదివారం మధ్యాహ్నం ఈ పరేడ్ నిర్వహిస్తారు. జానపద బృందాలు చేసే నృత్యాలు, అభిమానుల కోలాహలంతో ఈ పరేడ్ కన్నుల పండువగా ఉంటుంది. చివరి ఆదివారం రోజున పెద్ద ఎత్తున బాణసంచా కాలుస్తారు. గురువారం రోజుల్లో పరేడ్ రాత్రివేళ ఉంటుంది. ఈ ఫెస్టివల్‌ను మెంటన్ లెమన్ ఫెస్టివల్ అని కూడా అంటారు. ఎందుకంటే మెంటన్‌లోనే నిమ్మపండ్లు ఎక్కువ పండుతుంటాయి. మెంటన్ ఒక చిన్న పట్టణం. నైస్ పట్టణానికి 30 కి.మీల దూరంలో ఉంటుంది. ఇది యూరప్‌లో అత్యధికంగా నిమ్మపండ్లను పండిస్తున్న ప్రదేశంగా గుర్తింపు పొందింది.



పద్యం

నిక్కమైన మంచినీలమొక్కటి చాలు
తళుకు బెళుకు రాళ్లు తట్టెడేల
చాటుపద్యమిలను చాలదా ఒక్కటి?
విశ్వదాభిరామ వినురవేమ

భావం : జాతిరత్నం విలువ ఎన్నటికీ పూత అద్దిన రాళ్లకు రాదు. పనికిరాని వేల కవితల కన్నా మంచి నీతిని చాటే పద్యం ఒక్కటి చాలు.

జనరల్ నాలెడ్జ్

చంద్రునిపై కాలుపెట్టిన మొదటి వ్యక్తి ఎవరు?

సూక్తి

లేని గొప్పతనం ప్రదర్శిస్తే నీలో ఉన్న నిజమైన గొప్పతనం మరుగున పడిపోతుంది.

- గౌతమ బుద్ధుడు



చుక్కలు కలపండి



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ENHUR ▶.............
2. NDGAIH ▶.............
3. AKTIL ▶.............
4. HAGKLOE ▶.............
5. AADZ ▶.............

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ :
1. NEHRU
2. GANDHI
3. TILAK
4. GOKHALE
5. AZAD

జనరల్ నాలెడ్జ్ :
నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్

ఒకటికి మూడు :
కొంగ

నేర్చుకుందాం! Anger = కోపం



పొడుపు కథ


ఎందరు ఎక్కినా విరగని మంచం

మంచి మాట

అత్తరు దుకాణానికి వెళితే అక్కడ మనమేమీ కొనకపోయినా కొంత పరిమళాన్ని గ్రహిస్తాం.
ఉత్తముల సాహచర్యమూ అంతే!..



బొమ్మ గీయండి




నగరానికి చేరుకున్న న్యూజిల్యాండ్ అండర్ 15 క్రికెట్ జట్టుకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

నేటి నుంచి జిల్లాలో
న్యూజిల్యాండ్ జట్లతో క్రికెట్ పోటీలు

అనంతపురం సప్తగిరిసర్కిల్, జనవరి 3: న్యూజిల్యాండ్ హట్‌హాక్స్‌కు చెందిన అండర్ -15 జట్లతో జిల్లాకు చెందిన క్రీడాకారుల క్రికెట్‌పోటీలు గురువారం ప్రారంభం కానున్నాయి. 11వ తేదీ వరకు అనంత క్రీడాగ్రామంలో అనంతపురం అండర్ 14జట్లతో అవి తలపడనున్నాయి. అండర్ 15 వెల్లింగ్టన్, న్యూజిల్యాండ్‌కు చెందిన క్రీడాకారులు, 15 మంది కోచ్‌లు, తల్లిదండ్రులు మొత్తం 37మంది నగరానికి చేరుకున్నారు. ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచోఫెర్రర్ ముఖ్య అతిథిగా హాజరై గురువారం పోటీలను ప్రారంభిస్తారు.

ఆశాలకు నూతన వస్త్రాలు

అనంతపురం వైద్యం, జనవరి 3: జిల్లా వైద్యఆరోగ్యశాఖ పరిధిలో పనిచేస్తున్న ఆశా వర్కర్లకు ప్రభుత్వం బుధవారం నూతన వస్త్రాలను పంపిణీ చేసింది. జిల్లాలోని 2770 మందికి 5540 చీరలను అందజేసింది. జిల్లా వైద్యాధికారి అనిల్‌కుమార్ స్థానిక జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో చీరలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. ఆశావర్కర్లు ఒక్కొక్కరికి రెండు జతల చొప్పున ప్రభుత్వం అందజేస్తోందన్నారు. ఇది వరకే జిల్లాలో సుమారు 3448 చీరలను ఇచ్చామన్నారు. త్వరలోనే మిగిలిన వాటిని పంపిణీ చేస్తామన్నారు. మూడేళ్ల తరువాత ఆశాలకు దుస్తులు అందజేస్తున్నట్లు తెలిపారు.

సంక్షిప్తం

కనులపండువగా పడిపూజ

అనంతపురం టౌన్, జనవరి 3 : అనంత శబరిమలైగా పేరొందిన రామ్‌నగర్ 80 అడుగుల రోడ్డు అయ్యప్పస్వామి ఆలయంలో బుధవారం సాయంత్రం మహా పడిపూజ మహోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. సాయంత్రం ఆలయానికి ఏర్పాటు చేసిన పడిమెట్లను వివిధరకాల పుష్పాలతో నేత్రమనోహరంగా అలంకరించారు. అనంతరం పండితుల వేద మంత్రోచ్చారణ నడుమ కేరళ సాంప్రదాయరీతిలో పడిపూజను గావించా రు. కార్యక్రమంలో విశ్రాంత ఆర్టీఓ, అధ్యక్షుడు హరినాథరెడ్డి, ఉపాధ్యక్షుడు నె ట్టెం సూర్యనారాయణ, కార్యదర్శి ఎల్‌వీ సూర్యనారాయణ, శ్రీనివాసులు, కేవీ నారాయణరెడ్డి, వెంకటనారాయణ, సుధాకర, నెట్టెం కొండయ్య, కార్పొరేటర్ రంగాచారి, గురుస్వాములు వాసుదేవన్,

బాధ్యతలు స్వీకరించిన పీఓ

అనంతపురం రూరల్, జనవరి3 : ఏపీఎస్ఆర్టీసీ పర్సనల్ ఆఫీసర్‌గా అశ్విన్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గత నాలుగు రోజుల కిందట ఇక్కడ పనిచేస్తున్న చంద్రాయుడును కర్నూలు రీజినల్ కార్యాలయంకు బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన స్థానంలో కడప రీజియన్ ఆర్ఎం కార్యాలయంలో అసిస్టెంట్ పర్సనల్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న అశ్విన్‌కుమార్‌కు పదోన్నతి కల్పిస్తూ అనంతకు బదిలీ చేశారు. ఈ నేపథ్యంలో ఆయన బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంలో కార్యాలయంలోని సిబ్బంది, అధికారులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

అనంతపురం రూరల్, జనవరి3 : విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను దశలవారీగా క్రమబద్ధీకరించాలని జిల్లా విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల ఐక్యకార్యాచరణ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఆ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక డీఈ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం డీఈ నారాయణ నాయక్ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.

భక్తితోనే సన్మార్గం

అనంతపురం టౌన్, జనవరి 3 : మానవాళిని సక్రమమార్గంలో పయనింపజేసే ఏకైక మార్గం భక్తి ఒక్కటేనని గ్రాండ్ మాస్టర్ సాయి విశ్వచైతన్య స్వామి అన్నారు. శిరిడిసాయి శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా శిరిడిసాయి తత్వ ప్రచార సమితి ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం కొత్తూరు అమ్మవారిశాలలో 269వ శిరిడిసాయి గీతాజ్ఞాన యజ్ఞ ప్రవచనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత కొత్తూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గోపాచార్ల నరసింహులు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం సాయినాథునికి ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు.

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు



అంధమహిళాశ్రమానికి సరుకులు అందజేస్తున్న నాయకులు, సావిత్రీబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వీసీ రాజగోపాల్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్, మహిళలు

అనంతపురం సప్తగిరిసర్కిల్/సెంట్రల్/అర్బన్/ఎస్కేయూ, జనవరి 3: సావిత్రిబాయి పూలే 187వ జయంతి సందర్భంగా పలు బీసీ సంఘాల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. వెనుకబడిన వర్గాలు, మహిళల చదువుల తల్లిగా భావించే సావిత్రిబాయి పూలే జయంతిని ఉపాధ్యాయదినోత్సవంగా ప్రకటించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా స్థానిక అంధ మహిళల ఆశ్రమంలో కేక్‌కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అంధ మహిళాశ్రమానికి నిత్యావసర సరకులు అందజేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్‌గౌడ్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని కోరారు. భర్త మహాత్మజ్యోతి రావుపూలే అడుగుజాడల్లో నడుస్తూ శక్తివంచనలేకుండా మహిళల్లో చైతన్యం తీసుకురావడానికి కృషి చేసిన మహోన్నత మహిళ ఆ మె అన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఆర్ నాగభూషణం, నాయకులు అనిల్‌కుమార్, విష్ణువర్దన్, కృష్ణవేణి, జస్వంత్ వ్యాస్, రామ్మోహన్, మధు, ఇమామ్ పాల్గొన్నారు.

ఏపీ మహిళాసమాఖ్య ఆధ్వర్యంలో: అనాగరిక కాలంలోనే మహిళావిద్యకు ఆజ్యం పోసి చైతన్యం నింపిన మహోన్నత వ్యక్తి సావిత్రిబాయి పూలే అని ఏపీ మహిళాసమాఖ్య జిల్లా అధ్యక్ష, కా ర్యదర్శులు వరలక్ష్మి, పద్మావతి పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బుధవారం స్థానిక నీలం రాజశేఖర్‌రెడ్డిభవన్‌లో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకులు చిరంజీవమ్మ, ఆశాబీ, ఖుర్షీదా పాల్గొన్నారు.

రాయలసీమ ప్రజాసంరక్షణ సమితి ఆధ్వర్యంలో : మహాత్మాజ్యోతిరావ్‌పూలే సతీమణి సా విత్రిబాయ్‌పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక రాయలసీమ ప్రజాసంరక్షణ సమితి మహిళా విభాగం జిల్లా మహిళా కమిటీ అధ్యక్షురాలు వనజమ్మ ఆధ్వర్యంలో స్థానిక రాయలసీమ ప్రజాసంరక్షణ సమితి కార్యాలయంలో చేపట్టారు. కార్యక్రమంలో ఆర్‌పీఎస్ఎస్ నాయకురాళ్లు దేవమ్మ, మణెమ్మ, పుల్లమ్మ, సుగుణమ్మ, క్రిష్టవేణమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో: బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి కార్యాలయంలో బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ విద్యార్థి సమాఖ్య రాష్ట్రప్రధాన కార్యదర్శి నరేష్ ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే 187వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సురేష్, సాయి, రాజశేఖర్, సిద్ధు, రాజు, చంద్ర, గంగమోహన్, బాబావలి పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో : నగరంలోని ప్రభుత్వ డిగ్రీ ఆర్ట్స్ కళాశాలలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు కొనసాగాయి. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథులుగా ప్రిన్సిపాల్ రంగస్వామి పాల్గొని మహిళారంగానికి ఆదర్శమూర్తి సావిత్రిబాయిపూలే అని కొనియాడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పద్మశ్రీ, ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కో-ఆర్డినేటర్ మాధవి, సభ్యులు పల్లవి, శ్రీదేవి, అరుణశ్రీ, శ్రీలత, పీఆర్‌ఓ అధ్యాపకులు శ్రీధర్, శివచంద్ర పాల్గొన్నారు.

ఎస్కేయూలో: మహిళాభివృద్ధితోనే సామాజికాభివృద్ధి సాధ్యమని ఎస్కేయూ రిజిస్ట్రార్ ఆచార్య సుధాకర్‌బాబు పేర్కొన్నారు. ఎస్కేయూలో సావిత్రిబాయిపూలే జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. వర్సిటీలోని పూలే విగ్రహం వద్ద సావిత్రిబాయి చిత్రపటానికి వైస్‌చాన్సలర్ నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బయ్య, పౌరసంబంధాల అధికారి బాలకృష్ణ, టీచింగ్ సిబ్బంది శివ, శ్రీరాములు, బీసీ ఉద్యోగసంఘం రాష్ట్ర కార్యదర్శి లక్ష్మణరా వు, విద్యార్థి సంఘం నాయకుడు సాకే నరేష్ పాల్గొన్నారు.

ఆర్పీఎస్ ఆధ్వర్యంలో : అందరికి ఆదర్శం సావిత్రీ బాయిపూలే అని మేయర్ స్వరూప కొనియాడారు. బుధవారం సావిత్రీబాయిపూలే 187వ జయంతిని పురస్కరించుకుని స్థానిక గిల్డ్‌ఆఫ్ సర్వీస్ స్కూల్ సమీపంలో ఉన్న బీసీ బాలికల వసతి గృహంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో చేపట్టారు. ముఖ్య అతిథులుగా మేయర్ స్వరూప, డీఎంహెచ్ఓ అనిల్‌కుమార్ హాజరయ్యారు. సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్పీఎస్ ద్వారా 10వ తరగతిలో 10కి పది ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులకు రూ. 5 వేల చొప్పున ఆర్థికసాయం అందించి చేయూతనిస్తామని ఆర్పీఎస్ అధ్యక్షుడు నాగరాజు ప్రకటించారు. కార్యక్రమంలో ఆర్పీఎస్ జాతీయ నాయకులు రామతీర్థ, చక్రధర్‌యాదవ్, కిరణ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు సుధాకర్‌యాదవ్, లక్ష్మన్న, గంగన్న, రఫీ, బాబా, నారాయణనాయక్, రమేష్ పాల్గొన్నారు.

పొదుపు మహిళల ఆర్థికాభివృద్ధికి టాటా ట్రస్టు అండ

అనంతపురం అర్బన్, జనవరి3 : పొదుపు సంఘాల సభ్యుల ఆర్థికాభివృద్ధికి టాటా కంపెనీ అండగా నిలవడానికి ముందుకొచ్చింది. బుధవారం జిల్లా డీఆర్‌డీఏ కార్యాలయంలో టాటా ట్రస్టు ప్రతినిధులు జిల్లా అధికారులతో వెలుగు సిబ్బందితో సమావేశమై సమీక్షించారు. గత రెండ్రోజులుగా క్షేత్రస్థాయిలో పర్యటించిన వివరాలను జిల్లా డీఆర్‌డీఏ పీడీ రామారావుకు ఆ ప్రతినిధులు వివరించారు. కదిరి ప్రాంతంలోని 10 మండలాల్లో కరువు పరిస్థితులు ఎక్కువగా ఉన్నాయి. ఆ ప్రాంతాల్లో జీవనోపాధులు పెంపునకు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటే బాగుంటుందని టాటా ట్రస్టు ప్రతినిధులు పీడీ సూచించారు. ప్రస్తుతం ఎలాంటి జీవనోపాధులు చేపడుతున్నారు. ఏ విధంగా ఉపయోగించుకుంటున్నారు. ఎలా లబ్ధిపొందుతున్నారని టాటా ట్రస్టు ప్రతినిధులు అడిగి తెలుసుకున్నారు. చివరగా నిరుపేద మహిళలకు మంచి ఆదాయం ఇచ్చే సుస్థిరమైన ప్రతిపాదనలతో ట్రస్టు ముందుకొచ్చింది.

'భారత జట్టులో స్థానమే లక్ష్యం'



బి డివిజన్ విన్నర్ జట్టుకు, సీ డివిజన్ రన్నర్స్ జట్టును అభినందిస్తున్న దృశ్యం

అనంతపురం సప్తగిరిసర్కిల్, జనవరి 3 : భారతజట్టులో స్థానం సంపాదించడమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని ఆర్డీటీ డైరెక్టర్ విశాల ఫెర్రర్ కోరారు. బుధవారం స్థానిక ఆర్డీటీ స్టేడియంలోని ఆడిటోరియంలో ఇటీవల బెంగుళూరులో జరిగిన బి డివిజన్ హాకీ లీగ్‌విన్నర్స్, సి డివిజన్ రన్నర్స్‌గా నిలిచిన జట్లకు అభినందనసభ నిర్వహించారు. ఈ సం దర్భంగా విశాల ఫెర్రర్ మాట్లాడుతూ జిల్లాలో హాకీ అభివృద్ధి మెరుగుగా ఉందన్నారు. భారత జట్టులో స్థానం సాధించడమే లక్ష్యంగా రాణించాలన్నారు. విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఆర్డీటీ స్పోర్ట్స్ డైరెక్టర్ నిర్మల్‌కుమార్, సప్తగిరి క్యాంఫర్ జనరల్ మేనేజర్ హనీఫ్, హాకీ సంఘం జిల్లా కార్యదర్శి విజయబాబు, కోచ్‌లు లక్ష్మీనారాయణ, అంకిత పాల్గొన్నారు.

ఆసుపత్రి సేవలను పటిష్ట పరుద్దాం

అనంతపురం వైద్యం, జనవరి 3 : ప్రతిఒక్కరూ సమష్టిగా పనిచేస్తు ఆసుపత్రి వైద్యసేవలను పటిష్టపరుద్దామని సూపరింటెండెంట్ జగన్నాథ్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక సర్వజనాస్పత్రిలో పలు విభాగాల హెచ్‌ఓడీ వైద్యులచే సమీక్షించారు. ముందుగా ఆయా కమిటీల వారిగా ఆసుపత్రిలో పనితీరు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ విధుల్లో బాధ్యతగా పనిచేస్తు ఎన్‌ఏబీహెచ్‌లో ఆసుపత్రి సేవలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలన్నారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు ఎలాంటి వేధింపులకు గురికాకుండా ప్రతిఒక్కరూ రక్షణగా ఉండాలన్నారు. ఏదైనా సమస్యలుంటే ఆయా కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పరిశీలించి మెరుగుపరచాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆర్ఎంఓ లలిత, డి ప్యూ టీ ఆర్ఎంఓ విజయమ్మ, పలు విభాగాల హెచ్‌ఓడీలు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించండి

ధర్మవరంఅర్బన్, జనవరి3: గత ఏడాది కంటే ఈ ఏడాది మంచి ఫలితాలు సాధించాలని వార్డు కౌన్సిలర్ సాకే నారాయణమ్మ విద్యార్థులకు సూచించారు. స్థానిక సుందరయ్యనగర్‌లోని గణేశ్ పురపాలక ఉన్నత పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థుల అల్పాహారం కోసం కౌన్సిలర్ దంపతులు సాకే నారాయణ, సాకే చిన్నిక్రిష్ణలు రూ.10వేలు ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చిన్నికృష్ణ అల్పాహారాన్ని అందించారు. ప్రత్యేక తరగతులు ఉపాధ్యాయులు రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టార్పాలిన్ పట్టల పంపిణీ

ధర్మవరంరూరల్, జనవరి3:స్థానిక వ్యవసాయ కార్యాలయం వద్ద రైతులకు ఉపయోగపడే టార్పాలిన్ పట్టలు బుధవారం వ్యవసాయ ఏఈఓ పద్మప్రియ పంపిణీ చేశారు. మండలపరిధిలోని కుణుతూరు, పోతుకుంట గ్రామాలకు చెందిన ప్రభుత్వం నుంచే సబ్సిడీతో మంజూరైన టార్పాలిన్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీఈఓ జయరాములు, సుమ, రాజేశ్వరి, పోతలయ్య రైతులు పాల్గొన్నారు.

చేతిరాతపై విద్యార్థులకు శిక్షణ

ధర్మవరంరూరల్, జనవరి3: విద్యార్థి దశలోనే చేతిరాతపై శిక్షణ తీసుకుంటే భవిష్యత్తులో ఉన్నత విద్యకు ఎంతో దోహదపడుతుందని శిక్షకుడు ధర్మవరం ప్రవేటు పాఠశాల ఉపాధ్యాయుడు రమేష్ పేర్కొన్నారు. బుధవారం మండలపరిధిలోని పోతుల నాగేపల్లి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు చేతిరాతపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆశ్వర్థనారాయణ, ఉపాధ్యాయులు అన్నం ప్రభాకర్, చెన్నారెడ్డి, జయప్రద, చలపతి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణపై అవగాహన

ధర్మవరంఅర్బన్(బత్తలపల్లి), జనవరి3: బత్తలపల్లిలోని ధర్మవరం రహదారిలో గల పెట్రోల్ బంక్‌లో ప్రమాదాల నివారణపై అగ్నిమాపక అధికారి రాజగోపాల్‌రెడ్డి, సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది హుస్సేన్;పీరా, అక్కులప్ప, వెంకటేశ్వర నాయుడు, అక్బర్‌బాషా, విశ్వనాథ్, లచ్చి పాల్గొన్నారు.

తిక్కయ్యస్వామికి ప్రత్యేక పూజలు

ధర్మవరంరూరల్, జనవరి3: మండల పరిధిలోని వసంతపురం గ్రామంలో వెలసిన తిక్కయ్యస్వామికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అలాగే ప్రతి నెల పౌర్ణమి రోజు ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆలయ ధర్మకర్త ఓబిరెడ్డి పేర్కొన్నారు. ఆలయంలో రాత్రి ఆఖండ భజనలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ధర్మకర్త తెలిపారు.

శాంతిభద్రతలకు విఘాతం

కలిగిస్తే కఠిన చర్యలు

తాడిమర్రి,జనవరి3: గతంలో చేసిన తప్పుల వల్ల మిమ్మల్ని రౌడీషీటర్లుగా గుర్తించి కేసులు నమోదు చేశారు. దానివల్ల మీరు ఇప్పటికీ పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిరగాల్సి వస్తోంది. ఇకనైనా పద్దతులు మార్చుకుని గ్రామాల్లో ప్రశాంత వాతావరణ నెలకొనడానికి దోహదపడకపోతే కఠిన చర్యలు తప్పవని ధర్మవరం రూరల్ సీఐ శివరాముడు దాడితోట గ్రామంలోని రౌడీషీటర్లను హెచ్చరించారు. బుధవారం ఎస్ఐ వేణుగోపాల్‌తో కలిసి గ్రామానికి చేరుకున్న సీఐ రౌడీషీటర్లు, ఫ్యాక్షనిస్టుల ఇళ్లను సోదా చేశారు. అనంతరం షీటర్లను గ్రామ నడిబొడ్డుకు పిలిపించి ప్రజలందరి సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చారు. గ్రామాల్లో ఒకరిద్దరు చేసే తప్పుల వల్ల గ్రామానికంతా చెడ్డపేరు వస్తుందన్నారు. తగాదాలకు, ఘర్షణలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడిమర్రి పోలీసులు పాల్గొన్నారు.

కొడేకండ్ల సమీపంలో రోడ్డు ప్రమాదం

» ఢీకొన్న రెండు కార్లు » 9 మందికి తీవ్ర గాయాలు » క్షతగ్రాతులందరూ అయ్యప్ప మాలాధారులు





రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన లీలావతి, మహేశ్ - పక్కనే ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లిన సుమో వాహనం

ముదిగుబ్బ(బత్తలపల్లి),జనవరి3: మండలంలోని కొడేకండ్ల వద్ద జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో 9 మంది అయ్యప్ప మాలధారులు తీవ్రంగా గాయపడ్డారు. గుత్తి మండలం కొర్రపాడుకు చెందిన మాలధారులు ఇరుముడితో సుమోలో శబరిమలైకు వెళ్తున్నారు. కదిరి వైపు నుంచి అనంతపురం వెళ్తున్న కారు, భక్తులు వస్తున్న సుమో ఢీకొనాయి. దీంతో సుమో బోల్తా పడి పొలాల్లోకి పడిపోయింది. మాలధారులు లీలావతి, మహేశ్, గంగేశ్వరరెడ్డి, రాజు, శివయ్య, శ్రీనివాసులు, రంగనాయకి, మురళీకృష్ణలతో పాటు డ్రైవర్ షెక్షావలి గాయపడ్డారు. వీరిని బత్తలపల్లి ఆర్డీటీ ఆస్పత్రికి తరలించారు. ఎస్ఐ హారున్‌బాషా సంఘటనాస్థలిని పరిశీలించి కేసు నమోదు చేసుకున్నారు. లీలావతి పరిస్థితి విషమంగా ఉన్నట్టు పోలీసులు తెలిపారు.

సావిత్రిబాయి పూలేఅడుగు జాడల్లో నడవండి

ధర్మవరంఅర్బన్, జనవరి3: సావిత్రిబాయి అడుగుజాడల్లో నడవాలని విశ్వదీపా సేవాసంఘం వ్యవస్థాపకుడు కోళ్లమరం చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక శాంతినగర్‌లో ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ ఉపాధ్యాయిని దినోత్సవాన్ని సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. వ్యవస్థాపకులు మాట్లాడుతూ విద్యార్థులకు మంచి విద్యాబోధన చేసి వారిని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడం ఉపాధ్యాయులపై ఉందన్నారు. ప్రతి ఒక్కరు పూలే, సావిత్రిబాయి అడుగుజాడల్లో నడవాలన్నారు. అనంతరం వారి జీవిత జీవిత చరిత్రలను వివరించారు. ఉపాధ్యాయులు కవిత, సురేఖ, సుజాత, ఈశ్వరమ్మ, శిరీష, వీణ, సావిత్రిలను ఆ సంఘం సభ్యులు సన్మానించారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న విశ్వదీపా సేవాసంఘం

ఈ కార్యక్రమంలో హెచ్ఎం సంజీవయ్య, ఆ సంఘం అధ్యక్షుడు బిల్లు నాగరాజు, కార్యదర్శి కంబం మాధవ, ఉపాధ్యక్షుడు మాధవ, సభ్యులు ఓబులయ్య, నాగ, మధుసూదననాయుడు, అక్కులప్ప, ప్రభాకర్‌రెడ్డి, వెంకటనారాయణ పాల్గొన్నారు.

అరుణాచలేశ్వరనగర్‌లో రమణమహార్షి జయంత్యుత్సవాలు

ధర్మవరంఅర్బన్,జనవరి3: పట్టణ సమీపంలోని మార్కెట్‌యార్డ్ వద్ద గల అరుణాచలేశ్వరనగర్‌లో 138వ రమణమహర్షి జయంతి ఉత్సవాలను బుధవారం రమణమహర్షి ఆశ్రమ వ్యవస్థాపకులు చిప్పల వెంకప్ప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా రమణ మహర్షి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆశ్రమంలో ఉదయం 9 గంటలకు మహాగణపతిపూజ, మహామంగళహారతి, తీర్థప్రసాదాల అనంతరం 10 గంటలకు రమణుల పూజాకార్యక్రమాలు నిర్వహించారు. 11 గంటలకు భగవానుల నామ సంకీర్తనలతో అరుణాచలేశ్వర్‌నగర్‌లో ప్రాకారోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం పెద్దఎత్తున అక్కడికి వచ్చిన భక్తులకు అన్నదానం చేపట్టారు. వాసవి గాన మండలి ఆధ్వర్యంలో కచేరీ, కోలాటాలు నిర్వహించిన అనంతరం పాటలను ఆలపించారు.



దుప్పట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

ఈకార్యక్రమంలో అనంతపురం నగరానికి చెందిన చిన్మయ మిషన్ ఆచార్య, స్వామి ఆత్మవిదానంద సరస్వతి, పాలసముద్రం నాగరాజు, మణూరు నాగరారావు, అల్లు విజయ భాస్కర్, కనంపల్లి ఉమారాణి, కేవీఎస్ చలపతిరెడ్డి, ఆశ్రమ వ్యవస్థాపకులు చిప్పల వెంకటప్ప, సభ్యులు సేపూరి రమణ, పద్మాశాలీయసంఘం జిల్లా నాయకులు జింకా రాజేంద్రప్రసాద్, పొబ్బతి రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఉరుసే షరీఫ్ దర్గా 91వ ఉత్సవాలు


ధర్మవరంఅర్బన్, జనవరి3: స్థానిక చెరువుకట్ట వద్దగల దర్గాలో ఫిబ్రవరి 2వతేదీ నుంచి 5వ తేదీ వరకు 91వ ఉరుసేషరీఫ్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని దర్గాకమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఖాజాహుస్సేన్, హైదర్‌వలీ, ఉపాధ్యక్షుడు పీఏ సిద్దిక్, కోశాధికారి ముక్తియార్‌లు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి బుధవారం దర్గాలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 2న గంధం, 3వతేదీ ఉరుసు, 4వతేదీ దీపారాధన, షాతేహాఖానీ అండ్ జియారత్, 5న ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమాలకు పలువురు విరాళాలు అందించారన్నారు. 3,4 తేదీల్లో ఖవాలి, ఉచితవైద్య శిబిరం, 5న తెలుగు పాటల కచేరీ ఉంటాయన్నారు. 15న మెహబూబ్ సుబహానీ గ్యార్మీ పండుగ సందర్భంగా ఖవ్వాలి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ, మున్సిపల్ చైర్మన్ బీరే గోపాలకృష్ణ, తహసీల్దార్ మహబూబ్‌బాషా, సీఐ హరినాథ్, సాగునీటి సంఘం అధ్యక్షుడు శ్యామరావు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఇనయ్‌తుల్లా, స్థానిక కౌన్సిలర్ అత్తర్ నజియా జిలాన్ తదితరులు హాజరవుతారని తెలిపారు.

సమాచారం

ఎమ్మెల్యే సమాచారం

ధర్మవరం: ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ గురువారం పట్టణంలో జరిగే జన్మభూమి-మాఊరులో పాల్గొంటారు. అనంతరం మండలస్థాయి టీడీపీ నాయకులతో సమీక్షిస్తారు.

సినిమా గైడ్



- **సిద్దార్థ:** 2 కంట్రీస్
- **లక్ష్మినారాయణ:** జవాన్
- **లక్ష్మీచక్రవర్తి:** ఉన్నది ఒక్కటే జిందగీ
- **విజయలక్ష్మి:** జ్యూమంజి వెల్‌కమ్ టూ జంగిల్
- **వరలక్ష్మి:** ఒక్క క్షణం
- **రంగా సినీ సెంట్రల్:** ఎంసీఏ, రాజాది గ్రేట్, ప్రాజెక్టు, హలో

మార్కెట్‌లో కూరగాయల ధరలు

ధరలు	(కిలో/ రూ.ల్లో)		
పచ్చిమిర్చి	20	బంగాళదుంప	15
వంకాయ	15	ముల్లంగి	30
కాకర	30	క్యాబేజి	30
టమోట	05	చౌలేకాయలు	30
క్యారెట్	50	బీరకాయలు	20
బీన్స్	50	బీట్‌రూట్	40
ఎర్రగడ్డలు	40	బెండ	20

చికెన్ ధరలు

మటన్	340
చికెన్	160
నాటుకోడి	260
చేపలు	120
కోడిగుడ్లు (డజన్)	48

ఆర్టీసీ సమాచారం

ధర్మవరం-హైదరాబాద్
ఉదయం 11.30 గంటలకు, మధ్యాహ్నం 2.30, 3.30, రాత్రి 8.30, 9.30
ధర్మవరం-చెన్నై
రాత్రి 8 గంటలకు
ధర్మవరం-విజయవాడ
సాయంత్రం 4.30, 7.00 గంటలకు
ధర్మవరం-ఒంగోలు
మధ్యాహ్నం 3.30, సాయంత్రం 6.15 గంటలకు
ధర్మవరం-తిరుపతి

పవన్ కళ్యాణ్ ఫాన్స్

క్యాలెండర్ల ఆవిష్కరణ

ధర్మవరంఅర్బన్, జనవరి3: పవన్ కళ్యాణ ఫ్యాన్ పట్టణ అధ్యక్షుడు ముస్కీన్ ఆధ్వర్యంలో బుధవారం ఎస్ఐ జయానాయక్ క్యాలెండర్లను ఆవిష్కరించారు. అదేవిధంగా వరలక్ష్మీ సినిమా థియేటర్ యాజమాన్యం చేత కూడా క్యాలెండర్లను ఆవిష్కరింప చేశారు. త్వరలో విడుదల కానున్న అజ్ఞాతవాసి విజయవంతం అయ్యేలా భగవంతుడ్ని ప్రార్థించామని ఫ్యాన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జమేదార్ నూరు, హెడ్‌కాని స్టేబుల్ మునేనాయక్, పవన్‌కల్యాణ్‌ప్యాన్స్ పట్టణ ఉపాధ్యక్షుడు నజీర్, కార్యదర్శి ఆనంద్, జేఎం ఉపకార్యదర్శి వెంకి, కోశాధికారి సాదిక్, భరత్, పవనిజం, గుర్రప్ప, దాము, వీరు పాల్గొన్నారు.



చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ

ధర్మవరం అర్బన్, జనవరి3: చంద్రన్న సంక్రాంతి కానుకలను బుధవారం 35 వార్డులో కౌన్సిలర్ మాధనమహేశ్వరి, 36వ వార్డు టీడీపీ ఇన్‌చార్జ్ జిలకర శ్రీనివాసులు పంపిణీ చేశారు. పేదలు సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీనాయకులు రాయపాటి శివ తదితరులు పాల్గొన్నారు.

సత్వర పరిష్కారమే జన్మభూమి లక్ష్యం

»» మున్సిపల్ చైర్మన్ బీరే గోపాల కృష్ణ »» మాల్యవంతం జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి దేవినేని, ఎమ్మెల్యే గోనుగుంట్ల



ధర్మవరంలోని 6వ వార్డులో ప్రసంగిస్తున్న మున్సిపల్ చైర్మన్ గోపాలకృష్ణ

ధర్మవరంఅర్బన్, జనవరి3: ప్రజల సమస్యలను సత్వరమే తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే జన్మభూమి- మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు మున్సిపల్ చైర్మన్ బీరే గోపాలకృష్ణ తెలిపారు. పట్టణంలోని 6,7,8,9,10వార్డులలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సభలో మున్సిపల్ చైర్మన్ బీరే గోపాలకృష్ణ మాట్లాడుతూ మొదట ప్రభుత్వం చేపట్టిన సంక్షేమపథకాలు ప్రజలకు ఏవిధంగా లబ్ధి చేకూరున్నాయో అడిగితెలుసుకున్నారు. పథకాలన్నీ అర్హులకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఐసీడీఎస్ అధి కారులు నిర్వహించిన సామూహిక సీమంతాలు, పౌష్టిక ఆహారం, స్టాల్స్, మెడికల్ సిబ్బంది ఉచిత క్యాంపులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ము న్సిపల్ కమీషనర్ గుర్రంరవి, వైస్‌చైర్మన్ లడ్డు బాబు, కౌన్సిలర్‌లు పామిశెట్టి శివశంకర్, గరుగుపద్మావతి, ఉడుముల రాము, చింతాగోవిందు, టీడీపీ నాయకులు గవ్వల నారాయణ స్వామి, రుద్రారవి, బత్తలగంగాదర్, డాక్టర్ ఉమామహేశ్వరి, దీప్తి, ఐసీడీఎస్ సీడీపీఓ పద్మావతి, సూపర్‌వైజర్‌లు జయంతి, సుజాత పాల్గొన్నారు.

ముదిగుబ్బ: జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని మండలంలోని పొడరాళ్లపల్లి, మలకవేమల, సానెవారిపల్లిల్లో బుధవారం అధికారులు నిర్వహించారు. ఆయా సర్పంచ్‌ల అధ్యక్షత గ్రామసభలు ఏర్పాటు చేసి ప్రభుత్వ పథకాలను వివరించారు. తహసీల్దార్ మాధవరెడ్డి లబ్దిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. సమస్యలు తెలుసుకుని పరిష్కరించడానికే ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మకలవేమల వెంకటరెడ్డి, తహసీల్దార్ మాధవరెడ్డి, ఎంపీడీఓ మల్లికార్జున, ఈఓఆర్‌డీ బోయేజ్‌బాబు, ఏఓ మల్లేశ్‌కుమార్, ఎంఈఓ సుధాకర్‌నాయక్, పశువైద్యాధికారి రాజశేఖర్, దేవేంద్రరెడ్డి, పతిరెడ్డి, రమణ, గుత్తానాయుడు, కేవప్ప, సర్పంచ్‌లు కళావతి, రమణమ్మ, వెంకటరాముడు, డేగల వెంకట్, కార్యదర్శులు పద్మావతి, విజయశేఖర్, షామీర్ పాల్గొన్నారు.

ధర్మవరంరూరల్: అర్హులందరికీ సంక్షమ పథకాలు మంజూరుచేస్తామని ఎంపీడీఓ వెంకటరాము పేర్కొన్నారు. బుధవారం మండలపరిధిలోని ఏలుకుంట్ల, నేలకోట, తండా గ్రామాలలో జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నివర్గాల సంక్షేమ కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతోందన్నారు. అదేవిధంగా ఆయా శాఖ అధికారులు రాష్ట్రప్రభుత్వం తమ శాఖలద్వారా చేపట్టే సంక్షేమపథకాలు, వాటి ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. తహసీల్దార్ మహబూబ్‌భాషా మాట్లాడుతూ రెవెన్యూశాఖలో ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకొచ్చిందన్నారు. వెలుగు ఏపీఎం శ్రీరాములు మాట్లాడుతూ వెలుగుశాఖ ద్వారా డ్వాక్రా మహిళలకు పావలావడ్డీ రుణాలు, స్త్రీనిధి రుణాలు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, చంద్రబీమా పథకాలను ప్రభుత్వం అందజేయడం జరుగుతుందన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భవతులకు సీమంతాలు చేశారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి విశ్వనాథ్, తహసీల్దార్ మహబూబ్‌భాషా, ఏఓ యల్లప్ప, ఏపీఎం శ్రీరాములు, ఏపీఓ శ్రీదేవి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్, ఆర్‌డబ్ల్యూఎస్ జెఈ, ఏఈ, ఆయా గ్రామప్రజలు పాల్గొన్నారు.



ముదిగుబ్బలో చంద్రన్న కానుకల పంపిణీ



చంద్రన్నబీమాను పంపిణీ చేస్తున్న మంత్రి



ధర్మవరం రూరల్‌లో ఈ పాస్ పుస్తకాల పంపిణీ



కార్యక్రమానికి హాజరవుతున్న మంత్రి, ఎమ్మెల్యే

మాల్యవంతంలో మంత్రి, ఎమ్మెల్యే పర్యటన

ముదిగుబ్బ(బత్తలపల్లి),జనవరి3: జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని బత్తలపల్లి మండలంలోని మాళ్యవంతం గ్రామంలో బుధవారం నిర్వహించారు. జలవనరులశాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ధర్మవరం ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ హాజరయ్యారు. ఐసీడీఎస్ ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శనను పరిశీలించారు. అలాగే రైతురథం పథకం కింద ట్రాక్టర్లను పంపిణీ చేశారు. ఉచిత వైద్య శిబిరాన్ని పరిశీలించారు. పలు ఉపకార వేతనాలు, డ్వాక్రా మహిళలకు రుణాలను పంపిణీ చేశారు. సీఎం చంద్రబాబు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలను ఆదుకుంటున్నారన్నారు. అత్యల్ప వర్షపాతంలో జిల్లా రాష్ట్రంలో రెండవస్థానంలో ఉందన్నారు.

ఇటువంటి ప్రాంతంలో కియా పరిశ్రమ వల్ల ఎంతో మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. రూ.2 లక్షల విలువున్న భూమి రూ.1కోటి వరకు విలువ పలుకుతుందన్నారు. రాము అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయనకు రూ.2 లక్షల చంద్రన్నబీమా మంజూరైంది. అతని భార్య రాధారాణికి రూ.5 వేల తక్షణ సాయం కింద అందజేశారు. ఎమ్మెల్యే రూ.10 వేల ఆర్థికసాయం చేశారు. సాధికారమిత్రలు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సురేశ్‌బాబు, ఎంపీడీఓ ప్రభాకర్‌గౌడ్, టీడీపీ నాయకులు వీర నారప్ప, సుబ్బరాయుడు, జక్కంపూటి వెంకటేశ్వరచౌదరి, చల్లా బొజ్జి, సుధా నాగార్జున, గోనుగుంట్ల శ్రీరాములు, సోమశేఖర్‌రెడ్డి, ఎంవీ.చౌదరి, రామ్మోహన్, హ సన్‌బాషా, నెట్టెం రామకృష్ణ, కృష్ణమనాయుడు, చంద్ర, అయ్యప్ప పాల్గొన్నారు.

పాడి పరిశ్రమతో అధిక ఆదాయం : జేడీ సన్యాసిరావు



గొర్రెలకు టీకాలు వేస్తున్న జేడీ

తాడిమర్రి,జనవరి3: పాడిపశువులను కాపాడుకుంటూ మంచి ఆహారం అందిస్తే మంచి దిగుబడి సాధించవచ్చని పశుసంవర్ధకశాఖ జేడీ సన్యాసిరావు, డీడీ సుబ్రహ్మణ్యంలు అన్నారు. మండలంలోని నిడిగల్లులో బుధవారం జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో వారు పాల్గొన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరంలో పాల్గొన్నారు. రైతులతో మాట్లాడుతూ పాడి రైతుల కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. అదేవిధంగా సబ్సిడీతో కిలో రూ.2తో సబ్సిడీ సైలేజ్‌గడ్డి, దాణాను కూడా పంపిణీ చేస్తున్నామన్నారు. ఎంపీపీ వెంకటమ్మ రైతులకు దాణా పంపిణీ చేశారు. జన్మభూమి కార్యక్రమంలో ఎంపీడీఓ దివాకర్, డిప్యూటీ తహసీల్దార్ కరుణాకర్, ఏఓ కాత్యాయని, ఏపీఎం ఓబిలేశు, ఏఎస్ఓ శర్మ, నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.



చికిత్సలు నిర్వహిస్తున్న డాక్టర్ చెన్నారెడ్డి

బీపీ, షుగర్‌లెవల్‌ను క్రమం తప్పకుండా సరిచూసుకోవాలి

ధర్మవరంరూరల్, జనవరి3: గర్భిణులు, వృద్ధులు బీపీ, షుగర్‌లెవల్‌ను క్రమం తప్పకుండా చెక్‌చేసుకోవాలని దర్శినమల ప్రాథమిక వైద్యుడు చెన్నారెడ్డి పేర్కొన్నారు. జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలపరిధిలోని నేలకోట గ్రామంలో ప్రత్యేక వైద్యశిబిరం క్యాంప్‌ను నిర్వహించారు. గ్రామంలోని వృద్దులకు, రోగులకు, ప్రజలకు బిపి, షుగర్‌లెవల్‌ను చెకింగ్ చేసి మందులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆరోగ్య సూత్రాలు పాటించాలని ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా ఉండరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు
నియోజకవర్గం
గుంతకల్లు - గుత్తి - పామిడి



కూరగాయల మార్కెట్‌ బంద్‌

గుంతకల్లుటౌన్‌, జనవరి 3: వెజిటబుల్‌ మర్చంట్‌ అసోసియేషన్‌ మాజీ అధ్యక్షుడి మృతికి సంతాపంగా పట్టణంలోని కూరగాయల మార్కెట్‌ను బుధవారం బంద్‌ చేశారు. దీంతో అమ్మకా లు, కొనుగోళ్లు లేక మార్కెట్‌ బోసిపోయింది. విజిటబుల్‌ మార్చం ట్స్‌ అసోసియేషన్‌ మాజీ అధ్యక్షుడు మహబూబ్‌సాబ్‌ డిసెంబర్‌ 31వ తేదీన అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో సంతాప సూచకంగా మార్కెట్‌లబంద్‌ చేశారు.

శిథిలావస్థలో రామసదనం గదులు

గుంతకల్లురూరల్‌, జనవరి 2: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం నెట్టికంటి ఆంజనేస్వామి సన్నిధిలో భక్తులకు వసతి గదులు ఇవ్వడానికి నిర్మించిన రామసదనం గదులు శిథిలావస్థకు చేరుకున్నాయి. రామ సదనాన్ని మూడు న్నర దశాబ్దాల కిందట 35 గదులతో నిర్మించారు. కాలక్రమంలో ఆ గదులు శిథిలం కావడంతో మూడు సంవత్సరాల నుంచి ఈ వసతి గదులను భక్తులకు అద్దెకు ఇవ్వడం మానేశారు. ఈ గదుల పైకప్పు నుంచి సిమెంటు పెచ్చులూడి పడుతుండటంతో ఇనుప ఊచలు బయటకు కనిపిస్తున్నాయి. ఇవి కూలే ప్రమాదం పొంచివుంది. దేవదాయశాఖ ఇంజనీర్లు శిథిలమైన రామసదనం గదులకు మరమ్మతులు చేయడం వృథా అని, పునర్నిర్మించాల్సిందేనంటూ తేల్చారు. దీంతో అప్పటి ఈఓ సురేష్‌బాబు దేవదాయశాఖ అధికారులకు మాస్టార్‌ ప్లాన్‌లో భాగంగా కాలం చెల్లిన రామసదనం గదుల స్థానంలో నూతన గదులు నిర్మించడానికి అనుమతులు ఇవ్వాలని కోరుతూ ప్రతిపాదనలను పంపారు. అయితే ప్రతిపాదనలు ఆటకెక్కాయి. ఇక లక్ష్మణ సదనంలో 39 గదులున్నాయి. వీటిలోనూ 10 గదుల దాకా వర్షం వస్తే కారటం, భక్తులకు అనువుగా లేకపోవడంతో ఆలయ సిబ్బంది, కొందరు దీర్ఘకాల రోగగ్రస్తులు ఈ గదుల్లో అద్దెకు ఉంటున్నారు. కేసరి సదనంలో మాత్రమేభక్తులు అనువుగా గదులు ఉండటంతో వాటిని తప్ప ఇతర గదులను అద్దెకు తీసుకోవడానికి ఇష్టపడటం లేదు. మిగిలిన ఏసీ, నాన్‌ ఏసీ గదులు ఎప్పుడు భక్తులు అడిగినా ఫుల్‌గా ఉంటాయి. ప్రతి వారం భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఆలయ వసతి గదులు ఏమాత్రం సరిపటం లేదు. దీంతో ప్రైవేట్‌ అద్దె గదులను అధిక డబ్బులకు తీసుకుని బస చేస్తున్నారు. ఆలయ పరిధిలో నాలుగు సంవత్సరాల కిందట భక్తుల వసతి సముదాయ (పీపీసీ) నిర్మాణాన్ని రూ. 5.30 కోట్లతో చేపట్టారు. ఇంకా పనులు జరుగుతున్నాయి. ఈ పీపీసీ పూర్తి అయ్యే వరకూ కష్టాలు తీరవని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



శిథిలావస్థలో ఉన్న రామసదనం గదులు ఇవే

మూడు నెలల్లో పూర్తి : వెంకటేశ్వర్లు, ఆలయ సూపరింటెండెంట్‌

ఆలయ పరిధిలో రూ. 5.30 కోట్లతో నిర్మిస్తున్న పీపీసీ మూడు నెలల్లో పూర్తి అవుతాయి. పీపీసీ పూర్తి అయితే ప్రైవేట్‌ గదులను భక్తులు తీసుకోనక్కర్లేదు. సుమారు వెయ్యి మందికి దాకా ఈ పీపీసీలో వసతి కల్పించడం సాధ్యమవుతుంది. పీపీసీలో వచ్చిన మార్పుల కారణంగా పనులు ఆలస్యం అయ్యాయి.

సంక్షిప్తం

ఉప్పర సగర సంఘం కార్యాలయం ప్రారంభం



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న జిల్లా అధ్యక్షుడు రామలింగయ్య

గుంతకల్లుటౌన్‌, జనవరి 3: స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌ సమీపంలో బుధవారం ఉప్పర సగర సంఘం నూతన కార్యాలయాన్ని ఆ సంఘం జిల్లా నాయకులు ప్రారంభించారు. కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా సంఘం జిల్లా అధ్యక్షుడు రామలింగయ్య హాజరయ్యారు. కార్యక్రమంలో ఉప్పర సగర సంఘం పట్టణ అధ్యక్షుడు యూ క్రిష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి యూ రమేష్‌, సభ్యులు శ్రీనివాసులు, బీమలింగప్ప, గోవిందు, గోపాల్‌, ఉమాపతి, హనుమేష్‌, ఆంజనేయులు, వినోద్‌, రామాంజినేయులు, పాల్గొన్నారు.

కూరగాయల వ్యాపార సంఘ నాయకుడు మహబూబ్‌సాబ్‌కు నివాళి

గుంతకల్లుటౌన్‌, జనవరి 3: కూరగాయల మార్కెట్‌లో వెజిటబుల్‌ మర్చంట్‌ అసోసియేషన్‌ మాజీ అధ్యక్షుడు కేపీ మహబూబ్‌సాబ్‌కు బుధవారం సంతాప సభను నిర్వహించారు. ఆ అసోసియేషన్‌ అధ్యక్షుడు ఖలీల్‌, సభ్యులు కేపీ మహబూబ్‌ సాబ్‌ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్‌ సాబ్‌ 25 సంవత్సరాలుగా కూరగాయల మార్కెట్‌ అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో వెజిటబుల్‌ మర్చంట్‌ అసోసియేషన్‌ సభ్యులు సత్తార్‌వలి, ఉమాపతి, వెంకటేష్‌, సుభాన్‌, డీకే మధు, బీఎన్‌ గోపి, బాషా, నబీరసూల్‌, రఫిక్‌ పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రి బాయి జయంతి

గుంతకల్లుటౌన్‌, జనవరి 3: స్థానిక బీఎస్పీ కార్యాలయంలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతిని బుధవారం నిర్వహించారు. బీఎస్పీ జిల్లా కో-ఆర్డినేటర్‌ శ్రీనివాసరాజు సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గం మహిళా విభాగ అధ్యక్షురాలు బీఎస్‌ గౌసియా, పట్టణ నాయకులు రామాంజినేయులు, చంద్ర, రంగస్వామి పాల్గొన్నారు.

పామిడి : పట్టణంలోని 1వ వార్డు ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ స్కూల్‌లో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బెస్త నారాయణస్వామి ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయిపూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి కేక్‌ కట్‌ చేసి వేడుకలు జరుపుకున్నారు. మహిళల అభ్యున్నతికి సావిత్రిబాయిపూలే చేసిన కృషిని విద్యార్థులకు వివరించారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు బిస్కెట్‌ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు బాబావలి, మోదీన్‌, పూలరమ్మ, రాజా, ఖలందర్‌ తదితరులు పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యురాలు సంధ్య

విడపనకల్లు, జనవరి 3: మండలంలోని జనార్దనపల్లి, వేల్పుమడుగు గ్రామాల్లో వైద్యురాలు సంధ్య ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యురాలు మాట్లాడుతూ వ్యాధులు రాకుండా ఉండాలంటే వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. మలేరియా, డెంగీ, టైఫాయిడ్‌ వ్యాధులు రాకుండా దోమ తెరలు వాడి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రైవేట్‌, కార్పొరేట్‌ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

గుంతకల్లుటౌన్‌, జనవరి 3: ఇంటర్‌ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ప్రైవేట్‌, కార్పొరేట్‌ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు అబ్దుల్‌ బాసిద్‌ డిమాండ్‌ చేశారు. స్థానిక టీపీఆర్‌ భవనంలో బుధవారం విద్యార్థి సేన నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ అధికారులు ప్రైవేట్‌, కార్పొరేట్‌ కళాశాలను సందర్శించి, ప్రాక్టికల్స్‌ చేయించని కళాశాలలపైన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో విద్యార్థి సేన డివిజన్‌ ఉపాధ్యక్షులు బీజీ సత్తార్‌, అనిల్‌కుమార్‌, కార్యదర్శి విజయ్‌ కుమార్‌, నాయకులు అదిత్య, వంశీ, రాము, సాయి, తహీర్‌, తదితరులు పాల్గొన్నారు.

లోకల్‌ గైడ్‌

ఎమ్మెల్యే డైరీ

గుంతకల్లు: స్థానిక ఎమ్మెల్యే ఆర్‌ జితేంద్రగౌడ్‌ గురువారం గుంతకల్లు పట్టణం, మండలంలో జరిగే జన్మభూమి కార్యక్రమాల్లో పాల్గొంటారు. సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలు, ప్రజలకు అందుబాటులో ఉంటారు.

కూరగాయల ధరలు



కిలో.. టమోట రూ. 5, మిరప రూ. 30, బీరకాయ రూ. 30, ఉర్లగడ్డ రూ. 20, వంకాయ రూ. 20, బెండకాయ రూ. 30, క్యారెట్‌ రూ. 40, ఉల్లిగడ్డ రూ. 50

సినిమా గైడ్‌

గుంతకల్లు

వాసవి	:	ఎంసీఏ
చైతన్య	:	2 కంట్రీస్‌
కేపీఎస్‌	:	హలో

గుత్తి

అమృత్‌	:	హలో
కేపీఎస్‌	:	2కంట్రీస్‌

పామిడి

మంజు	:	ఎంసీఏ
హనుమాన్‌	:	2కంట్రీస్‌

ఎన్టీర్‌ గృహాలకు భూమిపూజ

విడపనకల్లు, జనవరి 3: మండలంలోని జనార్దనపల్లిలో ఎన్టీఆర్‌ గృహాలు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలకు ఎంపీపీ ప్రతాప్‌నాయుడు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనార్దనపల్లికి 50 వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేశామని వాటిని వెంటనే పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణాలు పూర్తి అయిన వెంటనే రూ. 15 వేలను వారి ఖాతాలో జమచేస్తామన్నారు. కొందరికి ఎన్టీఆర్‌ గృహాలు కూడా మంజూరు చేశామన్నారు.

చెక్‌ధాం !

- నాసిరకంగా చెక్‌డ్యాంల నిర్మాణం
- క్వాలిటీ కంట్రోల్‌ అధికారుల పర్యవేక్షణ కరువు
- రూ.3.5 లక్షలు ఖర్చు పెట్టినా ఫలితం శూన్యం



నాసిరకంగా నిర్మించడంతో దెబ్బతిన్న చెక్‌డ్యాం

కూడేరు, జనవరి 3: వర్షం నీటిని నిల్వ చేయడం కోసం నిర్మించిన దిగంటికుంట చెక్‌డ్యాం నాసిరకంగా ఉండటంతో శిథిలావస్థకు చేరుకుంది. కూడేరు సమీపంలోని దిగంటికుంటకు రూ.3.35లక్షలతో చెక్‌ డ్యాం నిర్మించారు. ప్రభుత్వం వాటర్‌షెడ్‌ కింద ఐడబ్ల్యూఎంటీ సంస్థకు చెక్‌డ్యాంల నిర్మాణం అప్పగించింది. అయితే దిగంటికుంటకు నిర్మించిన చెక్‌డ్యాం మాత్రం పూర్తిగా నాశిరకంగా ఉంది. పాతచెక్‌డ్యాంను తొలగించి ఆ స్థానంలో కొత్తచెక్‌డ్యాం నిర్మించేందుకు వాటర్‌షెడ్‌ కమిటీ సభ్యులు తీర్మానం చేశారు. నూతన చెక్‌డ్యాం నిర్మాణానికి పాతచెక్‌డ్యాంకు ఉన్న మెటీరియల్‌నే వాడినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. దాదాపు మూడు, నాలుగు నెలల క్రితం నిర్మించిన చెక్‌డ్యాం అప్పుడే దెబ్బతినడంతో స్థానిక రైతులు కమిటీ సభ్యుల దృష్టికి తీసుకెళ్లడంతో కమిటీ సభ్యులు యడమల శివరావ్‌, కొడిమి రామంజి, సూరినారాయణ యాదవ్‌, కందారి పరమేష్‌, ఆంకే రమేష్‌ తదితరులు చెక్‌డ్యాంను పరిశీలించారు. చెక్‌డ్యాం పూర్తిగా దెబ్బతినడంతోపాటు సైడ్‌వాల్‌ కూడా పూర్తిగా దెబ్బతిన్నట్లు గుర్తించారు. చెక్‌డ్యాం పనులకు సిమెంట్‌, ఇసుక తక్కువ మోతాదులో వాడి నాశిరకంగా నిర్మించి నిధులన్నీ దిగమింగారని కమిటీ సభ్యులు ఆరోపించారు. గతంలో కురిసిన వర్షానికి చెక్‌డ్యాంలో ఒక్కచుక్కకూడా నీరు నిల్వఉండకుండా బయటకు వెళ్లిందని రైతులు తెలిపారు. క్వాలిటీ కంట్రోల్‌ అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే నిదర్శనమని కమిటీ సభ్యులు తెలిపారు. చెక్‌డ్యాం పూర్తిస్థాయిలో నిండితే దాదాపు పది,పదిహేను బోరుబావు ల్లో నీరు సంవృద్ధిగా పెరుగుతాయని రైతులు తెలిపారు. ఈ విషయంపై ఐడబ్ల్యూఎంటీ పీఓ రామాంజినేయులు మాట్లాడుతూ.... చెక్‌డ్యాం నిర్మాణం దెబ్బతిని ఉంటే పనులు పూర్తిస్థాయిలో చేసి వందశాతం క్వాలిటీ మెయిన్‌టెన్‌ చేస్తామని తెలిపారు.



కాలితో తంతే పడిపోతున్న చెక్‌డ్యాం సైడ్‌వాల్‌

జన్మభూమిలో ఆటలు, పాటల పోటీలు నిర్వహించాలి

గుత్తి, జనవరి 3: జన్మభూమి కార్యక్రమంలో పీఈటీలు, పీడీలు పాల్గొని ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని ఎంఈఓ వేణుగోపాల్ పేర్కొన్నారు. సానిక ఎమ్మార్సీలో ఆయన పీఈటీ, పీడీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పీఈటీ తమకు కేటాయించిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ప్రభుత్వ పాఠశాల పీఈటీలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఈఓ వేణుగోపాల్

టీడీపీ పాలనలో
పెరిగిన జీవన ప్రమాణాలు

- ఎమ్మెల్యే జితేంద్రగౌడ్
- వాడవాడలా కొనసాగిన జన్మభూమి- మా ఊరు కార్యక్రమం


7వ వార్డులో సంక్రాంతి కానుకలు అందజేస్తున్న ఎమ్మెల్యే


మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి విజయలక్ష్మి

గుంతకల్లు: నవ్యాంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన టీడీపీ పరిపాలన వల్ల రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయని ఎమ్మెల్యే జితేంద్రగౌడు పేర్కొన్నారు. ఐదవ విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని అంబేద్కర్‌నగర్, అం కాళమ్మ దేవాలయం, మస్తాన్‌వలి దర్గా కాలనీల్లో వార్డు సభలను నిర్వహించారు. అం బేడ్కర్‌నగర్ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే అధికారులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వం చెప్పిన క్రమంలో సభలను నిర్వహించాలని ఆదేశించారు. మొక్కుబడిగా కార్యక్రమాలను నిర్వహిస్తే సహించేది లేదన్నారు. అనంతరం ఆయన మాటాడుతూ రాష్ట్రం లో చంద్రబాబు ప్రవేశపెట్టినన్ని పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఉండవన్నారు.

గుంతకల్లుటౌన్ : రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం అని మున్సిపల్ ఛైర్‌పర్సన్ అపర్ణ, వైస్ ఛైర్మన్ శ్రీనాథ్‌గౌడ్ పేర్కొన్నారు. పట్టణంలోని 07, 08, 10వ వార్డుల్లో బుధవారం జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. అనంతరం సామూహిక సీమంతాలు నిర్వహించారు. సంక్రాంతి కానుకలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ శ్రీనాథ్ గౌడ్, మార్కెట్ యార్డు ఛైర్మన్ జీ వెంకటేశులు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు బండారు ఆనంద్, కౌన్సిలర్లు ఆమ్లెట్ మస్తాన్‌యాదవ్, లక్ష్మీనారాయణ, సుశీలమ్మ, రామలక్ష్మి, రాజేశ్వరి, యాస్మీన్, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ ఇజంతకర్ చంద్రశేఖర్, నాయకులు నారాయణ, ఆటో ఖాజా, మస్తానయ్య, రమేష్, తిమ్మప్ప, మున్సిపల్ కమిషనరు వై సత్యనారాయణ, మున్సిపల్ ఇంజనీరు ఈశ్వరయ్య, డిప్యూటీ ఇంజనీర్ హనుమన్న, తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లురూరల్: మండలంలోని గుండాలతండా, ములకలపెంట, కొంగనపల్లి గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాలను మంగళవారం నిర్వహించారు. గుండాలతండా గ్రామంలో సర్పంచు మంగమ్మ అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపీపీ రాయల రామయ్య, మండలప్రత్యేకాధికారి విజయలక్ష్మిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు అంగన్‌వాడీ టీచర్‌పై ఫిర్యాదు చేశారు. అలాగే ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్ పద్మావతి నెలకోసారి కూడా అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణకు రావడం లేదని ఆమెను గ్రామస్థులు నిలదీశారు. గ్రామానికి హంద్రీనీవా కాల్వ నుంచి నీటిని మళ్లించాలని, అంగన్‌వాడీ కేంద్రం, పశువైద్యశాల, నిర్మించాలని కోరారు. అలాగే కొంగనపల్లిలో సర్పంచు సోమశేఖర్ అధ్యక్షతన, ములకలపెంటలో సర్పంచు రంగమ్మ అధ్యక్షతన జన్మభూమి మాఊరు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు హరిప్రసాద్, ఈఓఆర్డీ శ్రీకాంత్‌చౌదరిలు మాట్లాడుతూ అర్హులైన వారందరికీ రేషన్‌కార్డులు, ఎన్టీఆర్‌గృహాలు, పింఛన్లు, సంక్షేమ పథకాలను అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ కుళ్లాయప్ప, జడ్పీటీసీ మాత్రునాయక్, హెల్త్‌సూపర్‌వైజర్ సూర్యనారాయణ, మండల పశువైద్యుడు దీపక్, హెడ్ కానిస్టేబుల్ వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి: ఐదవ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో రెండవ రోజు బుధవారం కూడా మూడు వార్డులు మినహా మిగిలిన వార్డుల్లో ప్రజా స్పందన లేక వెలవెలబోయాయి. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అధికారుల మాత్రం హాజరవుతున్నారు. 2, 8, 12, 22వ వార్డుల్లో ప్రజలు తక్కువ సంఖ్యలో హాజరయ్యారు. అక్కడ ఛైర్‌పర్సన్ తులశమ్మ, అధికారులు జన్మభూమి గురించి వివరించారు. అనంతరం అధికారులు వినతిపత్రాలు స్వీకరించారు. గుత్తి ఆర్‌ఎస్‌లోని 7వ వార్డులో మున్సిపల్ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జన్మభూమి కార్యక్రమానికి కుర్చీలు, లైట్లు, షామియానా ఏర్పాటు చేసినప్పటికీ ఇద్దరు మున్సిపల్ సిబ్బంది మినహా ప్రజలు లేక ఖాళీ కుర్చీలతో వెలవెలబోయింది. కోటవీధిలో కూడా ఇదే పరిస్థితి ఎదురైంది . అదే విధంగా 11, 13, 15వ వార్డుల్లో మున్సిపాలిటీ సిబ్బంది ఒక వార్డులో ఒకరు మాత్రమే అధికారి ఉండటం, మిగిలిన అధికారులు లేకపోవడం గమనార్హం. బీసీ కాలనీలో పరిస్థితి ఇదే. గతంలో ఇచ్చిన అర్జీలకే గతి లేదని ప్రస్తుతం ఇచ్చే అర్జీలు ఎలా పరిష్కరిస్తారనే నెపంతో ప్రజలు హాజరు కావడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

గుత్తిరూరల్: ప్రభుత్వ చేపట్టిన ఐదవ విడత జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని టీడీపీ సీనియర్ నాయకుడు హరినాథ్‌గౌడ్, రాష్ట్ర కార్యదర్శి వెంకటశివుడుయాదవ్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పెద్దొడ్డి, కొజ్జేపల్లి గ్రామాల్లో జన్మభూమి మా ఊ రు కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా పెద్దొడ్డి గ్రామంలో వారు మాట్లాడుతూ అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తామన్నారు. చంద్రన్న సంక్రాంతి కానుకలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రామారావు, ఎంపీపీ వీరభద్రయ్య, తహసీల్దారు విజయకుమారి, ఎంపీడీఓ జలజాక్షి, ఎంపీటీసీలు గోవర్ధన్‌గౌడ్, సర్పంచు పద్మావతి, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ శ్రీనివాసయాదవ్, ఈఓఆర్డీ శశికళ, మండల జేఈ కృష్ణజ్యోతి, ఏఓ వెంకటరాముడు, అధికారులు పాల్గొన్నారు.

పామిడి : రాష్ట్రంలోని పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన సాగిస్తున్నారని ఎంపీపీ గుర్రం సుమిత్రమ్మ పేర్కొన్నారు. మండలంలోని కత్రిమల, దేవరపల్లి, మున్సిపాలిటీలోని 11 ప్రాంతాల్లో బుధవారం జన్మభూమి - మా ఊరు కార్యక్రమం జరిగింది. అందులో భాగంగా కత్రిమలలో సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. అనంతరం ఐసీడీఎస్ ఆద్వర్యంలో గర్భవతులకు సామూహిక సీమాంతాలు నిర్వహించారు. గర్భవతులను ఎంపీపీతో పాటు గుత్తి మార్కెట్ యార్డు ఛైర్మన్ కలవకూరి ప్రభాకర్‌చౌదరి, సర్పంచు తలారి మీన, ఏడీఏ వెంకటసుబ్బారెడ్డి, ఎంపీడీఓ రమష్ నాయక్, పశువైద్యాధికారి డాక్టర్ తులసీరామిరెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నారాయణమ్మ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి కరూరు శివశంకర్, టీడీపీ సీనియర్ నాయకులు గుర్రం నారాయణస్వామి ఆశీర్వదించారు. దేవరపల్లిలో జడ్పీటీసీ సభ్యురాలు జయలక్ష్మి ప్రభుత్వ సంక్షేమ పథకాలుపై వివరించారు. నగర పంచాయతీ పరిధిలో మున్సిపల్ ఛైర్మన్ గౌస్‌పీరా రేషన్‌కార్డులు, స్కాలర్‌షిప్‌లు, డ్వాక్రా సంఘ సభ్యులకు వడ్డీలేని రుణాలు, చంద్రన్న బీమా బాండ్లు, సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కౌన్సిలర్లు రామాంజనేయులు, డీఆర్ శ్యాంరావు, టీటీ రమణారావు, మహబూబ్‌బాషా, కో ఆప్షన్ సభ్యులు రంగస్వామిరావు, తహసీల్దార్ రమణారెడ్డి, ఎంఈఓ జయానాయక్, మున్సిపల్ కమిషనర్ నాసీర్‌హుసేన్ పాల్గొన్నారు.


గుత్తి ఆర్‌ఎస్‌లోని డివిజన్ కార్యాలయంలో అధికారులు, ప్రజలు లేక వెలవెలబోతున్న కుర్చీలు



గుత్తిలో 11వ వార్డులో జన్మభూమి బ్యానర్ వద్ద కుర్చున్న అధికారి


చంద్రన్న కానుకలను అందజేస్తున్న టీడీపీ నాయకులు


స్కాలర్‌షిప్‌లను అందజేస్తున్న మున్సిపల్ ఛైర్మన్ గౌస్‌పీరా(పామిడి)


మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యురాలు జయలక్ష్మి(పామిడి)

'దళితులకు మూడెకరాల సాగుభూమి ఇవ్వాలి'

వజ్రకరూరు, జనవరి 3 : ప్రతి దళిత కుటుంబానికి మూడెకరాల సాగుభూమిని ఇవ్వాలని దళిత, గిరిజన హక్కుల పోరాట సంఘం నాయకులు స్థానిక తహసీల్దారు కార్యాలయంలో ఆర్‌ఐ సావిత్రికి బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు శ్రీనివాసులు, బెంజిమెన్, గోపాల్ మాట్లాడుతూ కరువుతో మండలలోని దళితులు భూములు లేక కూలీ మీద ఆధారపడి కుటుంబాలను పో షించుకుంటున్నారన్నారు. వివిధ గ్రామాల్లో అర్హులను గుర్తించి జన్మభూమిలో భాగంగా సాగుభూమినివ్వాలన్నారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త రామాంజినేయులు, జేవీవీ విద్యార్థి నాయకుడు మల్లికార్జున, పందికుంట, ప్యాపిలి, వజ్రకరూరు గ్రామాల దళితులు పాల్గొన్నారు.

సీటుబెల్ట్ పెట్టుకోండి : ఎస్‌ఐ

గుంతకల్లురూరల్,జనవరి 3: కారులో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీటు బెల్ట్ పెట్టుకోవాలని కసాపురం ఎస్‌ఐ రా మాంజినేయులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కసాపురం రోడ్డులో వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వాహన చోదకులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బండగేరిలో చిరుత సంచారం?

గుత్తి, జనవరి 3: పట్టణంలోని బండగేరి శివారులోని కొండ ప్రాంతంలో చిరుత సంచరిస్తోందని సమాచారం రావడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. బండగేరికి దగ్గరగా కొండ ఉండటంతో ఆ ప్రాంతంలో చిరుత సంచరిస్తోందని కొందరు చెప్పిన విషయం శరవేగంగా వ్యాప్తిచెందింది. దీంతో సమీప కాలనీవాసులు భయాందోళన చెందుతున్నారు, అటవీశాఖ అధికారులు పర్యటించి చిరుత సంచారం గురించి నిజాలు తెలియజేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

పబ్లిక్ టాయిలెట్ పనుల ప్రారంభం
ఆంధ్రజ్యోతి కథనంతో స్పందించిన అధికారులు

గుంతకల్లుటౌన్, జనవరి03: కూరగాయల మార్కెట్‌లో పబ్లిక్ టాయిలెట్ పనులను బుధవారం మున్సిపల్ అధికారులు ప్రారంభించారు. కూరగాయల మార్కెట్‌లో 'నత్త నడకన పబ్లిక్ టాయిలెట్ పనులు' అనే శీర్షికతో ఆంధ్రజ్యోతిలో మంగళవారం ఓ కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. కూరగాయల మార్కెట్‌లో స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ కార్పొరేషన్ కింద పబ్లిక్ టాయిలెట్ నిర్మాణం పనులు ప్రారంభించారు. పబ్లిక్ టాయిలెట్‌లో వాటర్ ట్యాంకుకు పైపులైన్ వేయడానికి గుంతల తవ్వి పనులను ప్రారంభించారు. దీంతో పబ్లిక్ టాయిలెట్ పనులు వేగవంతం కావడంతో ప్రజల కష్టాలు తీరనున్నాయి.


పబ్లిక్ టాయిలెట్‌కు నీటి ట్యాంకును ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

హిందూపురం

ఉచిత కంప్యూటర్ శిక్షణ ప్రారంభం

పరిగి, జనవరి 3 : ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని సేవామందిరం ఏఎం లింగణ్ణ జూనియర్ కళాశాలలో బుధవారం ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులకు చదు వుతో పాటు కంప్యూటర్ శిక్షణ ఎంతో అవసరమని తెలిపారు. దానిని దృష్టిలో ఉంచుకుని కళాశాలలో చదువు తున్న ప్రతి విద్యార్థికి కంప్యూటర్ విద్య అందించాలన్న ఉద్దేశ్యంతో కళాశాలలో ఉచితంగా శిక్షణను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.

పట్టుగూళ్ల ధరలు

కనిష్ఠం (సీబీ) రూ. 302.00, (బైవోల్టీన్) 311. 00, గరిష్ఠం(సీబీ) 485. 00, (బైవోల్టీన్) 650.00, సగటు (సీబీ) 447.00, (బైవోల్టీన్)548.00

సినిమా గైడ్

శ్రీనివాస - జవాన్, **విష్ణు -** ఎంసీఏ మిడిల్‌క్లాస్ అబ్బాయి, **గురునాథ్-** హలో, **అమృత్ -** టైగర్ జిందా హై, **లక్ష్మి -** సప్తగిరి ఎల్ఎల్‌బీ, **బాలాజీ -** రాజా ది గ్రేట్

మార్కెట్‌లో కూరగాయల ధరలు

ధరలు		(కిలో/ రూ.ల్లో)	
టమోట	5	అనపకాయ	40
ఉల్లి	50	సీమవంకాయ	30
మిరప	40	నెమలికోసు	40
బీరకాయ	40	తొండకాయ	60
ఉర్లగడ్డ	30	బీట్‌రూట్	40
వంకాయ	20	క్యాబేజీ	20
బెండకాయ	40	తెల్లగడ్డలు	60
క్యారెట్	80	కాకరకాయ	30
బీన్స్	80	సొరకాయ	30
కోసు	40	గోర చిక్కుడు	40
మునగ	160	చిక్కుడు	60
ముల్లంగి	.40	క్యాప్సికమ్	40
బటాణి	80		



సమావేశంలో మాట్లాడుతున్న బీసీ కార్పొరేషన్ చైర్మన్ రంగనాయకులు



చంద్రన్న కానుకలను అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి తదితరులు

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

హిందూపురం టౌన్, జనవరి 3 : పార్టీలకు అతీతంగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తోందని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ రంగనాయకులు అన్నారు. ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా బుధవారం మలుగూరులో తహసీల్దార్ విశ్వనాథ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా బీసీ కార్పొరేషన్ చైర్మన్‌తోపాటు ఎంపీపీ సుభద్రమ్మ, జడ్పీటీసీ సభ్యుడు ఆదినారాయణ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి ఏదీ సాటిరాదన్నారు. అర్హత సాధించిన ప్రతి కుటుంబానికి పింఛన్లు, రేషన్‌కార్డులు, ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ ఏసీడీపీఓ శ్రీలత ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు నిర్వహించి, గర్భిణులకు చీర, సారె పంపిణీ చేశారు. గ్రామస్థులు కొందరు ఉచితంగా పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీలక్ష్మి, రూరల్ సీఐ వెంకటేశులు, సర్పంచ్ రషీద్, హౌసింగ్ డీఈ ఎంజీకే మూర్తి, ఎంపీటీసీ సభ్యుడు రామకృష్ణ, వైస్ సర్పంచ్ నరిసింహులు, ఎస్ఐ శేఖర్, మస్తాన్, ఎక్సైజ్ ఎస్ఐ జిలాన్‌బాషా, ఉద్యానశాఖ అధికారి సుదర్శన్, హౌసింగ్ ఏఈ సునీత, సూపర్‌వైజర్ పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షిలో...

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగం అభివృద్ధికి మరిన్ని పథకాలు ప్రవేశపెట్టిందని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ హనోక్ పేర్కొన్నారు. మండల పరిధిలోని కల్లూరు, బిసలమానేపల్లి పంచాయతీల్లో బుధవారం జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నామన్నారు. డిప్యూటీ కలెక్టర్ విశ్వనాథ్ మాట్లాడుతూ ప్రతి ఇంటికీ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని తద్వారా సంపూర్ణ పరిశుభ్రత సాధించవచ్చన్నారు. తహసీల్దార్ ఆనంద్‌కుమార్, జడ్పీటీసీ సభ్యుడు ఆదినారాయణరెడ్డి, ఎంపీడీఓ సులోచన, కల్లూరు సర్పంచ్ నరసింహమూర్తి, బిసలమానేపల్లి సర్పంచ్ మాలక్క, ఎంఈఓ నాగరాజునాయక్, వైద్యాధికారి శ్రీదేవి అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి

ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి అన్నారు. ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా రెండో రోజు బుధవారం పట్టణంలోని 2, 9, 21, 19వార్డుల్లో మున్సిపల్ కమిషనర్ భాగ్యలక్ష్మి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణంలో ప్రతి ఇంటికీ ప్రజా సంక్షేమ పథకం అందజేసిన ఘనత టీడీపీకే దక్కిందన్నారు. ఈ సందర్భంగా చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. కొత్త రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. అదేవిధంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జేపీకే రాము, సీఐలు చిన్నగోవిందు, తమీమ్‌అహ్మద్‌లు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

చిలమత్తూరులో...

చిలమత్తూరు మండలంలోని పలగలపల్లిలో బుధవారం జన్మభూమి కార్యక్రమం జరిగింది. దీనికి ఎంపీపీ నౌజియాబాను, జడ్పీటీసీ సభ్యుడు లక్ష్మీనారాయణరెడ్డి, తహసీల్దార్ మారుతి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రమణ, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండలంలోని ప్రతి ఇంటికీ సంక్షేమ పథకం అందించిన ఘనత ఎమ్మెల్యే బాలకృష్ణకే దక్కిందని, ఇంకా ఎవరైనా అర్హులుంటే వారికి కూడా ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రదండు రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్సార్‌అహ్మద్, మన్సూర్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

పరిగిలో....

గ్రామీణ ప్రాంతంలో ఉన్న సమ స్యలను పరిష్కరించి రాబోయే కాలంలో సమస్యలులేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే జన్మభూమి ఉద్దేశ్యమని ఎంపీపీ సత్యనారాయణ పేర్కొన్నారు. ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం శాసనకోట, శీగుపల్లిల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. సమస్యలేమున్నా జన్మభూమి కార్యక్రమంలో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తే పరిష్కరిస్తారన్నారు. ప్రత్యేకాధికారి నాగరంగయ్య మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. అనంతరం చంద్రన్నబీమా బాండ్లు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, కొత్తరేషన్‌కార్డులు, పెన్షన్లు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సామూహిక సీమంతాలు నిర్వహించారు. శాసనకోటలో కార్యక్రమానికి డిప్యూటీ డీఎంహెచ్ఓ వెంకటేశ్వర్‌రావు, తహసీల్దార్ సుబ్బా రెడ్డి, సర్పంచ్ శారదాంబ, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసులు, వైస్ సర్పంచ్ వెంకటేశ్, ఆర్ఐ సుబ్బారావు, ఏఓ చైతన్య, డా.శ్రీకాంతి, ఎస్ఐ రాంభూపాల్, ఏఈలు వేణుగోపాల్, దివ్య, ఐసీడీఎస్ అధికారులు విజయమ్మ, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. శీగుపల్లిలో జడ్పీటీసీ సభ్యుడు సూర్యనారాయణ, ఎంపీడీఓ బాలమునయ్య, ఏపీఓ సోమశేఖర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

» జన్మభూమిలో బీసీ కార్పొరేషన్ చైర్మన్ రంగనాయకులు



లేపాక్షి జన్మభూమి కార్యక్రమంలో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్న చిన్నారులు



పరిగి సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సత్యనారాయణ



పలగలపల్లిలో చంద్రన్న కానుకలు అందజేస్తున్న ఎంపీపీ నౌజియా తదితరులు

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

లేపాక్షి, జనవరి 3: మండల పరిధిలోని నాయనపల్లి క్రాస్ వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు తీవ్రగాయాల పాలయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు మంగళవారం చిలమత్తూరు గ్రామానికి చెందిన బాలాజీ శ్రీరాం చిట్స్‌లో పనిచేసేవాడు. పనిముగించుకుని ద్విచక్రవాహనంలో చిలమత్తూరుకు వెళ్తుండగా నాయనపల్లి క్రాస్‌వద్ద ఆటో రాజీవ్‌కాలనీ నుంచి ప్రధాన రహదారికి అడ్డుగా రావడంతో ఒక్కసారిగా ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో బాలాజీ తలకు తీవ్రంగా గాయాలయ్యాయి. 108సాయంతో హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం వైద్యుల సూచనమేరకు బెంగళూరుకు తరలించారు. స్థానిక పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్థిక ఇబ్బందులతో ఆగిన గుండె

హిందూపురం టౌన్, జనవరి 3 : కుటుంబ పోషణ భారమై ఆర్థిక ఇబ్బందులు తాళలేక సింగరెడ్డిపల్లికి చెందిన శ్రీనివాసులు (45)అనే వ్యక్తి మృతిచెందినట్లు భార్య రాధమ్మ తెలిపారు. గత కొంతకాలంగా శ్రీనివాసులుకు అనారోగ్యంతోఉండటం, పెళ్లీడుకొచ్చిన పిల్లలు, మరోపక్క ఆర్థిక ఇబ్బందులు అధికమయ్యాయి. ఈ నేపథ్యంలో మానసికంగా బాధపడుతూ మృతిచెందాడన్నారు.



మృతిచెందిన శ్రీనివాసులు

జన్మభూమిలో అధికారుల నిలదీత

హిందూపురం టౌన్, జనవరి 3 : ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మలుగూరులో జరిగిన కార్యక్రమంలో రంగపురం గ్రామస్థులు అధికారులను నిల దీశారు. గ్రామంలో అంగనవాడీ కేంద్రం నిర్మించాలని పలుమార్లు అడిగినా పట్టించుకో లేదన్నారు. దీంతో చిన్నారులకు పౌష్ఠికాహారం అందడం లేదని వాపోయారు. అదేవిధం గా తమ గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు విఫలం అయ్యారన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు తమను పట్టించుకోలేదని మండిపడ్డారు. మహిళలు లేచి అధికారులను నిలదీస్తుండగా పోలీసులు కల్పించుకుని సర్దిచెప్పారు.



అధికారులను నిలదీస్తున్న మహిళలు

రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన నమూనాలు

పరిగి, జనవరి 3 : వైజ్ఞానిక పర్యటనలో భాగంగా జనవరి 3నుంచి 5వరకు నెల్లూరులో జరుగు రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు పరిగి మండలం ధనాపురం జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి వైజ్ఞానిక నమూనాలు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్ తెలిపారు. టీచర్స్ ఎగ్జిబిట్‌గా సుకన్య తయారుచేసిన సహజవనరుల నిర్వహణ, స్టూడెంట్ ఎగ్జిబిట్‌గా శిరీష, గుల్జార్‌బాను ప్రదర్శించిన నీటితో నడిచే వాహనం నమూనాలు ఎంపికైనటు ఆయన తెలిపారు. వీరికి గైడ్‌గా వ్యవహరించిన రాధమ్మను బుధవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు అభినందించారు.

సంక్షిప్తం

పంట నూర్పిడికి స్థలాలు కేటాయించండి



రోడ్డుపై కల్లాలు తొలగిస్తున్న ఎస్ఐ నాగన్న

రొళ్ల, జనవరి 3: గ్రామీణ ప్రాంతాల్లో రైతులు పండించిన వరి, మొక్కజొన్న, ఉలవ, కంది, రాగి వంటి పంటలను నూర్పిడి చేసేందుకు గ్రామ సమీపాలలో స్థలాలను కేటాయించాలని రైతులు అధికారులను కోరుతున్నారు. పంట నూర్పిడి కోసం స్థలాలు లేకపోవడంతో ప్రధాన రహదారులపై పంట నూర్పిడి చేస్తున్నారు. దీంతో ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశముంది. ఈవిషయమై పోలీసులు, రైతులు ప్రతి రోజు ఏదో ఒక గ్రామంలో వాగ్వాదాలు చేసుకోవాల్సి వస్తోంది. ఈ విషయమై బుధవారం ఎస్ఐ నాగన్న వన్నారనపల్లి ప్రధాన రహదారిపై పంట నూర్పిడి కోసం రైతులు వేసిన ఉలవల పంటను తీసివేసి హెచ్చరించారు.

మృత్యువాత పడుతున్న పాడి పశువులు



మృతి చెందిన ఆవును చూపుతున్న రత్నమ్మ

మడకశిరరూరల్, జనవరి3: మండలంలోని జమ్మానుపల్లి గ్రామంలో ఒకే రోజు పాడి ఆవు, రెండు గొర్రెలు మృత్యువాత పడ్డాయి. రత్నమ్మ అనే మహిళా రైతు అప్పు చేసి రూ.30 వేలతో పాడి ఆవు కొనుగోలు చేసి జీవనం సాగిస్తోంది. రెండు రోజులుగా ఆవుకు జ్వరం సోకి మేత మేయడం లేదు. బుధవారం ఆవు మృతి చెందిన ట్లు ఆమె పేర్కొన్నారు. అదే గ్రామానికి చెందిన గొర్రెల కాపరి పెద్దన్నకు చెందిన రెండు గొర్రెలు మృతి చెందాయి. ఈ విషయంపై ఏడీఏ రవిని వివరణ కోరగా గ్రామాల్లో పశువైద్య శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. గురువారం జమ్మానుపల్లి గ్రామానికి వెళ్లి పరిశీలించనున్నట్లు తెలిపారు.

నిధులున్నా.... పనులపై అశ్రద్ధ

» ఆర్నెల్లుగా పూర్తికాని ఆట స్థలం

పరిగి, జనవరి 3 : జాతీయ ఉపాధిహామీ పనుల కింద 2016-17సంవత్సరానికిగాను విడుదలైన నిధుల్లో సేవామందిరం జడ్పీ ఉన్నత పాఠశాలలో వాలీబాల్ కోర్ట్ నిర్మించేందుకు రూ.1.10లక్షల నిధులు విడుదల చేశారు. పనులు ప్రారంభించడానికి రాజకీయ ఒత్తిళ్లతో ఆలస్యం అయింది. చివరకు ఓ కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించారు. ఆ కాంట్రాక్టర్ పనులు చేజిక్కించుకున్న వెంటనే కూలీలతో పనులు చేయించి రూ.14వేలు బిల్లు చేసుకున్నారు. అయితే అక్కడితో పనులు ఆగిపోయాయి. వర్షాలు రావడంతో వారుచేసిన పని పూడిపోయిందని సాకు చూపుతూ పనిని నిర్లక్ష్యం చేస్తున్నారు. ఈ విషయమై ఎన్ఆర్ఈజీఎస్ అధికారులను వివరణ కోరగా కాంట్రాక్టర్ పనులు ఆలస్యం చేస్తున్నాడని, ఆయనపై ఒత్తిడితెచ్చి పనిని పూరిచేస్తామన్నారు. వాస్తవానికి ఆ నిధులతో పాఠశాలలో వాలీబాల్ కోర్ట్‌ను నిర్మించాలి. అసలే పాఠశాలలో ఆటస్థలం చిన్నగా ఉండటం, విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండటంవల్ల సాయంత్రం ఆటలాడే సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు విద్యార్థులు వాపోతున్నారు. ఉన్న కోర్టును తీసేసి ఎంతకాలమైనా కోర్ట్ నిర్మించకపోవడంతో వాలీబాల్ ఆడే క్రీడాకారులకు ఇబ్బందిగా ఉందని తెలిపారు.



మట్టి పనులు చేసి వదిలేసిన వాలీబాల్ కోర్ట్ ఇదే

ఈ విషయంలో హెచ్ఎంను అడగ్గా తనకు ఆ విషయం తెలియదన్నారు. ఏది ఏమైనప్పటికీ విద్యార్థులపట్ల నిర్లక్ష్యం వహించడం అధికారులు, కాంట్రాక్టర్‌కు తగదని సర్వాత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

అంగన్‌వాడీలతో ఆరోగ్యకర సమాజం : చైర్‌పర్సన్

హిందూపురం అర్బన్, జనవరి3: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారనే ఆరోగ్యకర సమాజం ఏర్పడుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి, కమిషనర్ భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం చౌడేశ్వరీ కాలనీలోని జి ల్లాపరిషత్ పాఠశాలలో అంగనవాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన సామూహిక సీమం తాల కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గర్భిణీ ఆరోగ్యం గా ఉండాలంటే అంగన్‌వాడీ కార్యకర్తలతోనే సాధ్యమన్నారు. కేంద్రాల్లో ప్రతి రోజు గర్భిణీల ఆరోగ్యంపై కార్యకర్తలు పర్యవేక్షిం చాలన్నారు. ఈ సందర్భంగా గర్భిణులకు పసుపు, కుంకుమ, చీరాసారెతో అందించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ జేపీకే రాము, సూపర్‌వైజర్ శైలజ, కార్యకర్తలు కమలాక్షి, తదితరులు ఉన్నారు

ఘనంగా సావిత్రిబాయిపూలే జయంతి



బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థుల నడుమ సావిత్రీబాయిపూలే జయంతి వేడుకలు

హిందూపురం అర్బన్, జనవరి3: చదువే ఆయుధంగా భావించి మహిళలను చైతన్యవంతులను చేయడంలో సావిత్రిబాయిపూలే చేసిన కృషి అభినందనీయమని పలు సంఘాల నాయకులు పేర్కొన్నారు. బుధవారం సావిత్రీబాయిపూలే జయంతి వేడుకలను పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. బలిజ సంఘం ఆధ్వర్యంలో ముద్దిరెడ్డిపల్లి, సింగిరెడ్డిపల్లిలలో ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా కొనసాగారన్నారు. చదువే ఆయుధంగా మహిళలను చైతన్యవంతులను చేసి సమాజ రుగ్మతలను రూపుమాపేందుకు పాటుపడ్డారన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో విజయలక్ష్మి, కవిత, లక్ష్మి, హేమలత, లావణ్య, పద్మ, లత, అనిత, నాగవేణి, గీత, సమలత, ఆదిలక్ష్మి, బలిజ సంఘం మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని బిడ్జ్ స్కూల్‌లో విద్యార్థుల నడుమ సావిత్రీబాయిపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జయలక్ష్మి, బీసీ సంక్షేమ సంఘం పార్లమెంట్ అధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్, నియోజకవర్గ అధ్యక్షుడు వడ్డె నవీన్, మారుతి, రామచంద్ర, వెంకటనారాయణ, నరసింహులు, విద్యార్థి విభాగం నాయకులు నవీన్, సాయితేజ, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.



బలిజ మహిళా సంఘం ఆధ్వర్యంలో...

నల్ల బ్యాడ్జీలతో విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల నిరసన

హిందూపురం అర్బన్, జనవరి3: విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు బుధవారం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు మాట్లాడుతూ రాష్ట్ర కాంట్రాక్టు కార్మికుల ఐక్య వేదిక పిలుపుమేరకు నిరన కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్ట్రిబ్యూషన్ కంపెనీలలో దాదాపు 23వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నార న్నారు. శాఖలో కాంట్రాక్టు కార్మికులకు సంబందించిన పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై దశలవారీగా నిరసన కార్యక్రమాలు చేపడతామని, సమస్యలు పరిష్కరించకపోతే ఈ నెల 27న రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెలోనికి వెళతామని హెచ్చరించారు. విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మి కులందరినీ విద్యుత్ సంస్థలో విలీనం చేసుకుని నేరుగా జీతాలు ఇవ్వాలని, సుప్రీం కోర్టు తీర్పు ననుసరించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు



సమస్యలపై వినతిని ఇస్తున్న విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు

అనుభవాన్ని, వయసునుబట్టి దశలవారీగా క్రమబద్ధీకరించాలన్నారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు కార్మికులు చనిపోతే రూ. 20 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాల ని, చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. సబ్ ఇంజనీర్ బాషాకు వినతిని అందించారు. కార్యక్రమంలో రవిశంకర్, రొద్దం రాయుడు, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ విద్యాలయాలతోనే ఉజ్వల భవిష్యత్తు

హిందూపురం అర్బన్, జనవరి3: ప్రభుత్వ విద్యాలయాలతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అనితకుమారి అన్నారు. బుధవారం ఇంటర్ విద్యార్థులను ఆరు బృందాలుగా ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. కొండూరు, చోళసముద్రం, పూలకుంట, ఎంజీ ఎం పాఠశాలలో విద్యార్థులకు పదో తరగతి తరువాత ప్రభుత్వ కళాశాలల్లో చేరితే అక్కడ జనరల్ కోర్సులలాగే, వృత్తివిద్యాకోర్సులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. వాటి ద్వారా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ విషయంపై ముద్దిరెడ్డిపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు వారి తల్లిదండ్రులతో ముఖాముఖి నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ప్రభాకర్, తిప్పేస్వామి, సుధానందిని, నాగరత్నమ్మ తదితరులు ఉన్నారు.

కదిరి

కదిరి - తలుపుల - తనకల్లు - నల్లచెరువు - నంబులపూలకుంట - గాండ్ల పెంట

స్పందించి... సహాయం అందించండి

తలుపుల , జనవరి 3 : ఆర్డీటీ ప్రవేశ పెట్టిన స్పందించి - సహాయం అందించు పథకానికి ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని ఆర్డీటీ తలుపుల ఏటీ ఎల్ రాధా పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఓబుళరెడ్డిపల్లి ఉన్నత పాఠశాల లో హెచ్ఎం నాగరత్నమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్పందించు - సహాయం అందించు కార్యక్రమం ద్వారా ఆర్డీటీ తల్లిదండ్రులు లేని నిరుపేద విద్యార్థులను చదివిస్తున్నట్లు తెలిపారు.ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులు రెడ్డిప్రవీణ్‌కుమార్, సురేష్, తనూజ్‌కుమార్, భారతి, డీఏ ప్రభాకర్ ఆర్థిక సాయం చేస్తామని తెలిపారన్నారు.

ఎమ్మెల్యే సమాచారం

ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాష నియోజకవర్గ ప్రజలకు బుధవారం అందుబాటులో ఉంటారు.

సినిమా గైడ్

సంగం - హలో, **రాధిక** - ఎంసీఏ మిడిల్‌క్లాస్ అబ్బాయి, **వేమల** - 2 కంట్రీస్, **మౌనిక** - ఆక్సిజన్

మార్కెట్‌లో కూరగాయల ధరలు

ధరలు		(కిలో/ రూ.ల్లో)	
టమోట	6	బీరకాయ	30
పచ్చిమిర్చి	22	బీన్స్	70
వంకాయ	20	కాకర	40
మునగ	40	చౌలేకాయలు	40
ఉల్లిపాయలు	50	కోసుగడ్డ	30
ఉర్లగడ్డ	22	బీట్‌రూట్	42
బెండ	30	క్యారెట్	65

సంక్షిప్తం

చంద్రన్నబీమా తక్షణ సాయం పంపిణీ

తలుపుల , జనవరి 3 : మండలంలోని సిద్దుగూరుపల్లికి చెందిన టీ సుహాసిని (28) అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. నామినీ అయిన భర్త మధుసూదన్‌కు చంద్రన్న బీమా తక్షణ సాయం కింద రూ. 5 వేలను ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాష అందించారు. ఆమె పేరు చంద్రన్న బీమాలో నమోదు కావడంతో చంద్రన్నబీమా వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీమామిత్ర శివమ్మ పాల్గొన్నారు.

నల్లచెరువులో..

మండల కేంద్రానికి చెందిన శంకర్ అనారోగ్యంతో మృతి చెందాడు. గతంలో ఆయన చంద్రన్న బీమా చేసి ఉండటంతో తక్షణ సాయం గా మృతుడి కుటుంబానికి రూ. 5 వేలను ఎంపీపీ తాటి చెర్ల మాబూసాబ్ అందజేశారు. మిగిలిన మొత్తాన్ని మృతుడి భార్య బ్యాంక్ ఖాతాలో జమ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ నరసింహారెడ్డి, బీమామిత్ర రుబియా తదితరులు పాల్గొన్నారు.

మరొకరికి....

మండల కేంద్రానికి చెందిన లక్ష్మీప్రసాద్ గుండె పోటుతో రెండు రోజుల క్రితం మృతి చెందాడు. ఆయన చంద్రన్నబీమా చేసుకుని ఉండటంతో తక్షణ సాయంగా రూ. 5 వేలను మృతుడి భార్య తాహినీకి దాదెం శివారెడ్డి అందజేశారు. మిగిలిన మొత్తాన్ని త్వరలోనే మృతుడి భార్య బ్యాంక్ ఖాతాకు జమ చేస్తారన్నారు. కార్యక్రమంలో సర్పంచు రవికుమార్‌రెడ్డి, సీసీ నరసింహారెడ్డి, బీమా మిత్ర రూబియా తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ

నల్లచెరువు , జనవరి 3 : మండల కేంద్రంలోని చౌకధాన్యపు డిపోలో బుధవారం చంద్రన్న సంక్రాంతి కానుకలను డిప్యూటీ తహసీల్దార్ బాబూరావు పంపిణీ చేశారు. ఇంకా ఎవరైనా సంక్రాంతి కానుకలకు నోచుకోని వారు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి


ఉత్తమ మహిళా ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న దృశ్యం


విద్యార్థినులకు పఠన సామాగ్రిని అందజేస్తున్న కందికుంట యశోదాదేవి

కదిరిఅర్బన్, జనవరి 3 : దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా స్త్రీ విద్యకు ప్రాధాన్యతను ఇచ్చిన ఆదర్శ మహిళ సావిత్రిబాయి పూలే అని వక్తలు పేర్కొన్నారు. బుధవారం సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా ఉత్తమమహిళా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంతమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఎస్పీ శ్రీలక్ష్మి, కందికుంట నారాయణమ్మ ట్రస్ట్ చైర్మన్ కందికుంట యశోదాదేవి, ఎంఈఓ చెన్నక్రిష్ణ హాజరయ్యారు. అనంతరం యూటీఎఫ్ ఆధ్వర్యంలో పదోతరగతి విద్యార్థిను లకు పఠన సామాగ్రిని అందజేశారు. విద్యాభివృద్ధికి కందికుంట నారాయణమ్మ ట్రస్ట్ అనేక కార్యక్రమాలు చేపడుతోందని, ఎల్లవేళలా ట్రస్ట్ తరఫున సహాయ సహకారాలు అందిస్తామని కందికుంట యశోదాదేవి అన్నారు. పాఠశాలల్లో సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి సీఎండీ ఇస్మాయిల్, యూటీఎఫ్ నాయకులు శ్రీనివాసులు, తాహెర్‌వలి, శ్రీనివాసులు, ఉ పాధ్యాయులు జే త్రిమూర్తులు, పీడీ దానమ య్య, విద్యార్థినులు పాల్గొన్నారు.

కదిరిటౌన్‌లో...

కదిరి పట్టణంలోని ప్రభుత్వ ఎస్సీ బాలికల పాఠశాలలో తొలిమహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే 187వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ, ఓబీసీ ఉద్యోగ సంఘం అధ్యక్షుడు అంపావతిని గోవిందు ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గోవిందు మాట్లాడుతూ ఉపాధ్యాయురాలుగా సావిత్రీబాయి చేసిన సేవలను కొనియాడారు. ఆమెను ఆదర్శంగా తీసుకుని, విద్యార్థిని, విద్యార్థులు మంచి స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కదిరి డివిజన్ అధ్యక్షుడు గౌడ జయ రాజ్, ప్రధాన కార్యదర్శి లక్ష్మన్న, కోశాధికారి మహ్మద్‌అలీ, గౌరవాధ్యక్షుడు బీఎస్ఎన్ లక్ష్మన్న, రామస్వామినాయుడు, కుటాగుళ్ళ ప్ర సాద్, గంగయ్య, మనోహర్‌గౌడ్, సూర్యనారా యణ, క్రిష్ణమూర్తి, వెంకటేష్, బాష పాల్గొన్నారు.

కదిరిరూరల్‌లో.... భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని కదిరిరూరల్ మండలం కాళసముద్రం ప్రాథమికోన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్‌మాస్టర్ రఘునాథరెడ్డి, ఉపాధ్యాయులు రామానాయక్, చంద్రశేఖర్, రత్నం, పార్వతి, విజయలక్ష్మి, సుమలత తదితరులు మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. మహిళలకు విద్య యొక్క ఆవశ్యకతను వివరించడంతో పాటు వారిలో చైతన్యం నింపిన ఘనత ఆమెకు దక్కుతుందని కొనియాడారు. అంతకు ముందు సావిత్రీబాయి పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

కాంట్రాక్ట్ లైన్‌మన్‌ల సమస్యలపై ట్రాన్స్‌కో డీఈకి వినతి

కదిరిటౌన్ , జనవరి 3 : విద్యుత్‌శాఖలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న తమ సమస్యలను పరిష్కరించాలని లైన్‌మన్‌లు బుధవారం స్థానిక డీఈ కార్యాలయంలో ఆ శాఖ కదిరి డీఈ నాగేంద్రకుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరిని విద్యుత్‌శాఖలోకి విలీనం చేసుకోవాలన్నారు. సుప్రీం కోర్టు తీర్పుకు అనుగుణంగా సమాన పనికి సమాన వేతనం అందజేయాలన్నారు. అనుభవాన్ని, వయస్సును పరిగ ణలోకి తీసుకుని, దశల వారిగా క్రమబద్ధీకరించాలన్నారు. విధినిర్వహణలో ప్రమాదవ శాత్తూ కార్మికులు మృతి చెందితే రూ. 20 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. మృతి చెందిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. బిల్‌కలెక్టర్‌లకు, మీటర్‌రీడర్‌లకు పీస్‌రేట్లు రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. విద్యుత్ రంగంలో సర్వీసు అవుట్‌సోర్సింగ్ విధానాలు ప్రవేశ పెట్టే ఆలోచనను మాను కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్‌కోఆర్డినేటర్ జనార్దన్, డివిజన్ అధ్యక్షులు మాలిక్‌బాష, కన్వీనర్ భీమరెడ్డి, ట్రెజరీ ఆంజనేయులు, విద్యుత్‌శాఖ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ అధ్యాపకుడికి సన్మానం

కదిరిఅర్బన్, జనవరి 3 : చిన్నతనం నుంచే సమున్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదవాలని ఎస్‌టీఎస్ఎన్ డిగ్రీ కళాశాల కామర్స్ అధ్యాపకుడు డాక్టర్ నరసింహరావు అన్నారు. ఇటీవల పదవీ విరమణ పొందిన ఆయనకు బుధవారం విద్యార్థులు ఆత్మీయ సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహరావు మాట్లాడుతూ తన జీవితంలో కుటుంబ సభ్యులకంటే విద్యార్థులతోనే అధిక సమయం గడిపానన్నారు. సమాజంలో అధ్యాపకులకు సముచిత స్థానం ఉందన్నారు. అనంతరం విద్యార్థులు ఆయనను పూలమాలలు, దుశ్శాలువతో సన్మానించి, జ్ఞాపికను బహూకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులనాయుడు, వైస్ ప్రిన్సిపాల్ స్మిత, అధ్యాపకులు శ్రీరాములనాయక్, షేక్ షబ్బీర్, షామీర్‌బాష, విద్యార్థులు నిరంజన్‌రావు, దినేష్, ఇంతియాజ్, నవాజ్, భాస్కర్, రుక్మిణి, సరిత తదితరులు పాల్గొన్నారు.


పదవీ విరమణ పొందిన అధ్యాపకుడు నరసింహారావును సన్మానిస్తున్న దృశ్యం

అతి తక్కువ వడ్డీతోనే గృహ రుణ మేళా

- ఏపీజీబీ ఆర్ఎం

కదిరిటౌన్, జనవరి 3 : అతి తక్కువ వడ్డీతోనే గృహరుణమేళా నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ శ్రీరంగన్న పేర్కొన్నారు. బుధవారం రీజనల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కదిరి పట్టణ ప్రాంతంలో గృహాలు నిర్మించుకోవాలంటే వారికి తక్కువ వడ్డీతో రుణసౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రుణాల పైన అన్ని చార్జీలు మినహాయిస్తూ రూ. 50 లక్షలకు పైగా రూ. 8.45 శాతం వడ్డీ మాత్రమేనన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్‌యోజన్ (పీఎంఈవై) ద్వారా రూ. 2.67 లక్షల వరకు వడ్డీరాయితీ ఇస్తామన్నారు. ఈ రుణమేళాను రీజనల్‌మేనేజర్ ఆవిష్కరించారు. సీనియర్ మేనేజర్ బాలక్రిష్ణ, ఆర్ రాఘవేంద్రప్రసాద్, మేనేజర్‌లు రామక్రిష్ణ, కేసీ లోకేష్, అసిస్టెంట్ మేనేజర్ పీ నాగభూష ణం, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


గృహరుణమేళా లోగోను ఆవిష్కరిస్తున్న రీజనల్ మేనేజర్ శ్రీరంగన్న

జన్మభూమిలో అధికారుల నిలదీత


పీకొత్తపల్లిలో ఆందోళన కారులతో మాట్లాడుతున్న ఎంపీపీ, తనకల్లు మార్కెట్ యార్డు వైస్ చైర్మన్

నల్లచెరువు , జనవరి 3 : మండలంలోని పీ కొత్తపల్లిలో బుధవారం జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వివిధ రకాల పథకాల గురించి అధికారులు వివరిస్తున్న సమయంలో... బాలేపల్లితండాకు చెందిన గిరిజనులు ఒక్కసారిగా అధికారులపై విరుచుకుపడ్డారు. జన్మభూమి కమిటీ సూచించిన వారికేనే సంక్షేమ పథకాలు... అర్హులకు అందజేయరా అని నిలదీశారు. డబ్బులు ఇస్తేనే పనులు చేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆందోళన కారులతో ఎంపీపీ తాటిచెర్ల మాబూసాబ్, తనకల్లు మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ అశ్వత్థనాయుడు మాట్లాడారు. ప్రభుత్వం పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తోందన్నారు. సంక్షేమ పథకాలు అందని వారు ఎవరైనా ఉంటే తమ దృష్టికి తెస్తే వారికి న్యాయం చేస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో దళారీ వ్యవస్థ నడిచేదని, తమ ప్రభుత్వంలో లబ్ధిదారులకు నేరుగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. ఎంపీడీఓ మక్బుల్‌బాష, సింగిల్ విండో అధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి, టీడీపీ నాయకులు జయరామిరెడ్డి, గంగిరెడ్డి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంటలో... డబ్బులు ఉన్నవాళ్లకేనా.. పక్కా ఇళ్లు.. మాలాంటి నిరుపే దలకు రావా అంటూ మండలంలోని వేపరాల గ్రామం పంచాయతీలో జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో గ్రామస్థులు హౌసింగ్ ఏఈ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిరుపేదల కు పక్కా ఇళ్లు మంజూరు చేయమంటే హౌ సింగ్ ఏఈ మాత్రం డబ్బులు ఉన్న వాళ్లకు, డబ్బులు ఇచ్చిన వారికి మాత్రమే మంజూరు చేస్తున్నారనిఆరోపించారు. తాళ్ళకాలువ గ్రామానికి చెందిన ఖాసీంవలి, కరీముల్లా, గసియా, పార్వతి తమకు ఇళ్లు మంజూరు కాలేదన్నారు. గత జన్మభూమి కార్యక్రమాల్లోనూ అర్జీలు ఇచ్చామని, దిక్కుతోచక కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నామన్నారు. ఇప్పటికైనా అర్హులైన నిరుపేదలకు మంజూరు చేయాలని కోరారు.


గాండ్లపెంటలో హౌసింగ్ ఏఈని నిలదీస్తున్న గ్రామస్థులు

విద్యార్థులకు నోటుపుస్తకాలు, ప్యాడ్‌ల పంపిణీ

తలుపుల , జనవరి 3 : మండలంలోని ఓబుళరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు యువసేన సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం నోటుపుస్తకాలు, ఎగ్జామ్ ప్యాడ్‌లు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. హెచ్‌ఎం నాగరత్నమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్‌ఐ చంద్రశేఖర్, ఓబుళరెడ్డిపల్లి సర్పంచు జయరామ్, ఆసుపత్రి కమిటీ చైర్మన్ వీరభార్గవరెడ్డి పాల్గొన్నారు. టీడీపీ నాయకులు ముబారక్, జయచంద్ర, మహేశ్వర, వెంకటశివ, చలపతి, నాగరాజు, వెంకటేష్ పాల్గొన్నారు.

సంక్షిప్తం

తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం : జడ్పీ చైర్మన్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ పూల నాగరాజు

నల్లచెరువు , జనవరి 3 : తాగునీటి సమస్యను పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమని జడ్పీ చైర్మన్ పూల నాగరాజు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పెద్ద ఎల్లంపల్లిలో జడ్పీటీసీ సభ్యురాలు నాగరత్నమ్మ గృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ... మండల వ్యాప్తంగా తాగునీటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి, ఎన్ని నిధులు అవసరమో చెబితే త్వరలోనే మంజూరు చేస్తామన్నారు. అనంతరం గ్రామాలలో సీసీ రోడ్లు, ఎన్టీఆర్ గృహాలు, పింఛన్‌లు తదితర సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాగభూషణంనాయుడు, జడ్పీటీసీ సభ్యురాలు నాగరత్నమ్మ పాల్గొన్నారు.

మొరాయించిన ఆర్టీసీ బస్సు



ఖలీల్‌మిట్టవద్ద నిలిచిపోయిన ఆర్టీసీ బస్సు

తలుపుల , జనవరి 3 : మండలంలోని బట్రేపల్లి - తలుపుల రహదారిలో బుధవారం మధ్యాహ్నం ఓబుళరెడ్డిపల్లితండా నుంచి కదిరికి వస్తున్న ఆర్టీసీ బస్సు ఖలీల్‌మిట్ట వద్ద నిలిచిపోయింది. ప్రయాణికులు బస్సు దిగి బట్రేపల్లికి నడుచుకుంటూ వెళ్లారు. ఆర్టీసీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి సారి ఈ బస్సు ఎక్కడ పడితే అక్కడ నిలిచిపోతోందని, ఇలా చాలా మార్లు జరిగిందని వాపోయారు.

వ్యవసాయాభివృద్ధికి సీఎం పెద్దపీట

నల్లచెరువు , జనవరి 3 : వ్యవసాయాభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దపీట వేశారని ఎంపీపీ తాటిచెర్ల మాబూసాబ్, తనకల్లు మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ అశ్వత్థనాయుడు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పీ కొత్తపల్లిలో బాలేపల్లితండాకు చెందిన నారాయణనాయక్‌కు రైతు రథం ట్రాక్టర్‌ను పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ఇప్పటికే ఎరువులు, వేరుశనగ విత్తన కాయలు, జిప్సం సబ్సిడీతో రైతులకు అందించారన్నారు.



నల్లచెరువులో ఉత్తమ పంచాయతీ ఎం అగ్రహారం సర్పంచుకు నగదు అవార్డు అందజేస్తున్న ఎమ్మెల్యే



చంద్రన్నబీమా బాండ్‌లు పంపిణీ చేస్తున్న చైర్‌పర్సన్ సురయాబాను

సమస్యలు పరిష్కరించేందుకే జన్మభూమి

కదిరిఅర్బన్ , జనవరి 3 : గతంలో ప్రజలు వివిధ సమస్యలపై అధికారులు , ప్రజాప్రతినిధుల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడు వారే ప్రజల వద్దకు వచ్చేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని రూపొందించారని, ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాష పేర్కొన్నారు. మున్సిపాలిటీలోని సైదాపురం మూడో వార్డులో బుధవారం నిర్వహించిన జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అర్హులైన లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, చంద్రన్నబీమా పత్రాలు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉన్నా.. సంక్షేమం, అభివృద్ధి పథకాలలో రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలపడంలో ముఖ్యమంత్రి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. మతాలకు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందేలా టీడీపీ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరె క్టర్ గుడిసే దేవానంద్, ఆర్డీఓ రామమోహన్, మున్సిపల్ కమిషనర్ ప్రమీల, సీఎస్‌డీటీ క్రిష్ణ మూర్తి, కౌన్సిలర్లు శివశంకర్‌నాయక్, మైనుద్దీన్, టీడీపీ నాయకులు కూనకపుల్లయ్య, గోపాల్‌నా యుడు, ఆల్ఫాముస్తఫా, గవ్వల శ్రీనివాసులు, పవన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికి సంక్షేమ పథకాలు

అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించి , వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ సురయాబాను పేర్కొన్నారు. జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని 4, 5 వ వార్డుల్లో నిర్వహించిన గ్రామసభల్లో ఆమె పాల్గొన్నారు. అనంతరం చంద్రన్నకానుకలు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బాబ్‌జాన్, మెప్మా టీపీఓ విజయభాస్కర్, వీఆర్‌ఓ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని ఆరో వార్డులో మహిళా మండలి అధ్యక్షురాలు చల్లా అంజనమ్మ అధ్యక్షతన జరిగిన జన్మభూమి - మాఊరు కార్యక్రమా నికి మున్సిపల్ కమిషనర్ ప్రమీల, వైస్ చైర్మన్ వసంత హాజరై అర్హులకు మంజూరైన ఇంటి పట్టాలు, పింఛన్‌లు, రేషన్ కార్డులు, వికలాంగులకు వీల్‌చైర్‌లు పంపిణీ చేశారు. సామూహిక సీమంతాలు నిర్వహిం చారు. అనంతరం డీలర్ నవిత లక్ష్మి లబ్ధిదారు లకు చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. టీడీపీ నాయకులు చల్లా నరసింహనాయుడు, జీ నవీన్, జన్మభూమి కమిటీ సభ్యులు చెన్నకేశవులు, తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

కదిరిరూరల్‌లో..

కదిరిరూరల్ మండలం కే కుంట్లపల్లిలో సర్పంచు వెంకటరమణమ్మ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన జన్మభూమి - మా ఊరు గ్రామసభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాష హాజరయ్యారు. జిల్లా ప్రత్యేకాధికారి డాక్టర్ రమణమూర్తి, ఆర్డీఓ రామమోహన్, తహసీల్దార్ పీవీ రమణ, ప్రత్యేకాధికారి ఆనంద్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సం దర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్ఠికాహారం ప్రదర్శన, సామూహిక సీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గ్రామ పరిధిలోని 14 డ్వాక్రా సంఘాల మహిళ లకు 9 నెలల వడ్డీ రాయితీ రూ. 95 వేలు , చంద్రన్నబీమా కింద 45 మంది విద్యార్థులకు రూ. 56 వేలు ఉపకార వేతనాలు, సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. కాగా కదిరి మండలం కొండమనాయునిపాలెం గ్రామంలో నిర్వహించిన జన్మభూమి - మాఊరు గ్రామ సభలో సర్పంచు లక్ష్మీదేవి, వైస్ ఎంపీపీ రామమూర్తినాయక్ , ఎంపీడీఓ ఆదినారాయణ, ఎంఈఓ చెన్నక్రిష్ణ, టీడీపీ మండల కన్వీనర్ చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

తలుపులలో..

ఆధునిక టెక్నాలజీతో అవినీతికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కళ్లెం వేశారని ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాష పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఓదులపల్లిలో నిర్వహించిన జన్మభూమి - మాఊరు కార్యక్రమానికి ఎమ్మెల్యే చాంద్‌బాష, కదిరి నియోజకవర్గ జన్మభూమి ప్రత్యేకాధికారి సీసీఎఫ్ భరత్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉచిత వైద్యశిబిరం, పశువైద్యశిబి రం, అంగన్‌వాడీల పౌష్ఠికాహార ప్రదర్శన, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల ఆవరణలో పర్యవేక్షకులు భరత్‌కుమార్, ఎమ్మెల్యే మొక్కలు నాటారు, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మండ లంలోని వేపమానిపేటలో తహసీల్దార్ శివయ్య ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహిం చారు. ప్రత్యేకాధికారి మల్లేశ్వరరావు, ఎంపీడీఓ కే పోలప్ప, మండల స్థాయి అధికారులు , నాయకులు ఫయాజ్‌అహ్మాద్, వివేకానందరెడ్డి, పీకే రమణ, విశ్వనాథరెడ్డి, ఉత్తయ్య, రాజశేఖర్, జయశంకర్‌బాబు, సూర్యశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువులో..

మండలంలోని ఎం అగ్రహారం గ్రామంలో సర్పంచు చెవిటి సుజాతమ్మ అధ్యక్షతన జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాష ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉత్తమ గ్రామ పంచా యతీకి రూ. లక్షను సర్పంచుకు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఇస్మాయిల్, అరవింద్‌బాబు, నాగభూషణంనాయుడు, తనకల్లు మార్కెట్‌యార్డు డైరెక్టర్ ఆనంద్, విశ్వనాథరెడ్డి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

అధికారులే ప్రజల వద్దకు : ఎమ్మెల్యే

తనకల్లులో... మండల పరిధిలోని బాలసముద్రం, టీ సదుం గ్రామాలలో బుధవారం అధికారులు జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. బాల సముద్రంలో సర్పంచు నిర్మల అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు, పింఛన్‌లు అందించారు. అటవీశాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి కొండలరావు , బా లసముద్రంలో తహసీల్దార్ లక్ష్మేనాయక్, ఆర్‌ఐ దేవేంద్రనాయక్, జన్మభూమి కమిటీ సభ్యుడు గోవిందు, పీజీ మల్లికార్జున, శోభారాణి, టైలర్ నాగభూషణం,మార్కెట్ యార్డు డైరెక్టర్ బుగిడే చంద్ర, టీసదుంలో ఎంపీడీఓ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంటలో....

ప్రజా సమస్యలు పరిష్కరించడానికి జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ శ్రీరాములు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని వేపరాల, తుమ్మలబైలు గ్రామాలలో సర్పంచుల అధ్యక్షతన జన్మభూమి - మాఊరు కార్యక్రమం నిర్వహించారు. క్రిష్ణవేణి మహిళా సంఘానికి రూ. 50 వేలు, సాయిలక్ష్మి మహిళా సంఘానికి రూ. 3.50 లక్షలు, విద్యార్థులకు రూ. 28,800 స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. ఎన్టీఆర్ హౌసింగ్‌కు 49, రేషన్‌కార్డులకు 12, పింఛన్‌ల కోసం 16 అర్జీలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి వన్నూరుస్వామి, ఏపీఎం పద్మావతి, సర్పంచు సరస్వతమ్మ, ఎంపీటీసీ శ్వేతారెడ్డి, జడ్పీ కోఆప్షన్ అబ్దుల్‌రవూఫ్, మండల కోఆప్షన్ ఎస్‌వీ సికిందర్, ఈఓఆర్‌డీ ఆనందయ్య, సర్పంచు శ్రీరాములనాయక్ తదితరులు పాల్గొన్నారు.



తనకల్లు జన్మభూమి కార్యక్రమంలో మొక్కలు నాటుతున్న అధికారులు



గాండ్లపెంట కార్యక్రమంలో మాట్లాడుతున్న అధికారులు



తలుపుల ఓదులపల్లిలో మొక్కనాటుతున్న ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా



చెలమకుంట్లపల్లిలో డ్వాక్రా మహిళల ఉత్పత్తులను పరిశీలిస్తున్న దృశ్యం

కబ్జాదారులపై చర్యలు తీసుకోండి

అమరాపురం, జనవరి 3: ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసే వారిపై చర్యలు తీసుకోవాలని జడ్పీటీసీ రత్నమ్మనరసింహమూర్తి, ఎంపీటీసీ కృష్ణమూర్తి కోరారు. బుధవారం వారు స్థానిక తహసీల్దార్ ఓబన్నకు కలిసి వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీ ప్లాట్లను ఆర్థికంగా ఉన్న వారికి ఇచ్చారన్నారు. మండల కేంద్రంలోని నకిలీ వైద్యం చేస్తూ రోగుల ప్రాణాలతో చలగాట మాడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంపై తహసీల్దార్ మాట్లాడుతూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు.

గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి : కలెక్టర్

మడకశిర టౌన్, జనవరి 3: గ్రామాలు అభివృద్ధి చెందితేనే జిల్లా, రాష్ట్ర, దేశాభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ వీరపాండ్యన్, ఎమ్మెల్యే ఈరన్న పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని 3వ వార్డులో జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ముందుగా కలెక్టర్, ఎమ్మెల్యే ఈరన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రసంగాన్ని టీవీ లైవ్ ద్వారా వీక్షించారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంపై ముఖ్యమంత్రి చేయించిన ప్రతిజ్ఞ చేశారు. వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడమే లక్ష్యంగా అధికారులు గ్రామాలలోకి వస్తున్నారని, ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజలు సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృష్ణానది జలాలను హంద్రీ నీవా కాలువ ద్వారా మడకశిర నియోజకవర్గంలోని చివరి గ్రామం వరకు నీరందించాలని స్పష్టమైన హామీ ఇచ్చారన్నారు. అదేవిధంగా అనంతపురం, మడకశిరకు వేస్ట్ ఎనర్జీప్లాంట్లు మంజూరయ్యాయని వివరించారు. రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. అనంతరం మెప్మా వారు తయారుచేసిన చీరలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, కమిషనర్ సంపం శ్రీనివాసులు, ఛైర్‌పర్సన్ శరణ్య, పట్టణాధ్యక్షుడు మనోహర్, మాజీ ఛైర్మన్‌లు ప్రకాష్, ఓబన్న, వైస్‌ఛైర్మన్ పూలతోట పరమేష్, కౌన్సిలర్లు శ్రీదేవి, రాధమ్మ, జేఈ నాగరాజు, నాగిరెడ్డి, కృష్ణానాయక్ తదితరులు పాల్గొన్నారు.

మడకశిర రూరల్: మండలంలోని ఆమిదాలగొంది, ఆర్.అనంతపురం గ్రామాల్లో ఎంపీపీ బొజ్జప్ప, నాగభూషణరెడ్డి ఆధ్వర్యంలో జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహించారు. అధికారులు పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ నర్సేగౌడు, డీటీ శ్యామలమ్మ, ఎంఈఓ నరసింహరాజు, ఏపీఓ సంజీవరెడ్డి, గోవిందప్ప, ఎంపీటీసీ కోట్లరంగే గౌడు, గంగాధర్, మండల కన్వీనర్ రామాంజనేయులు పాల్గొన్నారు. ఆమిదాలగొంది పంచాయతీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ మంజునాథ్, టీడీపీ నాయకులు ఎంపీపీ బొజ్జప్ప, నాగభూషణరెడ్డిల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఏఎస్ఐ బాబు జోక్యం చేసుకోవడంతో సమస్య సద్దుమణిగింది.

అమరాపురం : మండలంలోని ఆలదపల్లి గ్రామంలో జరిగిన 5వ విడత జన్మభూమి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న హాజరయ్యారు. సర్పంచు పాండు రంగప్ప అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. తొలుత ఉపాధిహామీ ఏపీఓ శివన్న మాట్లాడారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి రామేశ్వర, జడ్పీటీసీ రత్నమ్మ నరసింహమూర్తి, ఇన్‌చార్జ్ ఎంపీపీ గోవింద రాయ, తహసీల్దార్ ఓబన్న, ఎంపీడీఓ రామారావు, ఉపాధి హామీ ఏపీఓ శివన్న, టీడీపీ జిల్లా మాజీ కార్యదర్శి కాంతరాజు, మండల కన్వీనర్ శివరుద్రప్ప, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు. కాగా ఆలదపల్లి గ్రామంలో సమస్యలపై విన్నవించేందుకు వెళ్తున్న వైసీపీ, కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారని ఆ పార్టీ నాయకులు ఈరన్న, నరసింహమూర్తి, తిప్పేస్వామి, నారాయణలు వాపోయారు.

రొళ్ల: జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ బీఎం పాండురంగప్ప, ఎంపీపీ కాకి రాజన్నలు, ప్రత్యేకాధికారి మల్లికార్జున, ఎంపీడీఓ సరస్వతీ, తహసీల్దార్ ఇబ్రహీం తెలిపారు. బుధవారం మండలంలోని హాలీకుంట పంచాయతీ కేంద్రంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని సర్పంచు నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఆరోగ్య వైద్య శిబిరంలో డాక్టర్ దివాకర్ రోగులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డీఎస్ ఛైర్మన్ బీఎస్ గురుమూర్తి, మాజీ జడ్పీటీసీ సన్నతిమ్మప్ప, మాజీ ఎంపీపీలు లతానాగరాజు, పాండురంగప్ప, రొళ్ల చెరువు సంఘం అధ్యక్షుడు మంజునాథరెడ్డి, ఆలప్ప తదితరులు పాల్గొన్నారు.

అగళి: మండలంలోని ఇరిగేపల్లి, నరసంబూది గ్రామాల్లో బుధవారం జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో జడ్పీటీసీ శైలజా రామకృష్ణయాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆయా పంచాయతీల సర్పంచులు లక్ష్మమ్మ, గిడ్డమ్మల అధ్యక్షత వహించారు. జడ్పీటీసీ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్లు, అభయహస్తం పింఛన్లు వంటివి అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కుమారస్వామి, సింగిల్‌విండో అధ్యక్షుడు అనుసూయమ్మ శ్రీనివాస్, తహసీల్దార్ శివశంకర్, ఎంపీడీఓ సోనిబాయి, సూపరింటెండెంట్ నరసింహమూర్తి, వైస్‌ఎంపీపీ కవితమల్లేష్, ఈఓఆర్డీ ఇమానుల్‌రాజు, అధికారులు పాల్గొన్నారు.

గుడిబండ: మండలంలోని కేఎన్‌పల్లి, చిగతుర్తి గ్రామాలలో బుధవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. జడ్పీటీసీ శ్రీనివాసమూర్తి, ఎంపీపీ సన్నీరప్ప మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. అర్హులైన లబ్ధిదారులకు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ మద్దనకుంటప్ప, ఎంపీడీఓ శివయ్య, తహసీల్దార్ మోహన్‌దాస్, ఏఓ బాలానాయక్, ఏఈలు బాలకృష్ణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మడకశిరటౌన్: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఈరన్న



మెప్మా స్టాల్స్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ వీరపాండ్యన్, ఎమ్మెల్యే ఈరన్న



ఆమిదాలగొందిలో వాగ్వాదం చేసుకుంటున్న నాయకులు



స్టాల్స్ పరిశీలిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



ప్రధాన రహదారిలో పారుతున్న మురుగునీరు

ఇలా ఉంటే రోగాలు రావా?

రొళ్ల, జనవరి 3: మండలంలోని మారుమూల గ్రామమైన హెచ్‌టీహళ్లిలో నూతనంగా సీసీ రోడ్డు వేశారు. రోడ్డుకిరువైపులా డ్రైనేజీలు నిర్మించకపోవడంతో మురుగునీరు రోడ్డుపై పారుతోంది. దీంతో పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనికితోడు రాత్రి వేళల్లో దోమల బెడద అధికమైంది. ప్రజలు జ్వరాలబారిన పడే అవకాశముందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీలు నిర్మించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ఫిబ్రవరిలో పావగడకు భద్రనీరు

పావగడ, జనవరి 3: ఎన్నో ఏళ్ల నుంచి పావగడకు భద్రనీరు తరలింపుపై నెలకొన్న నీటి సమస్యను అరికట్టేందుకు ఫిబ్రవరిలో ముఖ్యమంత్రి సిద్దరామయ్య చేతుల మీదుగా పనులు ప్రారంభించేందుకు భూమి పూజ చేస్తున్నట్లు మాజీ మంత్రి వెంకటరమణప్ప తెలిపారు. బుధవారం ఐబీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం నీటి కోసం రూ.2,350 కోట్లను విడుదల చేయలేదన్నారు. పావగడ ప్రజలపై ఉన్న అభిమానంతో ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం హర్షించదగ్గ విషయమన్నారు. 33 రోజులుగా నీటి కోసం ఆమరణ దీక్ష చేపట్టిన రైతు సంఘాలకు తాలూకాలోని అన్ని స్వచ్ఛంద సేవా సంస్థలు సామాజిక వర్గాలు మద్దతు తెలపడంతో ముఖ్యమంత్రి స్పందించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. జనవరి 2న నీటి తరలింపు పనులపై క్యాబినెట్‌లో ఆమోదించినట్లు ఆయన తెలిపారు. ఫిబ్రవరి 5న జరిగే కాంగ్రెస్ మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు నరసింహయ్య, జడ్పీటీసీ సభ్యుడు వెంకటేష్, చెన్నమల్లయ్య, మానం వెంకటస్వామి, కౌన్సిలర్లు రాజేష్, రిజ్వాన్, కోళ్ల బాలాజీ, మానం శశికిరణ్, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

మడకశిర అర్బన్, జనవరి 3: సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని మున్సిపాలిటీ పరిధిలోని బేగార్లపల్లి ఎంపీయూపీ పాఠశాలలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి డీ.మారుతీప్రసాద్, ప్రధానోపాధ్యాయుడు వై.ప్రభాకర్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతీయ సంస్కృతిలో ఒక తేలి విద్యా మాణిక్యమన్నారు. సామాజిక మార్పు కోసం శ్రమించారన్నారు. దేశంలోనే తొలి ఉపాధ్యాయురాలిగా బాలికల విద్య కోసం పాఠశాలలు స్థాపించి స్త్రీలకు విలువ పెంచారన్నారు. ఉపాధ్యాయులు వెంకటరాముడు, రామలింగయ్య, రామకృష్ణ, సుమ, లక్ష్మీ, రాగమయి, గీత, విద్యార్థులు పాల్గొన్నారు.

నిరసనల నడుమ జన్మభూమి-మా ఊరు

మడకశిర, జనవరి 3: నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో 5వ విడత జన్మభూమి కార్యక్రమాన్ని అధికారులు బుధవారం నిర్వహించారు. అమరాపురం మండలం ఆలదపల్లి గ్రామంలో రెండవ రోజు జన్మభూమి కార్యక్రమంలో టీడీపీ, వైఎస్ఆర్‌సీపీ నాయకుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. సమస్యలపై విన్నవించేందుకు జన్మభూమి కార్యక్రమానికి వచ్చిన ఆ పార్టీ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వాగ్వాదం చోటుచేసుకుంది. అదేవిధంగా మడకశిర మండలం ఆమిదాలగొంది గ్రామంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ వారు గ్రామసభ నుంచి బయటకు వచ్చే సమయంలో టీడీపీ కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకోవడంతో పోలీసులు జోక్యం చేసుకుని సర్దిచెప్పడంతో సమస్య సద్దుమణిగింది. మడకశిర మండలంలో 3వ వార్డు శివాపురంలో జిల్లా కలెక్టర్ వీరపాండ్యన్, ఎమ్మెల్యే ఈరన్న పాల్గొన్నారు. అమరాపురం మండలంలో ఆలదపల్లిలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఎమ్మెల్యే ఈరన్న, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. రొళ్ల మండలంలో హాలీకుంట, అగళి మండలంలో ఇరిగేపల్లి, నరసంబూది, గుడిబండ మండలంలో మండలంలోని కేఎన్‌పల్లి, చిగతుర్తి గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం ప్రశాంతంగా జరిగాయి. ఆయా కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వాగ్వివాదం చేసుకుంటున్న టీడీపీ, వైసీపీ నాయకులు

సావిత్రిబాయి పూలే జయంతి

మడకశిర టౌన్, జనవరి 3: సావిత్రిబాయి పూలే ఉపాధ్యాయ వృత్తికే స్ఫూర్తి ప్రదాత అని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల హెచ్ఎం జోతిర్మయి అన్నారు. బుధ వారం సావిత్రిబాయి పూలే జయంతిని పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళా సాధికారతకు, మహిళల హక్కుల రక్షణకు బాలికల విద్యాలయాల స్థాపనకు, విద్యాభివృద్ధికి, సాంఘిక దురాచారాలను రూపుమాపేందుకు ఆమె చేసిన విశిష్ట కృషిని, సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినులు రామాంజనమ్మ, లక్ష్మీదేవి, మాదవి, చంద్రకళ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ

టెన్త్ మోడల్ పేపర్ ఆవిష్కరణ

పెనుకొండ, జనవరి3 : పదోతరగతి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ముద్రించిన మోడల్ ప్రశ్నాపత్రాలను పట్టణంలోని లాయర్ సుదర్శన్‌రెడ్డి, ఎంఈఓ ఆంజనేయులునాయక్, హెచ్‌ఎం సరస్వతమ్మ ఆవిష్కరించారు. బుధవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో సుదర్శన్‌రెడ్డి సహకారంతో యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం ముద్రించిన మోడల్ ప్రశ్నాపత్రాలను యూటీఎఫ్ నాయకులు సుధాకర్, రమేష్, హనుమంతనాయక్, కృష్ణానాయక్, రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు ఆరేళ్లుగా దాత సుదర్శన్‌రెడ్డి సహకారంతో మోడల్ ప్రశ్నాపత్రాలు అందిస్తున్నారన్నారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి : ఎమ్మెల్యే



గోరంట్ల : చంద్రన్న కానుకలు అందిస్తున్న టీడీపీ నాయకులు

రొద్దం, జనవరి 3 : ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించడానికే జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే బీకే పార్థసారథి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని చిన్న మంతూరు, చెరువు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఎంపీడీఓ యాదవేంద్ర, తహసీల్దార్ రామశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభల్లో ఎమ్మెల్యే బీకే మాట్లాడుతూ ప్రస్తుతం జన్మభూమి ద్వారా గ్రామాల్లోని సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తారన్నారు. రైతులను ఆదుకునేందుకు అన్ని చెరువులకు నీరందిస్తామన్నారు. అనంతరం చిన్నమంతూరు దందేపల్లి గ్రామానికి రూ.40 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ చిన్నప్పయ్య, వైస్‌ఎంపీపీ నర్సింహులు, మార్కెట్‌యార్డ్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు టైలర్ ఆంజనేయులు, నాయకులు నరహరి, రామాంజినేయులు, కన్వీనర్ చంద్రమౌళి, అధికారులు పాల్గొన్నారు.

గోరంట్ల, జనవరి 3 : మండలంలోని కమ్మవారిపల్లిలో బుధవారం జరిగిన జన్మభూమి గ్రామసభలో తెలుగుదేశం పార్టీకి చెందిన సర్పంచ్ శివారెడ్డి, మండల కన్వీనర్ సోమశేఖర్ వాగ్వాదానికి దిగారు. సర్పంచ్ ప్రసంగిస్తూ పంచాయతీలో తీవ్ర తాగునీటి సమస్య నెలకొందని 2014లో జరిగిన తొలి జన్మభూమిలో తారు రోడ్డు, నీటి సదుపాయం కల్పించాలని అర్జీ ఇచ్చినప్పటికీ నెరవేరలేదని సూచించారు. 82 మంది అర్హులకు పింఛన్ కోసం దరఖాస్తు చేసినా రాలేదన్నారు. ప్రభుత్వం బాగా పనిచేస్తోందని అయితే అధికారుల లోపమా, లేక రాజకీయ నాయకుల లోపమా ఎందుకు ఇలా జరుగుతుందోనని టపమావేశంలో ప్రసంగించారు. ఎమ్మెల్యే, ఎంపీల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదన్నారు. కన్వీనర్ సోమశేఖర్ మాట్లాడుతూ పింఛన్ల విషయంలో సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, ప్రసంఘాన్ని విబేధిస్తూ మాట్లాడారు. దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కొండాపురం గ్రామసభ, సర్పంచ్ శైలజ అధ్యక్షతన జరగ్గా స్పెషల్‌ఆఫీసర్ ఎస్ఎస్ఎపీఓ సుబ్రహ్మణ్యం పరిశీలించారు. వైస్‌ఎంపీపీ చింతా భాస్కర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, పట్టాభిరామయ్య, కృష్ణారెడ్డి, వెంకటరంగారెడ్డి, స్పెషల్ ఆఫీసర్ రత్నం, తహసీల్దార్ మసూద్‌వలి, ఎంపీడీఓ ఆజాద్, ఈఓఆర్డీ అంజినప్ప, అధికారులు పాల్గొన్నారు.



వాగ్వాదం చేసుకుంటున్న సర్పంచ్, కన్వీనర్లు

పెనుకొండ రూరల్, జనవరి 3: మండలంలోని కురుబవాండ్లపల్లి, వెంకటగిరి పాళ్యంలో జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ నారాయణస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు అవగాహన కోసం జన్మభూమి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. అర్హులకు ఇళ్లస్థలాలు, పింఛన్లు తదితర వాటికి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హసీనాసుల్తానా, ఎంపీడీఓ శివశంకరప్ప, సీడీపీఓ రేవతిజ్యోత్స్న, కేశవయ్య, శ్రీనివాసులు, సోమశేఖర్, మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో సీఆర్‌పీ మృతి

రొద్దం, జనవరి 3 : మండల పరిధిలోని పెద్దమంతూరు పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న కలిపి గ్రామానికి చెందిన సీఆర్‌పీ బొజ్జప్ప(45) గుండెపోటుతో బుధవారం మృతి చెందారు. ఎంఈఓ శ్రీరాములు, ఎంఆర్‌సీ సిబ్బంది పెద్దమంతూరు స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులు, మండలంలోని ఉపాధ్యాయులు, గ్రామాన్ని సందర్శించి మృతుడి భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఎంఈఓ మాట్లాడుతూ వృత్తికి వంద శాతం న్యాయం చేసి కష్టపడి పనిచేసే వ్యక్తిని కోల్పోయామన్నారు. ఉపాధ్యాయులు మల్లికార్జున, శ్రీనివాసులు, గోపాల్, రహమతుల్లాఖాన్, మధు, ఎమ్మార్సీ సిబ్బంది రాజారమేష్, మనోహర్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

రొద్దం, జనవరి 3 : స్థానిక గ్రామ పంచాయతీలో సీసీ రోడ్డు నిర్మాణానికి బుధవారం స్థానిక ఎమ్మెల్యే బీకే పార్థసారథి భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. రూ.1.20 కోట్ల ఆర్డీఎఫ్ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి వెచ్చిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ చిన్నప్పయ్య, వైస్‌ఎంపీపీ నర్సింహులు, కన్వీనర్ చంద్రమౌళి, ఎంఎస్ నాగరాజు, నరహరి, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

గుప్త నిధుల కోసం శివలింగం ధ్వంసం



పెకలించిన శివలింగం

రొద్దం, జనవరి 3 : కనుమర గ్రామ సమీపంలో ఆవులోల్ల కుంటలో వెలసిన శివలింగాన్ని గుప్తనిధుల కోసం మంగళవారం రాత్రి అగంతకులు ధ్వంసం చేశారు. శివలింగాన్ని పెకలించి పీఠాన్ని పగలకొట్టారు. శివలింగం కింద దాదాపు 2 అడుగుల గుంత తవ్వారు. అంతేకాకుండా సంఘటనా స్థలంలో పసుపు, కుంకుమ, ఇనుమును కాల్చిన ఆనవాళ్లు ఉన్నాయి. గుప్తనిధుల కోసం ధ్వంసం చేసి ఉండవచ్చని నారనాగేపల్లి, కనుమర గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

మందకృష్ణమాదిగ అరెస్టు దారుణం

గోరంట్ల, జనవరి 3 : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అరెస్ట్ చేయడం దారుణమని మండల నాయకులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక గ్రామ పంచాయతీ ఎదుట ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన పోరాటం చేపట్టారు. ఎస్‌ఈ వర్గీకరణ విషయమై హైదరాబాద్‌లో నిరాహార దీక్ష చేపట్టిన పార్టీ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగను తెలంగాణ పోలీసులు అరెస్ట్ చేయడంతో ఇందుకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. పార్టీ జెండాలు పట్టుకుని ఆందోళనను వ్యక్తం చేశారు. నాయకులు నారాయణ, సైకిల్ నర్సింహులు, వానవోలు నారాయణ, రామచంద్ర, వెంకటరాముడు, రంగప్పస్వామి ఉన్నారు.

వాణిజ్య బ్యాంకులకు దీటుగా సహకార బ్యాంక్ అభివృద్ధి

గోరంట్ల, జనవరి 3 : వాణిజ్య బ్యాంకులకు దీటుగా జిల్లా సహకార బ్యాంక్‌ను అభివృద్ధి పరిచామని ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ శివశంకర్‌రెడ్డి తెలిపారు. గోరంట్లలో సొసైటీ ఆవరణంలో ఏటీఎం ఏర్పాటుకు బుధవారం నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సహకార బ్యాంక్ ఏటీఎం అనంతపురంలోనే ఉండేదని గోరంట్ల బ్యాంక్ జిల్లాలోనే అభివృద్ధిలో అగ్రస్థానంలో ఉన్నందున ఇక్కడ ఏటీఎం ఏర్పాటుకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. మండలంలోని సహకార సంఘాల వారు అధికారులతో సమన్వయంతో రాజకీయాలకు అతీతంగా పనిచేస్తూ సంఘాల అభివృద్ధికి కృషి చేశారని అభినందించారు. కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు గోరంట్ల గంపల వెంకటరమణారెడ్డి, పాలసముద్రం శంకర్‌రెడ్డి, పెడబల్లి రమణారెడ్డి, బూదిలి రఘురాంరెడ్డి, గోనివారిపల్లి ఉత్తంరెడ్డి, వానవోలు రాజేంద్రప్రసాద్, కోడూరు నర్సింహారెడ్డి, సోమఘట్ట శ్రీనివాసరెడ్డి, బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్, సొసైటీ కార్యదర్శులు జగన్, రాజారెడ్డి అన్వర్, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న చైర్మన్ శివశంకర్‌రెడ్డి

అయ్యప్ప మాలధారులకు అన్నదానం

పెనుకొండ, జనవరి 3 : పట్టణంలోని జీఐసీ కాలనీలో నివాసం ఉంటున్న సుదర్శన రెడ్డి 9 ఏళ్లుగా అయ్యప్పస్వామి మాలాధారులకు ఉచితంగా అన్నదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో ప్రతి యేటా అయ్యప్ప మాలాధారణకు 41 రోజులపాటు ఉచితంగా అన్నదానం నిర్వహిస్తున్నారు. పెనుకొండ భక్తులతోపాటు ఇతర గ్రామాల నుంచి పనులపై పెనుకొండకు వచ్చే భక్తులు, సుదూర ప్రాంతాల నుంచి శబరిమలకు వెళ్లే భక్తుల కోసం ఈ ఆలయంలో మధ్యాహ్నం సమయంలో ఉచిత అన్నదానం ఏర్పాటుచేస్తున్నారు. 2008 నుంచి ఇప్పటి వరకు ప్రతి యేటా తప్పనిసరిగా నిర్వహిస్తున్నారు. పెనుకొండ మండలంతోపాటు మడకశిర, అమరాపురం, ఇతర ప్రాంతాలలోని అయ్యప్ప భక్తులకు ఆయన బియ్యం, నగదు, ఉచితంగా అందజేస్తున్నారు. స్థానికంగా ఉన్న అయ్యప్పస్వామి మాలాధారులతోపాటు ప్రతి రోజూ 250 నుంచి 300 దాకా భక్తులు భోజనాలు ఆరగిస్తుంటారు. ఈసందర్భంగా అయ్యప్పలు దాత సుదర్శన్‌రెడ్డికి ఘనంగా సన్మానించారు. గురుస్వాములు మోహన్‌స్వామి, మకరజ్యోతి రాము, గోపీస్వామి, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.



భోజనాలు చేస్తున్న భక్తులు

అక్రమ లేఅవుట్‌దారులపై చర్యలు : డీపీఓ

పెనుకొండ రూరల్, జనవరి 3 : పెనుకొండ ఎర్రమంచి, గుట్టూరు తదితర పంచాయతీల్లో అహుడ అనుమతి లేకుండా అక్రమంగా వేసిన లేఅవుట్‌దారులపై అక్రమ నిర్మాణదారులపై చట్టపరంగా చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్‌రెడ్డి, అహుడ టౌన్‌ప్లానింగ్ అధికారి మోహన్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం పెనుకొండ, ఎర్రమంచి, గుట్టూరు పంచాయతీల్లో అక్రమంగా వేసిన లేఅవుట్‌లు, భవనాలను వారు పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ అక్రమంగా వేసిన లేఅవుట్‌లలో రాళ్లను తొలగించడంతోపాటు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేస్తామన్నారు. డీఎల్‌పీఓ శ్రీనివాసులు, కార్యదర్శి అశ్వర్థప్ప తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యపై అధికారుల నిలదీత

పెనుకొండ రూరల్, జనవరి 3 : మండల పరిధిలోని హరిపురంలో తాగునీటి సమస్య తీర్చలేదని గ్రామస్థులు అధికారులను నిలదీశారు. బుధవారం కురుబవాండ్లపల్లిలో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి ఎంపీడీఓ శివశంకరప్ప, అధికారులు వెళ్తుండగా వారిని అడ్డుకుని గ్రామస్థులు తాగునీటి సమస్యను పరిష్కరించాలని వాగ్వాదానికి దిగారు. అధికారులు మాట్లాడుతూ సమస్యను త్వరలో పరిష్కరిస్తామని గ్రామస్థులకు హామీ ఇచ్చారు.

రొద్దం, జనవరి 3 : తాగునీటి సమస్య తీర్చాలని చెరుకూరు గ్రామానికి చెందిన మహిళలు ఖాళీ బిందెలతో జన్మభూమి గ్రామసభలో రోడ్డుపై నిరసన తెలిపారు. తాగునీటి కోసం మడకశిర రోడ్డులోని కాలనీవాసులు పలుమార్లు అధికారులకు, నాయకులకు విన్నవించుకున్నప్పటికీ పట్టించుకోలేదని వాపోయారు. తాగునీటి కోసం దాదాపు కిలోమీటరు దూరం వచ్చి తీసుకెళ్లాలన్నారురు. అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని ఎస్‌ఐ మునీర్‌అహ్మద్ నచ్చజెప్పి వారిని వెనక్కి పంపారు.



పెనుకొండ రూరల్: అధికారులను నిలదీస్తున్న గ్రామస్థులు

ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

పెనుకొండ, జనవరి3: సాయిత్రి బాయి పూలే జయంతిని పురస్క రించుకుని స్థానిక బాలికల ఉన్నత పాఠ శాలలో హెచ్‌ఎం సరస్వతమ్మ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ ఆంజనేయులునాయక్ మాట్లాడుతూ సామాజికంగా మహిళల అభివృద్ధికి విద్యాభివృద్ధికి ఎనలేని కృషిచేసిన సావిత్రిబాయి పూలే సేవలు కొనియాడారు.

రైతులకు పట్టాలు ఇవ్వండి

సోమందేపల్లి, జనవరి 3 : మండలంలోని తుంగోడు, వెలిదడకల పంచాయతీల్లో అధికారులు బుధవారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. తుంగోడులో జన్మభూమి గ్రామసభ నిర్వహించేందుకు అధికారులు ప్రయత్నించగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గ్రామసభను అడ్డుకున్నారు. తుంగోడు రెవెన్యూ పొలంలో 40 ఏళ్లుగా భూములు సాగుచేసుకుంటున్న పట్టాలు ఇవ్వలేదని వెంటనే పట్టాలు ఇచ్చి గ్రామసభలు జరపాలని భీష్మించుకూర్చున్నారు. ఎంపీడీఓ నాగన్న, ఎస్‌ఐ ప్రసాద్‌లు వారికి సర్దిచెప్పడంతో ఆందోళనలు విరమించారు. వెలిదడకలో తహసీల్దార్ రామాంజినేయరెడ్డి ఆధ్వర్యంలో జన్మభూమి మాఊరు కార్యక్రమంలో పింఛన్లు, ఇళ్ల కోసం పలువురు దరఖాస్తులు అందించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో సామూహిక సీమంతాలు, అన్నప్రాసనం చేపట్టారు.

పుట్టపర్తి

అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా

బుక్కపట్నం, జనవరి3: స్థానిక మరవ వద్ద ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడింది. బుధవారం ఉదయం బుక్కపట్నం నుంచి పుట్టపర్తికి బయలుదేరిన ట్రాక్టర్ మరవలోని బ్రిడ్జి పైనుంచి కింద పడింది. డ్రైవర్ ఆనంద్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. సంఘటనా స్థలిని ఎంపీపీ చింతకాయల రవి, ఎస్ఐ వెంకటేశ్వర్లు పరిశీలించారు.


ట్రాక్టర్‌ను పరిశీలిస్తున్న పోలీసులు

సీపీఎస్‌ను రద్దు చేయండి

ఓబుళదేవరచెరువు, జనవరి 3: ఉపాధ్యాయులకు అడ్డంకిగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ బుధవారం మిట్టపల్లిలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఉపాధ్యాయులు వినతిపత్రం సమర్పించారు. సీపీఎస్‌ను రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, అధికారులతో పాటు జడ్పీటీసీ ఓబుళరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు షబ్బీర్, సురేష్, మనోహర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, వేణుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు: పల్లె

పుట్టపర్తి/కొత్తచెరువు, జనవరి 3: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించి వారి అభివృద్ధి కోసం తెలుగుదేశం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని చీఫ్ విప్, ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. బుధవారం నగర పంచాయతీ పరిధిలోని 3, 4 వార్డులతో పాటు కొత్తచెరువు మండలంలోని లోచర్ల, పోతులకుంట పంచాయతీల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. పుట్టపర్తిలో విద్యార్థులకు ఉపకార వేతన మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. మహిళారోగ్యంపై నూతనంగా ప్రభుత్వం విడుదల చేసిన ఆరోగ్య పత్రాలను విడుదల చేశారు. లబ్ధిదారులకు చంద్రన్న కానుకలు అందించారు. లోచర్ల గ్రామంలో చంద్రన్న బీమా బాండ్లను పంపిణీ చేశారు. అలాగే ప్రభుత్వం సబ్సిడీతో మంజూరు చేసిన వ్యవసాయ పరికరాలను రైతులకు పంపిణీ చేశారు. పోతులకుంట, లోచర్ల గ్రామాల్లో గర్భిణులకు అంగన్‌వాడీ ఆధ్వర్యంలో సామూహిక సీమంతం నిర్వహించారు. ఎమ్మెల్యే పల్లె మాట్లాడుతూ ఇప్పటికే అర్హులందరికీ రేషన్‌కార్డులు, పింఛన్లు, పక్కా గృహాలు, వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేశామన్నారు. ఏడేళ్లుగా ఎండుతున్న బుక్కపట్నం చెరువును కృష్ణా జలాలతో నింపామని, రైతుల ఆనందమే తమ ఆనందమని పేర్కొన్నారు. ఈనెల 11న జన్మ భూమి కార్యక్రమంలో భాగంగా బుక్కపట్నం చెరువు జలహారతికి సీఎం హాజరవుతున్నారని, దీనిని విజయవంతం చేయాలన్నారు. 16 ఏళ్ల తరువాత లోచర్ల చెరువు హంద్రీనీవా నీటితో నింపడంతో ఆ గ్రామస్థులు పల్లెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి, డీఎఫ్ఓ చంద్రశేఖర్, జేడీ శ్రీరామమూర్తి, తహసీల్దార్ వసంతకుమార్, ప్రత్యేకాధికారి ఓబుళపతి, పుడా చైర్మన్ కడియాల సుధాకర్, ఎంపీపీ వాణీశ్రీనివాస్, ఎంపీడీఓ రఘునాథ గుప్తా, ఏఓ సతీష్‌బాబు, కౌన్సిలర్లు సుభాషిణి, లక్ష్మీదేవమ్మ, సర్పంచ్‌లు రమణమ్మ, రమేశ్‌రెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శి సాలక్కగారి శ్రీనివాసులు, మండల కన్వీనర్ దామోదరనాయుడు తదితరులు పాల్గొన్నారు.


జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న పల్లె రఘునాథరెడ్డి

నల్లమాడ, జనవరి3 : ప్రజా సమస్యలు పరిష్కారం కోసమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని చేపట్టినట్లు డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కేశవరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని వంకరకుంట, వేళ్ళమద్ది గ్రామాల్లో జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని చేపట్టారు. వేళ్ళమద్దిలో తహసీల్దార్ అబ్దుల్‌హమీద్ అధ్యక్షతన , వంకరకుంటలో ఎంపీడీఓ రాబర్ట్ విల్సన్ అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. తొలుత జన్మభూమి-మాఊరు ప్రతిజ్ఞను చదివి వినిపించారు. జన్మభూమి - మాఊరు రెండవ రోజు ఆరోగ్యం - ఆనందం అనే అంశం పై ప్రజలకు వైద్య సిబ్బంది, సీహెచ్ఓ రామచంద్రారెడ్డి వివరించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆనందమ్మ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించి చీర, సారె అందజేసి ఆశీర్వదించారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది, ప్రభుత్వ పశువైద్యశాల సిబ్బంది ఆధ్వర్యంలో పశువులకు వైద్య చికిత్సలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేళ్ళమద్ది సర్పంచు లక్ష్మన్న, వంకరకుంట సర్పంచు, మాజీ సర్పంచు జయంత్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డి, ఎన్.సుజాత, హౌసింగ్ ఏఈ హరిప్రకాశ్‌రెడ్డి, ఏపీఓ రఘునాథరెడ్డి, పంచాయతీరాజ్ జేఈ గురురాజ్‌గుప్తా, ఏపీఎం వీరనారాయణ, వెలుగు సీసీలు ప్రభు, పీఓఆర్‌డీ సాంబయ్య, పశువైద్యులు రవీనాయక్, ఆర్ఐ నాగరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


గర్భిణులను ఆశీర్వదిస్తున్న అధికారులు

అమడగూరు, జనవరి 3 : మండల పరిధిలోని తుమ్మల గ్రామంలో బుధవారం అధికారులు నిర్వహించిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జడ్పీటీసీ ఉమాదేవి మాట్లాడుతూ ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతం నిర్వహించడం అభినందనీయమన్నారు. వెంకటనారాయణపల్లికి చెందిన దాత శివారెడ్డి 11 మంది గర్భిణులకు సారె, చీరలను అందించినట్లు తెలిపారు. ఎంపీపీ వెంకటరమణమ్మ, మండల ప్రత్యేక అధికారి రామసుబ్బారెడ్డి, తహసీల్దార్ సుబ్బలక్ష్మి, ఎంపీడీఓ చంద్రారెడ్డి, ఐసీడీఎస్ సీడీపీఓ ఫర్జానా, సూపర్‌వైజర్ లక్ష్మీదేవమ్మ, అధికారులు పాల్గొన్నారు.


నల్లమాడలో గర్భిణులకు సీమంతం నిర్వహిస్తున్న అధికారులు

పుట్టపర్తిరూరల్, జనవరి 3 : జన్మభూమి గ్రామసభలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి కృష్ణమీనన్ పేర్కొన్నారు. బుధవారం చెర్లోపల్లిలో సర్పంచ్ ఆదినారాయణ, వెంగలమ్మచెరువులో నాగరాణి ఆధ్వర్యంలో 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పలు ఆహార ధాన్యాలను పరిశీలించారు. అనంతరం ప్రజలు అర్జీలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీ సుబహాన్, ఎంపీపీ రమాదేవి, వైస్‌ఎంపీపీ బొమ్మయ్య, ఏఓ సాయిలక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగదివ్య, ఇరిగేషన్ ఏఈ జమునాబాయి, కోఆప్షన్ అత్తర్‌బాషా, టీడీపీ సీనియర్ నాయకులు ఆదినారాయణరెడ్డి, శ్రీరామిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

బుక్కపట్నం, జనవరి 3: మండలంలోని పాముదుర్తిలో బుధవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతకాయల రవి, సర్పంచ్ ఉమాదేవి సీఎం సందేశం వినిపించారు. అనంతరం అధికారులు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులు, నాయకులు జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దార్ ఈశ్వరయ్య, ఎంపీడీఓ విజయలక్ష్మి, ఏఓ నటరాజ్, ఎంఈఓ గోపాల్‌నాయక్, ఏపీఎం అనసూయమ్మ తదితరులు పాల్గొన్నారు.

నీటి తడులతో ఆశాజనకంగా కంది


కందిపంటను పరిశీలిస్తున్న జేడీ శ్రీరామమూర్తి, డీడీ సుబ్బరాయుడు

పుట్టపర్తి రూరల్, జనవరి 3: నీటి తడులతో కంది దిగుబడి ఆశాజనకంగా ఉందని జేడీఏ శ్రీరామమూర్తి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కప్పలబండ గ్రామంలో కేశప్పకు చెందిన కందిపంటను ఆయన పరిశీలించారు. కాస్త పొలంలోనే బీఎస్‌పీఎం 736 అనే రకం కందిని కేశప్ప సాగు చేసి మంచి దిగుబడి పొందాడని వారు తెలిపారు. ఎకరాకు 12-15 క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. దీంతో పాటు మామిడి తోటలో అంతర పంట కంది నుంచి కూడా ఎకరాకు 6-8 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందన్నారు. హార్టికల్చర్ డీడీ సుబ్బరాయుడు, అగ్రి జేడీ రైతు కేశప్పకు పలు సూచనలు చేశారు.

11న సీఎం చంద్రబాబు రాక

పుట్టపర్తి, జనవరి 3: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ నెల 11న పుట్టపర్తికి రానున్నట్లు జేసీ2 ఖాజామొహిద్దీన్ తెలిపారు. బుధవారం ఆయన ఇందుకు సంబంధించి ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష జరిపారు. ట్రస్టు సభ్యులు ఆర్‌జే.రత్నాకర్, ప్రసాదరావులతో సమావేశమయ్యారు. సీఎం గన్నవరం నుంచి ప్రత్యేక విమానం ద్వారా పుట్టపర్తి విమానాశ్రయం చేరుకుంటాన్నారు. అక్కడి నుంచి జిల్లా పర్యటనలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రామ్మోహన్, తహసీల్దార్ సత్యనారాయణ, డీఎస్పీ రామవర్మ ఉన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ


విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు

నల్లమాడ, జనవరి 3 : మండలంలోని రెడ్డిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు బుధవారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు అయూబ్‌ఖాన్ మాట్లాడుతూ విద్యార్థులకు తన వంతు సాయం చేయాలనే ఉద్దేశంతో 60 మంది పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యాపకుడు జేవీ రమణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే వారు ఎక్కువగా నిరుపేదలు ఉంటారని, వారి విద్యాభివృద్ధికి చేయూతనివ్వడం హర్షనీయమన్నారు. హెచ్‌ఎం కనుముక్కల లక్ష్మన్న, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, సోమశేఖర్, లక్ష్మీపతినాయక్, అనీల్‌నాయక్, తిరుపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భీమరాజు సేవలు మరవలేనివి : పల్లె రఘునాథరెడ్డి

పుట్టపర్తి, జనవరి 3: అనంత ప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ చల్లా భీమరాజు సేవలు మరవలేనివని చీఫ్‌విప్ పల్లె రఘునాథరెడ్డి కొనియాడారు. బుధవారం భీమరాజు వర్ధంతిలో పల్లె పాల్గొని నివాళులర్పించారు. బ్యాంకు ఉద్యోగిగానే కాకుండా ఓ వ్యక్తిగా స్థానిక సమస్యల పరిష్కారం కోసం, అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఉద్యోగిగా ఎంతో మందికి రుణాలు మంజూరు చేసి వారి అభివృద్ధికి తోడ్పాటు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి, పుడా చైర్మన్ కడియాల సుధాకర్, బిల్డర్ సాయికృష్ణ, చెన్నకేశవులు, రామాంజనేయులు పాల్గొన్నారు.

5న ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

ఓబుళదేవరచెరువు, జనవరి 3 : మండలంలోని కొండకమర్లలో ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు ఈ నెల 5న ప్రభుత్వ చీఫ్ విప్ పల్లె రఘునాథరెడ్డి, ఎంపీ నిమ్మల కిష్టప్ప, జడ్పీ చైర్మన్ నాగరాజు వస్తున్నట్లు రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ అల్లాబకాష్, ఎంపీపీ ఇస్మాయిల్ తెలిపారు. ఈ నెల 5వ తేదీన ఉదయం 10 గంటలకు విగ్రహావిష్కరణ కార్యక్రమం ఉంటుందన్నారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని నాయకుడు చౌడేపల్లి వేమనారాయణ సమకూర్చగా, సంబంధించిన నిర్మాణపు పనులను ఎంపీపీ, అల్లాబకాష్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ బోయపాటి రామప్పనాయుడు ఏర్పాటు చేశారు. కార్యకర్తలు, నాయకులు తరలిరావాలని వారు కోరారు.

పంట నష్ట పరిహారం చెల్లింపు జాప్యంపై ఆగ్రహం

ఓబుళదేవరచెరువు, జనవరి 3 : తమకు రావాల్సిన పంట నష్ట పరిహారం ఇంతవరకు రాకపోవడం పట్ల పలువురు రైతులు అధికారుల తీరు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఇనగలూరు కార్యక్రమంలో అధికారులు జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. ప్రత్యేక అధికారి శివప్రసాద్‌రాజు, ఎంపీపీ ఇస్మాయిల్ రైతులకు రావాల్సిన పరిహారం వచ్చేలా చూడాలని సంబంధిత వ్యవసాయ శాఖ వారికి ఆదేశించారు. 190 మందికి ఉపకార వేతనాల కింద రూ.2.9 లక్షలు పంపిణీ చేశారు. జన్మభూమి కార్యక్రమంలో తహసీల్దార్ ఎల్‌రెడ్డి ఆధ్వర్యంలో చిన్నారులకు సాంస్కృతిక కార్యక్రమాలు, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు, రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇస్మాయిల్, జడ్పీటీసీ ఓబుళరెడ్డి, ఏపీడీ జ్యోతి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ, ఎంపీడీఓ కావలి నాగరాజు, ఏపీఎం నాగమణి, ఏపీఓ మంజుల, మండల కన్వీనర్ శంకర్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి జయచంద్ర, మండల కోఆప్షన్ సభ్యులు నిజాం, ఎంపీటీసీ ఉషారాణి, ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.


అధికారులను నిలదీస్తున్న ప్రజలు

రోగులకు ఆర్థిక సహాయం

తనకల్లు, జనవరి 3 : మండల పరిధిలోని మారప్పగారిపల్లికి చెందిన చాంద్‌బాష అంతు చిక్కని వింత వ్యాధితో మంచంపై నుండి కదల లేని స్థితిలో ఉన్నాడు. ఈ విషయాన్ని నల్లగుట్లపల్లికి చెందిన వైసీపీ నాయకుడు సిద్దారెడ్డి ద్వారా తెలుసుకున్న సౌమిక్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు నర్సిరెడ్డి, జనార్దన్‌రెడ్డి, అరుణ్ కుమార్‌రెడ్డితో కలిసి బుధవారం మారప్పగారిపల్లికి వెళ్ళి చాంద్‌బాషను పరామర్శించి రూ. 10 వేలు అందించారు. అదే గ్రామానికి చెందిన లక్ష్మీదేవి అనారోగ్యంతో మంచం పట్టింది. ఆమెకు కూడా రూ. 10 వేలు అందించారు. ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ ప్రజలు తమ ఇబ్బందులను మా దృష్టికి తెస్తే పరిష్కరిస్తామన్నారు.

ఉత్తమ పంచాయతీగా కుంటిమద్ది ఎంపిక

రామగిరి,జనవరి 3: మండలంలోని కుంటిమద్ది గ్రామం ఉత్తమ పంచాయతీగా ఎంపికయింది. దీంతో స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీత, కుంటిమద్ది సర్పంచ్, ప్రజలను అభినందించారు. ప్రభుత్వ రూ. లక్ష నగదు ప్రోత్సాహకాన్ని కూడా అందించారు. అభివృద్ధి కార్యక్రమాలు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు 90 శాతానికి పైగా పూర్తి కావడం పట్ల అభినందించారు. పారిశుధ్యం, ప్రభుత్వ సంక్షేమ పథకాల వినియోగంలో పంచాయతీ ముందుంది. ప్రభుత్వం నుంచి వచ్చిన రూ. లక్షకు మరికొంత సేకరించి ఉన్నత పాఠశాలలో బళ్లలు ఏర్పాటు చేస్తామని మాజీ ఎంపీపీ రంగయ్య, సర్పంచ్ ఇటిక నల్లప్ప పేర్కొన్నారు.

సంక్షిప్తం

15 వరకు వేరుశనగ కొనుగోలు నిలిపివేత

రాప్తాడు, జనవరి 3: ప్రభుత్వం రాప్తాడులో ఏర్పాటు చేసిన వేరుశనగ కొనుగోలు కేంద్రంలో ఈ నెల 15 వరకు వేరుశనగ కాయలు కొనుగోలు నిలిపివేసినట్లు బుక్కచెర్ల సొసైటీ అధ్యక్షుడు నాగప్ప, సీఈఓ నారాయణ తెలిపారు. రైతుల నుంచి కొనగోలు చేసిన వేరుశనగ కాయలతో గోడౌన్ నిండిపోయిందన్నారు. ఆ కాయలన్నీ ఎగుమతి చేసి ఈ నెల 15 నుంచి ఫిబ్రవరి 25 వరకు కాయలు కొనుగోలు చేస్తామన్నారు. రైతులు ఈ విషయాన్ని గమనించి 15 వరకు కాయలు కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకునిరావద్దని తెలిపారు.

ఘనంగా సావిత్రీ బాయిపూలే జయంతి

కనగానపల్లి, జనవరి 3: మండలంలని మద్దులచెరువు ప్రాథమిక పాఠశాలలో సావిత్రీబాయియిపూలే 187వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఉపాధ్యాయినీల దినోత్సవం పురష్కరించుకుని ఉపాధ్యాయిని పోలమ్మను ఉపాధ్యాయులు సత్కరించారు. ఈ సందర్భంగా సావిత్రీబాయిపూలే జీవిత విశేషాలు వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సాయినాథబాబు, ఉపాధ్యాయులు రమేశ్, అనిల్‌కుమార్, మహేశ్వరరావు పాల్గొన్నారు.

సర్వజనాస్పత్రిలో బాలింత మృతి

అనంతపురం వైద్యం, జనవరి3 : సర్వజనాస్పత్రిలో అనారోగ్యంతో ఓ బాలింత మృతి చెందింది. కర్నాటక సమీపంలోని బసినేపల్లికి చెందిన ఈశ్వరమ్మ గత నెల 31న హిందూపురం నుంచి రెఫరల్ కింద ఆస్పత్రిలో చేరింది. ఇక్కడి వైద్యులు పరిశీలించగా.. ఆమెకు రక్తం తక్కువగా ఉండటంతో పాటు బీపీ కూడా తక్కువుగా ఉందని నిర్ధారించారు. అప్పటి నుంచి ఆ మహిళ ఆరోగ్య పరిస్థితి మరింత ఆనారోగ్యం గా తయారైంది. మంగళవారం రాత్రి పరిస్థితి విషమించి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

మద్దులచెరువులో సూరి వర్ధంతి



సూరి ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

కనగానపల్లి, జనవరి3: మండలంలోని మద్దులచెరువు గ్రామంలో గంగుల సూర్యనారాయణరెడ్డి 7వ వర్ధంతి బుధవారం అభిమానుల మధ్య జరిగింది. వర్ధంతి సందర్భంగా ఆయన ఘాట్‌కు భార్య గంగుల భానుమతి, సోదరుడు గంగుల సుధీర్‌రెడ్డితో పాటు తోపుదుర్తి చందు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరంతో పాటు అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం స్థానిక విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసుదేవరెడ్డి, మాజీ జడ్పీటీసీ అంకే లక్ష్మన్న, మారుతి, భాస్కర్‌రెడ్డి, నల్లపరెడ్డి, రామలింగారెడ్డి, సర్పంచ్‌లు సుబ్రహ్మణ్యంనాయక్, జగదీశ్, లక్ష్మీనారాయణరెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి పెద్దపీట : మంత్రి

అనంతపురం రూరల్, జనవరి 3: ప్రతి ఒక్కరు సంపూర్ణమైన ఆరోగ్యంతో నిండునూరేళ్ళు జీవించాలన్న ఉద్దేశంతో ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ అందుకు అనుగుణంగా ప్రభుత్వం పథకాలను ప్రవేశపెడుతోందని రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీత పేర్కొన్నారు. బుధవారం అనంతపురం రూరల్ మండలం నర్సినేకుంట గ్రామంలో ప్రభుత వ్ంం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని మంత్రి పరిటాల సునీత ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో రూ.10లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఇదే సందర్భంలో నూతనంగా నిర్మించిన 60 మరుగుదొడ్లను ప్రారంభించారు. అనంతరం ఎస్టీ కాలనీలో రూ.5లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం నిర్వహించిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో అధికారులతోపాటు మంత్రి ప్రజల నుంచి పిర్యాదులను స్వీకరించారు. ఇదే సందర్భంలో గ్రామంలో సంక్షేమ పథకాలు ఎవ్వరెవ్వరికి అందాయి, ఇంకా ఎవ్వరికి అందలేదు తదితర విషయాలను ప్రజలతో అడిగి తెలుసుకున్నారు. ఎంత మందికి రుణమాఫీ జరిగింది. డ్వాక్రా సంఘాల మహిళలకు రుణాలు ఎంతవరకు అందాయి అనే విషయాలను రైతులను , డ్వాక్రా మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఇదే సందర్భంలో కొందరు గ్రామస్థులు ఇళ్ళు కావాలని అడగ్గా అక్కడికక్కడే మంత్రి వారికి ఇళ్ళను మంజూరు చేయించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గడిచిన మూడేళ్ళలో ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టిందన్నారు. ముఖ్యంగా అందరూ ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో పలు సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి లబ్ధిచేకూర్చారన్నారు. తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్, ఎన్టీఆర్ వైద్యసేవ, ఎన్టీఆర్ బేబీకిట్, ఉచిత డయాలసిస్, చంద్రన్న సంచార చికిత్స, మహాప్రస్థానం వంటి పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. స్రీశిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గర్భణీలకు, బాలింతలకు, చిన్నారులకు అన్నఅమృత హస్తం, బాలమృతం పథకాల ద్వారా పౌష్టికాహారిన్ని అందజేస్తున్నామన్నారు. అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకుని పథకాల అమలు జరుగుతోందన్నారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పరిటాల మహేంద్ర, జెడ్పీటీసీ వేణుగోపాల్, మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ పామురాయి వెంకటేష్, ఎంపిపి మాధవి, వైస్ ఎంపీపీ శిల్ప పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పరిటాల సునీత

శిల్పారామాన్ని సందర్శించిన నిర్మలానందస్వామి

అనంతపురం రూరల్, జనవరి3 : కర్ణాటక రాష్ట్రం బెంగళూరుకు చెందిన ఆదిచెంచనగిరి మఠం స్వామిజీ డాక్టర్ నిర్మలానందస్వామి బుధవారం శిల్పారామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి ఆధ్వర్యంలో స్వామీజీకి వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి స్వామిజీకి శిల్పారామంలోని ప్రదేశాన్ని చూపించారు. 1996లో 72 ఎకరాల్లో ప్రారంభమైన నేషనల్ పార్కు 100 ఎకరాలకు విస్తరించి శిల్పారామంగా మెరుగులు దిద్దుకున్న విషయాలు ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి స్వామిజీకి వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ నిర్మలా నందస్వామిజీ మాట్లాడుతూ.... అనంత నగరంలో బెంగళూరు వెల్లివిరుస్తోందన్నారు. మునుపటి కంటే మిన్నగా నగరం అన్నివిధాలా అభివృద్ధి చెందుతోందని ఎమ్మెల్యే చౌదరిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ మూర్తి, డిప్యూటీ మేయర్ గంపన్న, కార్పొరేటర్లు బంగిసుదర్శన్, నటేష్ చౌదరి, లోక్‌నాథ్, టీడీపీ నాయకులు నిట్‌కాన్‌చంద్ర, గోపాల్ నాయుడు, స్వప్న, పార్వతి, సులోచన, సుజాత పాల్గొన్నారు.



శిల్పారామంలో నిర్మలానందస్వామి, ఎమ్మెల్యే

ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు

అనంతపురం వైద్యం, జనవరి 3 : ఏదైనా భవిష్యత్‌లో గుర్తిండి పోవాలంటే కేవలం కళా పోషణలు,సాంస్కృతిక నత్యాలు ప్రదర్శించి చూపించడంతోనే సాధ్యపడుతుందని జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి అనిల్‌కుమార్, డీఈఓ జనార్ధనాచారులు పిలుపునిచ్చారు. ఈ మేరకు జన్మభూమి- మా ఊరు 5విడతలో భాగంగా బుధవారం స్థానిక క్రిష్ణ కళామందిరంతో నిర్వహించిన కళా,సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఉత్సాహంగా ఆనందంగా జరిగాయి. ఆయా రంగాల వారిగా సి బ్బంది కళా ప్రదర్శనతో ప్రేక్షలను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ కష్టపడి రాణించడంతోనే ఏదైనా సాధించడానికి అవకాశం సులభత రం అవుతుందన్నారు. జన్మభూమి- మా ఊ రు కార్యక్రమంలో భాగంగా ప్రదర్శించిన క ళా , సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయని అభినందించారు. ప్రదర్శించిన నృత్యాలతో విద్యార్థులు, ప్రేక్షకులు ఈలల, కేకలతో ఆనందోత్సంలో మునిగితేలారు.



అలరించిన నృత్య ప్రదర్శన

సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి

రాప్తాడు, జనవరి 3: గ్రామాల్లోని ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మభూమి-మాఊరు కార్యక్రమం చేపట్టారని ప్రత్యేకాధికారి గురుమూర్తి తెలిపారు. బుధవారం మండలంలోని గాండ్లపర్తి, కొత్తపల్లి గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం చేపట్టారు. ముందుగా ప్రతిజ్ఞ చేసి ముఖ్యమంత్రి ప్రసంగాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి మాట్లాడుతూ... జన్మభూమి గ్రామసభల్లో ప్రజల సమస్యలు ఏవైనా ఉంటే అర్జీలరూపంలో అందిస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. అర్హులైన లబ్దిదారులకు పింఛన్లు, రేషన్‌కార్డులు అందిస్తామన్నారు. ప్రజలు జన్మభూమి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగభూషణం, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంఈఓ మల్లికార్జున, ఏపీఎం గోపాల్, హౌసింగ్ ఏఈ వెంకటేష్, పీఆర్ జేఈ భాస్కర్, సర్పంచులు శకుంతలమ్మ, మోహన్ రెడ్డి, కన్వీనర్ నారాయణస్వామి, నాయకులు ఇంద్ర, నారాయణస్వామి పాల్గొన్నారు.

ఆత్మకూరులో: ప్రజా సమస్యల పరిష్కారానికి జన్మభూమి-మాఊరు కార్యక్రమం ఉపయోగకరంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని మండల ప్రత్యేకాధికారి శ్రీనాథచారి పేర్కొన్నారు. మండల పరిధిలోని వడ్డుపల్లి, సింగంపల్లి గ్రామాల్లో బుధవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం గ్రామసభలను నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామసభలో మండల అధికారులు తమ శాఖ అభివృద్ధిపై గ్రామంలో వివరాలను ప్రజలకు వివరించారు. కొన్నింటికి సంబంధిత అధికారులతో అక్కడికక్కడే పరిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ మారెక్క, జడ్పీటీసీ సభ్యుడు కుళ్లాయప్ప, తహసీల్దార్ నారాయణ, ఎంపీడీఓ ఆదినారాయణ, సర్పంచులు నారాయణస్వామి, నరసింహులు, ఎంపీటీసీ రమాదేవి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కవిత, టీడీపీ నాయకులు క్రిష్ణమోహన్ చౌదరి, శాంచౌదరి, నరసింహచౌదరి పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లిలో : ప్రజాసమస్యలను పరిష్కరించడం కోసమే ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని మార్కెట్ యార్డ్ వైస్‌చైర్మన్ దండు ఓబిలేశు, ఎంపీపీ అంకే అమరేంద్ర, జడ్పీటీసీ వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ప్యాదిండి, నాగసముద్రం గ్రామాలలో బుధవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయశాఖ జేడీ శ్రీరామమూర్తి, డీపీఓ సుధాకర్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు. జేడీఏ మాట్లాడుతూ అర్హులైన ప్రతిరైతుకు తప్పక రుణమాఫీ అందుతుందన్నారు. అనంతరం పలుపోటీ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. టీడీపీ నాయకుడు విజయ్ పలువురికి చీరలు, బహుమతులను సొంతఖర్చులతో అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ రామాంజినేయులు, ఏఈ మురళి, ఏపీఎం నాగేంద్ర, సర్పంచ్‌లు లింగారెడ్డి, నాగరాజు, టీడీపీ మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

రామగిరిలో: మండలంలోని కుంటిమద్ది గ్రామంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ ఇటిక నల్లప్ప అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ ఫలాలు పొందిన లబ్దిదారులతో ముఖాముఖి నిర్వహించారు. లబ్దిదారులను పిలిపించి మా ట్లాడించారు. కార్యక్రమంలో ఎంపీపీ పరంధామయాదవ్, స్పెషల్ ఆఫీసర్ వెంకటరావు, ఎంపీడీఓ పూల నరసింహులు, తహసీల్దార్ ఆదినారాయణ, టీడీపీ నాయకులు రామ్మూర్తినాయుడు, రంగయ్య, మండల కన్వీనర్ సుబ్బరాయుడు, ఏఓ ఉదయకుమార్, ట్రాన్స్‌కో ఏఈ నాగరాజు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లీలావతి, హౌసింగ్ ఏఈ రాజేశ్, వెలుగు ఏపీఎం వెంకటప్ప, హెచ్ఎం శ్రీనివాసరెడ్డి, పశువైద్యులు రమాదేవి, మమత పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో నార్పల విద్యార్థి

నార్పల, జనవరి 3: నెల్లూరులో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి 45వ సైన్స్ ఎగ్జిబిషన్‌లో నార్పల ప్రభుత్వ ఉన్నతపాఠశాలకు చెందిన చందు అనే విద్యార్థి పాల్గొన్నారు. పంట పొలాలకు ప్రథమ చికిత్స అనే ప్రాజెక్ట్‌ను చందు ప్రదర్శించి ఆకట్టుకున్నాడు. గైడ్ టీచర్ తలమర్ల ప్రభాకర్ సహకారంతో ఈ ప్రదన్శన చేసినట్లు హెచ్‌ఎం శ్రీదేవి తెలిపారు.



సంక్షిప్తం

నేడు తలనీలాల వేలం

గార్లదిన్నె, జనవరి 3: మండల పరిధిలోని కోటంక గ్రామంలో గురువారం యల్లమ్మ కట్ట వద్ద తలనీలాలు, మిశ్రమ బియ్యం వేలం వేస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ జయరాం, ఈఓ సుబ్రమణ్యం తెలిపారు. వారు మాట్లాడుతూ మాఘమాసంలో ఆలయం వద్ద తలనీలాలు, మిశ్రమబియ్యం విక్రయించేందుకు ప్రతి ఏడాది బహిరంగ వేలం నిర్వహిస్తామన్నారు. అందులో భాగంగా ఈ ఏడాదికూడా వేలం వేస్తున్నామన్నారు. వేలంలో పాల్గొనదలచిన వారు గురువారం ఉదయం 10 గంటలకు యల్లమ్మ కట్ట వద్దకు రావాలని కోరారు.

రెండు ఆటోల సీజ్

నార్పల, జనవరి 3: మండల కేంద్రంలోని నార్పల క్రాసింగ్ వద్ద బుధవారం రెండు ఆటోలు సీజ్ చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. అధిక లోడుతో వస్తున్న ఆటోలు, స్పీకర్లు పెట్టుకుని వస్తున్న వాటిని సీజ్‌చేసి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

టేబుల్ టెన్నిస్‌లో విద్యార్థుల ప్రతిభ



గౌతమి, రషీరా

శింగనమల, జనవరి 3: నార్పలలో జరిగిన మిల్కాసింగ్ గ్రిగ్స్ పోటీల్లో టేబుల్ టెన్నిస్ క్రీడలో స్థానిక జడ్పీ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. సీనియర్ విభాగంలో గౌతమి, రషీరా, జూనియర్స్‌లో సింధు, జాహ్నవి మొదటి స్థానంలో నిలిచారు. వాలీబాల్‌లో మొదటిస్థానం నిలవడంతో హెచ్‌ఎం సుజాతమ్మ, పీడీ నందకుమార్, ఉపాధ్యాయులు శ్రీనివాసులు అభినందించారు.

సావిత్రిబాయి పూలేను స్ఫూర్తిగా తీసుకోవాలి



కేక్ కట్ చేస్తున్న మురళీ

గార్లదిన్నె, జనవరి 3: స్త్రీ విద్యాభివృద్ధికి కృషిచేసిన సావిత్రిబాయి పూలేను ఉపాధ్యాయినులు స్ఫూర్తిగా తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కార్యదర్శి మురళి కోరారు. బుధవారం యర్రగుంట్ల ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయి పోలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదట ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్‌చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి దేశంలోనే ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆదినారాయణ, ఉపసర్పంచ్ గోపాల్, రవిచంద్రారెడ్డి, రాజేంద్ర, చరణ్ పాల్గొన్నారు.



యల్లనూరు మండలం శింగవరంలో అధికారులను నిలదీస్తున్న ప్రజలు



కొర్రపాడులో పింఛన్లు పంపిణీ చేస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు



గార్లదిన్నెలో రైతు రథం కింద ట్రాక్టర్‌ను పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు



శింగనమలలో వైద్య శిబిరంలో వివరాలు సేకరిస్తున్న వైద్యాధికారి

చిత్రావతికి నీటి విడుదలకు సీఎం సుముఖత : విప్

యల్లనూరు, జనవరి 3 : అనంతపురం, కడప జిల్లాల్లోని యల్లనూరు, ఆర్ఎస్ కొండాపురం మండలాల రైతులను దృష్టిలో ఉంచుకుని చిత్రావతి నదికి గొడ్డుమర్రి నుంచి నీటి విడుదలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సుముఖత వ్యక్తం చేశారని ఎమ్మెల్యే యామినీబాల పేర్కొన్నారు. బుధవారం దంతలపల్లి, గొడ్డుమర్రి గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాలకు ఆమె హాజరయ్యారు. పార్నపల్లిలో జరిగిన ముఖ్యమంత్రి పర్యటనలో పాల్గొని ఆమె నేరుగా దంతలపల్లి గ్రామసభకు హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ కడప జిల్లా ఎమ్మెల్సీలు రామసుబ్బారెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డిలతో కలిసి ముఖ్యమంత్రికి పార్నపల్లి రిజర్వాయర్ వద్ద నది దిగువ ప్రాంతంలో ఉండే వందలాది ఎకరాల చీనీ, అరటి, దానిమ్మ రైతులు ఎదుర్కొంటున్న నీటి కష్టాలపై వివరించామన్నారు. గొడ్డుమర్రి నుంచి ఆర్ఎస్ కొండాపురం వరకు నీటిని విడుదల చేస్తే చాలామంది రైతులకు నీటి సమస్య తప్పుతుందని తెలపడంతో వెంటనే అక్కడి అధికారులతో నీటి విషయంపై మాట్లాడాలని ఆదేశించారన్నారు. త్వరలోనే నీటిని విడుదల చేస్తామని హామీఇచ్చినట్లు తాడిపత్రి మార్కెట్ యార్డు మాజీచైర్మన్ భోగాతి నారాయణరెడ్డి తెలిపారు. దంతలపల్లి, శింగవరం గ్రామాల్లో రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. అంతకుముందు పార్టీ జెండాను ఎగురవేశారు. శింగవరంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీచేసి బాలింతలకు, పిల్లలకు అందిస్తున్న పౌష్ఠికాహారాన్ని పరిశీలించారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలను లబ్ధిదారులకు అందించారు.

స్వల్ప ఘర్షణ : శింగవరం గ్రామంలో జరిగిన జన్మభూమి గ్రామసభలో స్వల్ప ఘర్షణ చోటుచేసుకుంది. ఎస్సీ కాలనీకి చెందిన నరసింహులు రిజర్వేషన్ ప్రకారం తమకు కేటాయించిన చౌకధాన్యపు డీలర్‌షిప్‌ను అగ్రవర్ణాలవారికి ఇచ్చారని, తమ వర్గానికే ఇవ్వాలని ఎమ్మెల్యేను అడిగారు. అక్కడే వాసాపురానికి చెందిన నరేంద్రనాయుడు ఇంతకు ముందు ఎక్కడికి వెళ్లావు, ఇప్పుడు అడుగుతున్నావు అని అడ్డు తగలడంతో స్వల్ప ఘర్షణ చోటు చేసుకుంది. అక్కడే ఉన్న ఎస్ఐ గంగాధర్, ఏఎస్ఐ క్రిష్ణమూర్తి ఇద్దరినీ వారించడంతో సమస్య సద్దుమణిగింది.

బుక్కరాయసముద్రం (కొర్రపాడు)లో : పేదలు ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను వినియోగించుకుని అభ్యున్నతి సాధించాలని మండల తహసీల్దార్ రామక్రిష్ణయ్య , జిల్లా టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి పర్వతినేని శ్రీధర్‌బాబులు కోరారు. బుధవారం మండల పరిధిలోని కొర్రపాడు , చెదల్ల గ్రామాలలో ఐదోవిడత జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొర్రపాడు గ్రామ పంచాయతీలో గర్భిణిలకు సీమాంతాలు చేసి స్థానిక సర్పంచ్ షీలావతి చీరలను పంపిణీ చేశారు. చిన్నారులకు అన్న ప్రాసనలు చేశారు. తక్కువ ఖర్చుతో పోషకహార పదార్థలను తయారు చేసి చూపారు. అనంతరం గ్రామ పంచాయతీకి మంజూరైన చెత్తసేకరణ రిక్షాలను సర్పంచ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రదీప్, ఉద్యానఅధికారి శైలాజ, ఏఓ చిన్నమ్మ, ఎంఈఓ గురుప్రసాద్, మండల టీడీపీ కన్వీనర్ అశోక్‌కుమార్, ఎంపీటీసీ ఆర్ నారాయణస్వామి, సర్పంచ్‌లు రామానాయుడు, గుర్రప్ప, జిల్లా టీడీపీ నేతలు మల్లేష్, లక్ష్మీనారాయణ. సోమశేఖర్, లక్ష్మినారాయణయాదవ్, నరేంద్రయాదవ్, తలారీ ఆదీ, సురేష్ పాల్గొన్నారు.

గార్లదిన్నెలో : బడుగు, బలహీన వర్గాల ప్రజలను అభివృద్ధి చేయడమే టీడీపీ లక్ష్యమని జడ్పీటీసీ సభ్యురాలు విశాలాక్షి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని ముంటిమడుగు, కొప్పలగొండ గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి టీడీపీ జిల్లా నాయకుడు ముంటిమడుగు శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ నాగరాజు, జడ్పీటీసీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ పేద ప్రజలను ఆదుకునేందుకు నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. ఇప్పటి వరకు పేదల సంక్షేమంకోసం పార్టీ అహర్నిశలు కృషిచేస్తోందన్నారు. అనంతరం చంద్రన్నబీమా బాండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ హీరానాయక్, తహసీల్దార్ గోపాల్‌రెడ్డి ఎంపీడీఓ భాస్కర్‌రెడ్డి, ఎంఈఓ చంద్రానాయక్, టీడీపీ మండల కన్వీనర్ జయరాం, సర్పంచులు సువర్ణమ్మ, సుంకమ్మ, నల్లప్ప, ఎంపీటీసీలు శ్రీనివాసులు, నిర్మలమ్మ, టీడీపీ నాయకులు గంగాధర, పుల్లన్న, యంగ్రామిరెడ్డి, సుంకన్న పాల్గొన్నారు.

నేడు విప్ రాక : శాసన సభ్యురాలు, ప్రభుత్వ విప్ యామినీబాల గురువారం గార్లదిన్నె మండలానికి వస్తున్నట్లు టీడీపీ మండల కన్వీనర్ జయరాం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన్మభూమి-మాఊరు కార్యక్రవనిఇ్న పెనకచెర్ల, డ్యాం గ్రామాల్లో నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ పాల్గొంటారని తెలిపారు.

నార్పలలో : నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించడమే టీడీపీ ధ్యేయమని జడ్పీటీసీ ఆలం శిరీషా పేర్కొన్నారు. బుధవారం మండలంలోని నడిమిదొడ్డి, చామలూరు గ్రామాల్లో ఎంపీడీఓ సాల్మన్ రాజ్ అధ్యక్షతన జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆకుల అరుణ, ఎంపీటీసీ ఆకుల ఆంజనేయులు, తిప్పన్న, వెంకట్ ఫౌండేషన్ చైర్మన్ ఆలం వెంకట నరసానాయుడు, ఆర్అండ్‌బీ చీఫ్ ఇంజనీర్ సోముశేఖర్, తహసీల్దార్ శ్రీధర్‌బాబు, హౌసింగ్ ఏఈ జయచంద్ర, ఏపీఎం శ్రీనివాసులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మనోనాయక్, ట్రాన్స్‌కో ఏఈ ఖాన్ పాల్గొన్నారు.

పుట్లూరులో : అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వ పథకాలను వర్తింపచేస్తామని తహసీల్దార్ పుల్లన్న పేర్కొన్నారు. మండలంలోని శనిగలగూడూరు గ్రామంలో బుధవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ అర్హులైన వృద్ధులకు పింఛన్లు అందచేస్తామన్నారు. కార్యక్రమంలో పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

శింగనమలలో : మండలంలోని ఉల్లికల్లు, పెరవలి గ్రామాల్లో అధికారులు జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. అధికారులు రెండు బృందాలుగా విడిపోయి ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామసభ కొనసాగించారు. పింఛన్లు, రేషన్‌కార్డులు, బిల్లుల సమస్యలపై ప్రజలు అధికారుల దృష్టికి తీసుకుని వచ్చారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సూర్యనారాయణ, తహసీల్దార్ జీ నాగేంద్ర, ఎంపీడీఓ జయరాములు, ఏఓ సత్యనారాయణ, ఏపీఓ ఓబన్న, జేఈలు లత, ప్రసాద్, శ్రీనివాసులు, గంగాధర్, నీలామణి, హేమావతి, లక్ష్మీదేవి, అనిల్, డాక్టర్లు కృష్ణవేణి, రమణానాయక్, వినోద్‌నాయక్, సర్పంచులు సుబ్బమ్మ, శ్రీనివాసులరెడ్డి, మారుతినాయుడు, రంగారెడ్డి, కొట్టాల సురేష్, సాధిక్‌వలి, వెంకటరాముడు, కొట్టాల కొండయ్య పాల్గొన్నారు.

రాచేపల్లిలో సామూహిక సీమంతాలు

శింగనమల, జనవరి 3: మండలంలోని రాచేపల్లి అంగన్‌వాడీ సెంటర్లలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. సీడీపీఓ వనజ అక్కమ్మ, సూపర్‌వైజర్ లక్ష్మీదేవి సమక్షంలో 20 మంది గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త సుధారణి, లలిత, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

నార్పలలో : మండలంలోని నార్పల కేశేపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో బుధవారం సూపర్‌వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. ఏసీడీపీఓ ఉమా శంకరమ్మ మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకవిలువలున్న ఆహారాన్ని గర్భవతులు, బాలింతలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచులు ఆకుల నాగలలిత, నాగవేణి, అంగన్‌వాడీ టీచర్లు, రామాంజినమ్మ, రాధమ్మ, నాగేశ్వరమ్మ, నాగలక్ష్మి, శ్రీదేవి, రేణుక, స్వప్న పాల్గొన్నారు.

పుట్లూరులో : మండలంలోని శనిగలగూడూరు గ్రామంలో బుధవారం గర్భిణులకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. సూపర్‌వైజర్ రామలక్ష్మి, మండల విద్యాధికారిణి శ్రీదేవి మాట్లాడుతూ గర్భిణులు పౌష్ఠికాహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.





శింగనమల, నార్పలలో గర్భిణులకు సీమంతాలు చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

అంగన్‌వాడీ సెంటర్లకు దుస్తుల పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న మారుతినాయుడు

శింగనమల, జనవరి 3: పెరవలి గ్రామంలో అంగన్‌వాడీ సెంటర్లు గ్రామ సర్పంచ్, సుబ్బమ్మ, గోరంట్ల, మారుతి నాయుడు ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ సెంటర్లలో ఉన్న 47 మంది విద్యార్థులు జన్మభూమి-మాఊరు సంక్రాంతి పండుగ సందర్భంగా ఎంపీడీఓ ఆర్ జయరాములు, మండల అధికారులు దస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మీనారాయణమ్మ, కొట్టాల కొండయ్య, సాధిక్‌వలి, వెంకట రాముడు, అధికారులు సూపర్‌వైజర్ లక్ష్మీదేవి, హేమావతి, శ్రీలత, ప్రసాద్, వినోద్, శ్వేత, వెంకటరమణమ్మ, రమణ పాల్గొన్నారు.

తాడిపత్రి

తాడిపత్రి - యాడికి - పెద్దపప్పూరు - పెద్దవడుగూరు



ఘనంగా అయ్యప్పస్వామి గ్రామోత్సవం

పెద్దవడుగూరు, జనవరి 3 : మండలకేంద్రంలో బుధవారం అయ్యప్ప స్వామి మాలధారులు స్వామివారి గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. స్థానిక పేట ఉమామహేశ్వరస్వామి దేవాలయంలో స్వామివారికి అభిషేకాలు, పూజలు చేశారు. వచ్చిన భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



తాడిపత్రిలో విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు



కాశేపల్లిలో ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజా ప్రతినిధులు



యాడికిలో మాట్లాడుతున్న ఎంపీపీ

ప్రజా సంక్షేమమే టీడీపీ ధ్యేయం : ఎమ్మెల్యే జేసీ

తాడిపతిటౌన్, జనవరి 3 : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా టీడీపీ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక 2, 4, 6, 8వ వార్డుల్లో ఉన్న ఏటిగడ్డపాలెం ఆంజనేయస్వామి గుడి, మున్సిపల్ బాలికోన్నత పాఠశాల, పాతమార్కెట్, ఓంశాంతినగర్‌లలో బుధవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు నిర్వహించారు. మున్సిపల్ బాలికోన్నత పాఠశాల వద్ద నిర్వహించిన సభకు ఎమ్మెల్యే హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం టీడీపీ ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. బడుగు, బలహీన, మైనార్టీల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషిచేస్తున్నారన్నారు. ప్రజల సమస్యలను వారి వద్దకే వెళ్లి పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమాలను ఏర్పాటుచేసిందన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందన్నారు. అనంతరం పలు సమస్యలపై ప్రజలు ఇచ్చిన అర్జీలను అధికారులు స్వీకరించారు. కొన్ని సమస్యలను ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి అప్పటికప్పుడే పరిష్కరించారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు అందచేశారు. అనంతరం విద్యార్థులకు ముగ్గుల పోటీలు, ఆటల పోటీలు, డ్యాన్సు పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ వెంకటలక్ష్మి, వైస్‌ఛైర్మన్ జిలాన్‌బాషా, కమిషనర్ శివరామక్రిష్ణ, ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పెద్దవడుగూరులో : మండలంలోని కాశేపల్లి, చింతలచెరువు, బుర్నాకుంట గ్రామాల్లో బుధవారం అధికారులు జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకే గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాలను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని డిప్యూటీ తహసీల్దార్ సౌజన్యలక్ష్మి తెలిపారు. సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తామన్నారు. అనంతరం విద్యార్థులకు సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందినవారికి టీడీపీ మండల కన్వీనర్ కొండూరు కేశవరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కేశవరెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. పింఛను, గృహాలు తదితర సమస్యలపై 87 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. అనంతరం జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటాచలపతి, ఏఓ రూఫస్‌రొనాల్డ్, సీఎస్‌డీటీ రజాక్‌వలి, ఏఎస్‌ఓ రాజ్యలక్ష్మి, ఈఓఆర్‌డీ అలివేలమ్మ, సర్పంచ్‌లు మహేశ్వరరెడ్డి, పెద్దక్క, ప్రజలు పాల్గొన్నారు.

యాడికిలో : ప్రజాసమస్యల పరిష్కారానికే జన్మభూమి-మాఊరు గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ వేలూరు రంగయ్య తెలిపారు. బుధవారం మండలంలోని తూట్రాళ్లపల్లి, నగరూరు గ్రామ పంచాయతీల్లో గ్రామసభలను నిర్వహించారు. ఆయా సభల్లో పాల్గొన్న ఎంపీపీ రంగయ్య మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను దరఖాస్తుల రూపంలో అధికారులకు అందచేయాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి పవన్‌కుమార్, ఎంపీడీఓ యోగానందరెడ్డి, తహసీల్దార్ బ్రహ్మయ్య, ఏపీఓ మద్దిలేటి, హౌసింగ్ ఏఈ రంగనాయకులు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ ప్రవీణ్‌కుమార్, మండల ఇంజనీర్ యల్లమనాయుడు, ఏఓ లీనావసుంధర, వెలుగు ఏపీఎం హేమలత, డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ నాగేంద్ర, ఈఓపీఆర్‌డీ నాగమ్మ, తూట్రాళ్లపల్లి సర్పంచ్ రమేష్‌బాబు, టీడీపీ మండల కన్వీనర్ మాదాల అనిల్, నగరూరు నరసింహులు, వేణు, నాగమునిరెడ్డి, రామక్రిష్ణ పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన : మండలకేంద్రంలో గురువారం ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి పర్యటించనున్నట్లు ఎంపీపీ తెలిపారు. తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్వహించే జన్మభూమి-మాఊరు సభలో పాల్గొనడంతో పాటు స్థానిక నారాయణస్వామికాలనీలో కొత్తగా నిర్మించిన వాటర్ ట్యాంకును ఆయన ప్రారంభిస్తారన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

తాడిపత్రిరూరల్, జనవరి 3 : రూరల్ పరిధిలోని కేజీబీవీ పాఠశాలలో బుధవారం ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవాసంస్థ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సేవాసంస్థ సభ్యుడు గుర్రప్ప మాట్లాడుతూ సావిత్రిబాయి మహిళల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిందన్నారు. మహిళల్ని అక్షరాస్యులను చేయడానికి ఆమె ఎనలేని కృషిచేసిందని, ఎన్నో అవమానాలు ఎదుర్కొందని తెలిపారు. సేవాసంస్థ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే బాలికల విద్య కోసం ఎంతో కృషిచేసిందని, ఆమె కృషి నేడు బాలికల విద్యకు పూలబాట పరిచినట్లయిందని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు శంకర్, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అప్పేచర్లలో నాకాబందీ

పెద్దవడుగూరు, జనవరి 3 : మండలంలోని సమస్యాత్మక గ్రామమైన అప్పేచర్లలో బుధవారం సీఐ నరేంద్రరెడ్డి, ఎస్ఐ రమణారెడ్డి, సిబ్బంది నాకాబందీ నిర్వహించారు. రౌడీషీటర్లు, అనుమానితుల ఇళ్లలో సోదాలు చేశారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తుగా నాకాబందీ చేసినట్లు సీఐ తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ సాధనకు ఎమ్మార్పీఎస్ దీక్షలు

తాడిపత్రిటౌన్, జనవరి 3 : ఎస్సీ వర్గీకరణ సాధన కోసం హైదరాబాద్‌లో మందక్రిష్ణ మాదిగ చేస్తున్న ఉపవాసదీక్షకు మద్దతుగా బుధవారం స్థానిక నాయకులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉపవాసదీక్ష చేపట్టారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ పెద్దిరాజు మాదిగ మాట్లాడుతూ వర్గీకరణ చేస్తానని చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీని తుంగలో తొక్కాడన్నారు. ఇప్పటికైనా ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకపోతే వచ్చే ఎన్నికల్లో టీడీపీని ఓడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆదినారాయణ, సూరి, అంకాలప్ప, శివుడు, శ్రీనాథ్, మద్దిలేటి, మహిళా అధ్యక్షురాలు లక్ష్మీదేవి పాల్గొన్నారు.

నేటి నుంచి 30 పోలీస్ యాక్టు

తాడిపత్రిటౌన్, జనవరి 3 : తాడిపత్రి సబ్ డివిజన్ పరిధిలో గురువారం నుంచి నెలాఖరు వరకు 30 పోలీసు యాక్టు అమలులో ఉంటుందని డీఎస్పీ మహబూబ్‌బాషా తెలిపారు. పోలీసుల అనుమతి లేనిదే సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు, ఆందోళనలు చేయరాదన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

కిశోర వికాసంపై బాలికలకు అవగాహన

తాడిపత్రిటౌన్, జనవరి 3 : పట్టణంలోని శ్రీనివాసపురంలో ఉన్న కేజీబీవీ పాఠశాలలో బుధవారం ఎస్ఓ పద్మావతి అధ్యక్షతన కౌమార దశలో ఉన్న బాలికలకు కిశోర వికాసంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు, లైజన్ ఆఫీసర్ బృంద ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంఈఓ నాగరాజు, ఐసీడీఎస్ సీడీపీఓ శశికళ హాజరయ్యారు. ముందుగా సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ బాలికలు కౌమారదశలో క్రమశిక్షణ, ఏకాగ్రత, ఆలోచనతో చదువుపై శ్రద్ధ పెంచుకొని అందరితో కలుపుగోలుతనంగా ఉండాలన్నారు. సీడీపీఓ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, మంచీ చెడుల పట్ల అవగాహన కలిగిఉండాలని, తల్లిదండ్రులను ప్రేమించాలన్నారు. లైజన్ ఆఫీసర్ మాట్లాడుతూ సమాజంలో స్త్రీ పురుషులందరూ సమానమన్నారు. ప్రస్తుతం విదేశీ పోకడలు యువతలో ఎక్కువగా నాటుకున్నాయని, వాటిని విడనాడి స్వదేశీ ఆచారాలను అవలంబించాలన్నారు. వారికి బాల్యవివాహాలు, ఆహారపు అలవాట్లు, పిల్లల హక్కులు, ఐసీడీఎస్ సేవల గురించి అవగాహన కల్పించారు. సావిత్రిబాయి పూలే జీవిత విశేషాలను వివరించారు. కార్యక్రమంలో సీఆర్పీలు రామాంజినేయులు, రాజు, టీచర్లు చంద్రిక, వేణి, అమృత, పీజీటీలు రాజేశ్వరి, కళ్యాణి, పుష్పలత, దీప్తి, హజరున్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న లైజన్ ఆఫీసర్ బృంద

ఎమ్మెల్యే సమాచారం

తాడిపత్రి : ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి గురువారం ప్రజలకు అందుబాటులో ఉంటారు.

సినిమా గైడ్

తాడిపత్రి

బీహెచ్ మహల్ : ప్రోజెక్ట్ జడ్
(సెల్ ఫోన్ :08558 222772)
లక్ష్మీనారాయణ : ఎంసీఏ
(సెల్‌ఫోన్: 984895 7005)
విజయలక్ష్మి: సప్తగిరి ఒక్క క్షణం
(సెల్‌ఫోన్: 08558- 223078)
వరలక్షి: రాజా ది గ్రేట్
(సెల్‌ఫోన్:08558- 223078),
జయలక్ష్మి: టూ కంట్రీస్
(సెల్‌ఫోన్: 08558- 223078)
సాయి తేజ: హలో
(సెల్‌ఫోన్: 08558 -221100),
దాదా: ఆక్సిజన్


యాడికి

లక్ష్మీప్రియ: జై లవ కుశ
(సెల్‌ఫోన్: 90592 90284)

మార్కెట్‌లో కూరగాయల ధరలు

ధరలు	(కిలో/ రూ.ల్లో)		
టమోట	10	బీరకాయలు	30
పచ్చిమిర్చి	15	బీన్స్	30
వంకాయలు	15	కాకర	34
లావుమిర్చి	30	మొట్టికాయలు	36
ఎర్రగడ్డలు	40	క్యాబేజీ	40
ఆలుగడ్డలు	15	బీట్‌రూట్	30
బెండ	30	క్యారెట్	50

చికెన్ ధరలు



మటన్	440
చికెన్	170
నాటుకోడి	300
చేపలు	120
కోడిగుడ్లు (100)	445

గ్యాస్ సమాచారం

ఇండెన్	360
హెచ్‌పీ గ్యాస్	340

తాడిపత్రిలో పోలీసులంటే నమ్మకం పోతోంది - పెద్దారెడ్డి



యల్లనూరు, జనవరి 3 : తాడిపత్రిలో పోలీసులంటే ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతోందని నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త పెద్దారెడ్డి తెలిపారు. బుధవారం తిమ్మంపల్లిలోని ఆయన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెలరోజుల నుంచి పోలీసుల తీరునుబట్టి చూస్తే ప్రజలకు రక్షణ కల్పించలేని స్థితిలో ఉన్నారన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో పోలీసు ఉన్నతాధికారులే ఒక కౌన్సిలర్‌కు కేక్‌ను తినిపించిన తీరును ఆయన తప్పుబట్టారు. పోలీసులు తమ స్థాయిని మరిచి ప్రవర్తిస్తున్నారన్నారు. మంగళవారం టీడీపీ కౌన్సిలర్‌పై దాడి చేస్తే కూడా పోలీసులు సకాలంలో ఎందుకు స్పందించలేదన్నారు.

జిల్లా క్రికెట్ జట్టుకు ఎంపిక

తాడిపత్రిటౌన్, జనవరి 3 : న్యూజిలాండ్, అనంతపురం జట్ల మధ్య జరగనున్న క్రికెట్ టోర్నమెంట్‌కు తాడిపత్రి ఆర్టీసీ క్యాంపునకు చెందిన తన్వీర్ జమాల్, దీక్షిత్‌రెడ్డి ఎంపికైనట్లు కోచ్ సాదిక్‌వలి తెలిపారు. గతనెలలో జరిగిన అండర్-14 రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించినందున వీరు ఎంపికయ్యారని తెలిపారు.



సంక్షిప్తం

బీసీ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

తాడిపత్రిటౌన్, జనవరి 3 : స్థానిక కార్యాలయంలో బుధవారం బీసీ సంక్షేమ సంఘం నాయకులు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మహాత్మా జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా క్యాలెండర్‌ను ఆవిష్కరించామని సంఘం పట్టణాధ్యక్షుడు వెంకటేశ్వర్లు తెలిపారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మహిళా సాధికారత, రాజ్యాధికారం హక్కులు, బాధ్యతలపై ప్రసంగించారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు బ్రహ్మయ్య, సెక్రెటరీ మస్తాన్, యువజన అధ్యక్షుడు రమేష్, ఉపాధ్యక్షుడు సుబ్బరాయుడు, లక్ష్మీనారాయణ, రామ్మోహన్, ఫక్రుద్దీన్, లక్ష్మినారాయణ, గోవిందు, నారాయణస్వామి పాల్గొన్నారు.

పత్తి పంట అపహరణ

పెద్దవడుగూరు, జనవరి 3 : మండల కేంద్రంలోని ఉమామహేశ్వర్ అనే రైతు తన అర ఎకరం పొలంలో పండించిన పత్తి పంటను మంగళవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు కోసుకెళ్లారు. రైతు తెలిపిన వివరాలమేరకు పొలంలో పత్తి పంటను వేరు చేసేందుకు ఉదయం కూలీలను చేను వద్దకు తీసుకొనివెళ్లగా పత్తిని గుర్తుతెలియని వ్యక్తులు కోసుకొని వెళ్లారన్నారు. రూ.3వేలు నష్టపోయినట్లు రైతు వాపోయాడు.

షార్ట్‌సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం

కాలిపోయిన నగదు, బంగారు, వెండినగలు



అగ్ని ప్రమాదంలో కాలిపోయిన నగదు, నగలు

తాడిపత్రిటౌన్, జనవరి 3 : పట్టణంలోని నందలపాడులో ఉన్న మసీదు సమీపంలో బుధవారం సయ్యద్‌వలి అనే వ్యక్తి ఇంట్లో విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్ జరిగి అగ్ని ప్రమాదం చెలరేగింది. ఫైర్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రమాద విషయం తెలిసిన వెంటనే ఫైరింజన్‌తో అక్కడికి వెళ్లామన్నారు. నీళ్ల కొట్టి మంటలను ఆర్పామన్నారు. ఈ ప్రమాదంలో ఇంట్లో ఉన్న 5 తులాలు బంగారు, 25 తులాల వెండినగలు మంటల్లో కాలిపోయాయి. దాచుకున్న రూ.50వేల కరెన్సీ నోట్లు పూర్తిగా కాలిపోగా, రూ.24వేల కరెన్సీ నోట్లు పాక్షికంగా కాలాయి. వీటితో పాటు 70 చీరలు, దుస్తులు, ఇతర వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. దాదాపు రూ.3లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా తేలిందని ఫైర్ అధికారులు తెలిపారు.

లారీ బాడుగల్లో తలెత్తిన వివాదం

ట్రాన్స్‌పోర్టు కార్యాలయం, లారీలు, ఇన్నోవా వాహనం ధ్వంసం

తాడిపత్రి/తాడిపత్రిటౌన్, జనవరి 3: పట్టణంలోని శ్రీనివాసపురంలోని శ్రీకృష్ణదేవరాయల కమ్యూనిటీ హాలు వద్ద గల అన్న ట్రాన్స్‌పోర్టు వద్ద మంగళవారం అర్ధరాత్రి లారీ బాడుగల విషయంలో చెలరేగిన వివాదం తారాస్థాయికి చేరుకొని అన్న ట్రాన్స్‌పోర్టు కార్యాలయం, లారీలు, ఇన్నోవా వాహన ధ్వంసానికి కారణమైంది. పట్టణ సీఐ భాస్కర్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. అన్న ట్రాన్స్‌పోర్టు నిర్వహిస్తున్న కాకర్ల చంద్రశేఖర్ నాయుడు, యాడికి మండలం రాయలచెరువుకు చెందిన చిలమకూరు ప్రసాద్‌నాయుడు మధ్య వ్యక్తిగత కక్షలున్నాయి. ట్రాన్స్‌పోర్టు వద్ద మంగళవారం అర్ధరాత్రి లారీ బాడుగ విషయంలో చాణక్యరెడ్డి అనే డ్రైవర్, ట్రాన్స్‌పోర్టు యజమాని చంద్రశేఖర్ నాయుడు మధ్య ఘర్షణ తలెత్తింది. అక్కడున్నవారు సర్దిచెప్పడంతో ఇద్దరూ వెళ్లిపోయారు. అనంతరం విషయాన్ని చిలమకూరు ప్రసాద్, విజయభాస్కర్ నాయుడు, నాగేశ్వరరెడ్డి అలియాస్ తిక్కరెడ్డికి చాణక్యరెడ్డి ఫోన్ ద్వారా తెలిపాడు. చంద్రశేఖర్‌నాయుడుపై ఉన్న మనస్పర్థల కారణంగా వీరందరూ ఆగ్రహంతో కర్రలు ఇతర ఆయుధాలతో బయల్దేరారు. మొదట చంద్రశేఖర్‌నాయుడు ఇంటికెళ్లారు. విషయాన్ని ముందుగా పసిగట్టిన కుటుంబ సభ్యులు తలుపులు తీయకుండా జాగ్రత్త పడ్డారు. అక్కడి నుంచి వీరు అన్న ట్రాన్స్‌పోర్టు కార్యాలయం వద్దకెళ్లారు. అందులోని ఫర్నీచర్‌ను పూర్తిగా ధ్వంసం చేశారు. ట్రాన్స్‌పోర్టు బయట ఉన్న నాలుగు లారీలు, ఇన్నోవా వాహనం, మోటార్‌సైకిల్‌ను పగులకొట్టారు. దీనిపై బాధితుడు చంద్రశేఖర్ నాయుడు పోలీసులకు సమాచారమందించాడు. విషయం తెలుసుకున్న పట్టణ సీఐ భాస్కర్‌రెడ్డి, ఎస్ఐలు రాఘవరెడ్డి, శ్రీధర్, శివప్ప ఘటనాస్థలానికి చేరుకుని, బాధ్యులను అదుపులోకి తీసుకున్నారు. చంద్రశేఖర్‌నాయుడును కూడా స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఇరువర్గాలపై కేసులు నమోదు చేశారు.

రోడ్డుపై బైఠాయింపు..

ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి మద్దతుదారులు అరాచకాలకు పాల్పడుతూ టీడీపీ సీనియర్ కార్యకర్తలకు రక్షణ లేకుండా చేస్తున్నారంటూ ఆ పార్టీ నాయకులు జగదీశ్వర్‌రెడ్డి ఆరోపించారు. తమ మద్దతుదారుడైన శేఖర్‌కు చెందిన ట్రాన్స్‌పోర్టు ఆఫీసు, లారీలు, ఇన్నోవా వాహనాన్ని ధ్వంసం చేశారన్నారు. దాడి చేసిన వారితోపాటు బాధితుడైన శేఖర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేయటం ఎంతవరకు సమంజసమంటూ ప్రశ్నించారు. పోలీసుల వైఖరిని నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే గుత్తా వెంకటనాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు వేలూరు శ్రీనివాసులునాయుడు, ఫయాజ్‌బాషా, కాకర్ల రంగనాథ్ పోలీసు స్టేషన్‌కు చేరుకున్నారు. పోలీసు అధికారులు సమాధానమివ్వకపోవటంతో పట్టణ పోలీస్ స్టేషన్ ఎదుటగల గాంధీ విగ్రహం వద్ద రోడ్డుపై బైఠాయించి, నిరసన తెలిపారు. వారిని పోలీసులు బలవంతంగా స్టేషన్‌కు తీసుకెళ్లారు. పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.



ట్రాన్స్‌పోర్టు కార్యాలయంలో ధ్వంసమైన టీవీ, ఫోన్ ఇతర వస్తువులు



పగులగొట్టిన లారీ అద్దాలు



రాస్తారోకో చేస్తున్న టీడీపీ నాయకులు


టీడీపీలో వారు కోవర్టులు : వైస్‌చైర్మన్

తాడిపత్రి, జనవరి 3 : ఇన్నాళ్లు అంతర్గతంగా టీడీపీలో కోవర్టులుగా ఉంటూ ప్రత్యర్థి పార్టీలకు మద్దతుగా కార్యనిర్వాహక మాజీ కార్యదర్శి ఫయాజ్‌బాషా, నాయకులు జగదీశ్వర్‌రెడ్డి, కాకర్ల రంగనాథ్ నిలుస్తున్నారని, వారి నిజ స్వరూపం బుధవారం నాటి ఆందోళనతో బయటపడిందని టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీ రామారావు కాంస్య విగ్రహాన్ని పాలతో కడిగి నివాళులర్పించామని మున్సిపల్ వైస్‌చైర్మన్ జిలాన్‌బాషా తెలిపారు. కొత్త కూరగాయల మార్కెట్ వద్దనున్న ఎన్టీఆర్ విగ్రహం వద్దకు టీడీపీ జిల్లా కార్యదర్శి, సర్పంచ్ చింబిలి వెంకటరమణ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండు సర్కిల్ నుంచి భారీఎత్తున కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాలాభిషేకంలో పాల్గొన్నారు. వైస్‌చైర్మన్ మాట్లాడుతూ టీడీపీలో పాత, కొత్తవి అనేవి లేవన్నారు. కేవలం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ఒకే పార్టీ నడుస్తోందన్నారు. కొందరు స్వార్థప్రయోజనాల కోసం పార్టీని అడ్డుపెట్టుకుని లబ్ధిపొందుతున్నారని ఆరోపించారు. వీరిలో ఒకరు పార్టీకి విధేయుడుగా చెప్పుకుంటూ అక్రమార్జనకు పాల్పడుతున్నాడని విమర్శించారు. ఎన్టీఆర్ కాంస్య విగ్రహం ఏర్పాటుకు అవసరమైన విరాళం ఇవ్వాలని కమిటీ సభ్యులు ఇంటికి వెళ్లి అడిగితే రిక్తహస్తాలతో వెనక్కు పంపిన ఆయన నేడు పార్టీ విధేయుడిగా చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. అధికారం లేని ఏరోజూ పార్టీ గురించి ఆలోచించని ఆ పెద్దమనిషి అధికారంలోకి వచ్చిన వెంటనే అంతా తానే అన్నట్లు మాట్లాడడం విడ్డూరమన్నారు. మరొకరు పార్టీలు మారి నేడు పాత టీడీపీకి చెందిన వ్యక్తిగా చెప్పుకోవడం దారుణమన్నారు. మరొక నాయకుడికి పార్టీ సభ్యత్వమే లేదన్నారు. అసలు మీరు ఎలాంటి పార్టీ కోసం పనిచేస్తున్నారో ఒకసారి సమీక్షించుకోవాలని సూచించారు. ఇలాంటివారు టీడీపీకి నాయకులుగా చెప్పుకోవడం హాస్యాస్పదమని విమర్శించారు. పాత తెలుగుదేశం వారిపై దాడులు జరుగుతున్నాయనడంలో ఎలాంటి నిజం లేదన్నారు. దాడి చేశారని చెబుతున్న అన్న ట్రాన్స్‌పోర్టు యజమానికి టీడీపీ సభ్యత్వం లేదన్నారు. మిమ్మల్ని పార్టీ గానీ, ప్రజలు గానీ నమ్మే స్థితిలో లేరన్నారు. కార్యక్రమంలో టీడీపీ ప్రధాన కార్యదర్శి రమేష్‌నాయుడు, రాష్ట్ర బీసీ కార్యవర్గసభ్యుడు డీవీ కుమార్, రాష్ట్ర కార్యదర్శి అయూబ్, కోఆప్షన్ మెంబర్ నియాజ్‌బాషా, మండల పార్టీ అధ్యక్షుడు చల్లా సూరి, పట్టణ తెలుగుయువత అధ్యక్షుడు ఖాదర్, అధికార ప్రతినిధి షెక్షావలి పాల్గొన్నారు.



ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న టీడీపీ నాయకులు

ఘనంగా రమణ మహర్షి జయంతి



తాడిపత్రిటౌన్, జనవరి 3 : స్థానిక శ్రీ రమణ మహర్షి ఆశ్రమంలో బుధవారం రమణ మహర్షి 138వ జయంతి వేడుకలు ఆశ్రమ నిర్వాహకుడు వీవీ బ్రహ్మం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేకపూజలు, ఆత్మ విచారణ కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం ఆధ్యాత్మిక ఉపన్యాసాలు జరిగాయి. రాత్రి అనంతపురం నృత్య కళానిలయం సంధ్యామూర్తిచే భరతనాట్య ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. భక్తాదులు పెద్దఎత్తున కార్యక్రమాలకు హాజరయ్యారు.

దేవరను ప్రశాంతంగా నిర్వహించుకోండి

యాడికి, జనవరి 3 : మండల కేంద్రంలో 9వ తేదీన నిర్వహించే పెద్దమ్మతల్లి దేవరను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సీఐ నరేంద్రరెడ్డి తెలిపారు. దేవర నిర్వహణపై బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గ్రామపెద్దలతో సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మద్యం మత్తులో గొడవలకు దిగితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. 8వ తేదీ నుంచే యాడికిలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు తెలిపారు. మహిళలు విలువైన ఆభరణాలతో తిరగడం మంచిది కాదని, గుర్తుతెలియని వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, యువకులు మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామంలో వీధివీధినా పోలీసు పికెట్ ఉంటుందని, మొబైల్ పోలీస్ టీం తిరుగుతుంటారన్నారు. ఎక్కడ ఇబ్బందికర పరిస్థితులు తలెత్తినా పోలీసులకు సమాచారం అందించేలా సీఐ, ఎస్ఐల ఫోన్‌నెంబర్లను ప్రధాన కూడళ్లలో ప్రదర్శించనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎస్ఐ కత్తిశ్రీనివాసులు, గ్రామపెద్దలు బాలారమేష్‌బాబు, బాలాజీ చంద్రశేఖర్‌చౌదరి, బొంబాయి రమేష్‌నాయుడు, జానపాటి రాజు, మద్దాల సుబ్రమణ్యం, కల్లమడి రామ్మూర్తి, మధుసూదన్‌రెడ్డి, సుబ్బారెడ్డి, వెంకటేష్, బండల కేశవ, క్రిష్టారెడ్డి, నారాయణస్వామి పాల్గొన్నారు.



గ్రామస్థులతో మాట్లాడుతున్న సీఐ నరేంద్రరెడ్డి

యూటీఎఫ్ శాఖ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

బెళుగుప్ప, జనవరి 3 : మండలంలోని యూటీఎఫ్ శాఖ ఉపాధ్యాయులు కొత్త సంవత్సరం, డైరీలను బుధవారం ఆవిష్కరించారు. బెళుగుప్ప ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని వీటిని ఆవిష్కరించారు. యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ యు. శ్రీనివాసులు, మండల అధ్యక్షులు వై. రాజు, ఎస్. మనోహర్, సభ్యులు నాగరాజు, అర్జున్, ప్రభావతి, మమత పాల్గొన్నారు.



క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ శాఖ సభ్యులు

అభివృద్ధే టీడీపీ లక్ష్యం

శాసనమండలి చీఫ్‌విప్ పయ్యావుల కేశవ్



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్సీ పయ్యావుల కేశవ్(విడపనకల్లు)

వజ్రకరూరు, జనవరి 3 : నియోజకవర్గ అభివృద్ధే టీడీపీ లక్ష్యమని శాసన మండలి చీఫ్‌విప్ పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. మండలంలోని చాబాల గ్రామంలో నిర్వహించిన జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం పేదల అభివృద్ధే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. హంద్రీనీవా కాలువ నుంచి చాబాల, ధర్మపురి గ్రామాలకు ఈ సీజన్‌లోనే పిల్ల కాలువనుంచి నీటినందించడానికి కృషి చేస్తున్నామన్నారు. నియోజవర్గాన్ని సస్యశ్యామలం చేయడానికి కృషి చేస్తున్నానన్నారు. ఉరవకొండ నుంచి చాబాల గ్రామానికి రోడ్డు నిర్మాణం కోసం రూ.15 కోట్లు కేటాయించి పనులు ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో సర్పంచు ఎర్రిస్వామి, తహసీల్దారు ఆదిలింగయ్య, ఎంఈఓ ఎర్రిస్వామి, ఎంపీడీఓ అజయ్ భాస్కర్, ఏఓ మధుకర్, ఏపీఓ ప్రసాద్, వైద్యుడు వివేకానంద, విద్యుత్ ఏఈ షఫీ, వైద్య సిబ్బంది, టీడీపీ మండల కన్వీనర్ వెంకటేశులు, వైద్య విభాగం అధ్యక్షుడు నాగభూషణం, టీడీపీ నాయకులు దస్తగిరి, వలి, రామాంజినేయులు, నాగేంద్ర, రాధాకృష్ణ, టీడీపీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

లక్ష ఎకరాలకు సాగునీరందిస్తాం

విడపనకల్లు: మండలంలోని జనార్దనపల్లి, కొట్టాలపల్లి గ్రామాల మధ్య రూ. 45 కోట్లతో ఎత్తిపోతల పథకానికి ప్రతిపాదనలు పంపామని శాసనమండలి చీఫ్‌విప్ పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. మండలంలోని జనార్దనపల్లి, వేల్పుమడుగు గ్రామాల్లో మంగళవారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పయ్యావుల కేశవ్‌కు వేల్పుమడుగు గ్రామస్థులు పూలమాలు వేసి బాణసంచా పేలుస్తూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విడపనకల్లు మండలంలో 50 వేల ఎకరాలు, నియోజకవర్గం మొత్తం లక్ష ఎకరాలకు సాగునీరందించి పంట పొలాలను సస్యశ్యామలం చేస్తామన్నారు. అనంతరం రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు.ఎంపీపీ ప్రతాప్‌నాయుడు, తహసీల్దారు శంకరయ్య, ఎంపీడీఓ షకిలాబేగం, మండల కన్వీనర్ బీడీ చిన్నమారయ్య, జనార్ధనపల్లి రామాంజినేయులు, వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఉరవకొండ: సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని చేపట్టిందని ఎంపీపీ సుంకురత్నమ్మ పేర్కొన్నారు. మండలంలోని రాయంపల్లి, నెరమెట్లగ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. నెరమెట్లలో సమస్యలపై అధికారులను ప్రజలు నిలదీశారు. రాయంపల్లిలో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా సామూహిక సీమంతాలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు నాగరాజు పాల్గొన్నారు.

మండలంలోని కౌకుంట్ల గ్రామంలో జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. చిన్నపిల్లలకు టీకాలను వేశారు. సర్పంచు పయ్యావుల వెంకటేశ్ ప్రభ చిన్నపిల్లలకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి హిమశైల, తహసీల్దారు అనిల్‌కుమార్, ఎంపీడీఓ శివకుమార్, టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్, నాయకులు రామకృష్ణ, చెన్నప్ప పాల్గొన్నారు.

బెళుగుప్ప : ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకున్నప్పుడే సత్ఫలితాలు వస్తాయని ఆర్డీఓ మలోల పేర్కొన్నారు. బుధవారం మండలంలోని దుద్దేకుంట, అంకంపల్లి గ్రామాల్లో సర్పంచ్‌లు ఎర్రిస్వామి, శోభారాణి ల అధ్యక్షతన జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆర్డీవో మలోల, జడ్పీ వైస్‌చైర్‌పర్సన్ సుభాషిణమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకుని అభివృద్ధి సాధించాలని సూచించారు. దుద్దేకుంట గ్రామస్థులు తాగు నీరు, కోనంపల్లి రోడ్డు, శ్మశానవాటిక, ఇళ్లపైనే విద్యుత్ తీగలు వేలాడటం వంటి సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు. కార్యక్ర మంలో ఎంపీపీ తిరుపతమ్మ, వైస్ ఎంపీపీ తిమ్మప్ప, ఎంపీటీసీ వాణి, టీడీపీ నాయకు లు ఉమామహేశ్వరనాయుడు, పెద్దతిప్పయ్య, కన్వీనర్ ప్రసాద్ పాల్గొన్నారు. అంకంపల్లిలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు వడ్డీలేని రుణాల ధ్రువీకరణ పత్రాలు, ఉపాధి కూలీలకు జాబ్‌కార్డులు, లబ్ధిదారులకు బియ్యం కార్డులు జడ్పీ వైస్ చైర్మన్, ఆర్డీవో పంపిణీ చేశారు.కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటాచలపతి, ఏపీఓ గోపాల్, ఏపీఎం నాగేంద్రప్ప, సీడీపీఓ గీతాంజలి, డీఎస్ఓ శివశంకర్‌రెడ్డి, ఆర్ఐలు జగన్నాథం, భాగ్యమ్మ, టీడీపీ నాయకులు రాధాకృష్ణ, పురుషోత్తం, నరసింహులు, శీన, తిమ్మప్ప, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

అలాగే మండలంలోని అంకంపల్లిలో బుధవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో జడ్పీ వైస్‌చైర్మన్ సుభాషిణమ్మ, సర్పంచ్ శోభారాణి, ఎంపీడీఓ సుధామణి, సీడీపీఓ గీతాంజలి, ఆర్ఐ భాగ్యమ్మలు గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు.

కూడేరు: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిం చుకోవడానికి జన్మభూమి ఓ చక్కటి వేదికని కూడేరు మండల స్పెషల్ ఆఫీసర్ కోదండరామ్ అన్నారు. బుధవారం కూడేరు మండలం ఇప్పేరు, కళగళ్ళ గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. గర్భవతులకు సీమంతాలు నిర్వహించే కార్యక్రమం కోలాహలంగా సాగింది. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలు, రేషన్‌కార్డులు, రుణమాఫీ పత్రాలు, లబ్ధిదారులకు అందజేశారు. ఈకార్యక్రమంలో ఇప్పేరు ఎంపీటీసీ ఆవుల సుజాత, సర్పంచు రాగే క్రిష్టప్ప, కళగళ్ళ ఎంపీటీసీ పోతురాయ లక్ష్మీదేవి, సర్పంచు అయ్యమ్మ, తహసీల్దార్ వసంతలత, ఎంపీడీఓ లక్ష్మినారాయణ, ఎంఈఓ చంద్రశేఖర్, ట్రాన్స్‌కో ఏఈ సుకుమార్, డాక్టర్లు తిప్పయ్య, దిలీప్ కుమార్, హౌసింగ్ ఏఈ రామమూర్తి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు అనురాధ, నిర్మల, ఏఓ నాగేంద్ర, అధికారులు జన్మభూమి కమిటీ మెంబర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇప్పేరు, కళగళ్ళ గ్రామాల్లో వైద్యబృందం వైద్య శిబిరాలు నిర్వహించారు. బాలింతలకు బేబికిట్లను అందజేశారు.



కౌకుంట్లలో చిన్నపిల్లలకు టీకాలు వేస్తున్న సర్పంచు(ఉరవకొండ)



చాబాల గ్రామంలో మాట్లాడుతున్న పయ్యావుల కేశవ్ (వజ్రకరూరు)



రుణాల మంజూరు పత్రాలను అందిస్తున్న ఆర్డీవో, జడ్పీవైస్ చైర్మన్ (బెళుగుప్ప)



ఇప్పేరు జన్మభూమిలో మాట్లాడుతున్న తహసీల్దార్ వసంతలత



సీమంతాలు చేస్తున్న దృశ్యం (కూడేరు)

సైన్స్ ఒలింపియాడ్‌లో

వివేకానంద విద్యార్థుల ప్రతిభ

ఉరవకొండ, జనవరి3: సైన్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ వారు నిర్వహించిన నేషనల్ సైన్స్ ఒలింపియాడ్ పరీక్షల్లో వివేకానంద విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. 58 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 9మందికి రూ. 1 వెయ్యి నగదుతో పాటు సర్టిఫికెట్లను, మెడల్ ఆఫ్ డిస్టింక్షన్‌ను అందజేసినట్లు పాఠశాల సలహాదారుడు పవన్ తెలిపారు. 15 మంది విద్యార్థులు బంగారు, 9 మంది వెండి, 12 మంది విద్యార్థులు కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారన్నారు.

20 మంది విద్యార్థులు సెకెండ్ లెవెల్ పరీక్షలకు అర్హత సాధించారన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను యాజమాన్యం అభినందించింది. కార్యక్రమంలో కరస్పాండెంట్ నాగరత్న, ప్రధానోపాధ్యాయుడు రవీంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా తక్షణ ఆర్థిక సాయం పంపిణీ

బెళుగుప్ప, జనవరి 3 : మండల కేంద్రానికి చెందిన కవిత (26) అనారోగ్యంతో బుధవారం మృతిచెందింది. చంద్రన్న భీమా పథకం కింద తక్షణసాయంగా రూ. 5వేల నగదును మృతురాలి తల్లి అక్కమ్మకు స్థానిక ఎంపీటీసీ కెంచిరాముడు, సర్పంచ్ రామేశ్వరరెడ్డి, భీమామిత్ర ఎర్రమ్మలు అందజేశారు. ఈ పథకం కింద రూ. 2లక్షలు మంజూరయ్యాయని, మిగిలిన రూ. లక్షా95 వేలు త్వరలోనే బ్యాంకు ఖాతాలోకి జమచేయడం జరుగుతుందని భీమామిత్ర తెలిపారు.

దళితులపై దాడులను నిరసిస్తూ రాస్తారోకో

కూడేరు, జనవరి 3: దళితులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ బుధవారం ఎమ్మార్పీఎస్, వీహెచ్‌పీఎస్, కాంగ్రెస్, ఏఐకేఎంఎస్ నాయకుల ఆధ్వర్యంలో కూడేరులోని జాతీయ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెద్దన్న మాట్లాడుతూ.... కర్నూలు జిల్లా రుద్రవరం మండలం నాగులదిన్నె గ్రామంలో అగ్రవర్ణాల వారు దౌర్జన్యంగా దళితులను గ్రామ బహిష్కరణ చేశారన్నారు. అగ్రవర్ణాలవారి శవాన్ని పూడ్చడానికి దళితులను ఆశ్రయించడంతో వారు అందుకు నిరాకరించారు. దీంతో విద్యుత్, తాగునీటి కనెక్షన్లు తొలగించారన్నారు. ఎన్నికల ముందు దళితులకు ఎన్నో సంక్షేమ పథకాలు తదితర వాటిని హామీలు ఇచ్చి ఎన్నికల అనంతర వారిపైనే దాడులకు ప్రోత్సహిస్తున్నారన్నారు. రాయుడు, సంజప్ప, హనుమప్ప, లక్ష్మన్న, శ్రీరాములు, పెన్నోబులు, కాంగ్రెస్ కన్వీనర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పీఏబీఆర్ డ్యాంను సందర్శించిన ఇరిగేషన్ ఓఎస్‌డీ

కూడేరు, జనవరి 3: పెన్నఅహోబిళం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్(పీఏబీఆర్)ను ఇరిగేషన్ ఓఎస్‌డీ రాజేంద్రప్రసాద్ సందర్శించారు. బుధవారం సాయంత్రం అమరావతి నుంచి అనంతపురం వచ్చిన ఆయన పీఏబీఆర్ డ్యాంను పరిశీలించి నీటి సామర్థ్యం, కుడికాలువ నీటి విడుదల, జీడిపల్లి రిజర్వాయర్ నుంచి వస్తున్న ఇన్‌ఫ్లో నీటిని, పీఏబీఆర్ ప్రాజెక్ట్ పనుల నివేదికలపై ఆయన ఇరిగేషన్ అధికారులతో చర్చించారు. డ్యాంలో చేయాల్సిన పనుల గురించి ఎస్ఈ సురేంద్రనాథ్‌రెడ్డి, ఈఈ మోహన్ మూర్తిలతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. డీఈ పక్కీరప్ప, ఏఈ రామక్రిష్ణ ఉన్నారు.

టీఎన్‌యూస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు

ఉరవకొండ, జనవరి 3: మండలంలోని నెరమెట్ల రాయంపల్లి, వ్యాసాపురం, నింబగల్లు గ్రామాల్లో టీఎన్‌యూస్ ఆధ్వర్యంలో బుధవారం సభ్యత్వ నమోదు నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు రామలింగప్ప ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో టీఎన్‌యూస్ జిల్లా నాయకుడు జయపాల్, మండల నాయకుడు దావూద్, నాయకులు రవీంద్ర, మృత్యుంజయ, గోపాల్, కృష్ణ, ప్రసాద్, రామ్మోహన్ పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

వజ్రకరూరు, జనవరి 3: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం బీజేపీ, ఎమ్మార్పీఎస్, టీడీపీ నాయకులు సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లను అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రఘురాములు , ఎమ్మార్పీఎస్ నాయకులు బెంజిమెన్, వరప్రసాద్‌బాబు, రామాంజినేయులు, టీడీపీ నాయకుడు జయన్న చౌదరి, విద్యార్థి సంఘం నాయకులు రమేశ్ నాయక్, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం

'సభ్యత్వ నమోదులో యువతే కీలకం'

అనంతపురం సెంట్రల్, జనవరి 3 : యువజన కాంగ్రెస్ ఎన్నికల అవగాహనలో భాగంగా బుధవారం స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సభ్యత్వ నమోదు పత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి సాకే శైలజానాథ్, రాష్ట్ర ఎన్నికల ఇన్‌చార్జ్ వీరప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో యువతకు పెద్ద పీట వేస్తున్నారన్నారు. యువత రాజకీయాల్లో చురుగ్గా పాల్గొని యువజన కాంగ్రెస్‌లో సభ్యత్వం నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నగరాధ్యక్షుడు దాదాగాంధీ, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనార్దన్‌రెడ్డి, నాయకులు ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్తం

టీడీపీతోనే మైనార్టీలకు భద్రత

అనంతపురం అర్బన్, జనవరి 3 : తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలోనే మైనార్టీలకు భద్రత ఉంటుందని టీడీపీ మైనార్టీసెల్ జిల్లా అధ్యక్షుడు సైఫుద్దీన్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.... రాజమండ్రిలో మసీదులో జరిగిన మౌజాన్ హత్య వ్యక్తిగత కారణాలతో జరిగిందన్నారు. అయితే ప్రతిపక్షాలు రాజకీయ హత్యగా అసత్య ఆరోపణలు చేసి టీడీపీపై బురదచల్లాలని చూడటం బాధాకరమన్నారు. టీడీపీ మత విధ్వంసాలను అరికట్టడంలో ముఖ్యభూమిక పోషించి శాంతి భద్రతలు కాపాడుతూ వస్తోందన్నారు. కార్యక్రమంలో నాయకులు రియాజుద్దీన్, బాషా, రమణ, నాగేంద్ర పాల్గొన్నారు.

దళిత సమస్యలు పరిష్కరించండి

ఎస్కేయూ, జనవరి3 : ఎస్కేయూలో తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మాదిగ విద్యార్థి సమాఖ్య(ఎంఎస్ఎఫ్)నాయకులు రిజిస్ట్రార్ సుధాకర్ బాబుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు తిరుపాలు, జగదీష్ మాట్లాడుతూ వర్సిటీకి అనుబంధంగా ఉన్న స్కియాడ్ కోచింగ్ సెంటర్‌లో, టెట్, డీఎస్సీ, గ్రూప్స్ పరీక్షలకు శిక్షణ ప్రారంభించి ఉచిత మెటీరియల్ అందజేయాలన్నారు. ఎస్సీఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్స్ కొనసాగించాలని, వర్సిటీ ఉద్యోగాలలో రిజర్వేషన్ పాటించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శంకర్, శివ, అశోక్, ప్రసాద్, రామాంజనేయులు, మధు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

10న ముగ్గుల పోటీలు

అనంతపురం టౌన్, జనవరి 3 : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈనెల 10న స్థానిక లలితకళాపరిషత్ నందు ముగ్గులపోటీ నిర్వహిస్తున్నట్లు పరిషత్ పాలకమండలి కార్యదర్శి నారాయణస్వామి బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పోటీల్లో గెలుపొందినవారికి ప్రథమ బహుమతి రూ.2 వేలు, ద్వితీయ బహుమతి రూ.2 వేలు, తృతీయ బహుమతి రూ.1000 అందజేస్తామన్నారు. పోటీల్లో పాల్గొన్నవారందరికీ కన్సోలేషన్ బహుమతులు ఇస్తామన్నారు తెలిపారు.

'ఎన్నికల హామీలపై నిలదీయండి'

అనంతపురం సప్తగిరిసర్కిల్, జనవరి 3 : ఎన్నికలకు ముందు టీడీపీ ఇచ్చిన హామీల అమలుపై జన్మభూమి-మాఊరులో నిలదీయాలని సీపీఐ నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక నీలం రాజశేఖర్‌రెడ్డిభవన్‌లోని సీపీఐ నగర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ నగర కార్యదర్శి శ్రీరాములు, సహాయ కార్యదర్శులు బీ రమణ, అల్లీపీరా మాట్లాడారు. 2014 ఎన్నికలకు ముందు టీడీపీ వచ్చే అమలుకు సాధ్యం కాని హామీలను గుప్పించిందన్నారు. ప్రతి పేదోడికి సొంతింటి కలను నిజం చేస్తామని చెప్పి నిబంధనల పేరుతో గృహాలు మంజూరు చేయడం లేదన్నారు. పింఛన్లు, డ్వాక్రా సంఘాల రుణాల మాఫీ, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగభృతి, అన్నా క్యాంటీన్లు, ఎన్టీఆర్ సుజలస్రవంతి ఒక్కటి కూడా అమలు చేయలేదని విమర్శించారు.

ఆరు మాసాల్లో చెరువుకట్ట అభివృద్ధి

- త్వరలో అందుబాటులోకి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి
- అర్బన్ హెల్త్ సెంటర్ ఏర్పాటు.. రెండు పూటలా నీళ్లు
- జన్మభూమిలో ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి





సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి, పౌష్టికాహారాన్ని రుచిచూస్తున్న ఎమ్మెల్యే

అనంతపురం కార్పొరేషన్, జనవరి 3 : అనంత నగర ప్రజల సౌకర్యార్థం మరో ఆరు మాసాల్లో చెరువుకట్టను అన్నివిధాలా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి పేర్కొన్నారు. ఇప్పటికే సుమారు రూ. 21 కోట్లతో ఐదున్నర కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం జరుగుతోందన్నారు. హైదరాబాద్ ట్యాంకుబండ్ తరహాలో చెరువుకట్టను అభివృద్ధి చేస్తామన్నారు. అదేవిధంగా నగరంలో ఉదయం, సాయంత్రం కూడా ప్రజలకు నీళ్లిచ్చేందుకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. జన్మభూమి మా ఊరు 5వ విడత కార్యక్రమంలో బుధవారం నగరంలోని 7, 15, 26, 37, 42 డివిజన్లలో నిర్వహించారు. 42వ డివిజన్‌లో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి, వడ్డెర ఫెడరేషన్ చైర్మన్ దేవుళ్ల మురళి, జడ్పీ మాజీ చైర్మన్ చమన్, కమిషనర్ మూర్తి, పీటీసీ ప్రిన్సిపాల్ వెంకటరామిరెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. స్థానిక కార్పొరేటర్లు విజయశ్రీ, సరళ నడిమివంకలో వంతెన సమస్యలు తన దృష్టికి తెస్తే...ప్రజల సౌకర్యార్థం వంతెనలు నిర్మిస్తున్నామన్నారు. అదేవిధంగా 42వ డివిజన్‌లో అర్బన్ హెల్త్‌సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఏపీఎండీపీ పనులు పూర్తయితేనే ఉదయం, సాయంత్రం నీళ్లు అందించవచ్చన్నారు. నగరంలో నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి త్వరలో ప్రజలకు అందుబాటులోకి వస్తుందన్నారు. సంచార వైద్యశాలలను ఏర్పాటు చేశామన్నారు. తర్వాత చంద్రన్న బీమా బాండ్స్, బాలామృతం, సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. మేయర్ స్వరూప నగరంలోని 7, 15, 26 డివిజన్లలో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొని గత మూడున్నరేళ్లలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. తర్వాత గర్భిణులకు సామూహిక సీమంతం చేశారు. కార్యక్రమంలో టౌన్ బ్యాంకు అధ్యక్షుడు జేఎల్ మురళి, అడిషనల్ కమిషనర్ కృష్ణమూర్తి, డిప్యూటీ కమిషనర్ సన్యాసిరావు, కార్యదర్శి జ్యోతిలక్ష్మి, మెప్మా పీడీ సావిత్రి, కార్పొరేటర్లు విజయశ్రీ, నటేష్‌చౌదరి, శ్రీనివాసులు, చంద్రకళ, హేమలత, సరళ, ఆదినారాయణ, సరిపూటి రమణ, లోక్‌నాథ్, కోఆప్షన్ సభ్యులు శివబాల, క్రిష్ణకుమార్, మున్వర్, చంద్రశేఖరయ్య, హౌసింగ్ డీఈ లక్ష్మీనారాయణమ్మ, టీడీపీ నాయకులు కొండయ్య, ఆదెన్న, ముదుసూదన్ గౌడ్, తాజుద్దీన్, ఖాజా, మారుతీ కుమార్ పాల్గొన్నారు.

అనంతపురం రూరల్‌లో: అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో తీసుకెళ్తూ గ్రామాలను అభివృద్ధి చేసినప్పుడే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం నారాయణపురం పంచాయతీలో సర్పంచ్ రామలక్ష్మి అధ్యక్షతన జరిగిన 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఎమ్మెల్యేతో పాటు మాజీ జెడ్పీ చైర్మన్ చమన్‌సాబ్, వడ్డెర్ల ఫెడరేషన్ చైర్మన్ దేవళ్లమురళీ, కో-ఆప్షన్ సభ్యురాలు శివబాల, జెడ్పీటీసీ వేణుగోపాల్, తహశీల్దార్ అన్వర్‌హుస్సేన్, టీడీపీ నాయకులు నాగరాజు హాజరై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన గ్రామాన్ని మనమే అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. అంగన్‌వాడీ వర్కర్లు తయారు చేసిన పౌష్టికాహారాన్ని రుచిచూసి వారిని అభినందించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ అనిల్ కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ నాగరాజు పాల్గొన్నారు.

బాస్కెట్ బాల్‌లో సత్తా



జట్టు సభ్యులను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

అనంతపురం అర్బన్, జనవరి 3 : బాస్కెట్‌బాల్ జోన్-1 పోటీల్లో నగరంలోని శ్రీసాయి విద్యానికేతన్ విద్యార్థులు సత్తా చాటారు. ఎస్ఎస్‌బీఎన్ కళాశాల మైదానంలో జరిగిన పోటీల్లో ఆ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. బాలురు, బాలికల జట్లలో సీనియర్ విభాగంలో ఆ పాఠశాల విద్యార్థులు ఫైనల్ విజేతలుగా నిలిచారు. బుధవారం క్రీడాకారులు సాయినిశాంత్‌రెడ్డి, సమీర్, పల్లవి, నందినిలను ఆ విద్యాసంస్థల అధినేత కుసుమాపుల్లారెడ్డి, డైరెక్టర్లు రామకృష్ణారెడ్డి, కేశవరెడ్డి, ప్రిన్సిపాల్ రంగనాథరెడ్డి, అభినందించారు.

వర్సిటీ పరిసర గ్రామాల్లో ఆరోగ్యాభివృద్ధికి కృషి: వీసీ



ఆరోగ్య శిబిరంలో పాల్గొన్న వీసీ రాజగోపాల్, పాలక మండలి సభ్యులు

ఎస్కేయూ, జనవరి 3 : ఎస్కేయూ పరిసర గ్రామాల్లో ప్రజల ఆరోగ్యాభివృద్ధికి కృషి చేస్తామని వీసీ ఆచార్య రాజగోపాల్ పేర్కొన్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా రెండో రోజు బుధవారం ఎన్ఎస్ఎస్ ఫార్మసీ విద్యార్థుల ఆధ్వర్యంలో కుటుంబ సంక్షేమం ఆరోగ్యం అను అంశం మీద ఆకుతోటపల్లిలో ఉచిత ఆరోగ్య శిబిరం, రక్తవర్గ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. పాలకమండలి సభ్యులు బాబు, ఎండ్లూరి ప్రభాకర్ ఈ సందర్భంగా వైద్యసేవలు అందించారు. కార్యక్రమంలో రెక్టార్ లజపతిరాయ్, రిజిస్ట్రార్ సుధాకర్‌బాబు, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ కృష్ణకుమారి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ రఘు, ప్రోగ్రామ్ ఆఫీసర్ వరలక్ష్మి, సర్పంచ్ మేకల మనోహర్, జన్మభూమి కమిటీ సభ్యులు మురళీ పాల్గొన్నారు.

తైక్వాండో విజేతలకు బహుమతి ప్రదానం



విజేతలకు బహుమతి అందజేస్తున్న ముకుందనాయుడు

అనంతపురం సప్తగిరిసర్కిల్, జనవరి 3 : తైక్వాండో 2017-జాతీయస్థాయి గోల్డ్‌మెడల్ విజేతలకు ఆనంద్ ఇండేన్ గ్యాస్ అధినేత ముకుందనాయుడు బహుమతులు ప్రదానం చేశారు. బుధవారం ఆయన కార్యాలయంలో జాతీయ గోల్డ్‌మెడల్స్ విజేతలు నీతుశ్రీ, వెన్నెలకు రూ.10వేలు నగదు బహుమతి, దుస్తులు, బూట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో జిల్లా విద్యార్థులు రాణించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో తైక్వాండో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గురుస్వామి, ఆనంద్ గ్యాస్ ఏజీ జైశంకర్‌నాయుడు, తైక్వాండో కోచ్ రామాంజనేయులు పాల్గొన్నారు.

వాలిన విద్యుత్ స్తంభాలు

అనంతపురం వైద్యం (అశోక్‌నగర్) జనవరి 3 : విద్యుత్ స్తంభాలు వాలిపోయి పడిపోవడానికి సిద్ధంగా ఉన్నా సంబంధిత అధికారులు పట్టించుకోలేదు. దీంతో ఎప్పుడు ప్రమాదం ముంచుకు వస్తుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అశోక్‌నగర్ రెండో క్రాస్‌లో ఉన్న ఆటోస్టాండ్ సమీపంలో విద్యుత్ స్తంభాలు వాలి ఉన్నాయి. దీంతో ఏ నిమిషాన అవి కూలుతాయోనని స్థానిక ప్రజలు భయోందోళనకు గురవుతున్నారు. కాలనీలో నెలల తరబడి సమస్యలు ఉన్నా సంబంధిత అధికారులు పట్టించుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



అశోక్‌నగర్‌లో వాలిన విద్యుత్ స్తంభాలు

నేడు నగరంలో జన్మభూమి జరిగే డివిజన్లు

అనంతపురం కార్పొరేషన్, జనవరి 3 : నగరంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం గురువారం ఐదు డివిజన్లలో జరగనుంది. నగరంలోని 10వ డివిజన్‌కు సంబంధించి పాతూరులోని నెంబర్ 2 స్కూల్ వద్ద, 16వ డివిజన్‌కు సంబంధించి పాత వివేకానంద స్కూల్ వద్ద, 27వ డివిజన్‌లో అరవింద్‌ఘోష్ స్కూల్‌లో, 34వ డివిజన్‌కు సంబంధించిన నాయక్‌నగర్‌లోని డిపెప్ స్కూల్‌లో 43వ డివిజన్‌కు సంబంధించి జయప్రకాష్ నారాయణ స్కూల్ వద్ద జగనుంది.

నేడు ఎస్కేయూలో క్యాంపస్ డ్రైవ్

ఎస్కేయూ, జనవరి 3 : శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ రసాయనశాస్త్ర విభాగంలో హైదరాబాద్ రెడ్డీస్ ల్యాబ్ ఆధ్వర్యంలో గురువారం క్యాంపస్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు వర్సిటీ ప్రాంగణ నియామకాల అధికారిణి డాక్టర్ అనిత పేర్కొన్నారు. ఎంఎస్సీ కెమిస్ట్రీ చివరి సంవత్సరం విద్యార్థులు 2017 సంవత్సరం పాస్ అయిన విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు. విద్యార్థులు తమ బయోడేటా పాస్ ఫొటో, సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు.